Vol. X

No 4

17th November, 1981.
(Tuesday)
26 Kartik, 1903 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 355 |
| Short Notice Questions and Answers: | .. 372 |
| Matters under Rule 329 : | |
| re: (1) Observation of Rule of Reservation in appointment of Government Pleaders and Public Prosecutors. | .. 385 |
| re: (2) Closure of TISCO Yard at Vijayawada. | .. 396 |
| re: (3) Raid by Congress (I) workers on residence of Sri G. Latchanna at Sompeta. | .. 398 |
| re: (4) Construction of Bridge at Revu Ampalam in Narsannapeta Taluq, Srikakulam. | .. 404 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re: Murder of a lady by her husband at Khammam for failure to bring dowry. | .. 405 |
| Papers laid on the Table. | .. 409 |
| Announcement : | |
| re: Messages from the Council and Receipt of amendments to Bill. | .. 413 |
| Government Bill : | |
| The Andhra Pradesh Natural Calamities (Relief and Rehabilitation) Bill, 1981. | 413 |


[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1985

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Deputy Speaker : | .. | Sri A. Eswara Reddy. |
| Panel of Chairmen : | | 1. Smt. D. Indira. |
| | | 2. Sri P Gnanaprakasam. |
| | | 3. Sri C. Narayana Reddy. |
| | | 4. Sri G. Mallikarjuna Rao. |
| | | 5. Sri Poola Subbaiah. |
| | | 6. Sri P. Janardhan Reddy. |
| Secretary : | .. | Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary : | .. | Sri D. L. Narasimham. |
| Deputy Secretary : | .. | Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries : | .. | 1. Sri S. Purnananda Sastry. |
| | | 2. Sri Md. Ghouse Khan. |
| | | 3. Sri T. L. Balaram. |
| | | 4. Sri M. Viswanatham. |
| | | 5. Sri J. V. Ramana Murthy. |
| | | 6. Sri P. Bashaiah. |
| | | 7. Sri A. V. G. Krishna Murthy. |
| | | 8. Sri M. V. Hanumantha Rao. |
| | | 9. Sri K. Seshaiah. |
| Chief Reporter : | | Sri Habeeb Abdur Rahman. |

CONTENTS—(Contd.)


PAGES

Short discussion on implementation of Assurances:

re: Problems of ryots, Agricultural labourers etc. .. 413

Presentation of Petition:

re: Representation of Harijan of Kanchakodur Village regarding Banjar Land. .. 426

Short discussion:

re: Steel Plant at Vizag. .. 426

Announcement:

Election of Sri B. Niranjan Rao, to serve on Regional Postal Advisory Committee. .. 435

Statutory Resolutions. .. 435

Government Bill:

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1981. .. 435

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Tenth Day of the Ninth Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 17th November, 1981.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Aeroplane Feeder Service to Mahaboobnagar

81—

*8195-Sri L. Anjaneyulu (Mahaboobnagar):—Will the Minister for Tourism be pleased to state:

(a) whether Mahaboobnagar is included in the Aeroplane feeder Service to be introduced in our State;

(b) if so, whether the site for the location of the Airport has been decided; and

(c) if so, the place of its location?

పర్యటన, పౌరవిమానయాన శాఖ మంత్రి (శ్రీ పి. రాజనరసింహ):—

(ఎ) ఏర్పాటు చేయదలచిన కార్పొరేషను మన రాష్ట్రంలో నిర్వహించడానికి పరిశీలించిన మార్గాలలో హైదరాబాదు—మహబూబ్‌నగర్—గుల్బర్గా—పుట్టపర్తి—బెంగుళూరు మార్గం ఒకటి.

ఈశాన్య ప్రాంతం మినహా, ఇతర ప్రాంతాలలో మూడవ స్థాయి విమాన సర్వీసుల నిర్వహణ అందుకు తగిన విమానాల ఎంపిక వాటిని నడిపే ఏజన్సీలకు సంబంధించిన సాధారణ సమస్య ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని కేంద్ర ప్రభుత్వం 1981 మార్చిలో తెలియజేసింది. కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసికొన్నాక అవసరమైతే రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనలు కూడ పరిశీలించబడతాయని కేంద్రం తెలిపింది.

(బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

An asterisk before the name indicates confirmation by the Member.

8-30 a. m. (శ్రీ ఎల్. ఆంజనేయులు :—కేంద్ర ప్రభుత్వం 1981 వరకు నడుపు తామన్నారు. కానిదానిని ఇంత వరకు ఆచరణలో పెట్టలేదు, ఆలస్యానికి కారణ మేమిటో చెబుతారా ?

(శ్రీ సి. రాజనరసింహా :— నేను కేంద్ర ప్రభుత్వంలో వున్న ఎ. పి. శర్మ గారితో ఏప్రిల్‌లో మాట్లాడినప్పుడు వారు—మేమింకా నిర్ణయం తీసుకోలేదు. అన్నారు. నేనిప్పుడు చెప్పాను - నిర్ణయం తీసుకోకపోతే కనీసం ఒక టెక్నికల్ టీమ్‌నయినా పంపించండి. ఆ టెక్నికల్ టీము రిపోర్టు వచ్చిన తరువాతనయినా మీరు నిర్ణయం తీసుకోవచ్చునని చెప్పాను, వారు డైరెక్టరుగారిని పంపించారు. వారి రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి సబ్మిట్ చేశారు. నవంబరు 2న నేను శర్మ గారితో మాట్లాడినప్పుడు — కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది, నేను ప్రపోసీడింగ్సు కొరకు ఎదురు చూస్తున్నాను, జనవరి ఫిబ్రవరిలో ఫ్లయిట్ వస్తుందని కూడా ఎదురు చూస్తున్నామన్నారు. అతిత్వరలోనే వారి నిర్ణయం అమలుజరుపుతారని నేను విశ్వసిస్తున్నాను.

(శ్రీ ఎల్. ఈశ్వరరావు:—లోగడ గుంటూరుకు కూడా నర్తించేటట్లు పథకం తయారు చేశాము. ఇప్పుడు ఇందులో గుంటూరు లేదు — కారణమేమిటి ?

(శ్రీ సి. రాజనరసింహా :—ఇక్కడ నుండి పంపించిన ప్రపోజల్స్ — మొదటిది - హైదరాబాద్, వరంగల్లు, విజయవాడ, రాజమండ్రి, వైజాగ్, రెండవది - హైదరాబాద్, వరంగల్లు, విజయవాడ, తిరుపతి, కడప. ఈ రెండూ అయిన తరువాత మిగిలిన డిస్ట్రిక్టులకు ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చు. ఈ రెండు ప్రపోజల్స్ మొదట ఎవ్యాల్వ్ అయిన తరువాత మనం తక్కిన వాటిని చూసుకోవచ్చు.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపు తున్నామని మంత్రిగారు చెప్పారు. ఏ రకమైన ఎయిర్ కారిడార్ ఇంట్రడ్యూస్ చెయ్యాలనుకుంటున్నారు ? అందులో ఎంత ఎకామొడేషన్ వుంటుంది ? ఆ విషయాలపై నిర్ణయం జరిగిందా ?

(శ్రీ సి రాజనరసింహా :—ఎయిర్ కారిడార్ విషయంలో వారింకా నిర్ణయం తీసుకోలేదు, ప్రపోసీడింగ్సు కొరకు మంత్రిగారు ఎదురు చూస్తున్నారు ? ఆ ప్రపోసీడింగ్సు వచ్చిన తరువాత కాబినెట్ డెసిషన్ మనకు ఇంటిమేట్ చేస్తామన్నారు.

(శ్రీ యస్. చంద్రమౌళి :—మనకొక హెలికాప్టర్ వచ్చింది కాబట్టి హేలిపాడ్స్ ఎక్కడెక్కడ నిర్మించడానికి ప్లాన్స్ వున్నాయి ?

(శ్రీ సి. రాజనరసింహా :—ప్రత్యేక ప్రశ్న వెయ్యాలి.

(శ్రీ ఎల్. ఆంజనేయులు :—కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు, సరే, ఈ విమానాలు నిలపడానికి ఎయిర్ పోర్టుల కొరకు స్థలాలు సేకరించడం జరిగిందా ?

(శ్రీ సి. రాజనరసింహా :—వారి నిర్ణయం ఇంకా మనకు ఇంటిమేట్ కాలేదు, ఆ తరువాత మనం వీటి గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎల్. ఈశ్వరరావు :—విజయవాడకు గన్నవరం ఎయిర్ పోర్టు వుంది. అలాగే విజయవాడ - గుంటూరు మధ్య ఏర్పాటు చెయ్యడానికి ప్రతిపాదన వుందా ?

శ్రీ సి రాజనరసింహా :—లేదు.

Drinking Water from Srisailam Project to Tamil Nadu

2—

*7822Q.-Sri Poola Subbaiah (Markapur) :—Will the Minister for Major Irrigation be pleased to state;

Whether it is a fact that investigation of left canal of Srisailam, Project is given up as the Tamilnadu Government gave up the idea of taking drinking water from Srisailam Project ?

భారీ నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ జి. వి. సుధాకర రావు) :—(ఎ) కాదండి. తమిళనాడు ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టునుండి మంచి నీటిని తీసికొనే వుద్దేశాన్ని వదులుకోలేదు. ఈ వథకాన్ని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య:— 1978 లోనే మనకు లెఫ్ట్ కెనాల్, అట్లానే మద్రాసుకు నీటి సరఫరా చేసే దానిగురించి - యీ రెండు కాల్వలు కాకుండా ఒకే కాల్వగా నీరు ఇన్వెస్టిగేషన్ చేయించి రిపోర్టు వంపుతారా? అని అడిగితే అప్పుడు ఆలోచన చేస్తామన్నారు. అది ఎంతవరకు వచ్చింది? ఇన్వెస్టిగేషన్ జరిగిందా? ఏ మేరకు మనం ఆ కార్యక్రమాన్ని పాధించగలిగాము?

శ్రీ జి. వి. సుధాకరరావు:—మహాతీవ్రంగా, సూక్ష్మంగా కూడా ఆలోచన చేయ్యడం జరిగింది. గౌ. పూల సుబ్బయ్యగారికి చాలా విషయాలు తెలుసు. దీనిలో — తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రాలమధ్య జరిగిన ఒప్పందం విషయం కూడా వారికి తెలుసు. ఎక్కడ నుంచి నీరు తీసుకోవాలి, ఏ విధంగా తీసుకోవాలి అనే అధికారం కేవలం తమిళనాడు పరీక్షుత్వానికి వుందిగాని, కర్ణాటక, ఆంధ్రా పరీక్షుత్వాలకు దానిని నిర్మించడానికి, దానిలో జోక్యం కల్పించుకోవడానికి ఎలాంటి బాధ్యత లేదు. కాబట్టి ఎడమ కాల్వ, మద్రాసు వాటర్ కు సంబంధించిన ఆ కాల్వ రెండూ కలిపి తీసుకోవాలన్నప్పుడు మద్రాసు పరీక్షుత్వం ఒప్పుకోలేదు. దానికి కారణం—దానికి సమయంపడుతుంది, చాలా పెద్ద కాల్వ కావాలి. 40 టి ఎం.సి., తీసుకెళ్ళే కాల్వ అంటే ఎంత పెద్దగా వుంటుందో మీకు తెలుసు. కలిపి తీసుకెళ్ళినట్లయితే, చివరకు కార్యగడానికి వారికి నీళ్ళు వస్తాయో రావో అనే సందేహం వెలిబుచ్చడం కూడా జరిగింది. కేవలం మద్రాసు పరీక్షుత్వం వారి ఖర్చుతో వారు కేసికెళ్లాలి. తీసుకెళ్ళే హక్కు వుంది కాబట్టి-ఆ నిర్ణయం జరిగింది.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:—శ్రీశైలంకు రైట్ రెగ్యులేటర్ నిర్మాణం చేపట్టడం—మద్రాసుకు డ్రింకింగ్ వాటర్ యివ్వాలనే ఉద్దేశంతో చేపట్టబడిన విషయం వాస్తవమేనా? బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారం హైదరాబాద్,

సికింద్రాబాద్ ట్విన్ సిటీస్‌కు 3.9 టి.ఎం.సి. వాటర్ ఎలాట్ చేసిన విషయం వాస్తవమేనా? దానిపై ఏమి చర్యలు తీసుకున్నారు?

(శ్రీ జి. వి. సుధాకర రావు:—సుబ్బయ్యగారు అడిగిన ప్రశ్నకు, మీరు అడిగిన ప్రశ్నకు సంబంధం లేదు. మద్రాసుకు త్రాగడానికి నీళ్లు తీసుకువెళ్ళడానికి సంబంధించిన కాల్వ విషయం అది. దానికి, దీనికీ సంబంధం లేదు.

8-40 a. m.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—శ్రీశైలం కుడి కాలువ రిగ్యులేటర్ మద్రాసు నీటి కోసం చేసిన మాట వాస్తవమేనా అని నేను అడిగాను. But he is telling that this is not concerned with the question. What are the steps taken for bringing water to the twin cities for which 3.9 TMC of water is allocated ? How can the Minister say that it is not concerned?

(శ్రీ జి. వి. సుధాకర రావు :—అద్దరి పులి, ఇద్దరి తోక అన్నట్లు ఉంది. కుడి కాలువ ఒక ప్రక్క ఉంటుంది, ఎడమ కాలువ ఒక ప్రక్క ఉంటుంది. మధ్య శ్రీశైలం రిజర్వాయరు, మెయిన్ ప్రశ్నకు సప్లి మెంటరీకి సంబంధంలేదు.

(శ్రీ పి. సుబ్బయ్య :—మంత్రిగారి జవాబు మాకు అర్థం కాలేదు. శ్రీశైలం ఎడమ కాలువ ఇన్వెస్టిగేషను వదులుకున్నారా ? లేక ఏ స్థాయిలో ఉంది అని అడిగితే చెప్పకుండా ఒక సామెత చెప్పారు. దాని స్పిరిట్ నైనా దృష్టిలో పెట్టుకుని జవాబు చెబుతారా ?

(శ్రీ జి. వి. సుధాకర రావు :—సూటిగా అడిగితే సూటిగా చెప్పవచ్చు. కుడి కాలువ, తరువాత ఎడమ కాలువ, దానికి సంబంధించినవి అంటే—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ప్రశ్నకు సంబంధించినవే అని సభ్యులు అడుగుతున్నారు.

(శ్రీ జి. వి. సుధాకర రావు :—ప్రశ్న ఏమిటి ? ఈ కన్‌ఫ్యూజన్ అంతా ఎందుకు ?

(శ్రీ పి. సుబ్బయ్య :—ఇందులో ఏమీ కన్‌ఫ్యూజన్ లేదు. 1978 లో చెన్నా రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను, సుందరయ్యగారు అడిగాము. కుడి కాలువకు సంబంధించి ఆగస్టులో పంపవలసింది, నవంబరులో పంపుతున్నాం అన్నారు. ఎడమ కాలువకు సంబంధించి అతి త్వరలో ఇన్వెస్టిగేషన్ చేయించి అది కూడా పంపుతాం అన్నారు. జవాబులో అది రావడంలేదు. ఎడమ కాలువ ఇన్వెస్టిగేషను వదులుకున్నారా ?

(శ్రీ జి. వి. సుధాకర రావు :—వారు చెప్పినప్పుడు నేను మాయమైనాను, నేను చెప్పినప్పుడు వారు మాయమైనారు. మధ్య ఏమైనదో నాకు తెలియదు. ప్రశ్న వరకు జవాబు స్పష్టంగా ఉంది. మద్రాసుకు త్రాగే నీరు తీసుకువెళ్లడానికి సంబంధించిన ఇన్వెస్టిగేషను గురించి—అది స్పష్టంగానే చెప్పాను. అందుకు సంబంధించిన పరిశోధనలు, ఇన్వెస్టిగేషను జరుగుతోంది అని చెప్పాను. దానికయ్యే

ఖర్చు గురించి దానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు గురించి అడిగితే సమాధానం చెప్పగలుగుతాను. కుడి కాలువ, ఎడమ కాలువ, హైదరాబాదుకు సప్లయ్ గురించి అడిగితే చెప్పడానికికారు.

Regional Library, Vizag.

84—

*8035–(V)–Q·-Sarvasri N.S.N. Reddy (Visakhapatnam) and M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Archives be pleased to state :

(a) Whether it is a fact that the Regional Library, Visakhapatnam is receiving library cess from the Municipal Corporation. Visakhapatnam.

(b) if so, the annual contribution received during the past three years; and

(c) the number of branches the Regional Library is running in the City limits ?

The Minister for Public Libraries (Sri N. Chancrababu Naidu):—

(a) No, Sir,

(b) Does not arise.

(c) There are no branches under the control of Regional Library, Visakhapatnam.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఎ - కి నో అన్నారు. గ్రంథాలయాలకు మునిసిపల్ కార్పొరేషను నుంచి సెస్సు ఇచ్చే పద్ధతి లేదంటున్నారా ? లేక ప్రస్తుతం విశాఖపట్టణం కార్పొరేషన్ వారు పే చేయడం లేదంటున్నారా ?

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :—రీజినల్ లైబ్రరీలు ప్రభుత్వ కంట్రోలులో ఉన్నాయి. వాటికి నిధులు ప్రభుత్వమే ఇస్తుంది, విశాఖపట్టణం కార్పొరేషనులో 7 పాంచి లైబ్రరీలున్నాయి. వాటికి సెస్సు కలెక్షన్ నుండి వస్తుంది.

Imposing of Censorship on the Press

85—

*8488–Q.-Sri M, Omkar (Narasampet) ;—Will the Chief Minister be pleased to state :

(a) Whether any Censorship on the Press in our State has been imposed by the State Government; and

(b) if so, the reasons therefor ?

ముఖ్యమంత్రి తరఫున సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీరామమూర్తి) ;—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ముఖ్య మంత్రిగారు పత్రికల మీద చేసే యుద్ధం సంగతి అట్లా ఉంచండి. అప్రకటితమైన సెన్సార్‌షిప్ అమలు జరుగుతోంది. ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటు వారు పోలీసు డిపార్టుమెంటు వారు మంత్రుల పిఏలు ప్రెస్సు యజమానులకు ఎడిటర్సుకు ఫోనుచేసి ఫలానా వార్త వేయకూడదు అని బెదిరిస్తున్న మాట వాస్తవం కాదా ? దీనిని మానివేస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ప్రశ్నల సమయంలో ఏవైనా ఆరోపణలు చేస్తే వాటిని సబ్‌స్టాంషియేట్ చేయగలిగినప్పుడే తగిన విచారణ జరిపి సమాధానం ఇవ్వడానికి వీలు అవుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఒకటి రెండు సంఘటనలైతే వివరాలు ఇవ్వవచ్చును. ఇన్వేరియబుల్‌గా ఆన్ని విషయాలలోను ఇది జరుగుతోంది. ఎక్కడైనా తగాదా జరిగితే దానిని చిత్రించిరందుకు కోపం. మత కలహాల గురించి వాస్తవం ప్రకటిస్తే కోపం. భూస్వాములు చేసిన దౌర్జన్యాలు గురించి వ్రాస్తే కష్టం. నా స్టేటుమెంట్సు ప్రకటించవద్దని ఎఐఆర్‌కు చెప్పిన సంగతి ఉంది. ఇది జనరల్‌గా జరుగుతున్న విషయం. ఇప్పుడైనా హామీ ఇస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—నేను కోవ తాపాలు వాటి గురించి ప్రస్తావించ లేదు. సమాధానం చెప్పడం లేదు. సెన్సార్‌షిప్ ఇంపోజ్ చేసారా అని అడిగారు. చేయలేదు, చేయాలని అనుకోవడం లేదని చెప్పాను.

శ్రీ ఎం. ఓంకార్ :—నా వద్ద ఒక కట్ట ఉంది. జైలుకు పోయే పేపర్లను మొత్తం మని పూసి మారెడుకాయ చేసి ఇస్తున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఈనాడు, ఆంధ్రజ్యోతి, డెక్కన్ క్రానికల్ అన్ని పత్రికలు ఈ విధంగా సెన్సార్‌షిప్ చేస్తున్నారు. ఇది చాలక తడిచేసి చింపి కూడా ఇచ్చారు. వీటిని తమకు పంపుతున్నాను. వారికి ఏంపండి. ఈ పత్రికలన్నీ నిషేధించ బడ్డాయా ? ఇదేమి పద్ధతి ? దీనిని సెన్సార్‌షిప్ అనరా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— జైలులో ఉన్న వారికి సప్లయి చేసే పేపర్లు వాటి తాలూకు వివరాలు, అందులో నిషేధించబడే భాగాలు వాటికి సంబంధించిన ప్రశ్న అయితే వివరంగా సమాధానం చెప్పడానికి వీలుంటుంది. ఇది సెన్సార్‌షిప్ ఇంపోజ్ చేసారా అనేది-లేదని చెప్పాను. జైలుకు సంబంధించి ఏ మేరకు చేసారనేది అడిగితే తెలుసుకుని చెబుతాను.

## Clearance of Arrears of Criminal Cases Pending in Various Courts

86—

*8238 Q.–Sri H. Satyanarayana (Adoni) :—Will the Minister for Law be pleased to state :

(a) whether it is a fact that therere 2,000 criminal cases out of 52,000 pending in various courts ; and

(b) if so, the steps taken by the Government to clear off the arrears?

న్యాయశాఖామాత్యులు (శ్రీ ఇ. అయ్యపురెడ్డి):— (ఎ) రాష్ట్రానికి వివిధ కోర్టులలో 82,000 లకంటే ఎక్కువ క్రిమినల్ కేసులే పెండింగులో ఉన్నాయి.

(బి) పాత కేసుల పరిష్కారంలో జరిగిన ప్రగతిని గమనిస్తూ వుండటానికి హైకోర్టులో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. ఇందేకాకుండా, గౌరవ నీయులైన ప్రధాన న్యాయమూర్తిగారు వివిధ జిల్లాలలో పర్యటిస్తూ, సంబంధించిన జుడీషియల్ అధికార్లతో స్వయంగా చర్చలు జరుపుతూ, వారికి విలువైన సలహాలను, మార్గదర్శక సూచనలను ఇస్తున్నారు. ఈ విధానం వల్ల మంచి ఫలితాలు లభిస్తున్నాయి. పాత కేసుల పరిష్కారానికి ప్రోత్సాహక చర్యగా జుడీషియల్ అధికార్లు నిర్వహించిన పని పరిమాణాన్ని మదింపు చేసేటప్పుడు పరిష్కరించిన వ్యాజ్యాలతో కేసుకు తగు వెయిటేజి కూడా ఇవ్వబడుతున్నది.

(శ్రీ) హెచ్. సత్యనారాయణ:—గతసారి మంత్రిగారు చెబుతూ పెండెన్సీ ఎక్కువగా ఉంది. కేసులు డీసెంట్రలైజ్ చేసి మఫసిల్స్‌లో అడిషనల్ కోర్టులు యిస్తామని అన్నారు. ఆ ప్రతిపాదన యింకా వుందా? కొన్ని చోట్ల కోర్టులను శాంక్షన్ చేశారు. అయినా కూడా అవి ఫంక్షన్ కావడంలేదు. అవి కూడా త్వరగా ఫంక్షన్ చేస్తే రద్దీ తగ్గుతుంది. అవి పని చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా? 8-50 a. m.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి:—కోర్టుల ఫంక్షనింగ్ ఎట్లా వుంటుందనేది సత్యనారాయణగారికి తెలుసు. జుడీషియరీ ఇండిపెండెంటుగా వుంటుంది. కేసుల డిస్పోజల్ గురించి పర్యవేక్షణ చేయవలసినది హైకోర్టు, ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత లేదు. మనం ఇంటర్‌ఫియర్ కావడానికి అవకాశం లేదు. గుంటూరు, ఒంగోలు, కడప జిల్లాల్లో వున్న సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులలో సరిగా మేజిస్ట్రేట్స్‌ని పోస్ట్ చేయకపోవుట వల్ల చాల కాలముగా కేసులు పెండింగ్‌లో వున్నాయి. మున్సిఫ్ మేజిస్ట్రేట్స్‌ని చేశాము చారంతా ఈ క్వార్టర్ నుంచి పని చేస్తున్నారు. ఈ 4 జిల్లాల్లో అన్ని కోర్టులను ఇవాగురేట్ చేశాము. సక్రమముగా పని చేస్తున్నాయి. ఇంకా 64 కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ నిర్ణయం. ఈ సంవత్సరం బడ్జెటు పేపర్‌లోపల 22 కోర్టులను ఏర్పాటు చేశాము. మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులను చాల ఏర్పాటు చేశాము. లేబరు కోర్టులను ఏర్పాటు చేశాము. సిటీలో మెట్రోపాలిటిన్ కోర్టులను ఏర్పాటు చేశారు. వచ్చే సంవత్సరం ఏర్పాటు చేయవలసిన అగత్యము వుంది. క్రిమినల్ కేసులలో ఆలస్యము గురించి జనరల్‌గా వారికి తెలిసినదే. ముద్దాయి హాజరుకాడు. పోలీసులు సమన్లు సరిగా ఎగ్జిక్యూట్ చేయరు. ఈ పరిస్థితులలో కొంత ఆలస్యం జరుగుతుంది. స్పీడ్ అప్ చేయడానికి ఎంత వీలుందో అంతా చేస్తాము.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు:—జస్టీస్ డిలేడ్ ఇస్ జస్టీస్ డినైడ్. జడ్జీలను పెంచడమే దీనికి పరిష్కారం. ముద్దాయిలకు సమన్లు వెంటనే జారీ చేయించి వెంటనే పరిష్కారం చేయాలి. చాల కేసులలో సాక్ష్యాలు అక్కర్లేదు. సంవత్సరం దాటిన తరువాత పార్టీలలో చైతన్యము వుండదు. అడ్జస్టు అయిపోతువ్వారు.

ఒక కాల పరిమితి పెట్టి న్యాయాన్ని ప్రజలకు తొందరలో అందించడానికి సమగ్ర మైన పథకాన్ని వేస్తారా?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—రాజేశ్వరరావుగారితో అంగీకరిస్తున్నాను. కేసులు జాప్యము జరగడం మంచిదికాదు. ఈ అధునాతన యుగంలో అధునాతన మానవుడు డిలే ని సహించడు. చానిలోనూ లిటిగేషన్ రంగములో సంవత్సరాల తరబడి డిలే మంచిదికాదు. ఆ ధ్యేయముతోనే మాకున్న లిమిటెడ్ రిసోర్సెస్‌లో విస్తృతముగా కోర్టులను ఏర్పాటు చేయడం, ప్రొసీజరు స్పీడ్ అప్ చేయడం జరుగుతుంది. డిక్రీల కాపీలు యివ్వడంలో 3, 4 నెలల ఆలస్యము జరగకుండా 2రోక్స్ కాపీలు యివ్వడం జరుగుతున్నది. వీలైనంత వరకు 2, 3 సంవత్సరాలలో మంచి ప్రగతిని సాధించగలమని ఆశిస్తున్నాను.

(శ్రీ) గౌతు లచ్చన్న :—మంత్రిగారికి స్పీడ్ ఆప్ చేయాలనే ఆకృత వున్నందుకు సంతోషమే. వారు ఆరితేరిన న్యాయవాదులు. లీగల్ సైడ్‌న ఏ కేసు అయినా గాని డిస్ట్రిక్టు కోర్టు నుంచి హైకోర్టు వరకు ఇంత కాలములోపల పరిష్కారం చేయలేకపోయిందు ఎందుకు చేయలేదని సంజాయిషీ కోరగలిగిన పరిస్థితి వుంటే బాగుంటుంది. కనుక ఆ పద్ధతిని ప్రవేశపెడతారా?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి:— అట్లా వుండడం న్యాయం కాదు. జుడీషియరీ అనేది పూర్తిగా ఇండిపెండెంటుగా వుంటుంది. కిందికోర్టులు హైకోర్టు సూపర్ విజన్ కిందవుంటాయి. హైకోర్టు స్థాయిలో సెపరేట్ సెల్ ఆఫ్ జడ్జెస్‌ను పరిపేశపెట్టారు. క్వార్టర్లీ, ఇయర్లీ రెవ్యూ చేస్తున్నారు. ఎందుకు పెండింగ్‌గా వుందని రెవ్యూ చేసి తగిన చర్యలు తీసుకొంటున్నారు. తగిన చర్యలు తీసుకొనే విషయంలో పరిపుష్ట సహకారం అంద చేయవలసివ అగత్యము వుంటే తప్ప కుండా అంద చేస్తాము.

(శ్రీ) బి. నిరంజనరావు :—మొదటి స్టేజెస్‌లో కొంత ఆలస్యం కావచ్చు. సెషన్ కేసులకు వారు ఒక పైము యిస్తారు. దాని పరికారం పాత కేసు లన్నింటిని 3 రోజులలోపల విచారించడానికి పరిపుత్వం చర్యలు తీసుకొంటారా? ఆవిధంగా డైరెక్షను యిస్తారా?

(శ్రీ) ఇ అయ్యపురెడ్డి:—నిరంజనరావు గారికి తెలుసు. డైరెక్షన్ యివ్వ డానికి గవర్నమెంటుకు ఎలాంటి అధికారం లేదు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పరికారం జరపాలి ఆ కోడ్‌ని అమెండ్ చేయాలి. సెషన్స్ కేసులలో కొత్త పద్ధతిని పరిపేశపెట్టిన తరువాత కొంత అలస్యము జరుగుతోంది. కమిటల్ ప్రొసీడింగ్స్‌ని సంస్కరించారు. క్రిమినల్ కేసు సెషన్స్ కోర్టులో వెంటనే డిస్‌పోజ్ ఆఫ్ అయ్యేటానికి కమిటల్ ప్రొసిడింగ్స్ అనేది లేకుండా చేశారు. అయినప్పటికి ఇప్పుడు ఆలస్యము జరుగుతున్నది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ని రివైజ్ చేయవలసిన అవసరం వుంది. కొన్ని సంస్కరణలను పరిపేశపెట్టవలసిన అవసరం వుంది. అని గౌరవ సభ్యులు సూచించారు. అలాంటిది ఏదైనా వుంటే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ని అమెండ్ చేయడానికి ఆలోచన చేయాలి తప్ప

హైకోర్టు మా సహకారం కావాలంటే అందించడానికి మేము సిద్ధముగా వున్నాము.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—అన్ని తాలూకా కేంద్రాలలోను మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులను తెరిచే ఆలోచన వుందా? వుంటే ఎప్పటిలోగా అమలు చేస్తారు?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అన్ని తాలూకా కేంద్రాలలోను పెట్టాలని వుంది. కొత్తగా ఏర్పాటు చేసిన తాలూకాలలో పెట్టడానికి ఆలస్యము అవుతుంది. పాత తాలూకాలలో పెడుతున్నాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నా నియోజవర్గములో ఉదయగిరి, వింజమూరు రెండు తాలూకాలు వున్నాయి. వానిలో వింజమూరు కొత్త తాలూకా. ఉదయగిరిలో పెట్టారంటున్నారు. కాని పెట్టలేదు.

శ్రీ కె. గోవిందరావు :—హైకోర్టులో ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టు క్రింద కాని, వర్క్‌మన్ కాంపెన్సేషన్ ఆక్టు క్రింద కాని వచ్చే కేసులు ఎన్ని సంవత్సరాలు అయినా పూర్తి కాకుండా వుంటున్నాయి. దీనికోసము ప్రత్యేకమైన బెంచీని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—హైకోర్టుకు సంబంధించినంత వరకు ఏమీ చెప్పలేను. జడ్జీల సంఖ్య పెంచడానికి, కేసులు డిస్పోజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. హైదరాబాదులో, విశాఖపట్నంలో, విజయవాడలో లేబరు కోర్టులను క్రొత్తగా ఏర్పాటు చేశామని వారికి మనవిచేస్తున్నాను. మూడు ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులను లేబరు విషయాలను డీల్ చేయడానికి ఏర్పాటు చేశాము. హైకోర్టుకు సంబంధించినంతవరకు స్టేటు గవర్నమెంటు జూరిస్‌డిక్షన్‌లో లేదు. అది యూనియన్ లిస్టులో వుంది. హైకోర్టులో జడ్జీలను ఎక్కువ చేయవలసిన అవసరాన్ని గమనించి కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

శ్రీ వి. సమ్మయ్య :—ఈ కోర్టులను కొత్త తాలూకాలలో కాకపోయినా పాత తాలూకాలలో అయినా ఏర్పాటు చేస్తామన్నారు. పాత తాలూకాలలో అయినా ఫేజ్డ్ ప్రోగ్రామ్ ప్రకారం ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—2 సంవత్సరాలలోపల పూర్తి అవుతుందని కొంటున్నాను. ఉదయగిరి తాలూకా కేంద్రములో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం. మొన్ననే పొదిలిలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేశాము. ఫేజ్డుగా తీసుకొంటున్నాము. మన బడ్జెట్ ఎలొకేషన్స్‌ని దృష్టిలో పెట్టుకొని 3 సంవత్సరాలలో పూర్తి చేయాలని ఆలోచన.

## Observing Rule of Reservation in Sirpur Sirsilk in Adilabad

87—

*8036-(1)-Q.—Sri D. Narsaiah (Asifabad) :— Will the Minister for Major Industries be pleased to state:

(a) whether the Sirpur Sirsilk situated in Adilabad has been observing rules of reservation from 1976 as decided by the Government;

(b) the various posts for which recruitment has been made till now and number of such posts; and

(c) the number of posts for which appointments have been madeas per the rule of reservation ?

Minister for Major Industries (Sri M. Baga Reddy :—(a) Sirsilk and Sirpur Paper Mills are not Government Companies. Hence the rule of reservation in the matter of recruitment do not apply to them.

(b) and (c) : Do not arise.

9-00 a.m. (శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ప్రైవేటు యాజమాన్యంలో వున్న ఫ్యాక్టరీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుంది.

(శ్రీ ఎం. బాగారెడ్డి — ఈ విషయాన్ని పరిశీలించవలసిందని లా డిపార్ట్ మెంటు వారికి చెప్పాము లా డిపార్ట్ మెంటు నుండి ఆది ఎచ్చిన తరువాత ప్రి కండిషన్స్ పెట్టాలి ఫ్యాక్టరి ప్రారంభించేముందే ప్రి కండిషన్స్ పెట్టి అని ఒప్పుకుంటే ఫైనాన్షియల్ అస్టెన్స్ కానీ, వేరే కండిషన్స్ కాని ఇవ్వడం జరుగుతుందని అనుకోవడం జరిగింది

(శ్రీ ఎం. ఓంకార్ :—ఇదివరలో మంత్రిగారు హామీ ఇచ్చారు. ప్రైవేటు యాజమాన్యంలో వున్న పరిశ్రమలలో ఆ అమలు జరిగేటట్లు చూస్తామని ఇది వరలో చెప్పారు. ఇప్పుడు కొత్త పరిశ్రమలకు పరిశీలిస్తామని అంటున్నారు. రెండూ పరస్పర విరుద్ధంగా లేవా ?

(శ్రీ ఎం. బాగారెడ్డి:— పరిశీలించడంలేదు పరిశీలించిన తరువాతనే కండిషన్స్ పరిశ్రమ లో అమలు చేయటానికి వీలులేదని, ప్రి కండిషన్స్ పెడితే తప్ప అమలు చేయటానికి వీలులేదని లా డిపార్టుమెంటు వారు తెలియ చేశారు.

(శ్రీ జి. లక్ష్మన్న :— ప్రభుత్వం ఈ శాసనసభలో మరొక మాట కూడా చెప్పింది. ప్రభుత్వ ధనం ఏ సంస్థలో పెట్టుబడి పెట్టినా అక్కడ తప్పకుండా రిజర్వేషను అమలు జరిపే అధికారం గవర్నమెంటుకు ఉంది. గవర్నమెంటు తప్పకుండా అది చేస్తుంది అని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ధనం వుండే సంస్థలో ఇకముందు అయినా ఇది ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూస్తారా ?

(శ్రీ ఎం. బాగారెడ్డి:—లక్ష్మన్నగారు చెప్పినమాట వాస్తవమే. 1984లో ఈపరిశ్రమ ప్రైవేటు సెక్టారుకు పోయింది. అప్పుడు అటువంటి నిబంధనలు పెట్టలేదు. ఇప్పుడు కొత్తగా ఫ్యాక్టరీలలో వేటికి ప్రభుత్వం పెట్టాలని నిర్ణయం చేస్తున్నదో అక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఒక పూర్ మిలుతో మాత్ర ఆర్ రిజర్వేషన్ అమలు కావడం లేదని చెప్పాను. కనీసం తెలుగువాళ్ళకైనా వీసు కోవాలని రూల్ వున్నదా?

(శ్రీ ఎం. భాగారెడ్డి:— లోకల్ ఏపియర్సు తీసుకోవాలనే నిబంధన వుంది. ఆ విషయం లేబర్ ఎంప్లాయ్‌మెంటు డిపార్టుమెంటు చూస్తుంది.

Following Rule of Reservation for Appointment for Reserved Sub-Inspectors

88—

*8317- Q— Sarvasri Gouthu Latchanna (Sompet) and B. Narayanaswamy (Tekkali) :—Will the Minister for Home be pleased to state:

(a) whether it is fact that the State Government have conducted interviews for appointment to the posts of Reserve Sub-Inspectors;

(b) the no. of posts reserved for Scheduled Castes and Scheduled Tribes and Backward Classes in the selection of posts respectively; and

(c) whether this reservation rule was followed in the matter of selection ?

The Minister for Home (Sri C. Jagannadha Rao):—(a) Yes, Sir.

(b) Out of 30 post of Reserve Sub-Inspectors of Armed Reserve sanctioned for direct recruitment 2 for Backward Class-A 2 for Backward Class-B, 3 for Backward Class-C 1 for Backward Class-D, 3 for Scheduled Caste and 1 for Scheduled Tribe were reserved in all ranges, as per the rule of reservation.

(c) Yes, Sir.

(శ్రీ జి. లచ్చన్న :— ఈ రిజర్వ్‌డ్ సీట్స్ ఆయా వర్గాలకు చెందిన వారితోనే భర్తీ చేయబడ్డాయని మంత్రిగారు చెప్పగలరా?

(శ్రీ సి. జగన్నాధరావు :— నేను ఏ మాట హౌస్‌లో చెప్పానో దానికి కామీ యిస్తున్నాను.

(శ్రీ బి. నారాయణస్వామి :—రిజర్వ్‌డ్ సబ్ ఇన్స్‌పెక్టర్స్ ఎప్పాయింట్‌మెంట్ సందర్భంలో ఏ ఏ తరగతులకు ఎంతమంది అభ్యర్థులకు కేటాయింపు చేశారు? నియామకం ముందు పోస్టు గురించి ఏ తీరులలో ఎడ్వర్ టైజ్ చేశారా? ఎంపిక చేసిన వారిలో ఓ.సి.లలో బి సి లు ఎంతమంది వున్నారో చెప్పగలరా? ఎంపిక చేసిన వారిలో తరగతుల వారి సంఖ్య చెప్పగలరా?

(శ్రీ సి. జగన్నాధరావు :— ఓ. సి. లలో ఎంతమంది బి.సి. లు వున్నారనే భోగట్టా నా వద్ద లేదు. 30 సీట్స్‌లో 8 బి. సి. లు, 3 ఎస్. సి. లు, ఒక

ఎస్. టి. వారికి ఇవ్వడం జరిగింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించడం జరిగింది. అంతేగాక సిక్స్ పాయింట్ ఫార్ములా కూడా దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది.

(శ్రీ జి. లచ్చన్న :— ఇంకా ఎన్ని ఖాళీలు వున్నాయి?

(శ్రీ సి. జగన్నాథరావు :— ఎనేన్స్ చేసిన ఖాళీలు భర్తీ చేయడం జరిగింది.

(శ్రీ జి. లచ్చన్న:—పత్రికలలో ఎడ్వరిటైజ్ చేశారా అని నారాయణస్వామి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు.

(శ్రీ సి. జగన్నాథరావు :— ఆ భోగట్టాలేదు. కాని చేశారనే అనుకుంటున్నాను. I don't want to mislead the House. I don't have right now the information.

(శ్రీ ఎల్. అంజనేయులు :— ఓ. సి. సీట్స్‌లో కూడా కొంతమంది బి.సి.లు సెలక్టు అయివుండాలి. వారెంతమంది వున్నారు ?

(శ్రీ సి. జగన్నాథరావు :— ఆ భోగట్టా లేదని చెప్పాను, దీనికి సంబంధం లేదని ఆ భోగట్టా తీసుకురాలేదు.

(శ్రీ జి. లచ్చన్న :— ఓ. సి. పోస్టులలో బి సి.లు వచ్చే వాళ్ళు వున్నదా ?

(శ్రీ సి. జగన్నాథరావు :— వుంది.

## Construction of New Tahsil Building at Atmakur

89—

*8045–(C) Q–Sri K. Veera Reddy (Amarachintala):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Government aware of the need for a Tahsil Office Building at Atmakur;

(b) whether it is a fact that the present rented building is in a state of dilapidation;

(c) whether the construction of a New Tahasil Building at Atmakoor, will be taken up in the current year?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి) :—(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) భవన నిర్మాణాన్ని 1981–82లో చేపట్టటానికి వీలుగా రూ. 3,62,200/ల అంచనా వ్యయాన్ని నుంజూరు చేశారు. ఈ ఉత్తరువులు 6–8–1981 తేదీ గల రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 1251 జి. ఓ. లో జారీ ఆయ్యాయి

(శ్రీ ఎల్. అంజనేయులు :—అధ్యక్షా, అన్ని ప్రశ్నలకు సమాధానం 9- 10 am.
అవును అన్నారు. కాని అక్కడ మాత్రం బిల్డింగు కొరకు అడిగితే ఎగ్జిక్యూటివ్ యింజనీరు, పి. డబ్ల్యు. డి. సమాచారం రాలేదు అంటున్నారు. దానికి చర్య తీసుకుంటారా?

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—జి.ఓ. యిస్యూ అయిందంటే ఎగ్జిక్యూటివ్ యింజనీరును అడిగామంటే ఏమి సమాధానం చెబుతాడు? వారు వ్రాస్తే సమాధానం వ్రాపిస్తాను.

(శ్రీ పి. సుబ్బయ్య:—కొత్త భవనాల నిర్మాణానికి పుత్తర్వులు ఇచ్చారు. కాని స్టాఫ్‌ను వేయడం లేదు. కొత్త తాలూకాల్లో స్టాఫ్ లేక పరిపాలన నిర్వాహణ సరిగా లేదు. స్పెసిఫిక్‌గా అన్నప్పుడు 1978 లో ఎర్రగొండపాలెంలో కొత్త తహసిల్ ఆఫీసు ఏర్పడింది. క్లెరికల్స్టులు, ప్యూన్స్ కూడ ఎవరు లేరు. దానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది.

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ఇది బిల్డింగుకు సంబంధించిన ప్రశ్న.

(శ్రీ పి. సుబ్బయ్య :— తాలూకా ఆఫీసులకు బిల్డింగ్సు సాంక్షను చేశారు, పని చేసే మనుష్యులు లేకపోతే ఎట్లా? సరైన స్టాఫ్ నియామకం జరుగడం లేదు. దీనికి ఏలైడ్ క్వశ్చన్. ఎవేడ్ చేయడానికి చెబితే ఎట్లా? స్టాఫ్ లేకపోతే ఎట్లా? నేను స్పెసిఫిక్‌గా అడిగితే వారు సమాధానం చెప్పకుండా కూర్చుంటే ఎట్లా? ఇది పరిపాలనా? Minister cannot evade. This I am not putting any irrelevant question. It is connected with the proper functioning of the taluk. కొత్త తాలూకాలు ఏర్పాటు చేశారు, బిల్డింగ్సు కడుతున్నారు, దానికి స్టాఫ్ పేటర్న్ లేక అవస్థ పడుతున్నారు.

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ఇది బిల్డింగుకు సంబంధించిన ప్రశ్న. అది కూడ మహబూబ్‌నగరులోని ఆత్మకూరుకు సంబంధించిన ప్రశ్న. దానిలో స్టాఫ్ వుంటా, ప్యూన్స్ వున్నారా అంటే ఆ యిన్ఫర్మేషను లేదు, సెపరేట్ క్వశ్చన్ వేయమనండి.

(శ్రీ వి. కోటనాద్రీశ్వర రావు :—ప్రజలకు మరింత ఎక్కువ సేవ చేయడానికి వుద్దేశించి కొత్త తాలూకాలు ఆదరంగా ఫార్మ్ చేశారు, కాని కొత్త తాలూకా ఆఫీసు బిల్డింగ్సు లేవు. ఉయ్యూరులో చిన్న బిల్డింగులో పెట్టారు. చాలా యిరుకుగా వుంది. చక్కగా ఫంక్షన్ చేయడానికి లేదు. 45 పంచాయతీలు వున్నవి. వెంటనే వుయ్యూరు తాలూకా ఆఫీసు భవనం కట్టించే ప్రతిపాదనను ప్రభుత్వం చేపడుతుందా?

(శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషను ఆప్ గ్రేడింగ్ గురించి కేంద్ర ప్రభుత్వం 2.5 కోట్లు యిచ్చింది. దానిని 54 కొత్త భవనాలు కట్టడానికి 16 తహసిల్దార్ల క్వార్టర్సుకు 162 రెవిన్యూ యినస్పెక్టర్సు ఆఫీసు కం రెసిడెన్సుల కొరకు వంచి పెట్టడం జరిగింది. ఇంకా ప్రభుత్వం వద్ద వున్న వనరులతో యింకా కేంద్రమును అడిగి అన్ని తాలూకాల్లో భవనాలు పూర్తి చేయాలని చేకప్ చేస్తున్నాము ఆ పరిధిలో వారు చెప్పింది కూడ పరిశీలన చేస్తాము.

Starting of Electric Trains Between Hyderabad and Tirupathi

90—

8040-(E)-Q.-Sarvasri C. Janga Reddy (Shyamnet) N.S.N. Reddy (Visakhapatnam), P. Janardhana Reddy (Kamalpur), M. Yarraiah Reddy (Badrachalam-S.T.) and B. Narayana Swamy (Tekkali) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that State Government have requested the Central Government for starting Electric Trains Between Hyderabad and Tirupathi and between Hyderabad and Bombay; and

(b) if so, the stage at which it stands ?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ డి. కొండయ్య చౌదరి) :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు

(శ్రీ పి. జనార్ధన రెడ్డి :—ప్రశ్నలో అడిగాము కాబట్టి ప్రభుత్వము కోరిందా అని. ఇప్పటికైనా కోరితే బాగుంటుంది. కోరాలి అంటున్నాము.

(శ్రీ డి. కొండయ్య చౌదరి :—ఇదివరకు కోరినారా అంటే కోరలేదు అన్నాను. శాసనసభ కోరుమంటే కోరుతాము.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి :—మీరు కోరరా?

(శ్రీ డి. కొండయ్య చౌదరి :—హైదరాబాదు నుండి బొంబాయికి ఎలక్ట్రిక్ లైను అంటే వచ్చేది ఎప్పుడు, ఏమిటి?

L. A. Qs. Postponed From 5-11-1981.

Water Availability Below Nagarjuna Dam and Prakasam Barriage at Vijayawada

9—

*8350-Q.- Sri B. Niranjana Rao (Malleswaram) :— Will the Minister for Major Irrigation be pleased to state:

(a) the quantum of water available below the Nagarjuna Dam and Prakasam Barriage at Vijayawada;

(b) the amount of discharge of flood water every year at Vijayawada into the Sea and the average of last ten years; and

(c) whether there are any plans to impound the water that is going into see?

Sri G. V. SudhakaraRao :-Mr. Deputy Speaker Sir, if you kindly permit me to read the answer in English it will be convenient for me, because there are a great number of technical terms. With your permission propose to read the answer.

Mr. Deputy Speaker:—You can place it on the Table, because the answer is very exhaustive one. I will ask him to place it on the Table of the House.

Sri G. V. Sudhakara Rao:—If you insist that I should read only in Telugu, I will endeavour. It is his choice and your permission.

Mr. Deputy Speaker:—Do you want the salient features?

Sri B. Nirarjana Rao:—I could not follow what the Minister has said. I follow what you say.

(శ్రీ పి. సుబ్బయ్య:— లేన్డి అన్నరు పుంటే టేబులు మీద పెట్టడం మంచిదని స్పీకరుగారు రూలింగు యిచ్చి వున్నారు. టేబులు మీద పెడితే బాగుంటుంది.

Mr. Deputy Speaker:—That will be placed on the Table of the House.

Sri B. Niranjana Rao:—What is the amount of discharge of flood water at Vijayawada? What is the amount of water that is available at Vijayawada? It is a very simple question. Whether there are any plans to impound that water?

(శ్రీ జి. వి. సుధాకరరావు:— నిరంజనరావుగారు చాల సింపుల్ ప్రశ్న అంటున్నారు. కాబట్టి యిచ్చే సమాధానం సింపుల్‌గా లేకున్నా అనుబంధ ప్రశ్నలను సింపుల్ చేస్తాను.

(ఎ) కు సమాధానం నాగార్జునసాగరు దిగువన 75 వర్షంటు లభించగలదని అనుకున్నట్లయితే 220 టి. యం. సి. నీరు లభించగలదు. అందులో 104 టి.యం.సి నీరు భారీ, మధ్యతరహా, చిన్నతరహా నీటి పథకాలకు వినియోగించబడింది. మిగిలిన 116 టి. యం. సి. నీరు విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద లభిస్తుంది. మామూలుగా వరదలు వస్తే యిందులో కూడ కొంత నీరు వృధాకాకతప్పదు. అది సముద్రములోకి ప్రవహిస్తుంది.

(బి) గత పది సంవత్సరాలలో ప్రతి సంవత్సరం విజయవాడ వద్ద సముద్రములోకి ప్రవహిస్తున్న వరద నీటి పరిమాణం యీ క్రింది విధంగావుంది.

| సంవత్సరము | సముద్రములోకి ప్రవహిస్తున్న నీరు | |
|---|---|---|
| 1970–71 | 1728 | టి. యం. సి. |
| 1971–72 | 1008 | టి. యం. సి. |
| 1972–73 | 168 | ,, |
| 1973–74 | 1217 | ,, |
| 1974–75 | 978 | ,, |
| 1975–76 | 2582 | ,, |

| (1) | | (2) |
|---|---|---|
| 1976-77 | 1988 | టి. యం. సి. |
| 1977-78 | 640 | ,, |
| 1978-79 | 1868 | ,, |
| 1979-80 | 885 | ,, |

గత పది సంవత్సరాలలో సగటున ప్రవహించిన నీరు 1208 టి. యం. సి. సి. కి సమాధానం.....

Mr. Deputy Speaker:— Mr. Niranjan Rao, are you satisfied ?

Sri B. Niranjan Rao :— What is going into the sea is a fact. In these circumstances, whether the Government propose to construct Pulichintala Dam between Prakasam Barrage and Nagarjunasagar Dam, because obviously some water is going into the sea. Why not the Government take up construction of Pulichintala Dam.

(శ్రీ) జి. వి. సుధాకరరావు :— అధ్యక్షా, యింత నీరు వున్నదని చెప్పి నప్పుడు, నీరు లేదని ఒక ప్రక్కన, వున్న నీరు సముద్రములోకి పోతుందని రెండవ ప్రక్కన ప్రజలు గౌరవ సభ్యులు బాధపడుతున్నప్పుడు, సి, కి సమాధానం చెప్పకపోతే గౌరవ సభ్యులు తృప్తిపడరు అనుకుంటాను. సి, కి సమాధానం చెప్పి ఆ తరువాత చెబుతాను. ఎందుకంటే ప్రశ్న వేసినప్పుడు సమాధానం పూర్తిగా రావాలి, సి, కి సమాధానంచెప్పిన తరువాత అడుగవలసి వుంటుంది.

9-20 am

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:— ప్రశ్నలోని సి భాగమునకు కూడా మంత్రిగారు సమాధానం చెబితే తరువాత మేము అనుబంధ ప్రశ్నలు అడగడానికి బాగుంటుంది.

(శ్రీ) పి. సుందరయ్య:—విజయవాడ బ్యారేజి దగ్గర ఎంత నీరు సముద్రంలోకి పోతుందని ప్రశ్న అడిగారు. ఇప్పుడు పోతున్న మాట వాస్తవమే. మనవైన కడుతున్న ప్రాజక్టులు పూర్తి అయిన తరువాత ఎంత నీరు విజయవాడ దగ్గరకు వస్తుందని అడిగితే బాగుండేది. దీనికి శ్రీశైళ్ళ దూరంలో పులిచింతల ఉంది. మనవైన కడుతున్న ప్రాజక్టులు పూర్తి అయితే పులిచింతల దగ్గర ఎంత మిగులుతుంది. దానిని అక్కడ ఆపుచేయగలము. ఆ కృష్ణా జలాలకు సంబంధించిన ఆ వివరాలన్నీ రేపు పార్టీ నాయకులను పిలిచి చెబితే అది పులిచింతలలో కట్టాలా, మరెక్కడ కట్టాలి అనే విషయం ఆలోచించవచ్చు. ఇప్పుడు దీనివల్ల ఏమి ఉపయోగమో అర్థం కాదు. I am asking the Minister to give all the information Let the Minister supply everything.

(శ్రీ) జి.వి. సుధాకరరావు:—సి కి సమాధానం—ప్రధానంగా ఈ దిగువ కారణాలవల్ల విజయవాడవద్ద మిగులు నీరు సముద్రంలోకి ప్రవహిస్తున్నది:—

(1) 75 శాతం నీటి లభ్యతనుబట్టి ఒక్కొక్క రాష్ట్రానికి నీరు కేటాయించబడింది. కనుక ఒక్కొక్క రాష్ట్రానికి 75 శాతం లభ్యతనుబట్టి కేటాయించిన నీటికంటె ఎక్కువ నీరు ప్రతి 4 సంవత్సరాలలోను 2 సంవత్సరాలలో లభ్యం కాగలదు. ఈ మిగులు నీరు సముద్రంలోకి ప్రవహిస్తుంది.

(2) ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు 75 శాతం లభ్యతను బట్టి తమకు కేటాయించబడిన నీటిని పూర్తిగా వినియోగించుకోలేదు. వాటికి చెందిన అనేక ప్రాజెక్టులు నిర్మాణదశలో వున్నాయి. కొన్నింటిని ఇంకా చేపట్టనే లేదు. నిర్మించబడిన ప్రాజెక్టుల క్రింద కూడా ఆయకట్టు పూర్తిగా అభివృద్ధి కాలేదు. ఫలితంగా కేటాయించబడిన నీటిలో కొంత భాగం మాత్రమే వినియోగించబడుతున్నది. వినియోగించకుండా వుండిపోయిన ఈ రెండు రాష్ట్రాల జలాలు, ఆంధ్రప్రదేశ్ జలాలు మిగులు జలాలు ప్రతి 4 సంవత్సరాలలోను 2 సంవత్సరాలలో సముద్రంలోకి ప్రవహిస్తాయి.

ప్రవాహం ఎగువనగల ప్రాజెక్టుల క్రింది ఆయకట్టు పూర్తిగా అభివృద్ధి చెందినపుడు కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ చేసిన కేటాయింపు ప్రకారం సమ్మకంగా నీరు లభించగల సంవత్సరంలో కృష్ణా డెల్టాకు కావలసిన మేరకు ఈ మిగులు జలాలు సరిపోతాయి. నీటి లభ్యత, దాని వినియోగానికి సంబంధించిన వివరాలను తెలుసుకునే నిమిత్తం ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం ఆ విషయాన్ని పరిశీలిస్తుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— పైన మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోకపోవడంవల్ల ఇక్కడికి మిగులు నీరు వస్తున్నదని మంత్రిగారు చెప్పారు. భవిష్యత్తులో వారు వారి ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటే విజయవాడ బ్యారేజి క్రింద ఆధారపడినటువంటి ఆయకట్టు దెబ్బతినే పరిస్థితి ఉంది కాబట్టి పులిచింతల దగ్గర రిజర్వాయర్ కట్టవలసిన అవసరం ఉంది. కాబట్టి దానిని పరిశీలించి ఆ పథకాన్ని చేబట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—నాగార్జునసాగరు ప్రాజెక్టు కట్టకముందు కోసలా కమిటీవారు పులిచింతల గురించి 1951లో రిక మెండు చేయడం జరిగింది. తరువాత పులిచింతల దగ్గర కట్టవలసిన అవసరం లేదని చెప్పడానికి 3, 4 కారణాలు ఉన్నాయి. నిపుణులు ఎవరూ పులిచింతలకు పెద్ద ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పులిచింతల రిజర్వాయరు కడితే 16 టి.ఎమ్.సి. నీరు ఎవాపరేషను ఉంటుంది. ఆ 16 టి.ఎమ్.సి. వాటర్ ఎవాపరేషనుకు సరిపోయేదానికి ట్రిబ్యునల్ వారు నీరు కేటాయించడం జరుగలేదు. నాగార్జునసాగరు ఎడమ కాలువ క్రింద ఉన్న ఆయకట్టు ప్రధానంగా మునుగుతుందని, అది నాగార్జునసాగర్ ఆయకట్టులో ఉంది కనుక అట్టి భూమిని వృధాగా ముంచివేయడం మంచిది కాదనేది రెండవ అభిప్రాయం. 3. వ ఆయకట్టు అయితే పులిచింతల క్రింద వస్తుందో అది ఇదివరకే నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టులో ఉంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—పోచంపాడు దగ్గర కట్టవలసినది రిజర్వాయరు మాత్రమే, డామ్ కాదు. దాని క్రింద ఫర్దర్ ఆయకట్టు గురించి కాదు మేము అడిగింది. ప్రకాశం బ్యారేజి దగ్గర ది క్వాంటమ్ ఆఫ్ వాటర్ దట్ విల్ బి ఎవైలబుల్ దానిని సేఫ్‌గార్డు చేయడానికే మేము రిజర్వాయరు అడుగుతున్నాము. పులిచింతల దగ్గర డ్యాము కడితే, రిజర్వాయరు కడితే నాగార్జున

సాగరు ఎడమ కాలువ క్రింద కొన్ని భూములు మునిగిపోతాయని అంటున్నారు. మునిగితే కొన్ని వందల ఎకరాలు మునగవచ్చు. క్రింద 18 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. దానిని స్టెబిలైజు చేయాలి. దానిని దృష్టిలో ఉంచుకొని మంత్రిగారు సరూపానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి వి. సుధాకరరావు :—సుబ్బింగా శ్రీశైలం రిజర్వాయరును ఇరిగేషను రిజర్వాయరుగా మార్చిన తరువాత శ్రీశైలం దగ్గరకు నీరు రావడం తగ్గి అటు రాయలసీమకో ఇటు తెలంగాణా ప్రాంతానికో నీరు పోయి చివరకు వచ్చే నరికి కృష్ణా డెల్టావారు దెబ్బ తింటారేమోనన్నే భయం, ఆందోళన వారికి ఉంది. అది మేము గ్రహిస్తున్నాము. కృష్ణా డెల్టా వారు వాడుకున్నప్పటికి కూడా కృష్ణా డెల్టాకి కావలసినది 160 టి.ఎం.సి నీరు. దీనికి కావలసిన నీరు ఇంకా ప్రవహిస్తూనే ఉంటుంది. తరువాత గోదావరి డైవర్షన్ నుంచి వచ్చే వాటర్ నుంచి వచ్చే 45 టి.ఎం.సి. అది పులిచింతల పైనుంచి వస్తుంది కాబట్టి ఈ 45 టి.ఎం సి. కృష్ణా డెల్టాకి ఆదుకుంటుంది. అందుచేత ఈ ప్రాజెక్టు లేకుండానే కృష్ణా డెల్టాకి నీరు అందుతుంది.

శ్రీ బి. నిరంజనరావు:— మిగిలిన నీరు ఇంపౌండు చేసేదానికి రిజర్వాయరుగాని డామ్ గాని కడతారా ఎక్కడ సముద్రములోనికి పోయేనీరుకి?

శ్రీ జి.వి. సుధాకరరావు:—సముద్రంలో పోయే నీరు గురించి చెప్పాను. అన్ని సీళ్ళ కట్టుదిట్టాలు జరిగినప్పుడు అప్పటికి కృష్ణా డెల్టాకి సరిపోయే నీరు ఉంటుందని చెప్పాను. కొద్దిగా మాత్రం తక్కువ పడుతుంది. దానికి గోదావరి డెల్టా నీరు కృష్ణా డెల్టాకే ఉపయోగపడతాయి.

Mr.Deputy Speaker:— Next Question No 28 is postponed as per the request of the Member. Now we will take up Short-Notice Questions.

## Short notice Questions and Answers
## Establishment of Allumina Plant in Andhara Pradesh

90—A

S. N. Q. No. 8898-J :— Sri K. Govinda Rao (Anakapalli) :—Will the Minister for Major Industries be pleased to state:

(a) whether any decision has been taken in respect of the Allumina Plant to be set-up in Andhra Pradesh; and

(b) if so, the details thereof?

శ్రీ ఎం. బాగా రెడ్డి :—

(ఏ) (బి) కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తుది నిర్ణయం ఏదీ చేయలేదు. ఈ విషయం గురించి రష్యాతో సంప్రదించడం జరుగుతున్నది.

అధ్యక్షా, ఈ ప్రశ్న అడిగినందుకు నిజంగా గోవిందరావు గారిని అభినందిస్తున్నాను. ఇది ఎప్పుడో ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చి ఆంధ్రరాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నటువంటి ఈ ఫ్యాక్టరీ ఇంతవరకు పని కూడా ప్రారంభం కాకపోవడం చాల విచారకరమైన విషయం. మాకు 700 ఎం. ఎం. కాకైనాటు ఈస్టుకోస్టులో ఉంది. యురేనియమ్ ప్రాజెక్టు పని అప్పుడే ప్రారంభం అయింది. దీనికి ఇంతవరకు ఎలస్యమైన కొన్ని ప్రయత్నాలు చేశాను. ఆగస్టు 1981లో గనులు మరియు స్టీలు మినిష్టరు అయిన ప్రణమ్ ముఖర్జీగారికి ఒక పెర్సనల్ లెటర్ వ్రాయడం జరిగింది. సెప్టెంబరు 8 లో పి. వి. నరశింహా రావుగారికి ఒక లెటరు వ్రాశాను. ఆక్టోబరులో నేను వెళ్లి పెర్సనల్‌గా ప్రణమ్ ముఖర్జీగారితో మాట్లాడడం జరిగింది. ఇది ఇంకా ఎలస్యము అయితే బాగుండదని చెప్పడం జరిగింది. వారు పి. వి. నరశింహారావుగారు టూరులో ఉన్నారు వారు వచ్చిన తరువాత మాట్లాడతాము అన్నారు. వారు వచ్చిన తరువాత చెప్పడం జరిగింది. నవంబరులో పి. వి. నరశింహారావుగారితో చర్చించడం జరిగింది. వారు వెంటనే ప్రణమ్ ముఖర్జీగారికి ఫోను చేసి దీనికి ప్రయారిటీ ఇవ్వాలని చెప్పడం జరిగింది. కోటి రూపాయలు కేటాయించడం కూడా జరిగింది. దీనిలో ఇంత వరకు డిలే జరిగినా ఇప్పుడు కొంత ఆశాజనకంగా ఉంది. ఇప్పుడు కొంత మూవ్ అవుతున్నట్లు కనిపిస్తున్నది.

(శ్రీ) జి. సుందరరామయ్య :— అల్యుమినా ఫాక్టరీకి అక్కడ పవర్ సప్లయికోసము కేప్టివ్ పవర్ ప్లేషను కట్టాలని అది కట్టడం జరగలేదని అది లేకుండా ఉంటే వృధా అవుతుందని ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

Sri M. Baga Reddy:— Sir, it is a part of the Scheme.

(శ్రీ) కె. గోవిందరావు :— ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చినప్పటికి ఇంతవరకు అది జరగక పోవడానికి కారణం ఏమిటి ఇబ్బందులు ఏమిటి? మాకు తెలిసిన విషయం ఏమిటంటే మనవంతు డబ్బు మనం ఇవ్వడానికి సిద్ధముగా లేము కాబట్టి ఇది ఆలస్యము అవుతోందని వార్తలు వస్తున్నాయి, నిజమా?

(శ్రీ) ఎం. బాగారెడ్డి :— ఇది సెంట్రల్ ప్రాజెక్టు రష్యన్ ఎయిడ్‌తో చేయాలని భారత ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. సోవియట్ రష్యాలో అక్కడ వారి ప్రభుత్వ చర్చలలో వారు 15, 20 పర్సంటు మెషినరీకి మాత్రమే ఇస్తామని చెప్పడం జరిగింది. మిగతా 80 శాతము ప్రొవైడు చేయడానికి అవకాశము లేదని చెప్పారు. ఎయిడు ఎక్కువ చేయమని 6వ ప్లానులోనే కాకపోయినా 6వ ప్లానులో మొదలు పెట్టి 7వ ప్లానులో అయినా పూర్తి చేసేదానికి చూడమని చెప్పడం జరిగింది.

(శ్రీ) జి. లచ్చన్న :—ఇనతా గవర్నమెంటు కాలములో అల్యుమినా పోర్జెక్టుపై రెండు ప్రతిపాదనలు జరిగాయి ఒరిస్సాలో ఉన్న పోర్జెక్టు ఫీజిబిలిటి రిపోర్టు వచ్చినదని అది పూర్తి అయినదని అన్నారు. మరి మన పోర్జెక్టు కొరకు మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్య ఏదైనా ఉన్నదా?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—అచ్చన్నగారు అన్నట్లు యురేపియా పోర్సిలెక్టు వారు కన్‌స్ట్రక్షన్ స్టార్టు చేయడానికి కారణం అప్పుడు పట్నాయక్ గారు అక్కడే ఉండి వారు స్వయంగా శ్రద్ధ తీసుకుని ప్రెంచి గవర్నమెంటుతో ఎగ్రిమెంటు తీసుకుని 100 పర్సంటు ఎయిడు ప్రెంచి గవర్నమెంటు ఇచ్చేదానికి తయారయింది కాబట్టి భారత ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పోర్సిలెక్టుస్టార్టు అయింది ఇది కేంద్ర సెక్టారులో ఉన్న పోర్సిలెక్టు కాబట్టి ఇబ్బందులు అన్ని కేంద్రంలో ఉన్నాయి.

(శ్రీ కె. ని. అర్. ఎస్. పద్మనాభరాజు :—ఆసలు అక్కడి ఖాక్సైటు రష్యా తీసుకుని వెళ్లాలనే అభిప్రాయం ఉందనేది ప్రభుత్వానికి తెలసిందా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—అటువంటిది ఏమీ లేదు.

9-40 a.m.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు):—లోగడ మంగళూరులో క్లోర్ల ప్లాంక్టరీ అతి కష్టం మీద పెట్టినామన్నారు. ఈ రాష్ట్రంలో యెప్పుడూ కాంగ్రెసు ప్రభుత్వమే ఉంటూ కేంద్రంలో యిందిరానాయకత్వానికి అనుగుణంగా ఉన్నప్పటికి యీ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, సవతితల్లిప్రేమ చూపిస్తోందనే అభిప్రాయం ప్రజలలో పాతుకుపోయింది. నేను మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే మీరు పర్సనల్‌గా దీనికి గట్టి ప్రయత్నం చేస్తే యిది సాధ్యం అవుతుంది. ప్రస్తుత ప్రధానమంత్రి మన రాష్ట్రం నుంచి పార్లమెంటు మెంబరుగా ఉన్నారు. కనుక మీరు ఈ అల్యూమినియం ప్లాంట్ తప్పనిసరిగా వచ్చేటట్లు కృషి చేసి దానిని సాధించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎం. భాగారెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. మేము అల్యూమినియం ప్లాంట్ గురించి అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నాము, చేస్తాము.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—రష్యన్ గవర్నమెంటు మిషనరీ యిస్తుందని అన్నారు. మనకు డబ్బులు లేని పర్యవసానంగా యీ ప్లాంట్‌ను చేపట్టలేదు. యింకా దీనికి అదనంగా డబ్బు యివ్వాలని రష్యా గవర్నమెంటుకు ప్రపోసిమని మంత్రిగారు అన్నారు. ఆ గవర్నమెంటు దానికి జవాబు యిచ్చిందా ? లేదా? దానిని తొందరగా ప్రారంభించేందుకు పరిశీలింపచేస్తారా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—గౌరవ సభ్యులు విఠల్ రెడ్డి గారు చెప్పినట్లు వ్రాయడం కాదు. జూన్ 28 వ తేదీన కాన్ఫరెన్స్‌లో యీ ఫారిన్ ఎఫైర్ మినిష్టరుగారు యీ విషయం చర్చించి యీ మిషనరీతో పాటు కొంత ఫైనాన్సియల్ ఎసిస్టెన్స్ యిస్తే బాగుంటుందని ప్రపోజ్ చేసారు. కాని వ్రాయడం అనే సమస్య రాలేదు. పి.వి. గారితో మాట్లాడినప్పుడు ఆయన ప్రయత్నం చేస్తానని చెప్పివారు.

Winding up of Setwin Organisation

90—B

S. N. Q. No. 8898–R: Sarvasri Ch. Rajeswara Rao, (Sircilla) D. China Mallaiah, (Rayadurg):—Will the Minister for Cultural Affairs be pleased to state.

(a) whether Setwin Institution is being wound up for want of adequate funds and proper management;

(b) will the State Government Institute an enquiry into the failures of this Institute; and

(c) the steps taken by the State Government to provide alternate employment?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—

(ఎ) లేదండీ.

(బి) (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు ఎ. కు సమాధానం నో అన్నారు చాలా సంతోషం. కాని యీ సెట్విన్ సంస్థలో ముఖ్యంగా బస్సులు నడుపుకోవడానికి ఉన్నటువంటి నిరుద్యోగులుగా అందులో ఉద్యోగులు చాలా బస్సులు నడుపుకోలేకుండా బస్సులను వదిలివేయడం, బస్సులు చెడిపోతూ ఉండడం, బస్సులకు సంబంధించి డబ్బులు మరల బ్యాంకులో కట్టలేని పరిస్థితి రావడం, అందువల్ల వారంతా నిరుద్యోగులుగా ఉండడం అనే విషయం పత్రికలలో వచ్చింది. నాకు కూడా తెలుసు. ఈ పరిస్థితిని బాగుచేయడానికి కాని పునరుద్ధరించడానికి కాని అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే యే చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మొన్ననే కొంతమంది వర్కర్స్ అక్కడ వారికి కల్గుతున్న యిబ్బందులు, యీ బండ్లు తిరుగుతున్న తీరులో వారి అభిప్రాయాలు అన్ని నాకు తెలియజేయడం జరిగింది దాని మీద వెంటనే తగిన విచారణ జరిపి ఒక వారం రోజులలోగా వారికి సంతృప్తికరమైన నిర్ణయం తీసుకుంటామని నేను అభిప్రాయ పడి దానికి కావలసిన ఉత్తర్వులు యిమ్మని డైరెక్షన్ యివ్వడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారి దృష్టికి వచ్చినాయని అందుకు తగిన ఉత్తర్వులు యిచ్చినామని అన్నారు. ఆ దృష్టికి వచ్చిన విషయం యేమిటి? ఆ ఉత్తర్వులు యేమిటి?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పుడు వారేదైతే అన్నారో ఆ విషయం నా దృష్టికి వచ్చింది. దానిమీద వారిసినామని చెప్పినాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఈ సెట్విన్ సంస్థలో పని చేస్తున్న కండక్టర్లు యెవరయితే ఉన్నారో వారిని ఉద్యోగం నుంచి తొలగించి, తొలగించి

నట్లు ఉత్తర్వులు యివ్వకుండా వారిని గేటు నుంచి లోపలకి రానివ్వకుండా బస్సులు తీసుకొని వెళ్లనివ్వకుండా పోతున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? రాకపోతే కనీసం ఈ యిన్స్పెక్షన్ తీసుకొని దానిని సెట్రైట్ చేసేందుకు ప్రయత్నం చేస్తారా ? దాని మేనేజింగ్ డైరెక్టరు చైర్మన్ పైన కొన్ని ఆరోపణలు చేస్తూ వారు పరిశుభ్రానికి యిచ్చిన విజ్ఞప్తులు మంత్రిగారికి అందినాయా ? అంటే యే చర్యలు తీసుకున్నారు ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—దీనిని గురించి కొంత వివరించవలసి వుంది. ఈ సెట్విన్‌లో మేక్సీ బస్సులు 50 ఉన్నాయి. మినీ బస్సులు 88 ఉన్నాయి. ఈ 88 మినీ బస్సులు యిది స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీము కింద వాటిని నడుపుతున్న డ్రైవర్లకు బదిలీ చేసి ఆ హక్కులు, ఆ ఓనర్‌షిప్ వారికి యిచ్చే ఒక కమిటీని పెట్టి వారి దగ్గర నుంచి డబ్బు రాబట్టే పద్ధతిలో ఆ రకంగా దానిని యేర్పాటు చేయాలని అనుకున్నాము. ఈ మేక్సీ 50 బస్సులు కూడా ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. తరపున వారి ఆధ్వర్యాన నడపబడుతున్నాయి. ఆ రకంగా డ్రైవర్స్‌కు బదిలీ చేసే సందర్భంలో కొంతమంది కండక్టర్లకు కలిగిన యిబ్బంది, వారికి ఉద్యోగం లేని పరిస్థితి వారికి యే విధంగా అందులో వచ్చిందనేది అది దర్యాప్తు చేసి వారికి యిబ్బంది లేకుండా చేయవలసిన బాధ్యత ఉంది. చేస్తాము.

శ్రీ బి. మల్లీందర్రావు (సికింద్రాబాదు) :—ఈ సెట్విన్ కండక్టర్స్ ఫ్రీడ్ చేసినారని వారిని తీసివేసిన మాట నిజమేనా ? ఎందుచేతనంటే బస్సులలో కండక్టర్స్‌ను నియమించినప్పుడు వారిని రూల్సు లేకుండా నియమించినారు. లారీ డ్రైవర్లను డ్రైవర్లుగా వేసి వారు రఫ్‌గా డ్రైవ్ చేస్తున్నారని యీ సెట్విన్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీములో యిచ్చిన మినీ బస్సుల పైన ఫ్రీడ్ చేసిన వారిని తీసివేసిన మాట వాస్తవమా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అట్లా అనేకమైన కారణాలు, పరిస్థితులు ఉండవచ్చును. ఏమైనా వారికి ఉద్యోగాలు పోతే వారు అవి పోకుండా చూసుకోవాలి. వారికి యింకొక రకంగా అవకాశం కల్పించాలి. ఆరోపణలు అని వ్యక్తిగతమైన ఆరోపణలు విషయం పై నేను ప్రత్యేకమైన దృష్టిని పెట్టుకోదలచుకోలేదు. నా మనస్సులో ఉన్నది వారు యెట్లాగైనా పనిలో ప్రవేశించాలని . . . .

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ఈ సెట్విన్ వ్యవహారాల గురించి కేబినెట్ సబ్ కమిటీని వేశారా ? వేస్తే దీనికి రిపోర్టు వచ్చిందా ? వస్తే దానిని యెప్పుడు అమలుపరుస్తారు? సెట్విన్ వ్యవస్థలో ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ క్రియేటు చేసే దానికి యేర్పాటు చేసుకున్నాము కదా. అయితే దీనిలో ఎస్. టి. ఎస్. సి. బి. సి. కి రిజర్వేషన్ పాటిస్తున్నారా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఈ విషయంలో కేబినెట్ సబ్ కమిటీని వేసిన మాట వాస్తవమే. అయితే ఆ కమిటీ తాలూకు నిర్ణయాలు యింకా పూర్తి కాలేదు. అందువల్ల దాని గురించి ప్రస్తుతం చెప్పలేను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారు కేబినెట్ సబ్ కమిటి మీట్ అయిందా అని అడుగుతున్నారు.

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :—మీట్ అయింది. ఒకసారి కాదు. రెండు సార్లు మీట్ అయింది. ఇంకా మీట్ కావలసి ఉంది. మీట్ అయి నిర్ణయాలు చేసిన తర్వాత మీకు అవన్నీ కూడా నివేదిస్తాను.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి.— రిజర్వేషన్ గురించి చెప్పలేదు.

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :— మేము మొన్ననే చాలా స్పష్టంగా ఉత్తర్వులు యివ్వడం కూడా జరిగింది. అది రూలు ఆఫ్ రిజర్వేషన్‌కు కూడా వర్తిస్తుంది. అది పాటించకపోతే మంచిది కాదని స్పష్టం చేయడం జరిగింది.

(శ్రీ) జి. లచ్చన్న:— మీరు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోతే మంచిది కాదని సలహా యిచ్చామన్నారు. కాని వారు దానిని పాటించకపోయినప్పుడు దానిమీద తగిన చర్య తీసుకొని పాటించేటట్లు చేయగలరా? ఈ వెట్వెన్ సంస్థ నుంచి గవర్నమెంటుకు ఫైనాన్షియల్‌గా తమకు ఉన్న యిబ్బందులను గురించి వివరిస్తూ ఒక రిపోర్టు పంపించివారా? వారు అదనంగా ఫైవాన్స్ ఎలాట్‌మెంట్ కావాలని అడిగినారని పత్రికలలో వచ్చింది. అటువంటిదేమైన వచ్చిందా? వస్తే ఆ ఫైనాన్షియల్ ఎయిడ్ కావాలని ప్రభుత్వాన్ని యెంత కోరినదో చెబుతారా?

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :— ప్రభుత్వం గత సంవత్సరం రూ. 30 లక్షలు స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద యివ్వడం జరిగింది. అయితే యీ సంవత్సరం రూ. 20 లక్షల వరకు దాదాపు యిచ్చినాము. వారు రూ. 70 లక్షలవరకు కావాలని అడిగినారు. ఇంకొక రూ. 15 లక్షల రూపాయలు యిచ్చాలని ఉద్దేశ్యపడుతూ ఉన్నాము. కొద్ది రోజులలోనే దానికి ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుంది. ఇది కాకుండా రిజర్వేషన్ విషయంలో యిదమిద్దంగా ఆనేది మరల ప్రత్యేకించి తెప్పించుకుంటూ తరచు వస్తున్న అనుమానాలను అనుసరించి యేదైనా రిజర్వేషన్ ఉండి తీరాలని ఆది విధిగా పాటించాలనిఉత్తర్వులు యివ్వడం జరిగింది. అయితే యింతవరకు 6,500 మందికి ట్రయినింగ్ యిచ్చినాము. ఈ 6,500 మందిలో రిజర్వేషన్ ప్రకారం యింతవరకు యెంతమందికి యిచ్చిందనేది తెప్పించి కావాలంటే గౌరవసభ్యులకు అందచేస్తానని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. గోవిందరావు:— ఇప్పుడు యీ వెట్వెన్ బస్సులకు సంబంధించి నంతవరకు అనేకమైన యిబ్బందులు, నష్టాలు కల్గుతున్న సందర్భంగా యీ బస్సులను ఆర్.టి.సి. కి యెందుకు హేండోవర్ చేయరు? ఆ వర్కర్స్‌కు యే విధమైన నిరుద్యోగం లేకుండా ఆ బస్సులను, సిబ్బందిని ఆర్. టి. సి. కి అప్పగిస్తే బాగుంటుంది. అది ఆలోచిస్తారా?

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :— అందులో పని చేస్తున్న కార్మికులు, డ్రయివర్స్, వారికే బస్సులను తిరిగి యిచ్చి స్వంతము చేస్తారనే తలంపుమీద వారు ముందుకు వచ్చారు. ఆర్.టి.సి. కి యివ్వవలసిన అవసరం లేదు. వారికి యివ్వవలసినంత అగత్యము ఏమయినా వస్తే అపుడు ఆలోచన చేయవచ్చు. 9-50 a.m.

Centenary of Widow Marriages

90–C

S. N. Q. No. 8899–R:—Sarvasri Gouthu Latchanna and P. Janardhan Reddy (Kamalapur):–Will the Minister for Women Welfare be pleased to state:

(a) whether the Government is aware of the fact that the Hithakarini Samajam, Rajahmundry is celebrating the "Centenary of Widow Marriages" at Rajahmundry on 11–12–1981; and

(b) if so, whether there is any proposal to commemorate the memory of its founder Late Sri Kandukuri Veeresalingam, who did women service to the society as a whole and particularly to Woman's emancipation?

శ్రీ శిశు సంక్షేమ శాఖ సహాయమంత్రిణి (శ్రీమతి ఎం. ఎన్. విజయ లక్ష్మి దేవి) :—

(ఏ) అవునండి.

(బి) రాజమండ్రి కందుకూరి వీరేశ లింగం ప్రభుత్వ సదనంలోని ఒకరికి 11–12–81న వివాహం చేయడానికి ఏర్పాట్లు చేశారు. మరో ఇద్దరు స్త్రీల వివాహాలు చేయాలని నిర్ణయించారు. అందునిమిత్తం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ సదనానికి భవనం నిర్మించాలని కూడ సంకల్పించారు. దాని ప్లానులు, అంచనాలు అందాయి.

శ్రీ జి. లచ్చన్న :—నేను వేసిన ప్రశ్నలో మొదటి భాగానికి 'ఎస్' అన్నారు. రెండవ భాగానికి సంబంధించి సమాధానము సరిపోవడం లేదు. కందుకూరి వీరేశలింగం గారు చేసిన సర్వీసుకు ముఖ్యంగా ప్రభుత్వము పట్టాన వారికి తగినటువంటి అంటే వారు చేసిన సేవకు గుర్తింపుగా చేయబోయే కార్యక్రమాలు వీరేశలింగం గారి సంస్మరణ ఉత్సవాలు జరిపే ప్రతిపాదన ప్రభుత్వ స్థాయిలో వుందా అంటే సరియైన సమాధానము లేదు.

శ్రీమతి ఎం. ఎన్. విజయలక్ష్మిదేవి :—క్లీన్‌గా చెప్పాను. ప్రత్యేకంగా స్త్రీ జనోద్ధరణకు వారు చేసిన సేవ అందరికి తెలుసు దానిని దృష్టిలో పెట్టుకొని ఇపుడు వారు నెలకొల్పినటువంటి కె. పి. స్టేట్ భవనము చాలా శిథిలావస్థలో వుంది. దాని పునరుద్ధరణ చేయుటకొరకు రు. 10 లక్షల రూపాయలు బడ్జెటులో కేటాయించాము. ఆ భవనానికి అదే రోజున శంకుస్థాపన చేసి, దానిని పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. స్టేట్ హోంను ఏ ఏ ఆదేశాలతో వారు నెలకొల్పారో వాటికనుగుణంగా మేము అక్కడున్న ఇన్‌మేట్స్‌కు కార్యక్రమాలు చేస్తూనే వున్నాము. హితకారిణి సమాజం వారు సుమారు 100 వితంతు వివాహాలు చేయాలని నిర్ణయించారు మేము కూడా ముగ్గురు వితంతువులకు వివాహము చేయాలని నం ల్పించాము.

(శ్రీ) జి. లచ్చన్న :—చాలా సంతోషము. 10 లక్షలు కేటాయించామని అన్నారు. 100 వివాహాలను చేసే కార్యక్రమం రోజున ఈ దంపతులకు పునాది రాయి వస్తుందా ?

(శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మి దేవి :—తప్పకుండా అదేరోజున లక్కీ డ్రా ద్వారా ఎంపిక జరుగుతుంది.

Short notice quest on postponed from 16-11-1981
Incentives to Sugar Cane Growers

80—A

Short Notice Question No. 8898-F: Sarvasri K. Govinda Rao, Ch. Rajeswara Rao, Poola Subbaiah, V. Sobhanadreeswara Rao, P. Janardhan Reddy, S Jaipal Reddy K. Satyanarayana:—Will the Minister for Sugar Industry be pleased to state:

(a) The price fixed for the Sugar Cane for 1981–82 crushing season; and

(b) the incentives proposed to be extended to Sugar Cane Growers who supply cane to the Sugar Factories in our State?

చక్కెర పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ టి. జాలాగౌడు)

(ఎ) 1981-82 కు చెరకు ధరను నిర్ణయిస్తూ కేంద్రప్రభుత్వ వుత్తరువు లేవీ రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదు.

(బి) పోత్సాహకాల మంజూరుకు సంబంధించి ఒక విధమైన విధానం ఏదీ ప్రకటించలేదు. అందువల్ల, ఈ సమస్యను ఆయా ఫ్యాక్టరీలకు వదలివేయ బడింది. వారు అవసరమని సాధ్యమనితలచినట్టి పోత్సాహకాలను ఇవ్వవచ్చును.

(శ్రీ) కె. గోవిందరావు :—చాలా ఆశ్చర్యకరంగా వుంది ఏ ఫ్యాక్టరీలకు ఆయా ఫ్యాక్టరీలవారే నిర్ణయించుకొమ్మని వారికే వదలివేయడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వము వారు నిర్ణయించి రు. 180లు పైన మీరు ఏమి చేయదలచుకుంటే అది చేయండని ఆయా యూనిట్స్‌కు విడిచివేయడం చాలా విడ్డూరమైన విషయం. ప్రభుత్వమునకు కనీసం కోపరేటివ్ సెక్టారుకు తన చేతిలోవున్న న్యాయమైన గిట్టుబాటైన ధరను నిర్ణయించుటకు వచ్చిన కష్టమేమి ?

(శ్రీ) టి. జాలాగౌడు :—కోపరేటివ్ సెక్టారు ఫ్యాక్టరీలపైన గాని, ఇతర ఫ్యాక్టరీలకు కూడా రు. 200లు కనీస ధర యివ్వాలని, సీజన్ ఇంతకుముందే స్టార్టు అయిందని కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము. అయినా, లాస్టు ఆయర్ ఇచ్చిన రు. 180లు అదే ఇవ్వాలని అన్నపుడు దానిని గురించి మేము లాస్టు ఆయర్‌లో 8.66 రికవరీపైన పడయితే రు. 185లు యిచ్చారో, దాన్ని ఫ్యాక్టరీల వారిని పిలిపించి అది చెప్పడం జరిగింది. తుది నిర్ణయం యింకనూ జరగలేదు.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—చాలాచోట్ల షుగర్ ఫ్యాక్టరీలు స్టార్ట్ అయినాయి. సీజన్ స్టార్ట్ అయింది. మొన్న వివిధ ప్రాంతాల నుండి చెరకు

రైతులు వచ్చినపుడు మంత్రి గారిని, బాగారెడ్డి గారిని మేము కలిశాము. మీరు నిర్ణయం నాలుగు రోజులు అలస్యముగా తీసుకొన్నచో, కోపరేటివ్స్‌కు, ప్రభుత్వ సుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించినంత వరకు మీరు నిర్ణయించిన ఆ నిర్ణయం ఆ ఫ్యాక్టరీలపై బైండింగే. కాని ప్రయివేటు ఫ్యాక్టరీలలో చెరకు తోలవలసిన రైతులు అయోమయ పరిస్థితిలో వున్నారు. క్యాబినేట్ సబ్ కమిటి త్వరలో నిర్ణయం చేస్తుందని అనుకొన్నాము. దీని విషయమై మేము కాలింగ్ నోటీసు ఇచ్చాము కాని దానిని ఎస్.ఎన్ క్యు. క్రింద మార్చారు. మంత్రి గారు దీన్ని ఇంత డిలే చేయడం చాలా దురదృష్టకరమైన విషయం. బాగారెడ్డి గారు, సుగర్ మినిస్టర్ గారు కేంద్ర మంత్రి రావు బీరేంద్రసింగ్ గారిని కలిసినపుడు వారు ప్రక్కనున్న రాష్ట్రాలలో ఎక్కువగా ఇస్తున్నారు మీ రాష్ట్రములో ఎందుకు ఎక్కువ యివ్వలేదని వారే అన్నారు. కావున కాబినెట్ సబ్‌కమిటి కూర్చొని రు. 250ల ధర చెరకు రైతులకు నిర్ణయించేటట్లు చూస్తారా?

(శ్రీ టి. బాలాగౌడు :— శోభనాద్రీశ్వరరావు గారికి సుగర్ ఫ్యాక్టరీల గురించి బాగా తెలుసు. గిట్టుబాటు ధర విషయమై మేము కేంద్ర ప్రభుత్వాన్ని కనిసము లెవీ ధర అయినా ఎక్కువగా యివ్వాలని రు. 300 లెవీ సుగర్ ధర యివ్వాలని కోరడం జరిగింది. కాని సమాధానము యింకా రాలేదు. దానికి డిలే అవుతున్నది. ఫ్యాక్టరీలకు తాత్కాలికంగా రు. 185ల కన్నా తక్కువ యివ్వవద్దని ఆదేశాలివ్వడం జరిగింది ఫ్యాక్టరీ వాళ్లు కూడా ఒప్పుకున్నారు. కేంద్రము నుండి సమాధానము వస్తే, యింకా ఏమయినా ఎక్కువ యివ్వడానికి అవకాశముంటుంది.

(శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి :—పోయిన సంవత్సరము యిచ్చిన రేటే ఇస్తామని ఫ్యాక్టరీ వాళ్లకు ఆదేశాలిచ్చామని అన్నారు. కొత్తగా ఎలెక్షన్ జరిగింది. కొత్తగా ఎలెక్ట్ అయినవారున్నారు. వాళ్లను కూడా పిలిపించి మంత్రి గారు వారితో మాట్లాడి, ఈ రేటు ఫిక్స్ చేయమని చెప్పారా? చిత్తూరు సుగర్ ఫ్యాక్టరీలకు క్రషింగ్ సీజన్ వచ్చింది. సుగర్ కేన్ గ్రోయర్స్‌కు ఇంతవరకు రేటు ఫిక్స్ చేయలేదు. ఇన్సెంటివ్స్ పోయిన సంవత్సరము యిచ్చినవే కంటిన్యూ చేస్తారా?

(శ్రీ టి. బాలాగౌడు :—మొన్ననే రీసెంట్‌గా ఎలెక్షన్స్ జరిగాయి. అక్కడి చైర్మన్లను పిలువలేదు. ఇపుడున్న ఎం. డి. లను, వేరే ప్రయివేటు ఫ్యాక్టరీల వారిని పిలిపించి వారికి చెప్పడం జరిగింది. నిర్ణయం ఏమి తీసుకోలేదు. గత సంవత్సరములో వున్న ధరకన్నా తక్కువ యివ్వవద్దని చెప్పడం జరిగింది. ఇన్సెంటివ్స్ విషయంలో గత సంవత్సరములో ఏమీ యిచ్చారో ఆ ఫ్యాక్టరీల మేరకు వాళ్లకు యివ్వాలని ఎం. డి. లకు పిలిచి చెప్పడం జరిగింది. చైర్మన్లను కూడా పిలిపించి చెప్పడం జరుగుతుంది.

(శ్రీ జి. సుందర రామయ్య :—పోలీసాహకార మండలాలకు సంబంధించి ఆయా ఫ్యాక్టరీలకే వదలివేసినట్లు, ఇన్సెంటివ్స్ వాళ్లకే అప్పజెప్పామని అన్నారు. లాస్ట్ ఇయర్ వాళ్ళు ఫయనలైజ్ చేస్తే, ప్రభుత్వ లెవెల్‌లో

నెగటివ్ చేశారు. అవిధంగా క్రెడిబులిటీ పోగొట్టుకున్నారు. ఫ్యాక్టరీ మేనేజిమెంట్‌కు యిచ్చిన వాగ్దానాలను ఇక్కడ ప్రభుత్వము అప్రూవ్ చేయకుండా మేనేజిమెంట్‌కి డబుల్ పనిష్మెంట్ యిచ్చింది. అన్యాయంగా రెండు సంవత్సరాల పాటు కాపు వేయకుండా ఫ్యాక్టరీలు నిరర్థకాయినాయి. ఇలాంటి పరిస్థితి వున్నపుడు ఇపుడు కూడా ఇన్సెంటివ్స్ ఫ్యాక్టరీలకే యిచ్చారని అన్నారు. ఈ ఫ్యాక్టరీలకు పూర్తి అధికారాలు ఇచ్చారా ? లేక నెగటివ్ చేయటానికి రిజర్వేషన్ పెట్టుకొని వాళ్లకు అధికారమిచ్చారా ?

(శ్రీ) టి. బాలా గౌడ్ :—ఇప్పుడు ఫ్యాక్టరీల వారు ఇన్సెంటివ్స్ ఏదైతే 10-00 a.m.
యివ్వాలన్నారో అవన్నీ కూడా ప్రభుత్వము వారు యీ చెరకు ఉత్పత్తి దారులకు డైరెక్టుగా యివ్వలేదు కాని లోన్స రూపంలో యిచ్చింది. ఏ ఫ్యాక్టరీ అయితే యితర పనులు రాయితీలు కలిగిఉన్నాయో ఆ ఫ్యాక్టరీల వారు యింతవరకూ కోటి 88 లక్షల కూడా సబ్సిడీ కింది యివ్వడం జరిగింది. ఏ విధంగా యిచ్చాము అనేది మాదగ్గర వివరాలు ఉన్నాయి.

(శ్రీ) పి. సుందరయ్య :—అక్కడ ఫ్యాక్టరీల వారే పూర్తిగా ఇన్సెంటివ్స్ యివ్వడానికి. వారే డిసైడ్ చేయడానికి ఆ ఫ్యాక్టరీల మేనేజిమెంటులకు పవర్సు యిచ్చారా ?

(శ్రీ) టి. బాలాగౌడ్ :—ఫ్యాక్టరీలకు సంబంధించినంత వరకు వాళ్ల బోర్డు ఉంటుంది. వారి మేనేజింగు డైరెక్టరు ఉంటారు, వారే ఆ నిర్ణయాలు తీసుకుంటారు. సుగర్ ఫ్యాక్టరీ కర్మిషింగ్ కెపాసిటి ప్రకారంగా వారే యిన్సెంటివ్స్ నిర్ణయం చేయాలని చెప్పడం జరిగింది. అది ఫ్యాక్టరీ వైజ్ కూడా యివ్వడం జరిగింది.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :—(సిరిసిల్ల) మంత్రిగారు సమాధానంలో గత సంవత్సరం యిచ్చిన ధరలు ప్రకారంగానే యీ గోయర్స్‌కు ధర యివ్వాలని అది 182 రూపాయలుగా ఉండాలని చెప్పారు ఆ ధర యివ్వడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఆ ధర గత సంవత్సరంది కాదు. ప్రస్తుత సంవత్సరానికి సంబంధించినదే. గత సంవత్సరానికి యీ సంవత్సరానికి 30 శాతం ఇన్‌పుట్ ధరలు పెరిగాయని మంత్రిగారికి తెలియనిది కాదు. ఇది వ్యవసాయాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి ఏ విధంగా నష్టదాయకంగా పరిణమించిందో చక్కని కారణం. చెరకు ధర టన్నుకు 250 రూపాయలు యివ్వకపోతే చెరకు క్రషింగ్ చేసే ఫ్యాక్టరీల కెపాసిటి 60 లక్షల టన్నులు ఉండగా 20 లక్షల టన్నులు మాత్రమే క్రష్ చేయడం జరుగుతున్నది. మొలాసిస్, ఆల్కహాల్ లేకపోవడంవల్ల అనేక పరిశ్రమలు కుంటుబడి దెబ్బతిని పోతున్నాయి. ఇది ప్రభుత్వం గుర్తించే ఉంటుంది. ఇది గమనించి ప్రభుత్వం సానుభూతితో యీ చెరకు గిట్టుబాటు ధర 250 రూపాయలకు పెంచడానికి ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ) టి. బాలాగౌడ్ :—గౌరవనీయులైన రాజేశ్వరరావుగారికి యీ చక్కెర ఫ్యాక్టరీల గురించి, యీ చెరకు ఉత్పత్తిదారుల గురించి బాగా తెలుసు.

ఈ చెరకు కనీస ధర 200 రూపాయలు టన్నుకు యివ్వాలని కేంద్రానికి చెప్పినపుడు వాడు 180 రూపాయలు ఫిక్స్ చేసారు. కాబట్టి మేము 55 రూపాయలు యీ గ్రోయర్సుకు ఏదో రూపంలో ముట్ట చెప్పాలి ఫ్యాక్టరీ యజమానులను కూర్చోపెట్టి చెప్పాము. వారు ఆ విధంగా యిస్తున్నారు. ఇది యీ సంవత్సరం సంగతి. పోయిన సంవత్సరం సంగతి కాదు. ఇపుడు దురదృష్టవశాత్తూ 89 రూపాయలు టన్నుకు చక్కెర ధర ఉంటే యీ సంవత్సరం అది 480 రూపాయలు అయినా కూడా యీ విధంగా యీ ఫ్యాక్టరీలు నష్టపడుతున్నా లాస్ట్ యియర్ కన్నా కూడా యీ సంవత్సరం తక్కువ యివ్వవద్దని చెప్పగా ఫ్యాక్టరీ యజమానులు కూడా అంగీకరించారు.

శ్రీ వి. శివరామకృష్ణయ్య :—ఇది చాలా ఇంపార్టెంటు క్వశ్చన్. ఇది పార్టు డిస్కషన్ రూపంలో రావాలి. ఇపుడు మొలాసిస్ లేకపోవడం వల్ల షుగర్ ఇండస్ట్రీ దెబ్బతింటువున్నది ఆల్కహాల్ లేనందువల్ల ఇతర ఇండస్ట్రీస్ కూడా దెబ్బతింటున్నాయి. ఇందుకు కారణం షుగర్ కేన్ గోయర్స్‌కు సరైన ప్రయిస్ యివ్వకపోవడం వల్ల వారు యీ ఫ్యాక్టరీలకు షుగర్ కేన్ యివ్వడంలేదు. ఈ విషయంలో మేము యిదివరకు శ్రీ బాగారెడ్డిగారికి కూడా చెప్పడం జరిగింది. కాబట్టి మంత్రిగారు యీ ధరకు కనీసం 250 రూపాయలకు పెంచడానికి ప్రయత్నం చేస్తారా? తరువాత ఖండసారి షుగర్ ఫ్యాక్టరీలో షుగర్ కేన్ సమస్య విషయంలో ఏమి చేస్తున్నారు?

శ్రీ టి. బాలాగౌడ్ :—ఈ విషయాలన్నీ కూడా శివరామకృష్ణయ్యగారికి బాగా తెలుసు పోయిన సంవత్సరం మహారాష్ట్ర ప్రభుత్వం వారు షుగర్ కేన్ ధర ఏమి యిచ్చారో వారికి తెలుసు. వారు యీ సంవత్సరం ఏమి యిచ్చారో కూడా వారికి తెలుసు. వారు క్రిందటి సంవత్సరంలో టన్నుకు 270 వరకూ యిచ్చారు. కాని యీ సంవత్సరం ఆ ధరను చాలా తక్కువ చేసారు. ఎందుకంటే కేంద్రం యీ షుగర్ కేన్ ధర టన్నుకు 180 రూపాయలు ప్రకటించింది. అన్ని రాష్ట్రాలకన్నా కూడా మనము లాస్ట్ యియర్ ఏది యిచ్చామో అదే ప్రయిస్ యీ సంవత్సరం కూడా యిస్తున్నాము కాని తగ్గించడములేదు. రైతుల షుగర్ కేన్‌కు ఎక్కువ ధర యిస్తే మొలాసిస్ ధారికి యీ క్రషింగ్ కొరకు ఎక్కువ షుగర్ కేన్‌కు రైతులనుంచి ఫ్యాక్టరీలకు వస్తుంది. మన చెరకు ఫ్యాక్టరీలకు 82 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి చేసే కెపాసిటీ ఉంది. కాని చెరకు లభ్యమైంది రైతులవద్దనుంచి 29 లక్షల టన్నులు మాత్రమే. అందువల్ల యీ సంవత్సరము చెరకును ఎక్కువ క్రష్ చేయాలని చూస్తున్నాము. అన్ని రాష్ట్రాలవారు క్రిందటి సంవత్సరం తక్కువ ధర యిచ్చినా కాని మేము మాత్రము సభ్యులందరితోనూ దీనిమీద చర్చలు జరిపి రైతులకు గిట్టుబాటుధర యిచ్చేటట్లు చూస్తాము. ఈ మొలాసిస్‌ను కూడా ఎక్కువ చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము.

(శ్రీ కొరటాల సత్యనారాయణ :— గత సంవత్సరం నిర్ణయించిన రేటు యీ సంవత్సరం నిర్ణయించారు. ఇపుడు చెరకు కేన్ ఉత్పత్తి ఖర్చులు పెరిగినవి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వైఖరి రైతులకు వ్యతిరేకంగా ఉంది. ఇదీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చారు చెరకు కేన్ మీద పర్‌చేజ్ టాక్సు టన్నుకు 16 రూపాయలు పెయడం వల్ల అది కూడా భారం రైతులమీదనే పడుతున్నది. అందువల్ల యీ పర్‌చేజ్ టాక్సును రద్దు చేయడానికి గాను వెంటనే కాబినెట్ సబ్ కమిటీ ఒక నిర్ణయం ప్రకటించకపోతే రైతులకు ఫ్యాక్టరీవారికి కూడా చాలా నష్టము అవుతుంది. తరువాత ఖండసారి ఫ్యాక్టరీలకు మన రాష్ట్రంలో షుగర్ కేన్ సప్లయి అయి కర్నిష్ చేయించడం ఒక భాగం, రెండవది యీ షుగర్ ఫ్యాక్టరీలకు వచ్చేది. ఒక భాగం ఖండసారి ఫ్యాక్టరీలకు కూడా యీ షుగర్ కేన్ స్వేచ్ఛగా అమ్ముకోవడానికి స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాము. అందువల్ల యీ షుగర్ కేన్‌కు 185 రూపాయల గిట్టుబాటు ధర కాదు మేము యివ్వము అని ఉత్పత్తిదారులు అంటున్నారు. కాబట్టి ప్రభుత్వము యిప్పుడైనా ఖండసారి యీ పర్‌చేజ్ టాక్సు రద్దు చేయడం అంతేకాకుండా వారికి యిపరకు ఉన్న సౌకర్యాలు యివ్వడం చేయాలి. అందువల్ల మొత్తం 250 రూపాయలు టన్నుకు చెరకు ధర ఉండేట్లు కాబినెట్ సబ్ కమిటీ వెంటనే ఒక నిర్ణయం తీసుకుంటుందా?

(శ్రీ టి. బాలాగౌడ్ :— ఇది హాఫ్ యాన్ అవర్ డిస్కషన్ మీద తీసుకు రావాలని సభ్యులు కోరినారు. కాని అది అవసరంలేదు. దీని గురించి యిక్కడే చెబుతాను. ఈ పర్‌చేజ్ టాక్సు ఏదైతే రైతుమీద వేస్తున్నారో అది రైతులకు భారం అవుతుందని సభ్యులు అంటున్నారు. దాని విషయమే డిస్కషన్‌లో ఉంది, దానిని క్లియర్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఇప్పుడు ఏమయినా యీ పర్‌చేజ్ టాక్సు రైతులమీద పడే అవసరం లేదు. మనము ఎంత రేటు, లెవీని బట్టి షుగర్ కేన్‌కు ఫిక్స్ చేసి యిస్తూ ఉండాలి. అందువల్ల యిది రైతులమీద భారం పడడం. ప్రజలమీద కూడా ఎక్కువ ధరల భారం పడుతుందని అనుకోనక్కరలేదు. రెండవది ఖండసారి ఫ్యాక్టరీలో కేన్ సప్లయి విషయంలో యీ పర్‌చేజ్ టాక్స్ విషయంలో దీనికి సంబంధించిన వారిని అందరిని పిలిపించి డిస్కస్ చేసి వారికి మరి ఏదైనా ఇన్‌సెంటివ్ యిచ్చేది ఉంటే మేము వారికి ఏదైనా రాయితీలు యివ్వాలనుకుంటే అది రైతులకు అంద జేస్తాము. ఈ విషయాన్ని సబ్ కమిటీవారికి తీసుకొని పోతున్నాము. అందువల్ల ఆందోళన పడవలసిన విషయం యిందులో ఏమీలేదు.

(శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారు సుదీర్ఘంగా అన్ని విషయాలు చెప్పారు కాని అసలు విషయం ఏమి చెప్పలేదు. విషయం ఏమిటంటే 250 రూపాయలు యీ రైతులకు గిట్టుబాటు ధర కనీసంగా అయినా యివ్వమంటే మేము క్రిందటి

సంవత్సరము కంటే తక్కువ ఏమీ యివ్వలేదని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. గవర్నమెంటు లెవీ నిస్తున్న ధర పెంచింది. కాని ఆ ధరలు పెంచినా యీ చక్కెర లభించే కేన్ ఉత్పత్తి ధరలు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయి ఇవ్వడు మంత్రిగారు చెబుతున్నది ఎట్లాగ ఉన్నదంటే అవిశేషన్ సక్ సెన్ ఫుల్ కాని వేమంటు డైడ్ అన్న మాదిరిగా ఉంది. కాబట్టి యీ షుగర్ కేన్ ధర టన్నుకు 250 రూపాయలు చొప్పున పెంచడానికి ప్రకటన చేస్తామంటే చేయండి. మీరు చేయము అంటే మానేయండి, అంతే కాని యీ డొంకతిరుగుడు సమాధానాలతో పైము వేస్టు చేసి ఏమీ ప్రయోజనంలేదు.

10-10 a.m

(శ్రీ టి. జాలాగౌడ్ :—రు.250, 300 లు యివ్వాలన్నా కూడా యిది ఫ్యాక్టరీల మీద భారం ఎక్కువ పడవలసి ఉంటుంది, ఇప్పుడు లేవి షుగర్ పైన ఎక్కువ ధర యిస్తున్నది కేంద్రప్రభుత్వం అని లచ్చన్నగారు చెలవిచ్చారు, ఇంతవరకు చాని నోటిఫికేషన్ రాలేదు. శాస్త్రీయంగా గత సంవత్సరం కన్న ఎక్కువ యివ్వవద్దు, రు. 185 మాత్రమే యివ్వాలని చెప్పడం జరిగింది. ప్రజలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాము గాని ఏది ఒప్పుకోవడం లేదని లచ్చన్నగారు అంటున్నారు.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :—రూల్ 329 క్రింద.....

(చాలమంది సభ్యులు ఉప ప్రశ్న అడుగుటకు లేచి నిలబడిరి.)

మిష్టర్ డిప్యూటి స్పీకర్ షుగర్ కేన్ పెన్ బిల్ వున్నది. అప్పుడు మాట్లాడవచ్చు

Sri E. Ayyapu Reddy :—Sir, on a point of order. All the Hon. Members know that question of policy cannot be subject matter of a short notice question. If they want some time—one hour or half an hour—for discussion on this matter, let us decide in the Business Advisory Committee.

Sri V. Sobhanadreshwar Rao :—All the Members have....

Mr. Deputy Speaker :—You are stalling other business.

(శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—బిజినెస్ ఎడ్వయిజరి కమిటిలో ఒక వేళ అవసరం అనుకుంటే షుగర్ కేన్ పాలసి గురించి అర గంట చర్చ గాని, గంట చర్చకు గాని కేటాయిద్దాము,క్వశ్చన్స్ అండ్ ఆన్సర్ లో ఏది మాత్రం డిసైడ్ అవుతుంది.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—కాబినెట్ సబ్ కమిటి ఫలానా అప్పుడు మీట్ అయి చెపుదాము అని, వీలు అయితే అంసెబ్లి సమావేశాలు అయ్యేలోపల చెపుతాము అని చెప్పండి.

## MATTERS UNDER RULE 329

re : (1) Observation of Rule of Reservation in the appointment of Government Pleaders and Public Prosecutors

(శ్రీ గొతు లచ్చన్న (సోంపేట) —అధ్యక్షా, మన గవర్నమెంట్ 1967లో జి.ఓ. నం. 1487 క్రింద పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, ప్లీడర్స్‌ను ఎప్పాయింట్ చేసే దానికి జి.ఓ. పాస్ చేసినది. తరువాత రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడ దీనికి వర్తింప చేయవలసిన అవసరం ఉన్నదనే సంగతి ప్రభుత్వం గుర్తించినందునే నమ్మకం. ఎందుకంటె ఇది సివిల్ పోస్ట్, క్రింద వస్తుందని మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌లో ఇట్ పిటిషన్ ఒకటి దాఖలు అయిన సందర్భంలో ఇది సివిల్ పోస్ట్ క్రింద పరిగణింపబడుతుందని జడ్జిమెంట్ వున్నది. అందుకని గవర్నమెంట్ ప్లీడర్స్ ఎప్పాయింట్‌మెంట్ హైకోర్టులో గాని, జిల్లాలలో గాని ఎక్కడ జరిగినా దీనికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తుందా లేదా అనే విషయం మీద ప్రభుత్వానికి ఎలాంటి సందేహం ఉండదని నా నమ్మకం. జిల్లా జడ్జిల ఎప్పాయింట్‌మెంట్, డిస్ట్రిక్ట్ మునిసిప్ మేజిస్ట్రేట్ ఎప్పాయింట్‌మెంట్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అవుతున్నారు. అయినప్పుడు హైకోర్టులో జరుగుతున్నటువంటి గవర్నమెంట్ ప్లీడర్‌లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఎప్పాయింట్‌మెంట్‌లో అటోమాటిక్‌గా అది ఫాలో కావాలి. హైకోర్టుకు సంబంధించినంతవరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ సలహా చేసి ఎప్పాయింట్‌మెంట్ చేసే పద్ధతి మొదట్లో ఉండేది. దానిని దరిమిలా 1975 లో మార్చడం జరిగింది. మార్చి గవర్నమెంట్ తామంతట తామే ఆలోచించుకొని ఎప్పాయింట్‌మెంట్ చేసే పద్ధతి వచ్చినది. ఆ పద్ధతి బాగా లేదు అని న్యాయశాఖమంత్రిగారు హైకోర్టు సలహా ఉండడం అవసరం అని క్రొత్తగా జి.ఓ. జి.ఓ. నం. 69, 21 సెప్టెంబర్, 1981, పాస్ చేశారు, చీఫ్ జస్టిస్ సలహా మీద జరగాలని. ఇదివరకు 9 సంవత్సరాల కొన్యూర్ ఉండేది హైకోర్టులో ఎప్పాయింట్ చేసిన గవర్నమెంట్ ప్లీడర్స్‌కు. క్రొత్త జి.ఓ. ప్రకారం 5 సంవత్సరాలకు తగ్గించారు. ఇందులో సలహాలు రెండు రకాలు పెట్టారు. గవర్నమెంట్ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సంబంధించినంతవరకు చీఫ్ జస్టిస్ సలహా మీద వారు యిచ్చిన పానెల్‌లో మంచి సెలక్టు చేయడం అన్నారు. పబ్లిక్ అండర్ సెక్రెటరీస్ కాన్సెషన్స్ ఉన్నాయి. వాటికి సంబంధించినంతవరకు అసిస్టెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు సంబంధించిన లీగల్ అడ్వయిజర్స్ అడ్వకేట్ జనరల్ సలహా మీద చేస్తాము అని అందులో స్పష్టంగా చెప్పారు. జిల్లాలకు సంబంధించినంతవరకు జిల్లా కలెక్టర్లు జిల్లా జడ్జిగారితో సంప్రదించి పానెల్ పంపాలనే పద్ధతి అప్పటికి యిప్పటికి కొనసాగుతూనే వున్నది. ఆక్టోబరు 12 వతేదిన 87వ నంబరు జి.ఓ. పాస్ చేశారు. 12 మంది గవర్నమెంట్ ప్లీడర్స్‌ను, ముగ్గురు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను ఎప్పాయింట్ చేయడానికి ప్రపోజల్ కాల్ ఫర్ చేశారు. ఆ ప్రపోజల్స్ కాల్ ఫర్ చేయడంలో, ఆ ఎప్పాయింట్‌మెంటులో బాక్‌వర్డ్ క్లాస్ వారికి రిజర్వేషన్ ఉంటుందో ఉండదో ననే అతురతతో కొంతమంది ప్రభుత్వానికి మెమొరాండం సబ్‌మిట్ చేయడం జరిగింది. నేను కూడ ముఖ్యమంత్రిగారికి ఒక రిప్రజంటేషన్ యిచ్చి లామినిస్టర్‌గారిని యింటివద్ద కలుసుకుని వారికి కూడ ఒక రిప్రజంటేషన్ యివ్వడం జరిగింది. అప్పుడు

లామినిష్టర్ గారు ఈ రిజర్వేషన్స్‌కు సంబంధించినంతవరకు నాకు మరొక అభిప్రాయం లేదు. కాని చీఫ్ జస్టిస్‌గారు యిచ్చిన పానెల్ నుండి నేను వేయవలసి వస్తుంది; ఎవరు వస్తారో నాకు తెలియదు, వారు వస్తే నాకేమి అభ్యంతరం ఉండదు అనేది రీతిగా నాతో చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ దీనికి వర్తింప చేయవలసి ఉంటుంది గదా? దానిని దృష్టిలో పెట్టుకొని మీ పానెల్‌ను పంపించాలనే మాట చెప్పవలసిన ధర్మం ప్రభుత్వానికి లేదా? అనే దానికి వారు ఏమి అన్నారంటే-ఇనివరకూ వేసినటువంటి ఎడ్వకేట్ జనరల్ యొక్క పెక్ ఫార్ మెన్స్ పూర్‌గా వున్నది, సరైన వారు ఉంటారా, ఉండరని చెప్పడానికి లేదు, అది చీఫ్ జస్టిస్ చేయాలని అన్నారు. దానిమీద నేను చెప్పవలసి వచ్చింది. ఇంధ్రీ దేశంలో జడ్జెస్ ఎప్పాయింట్ మెంట్‌లో జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఎప్పాయింట్ మెంట్‌లో రిజర్వేషన్ ఫాలో అవడానికి సరైన మంది ఉంటే హైకోర్టులో వందల కొలది లాయర్స్ ఉన్న చోట మనుష్యులు లేరా అన్న ప్రశ్న, ఆశ్చర్యకరంగా ఉంటుందని మీరు చెప్పవలసిన ధర్మం ఉన్నది గదాఅని నేను చెప్పడం జరిగింది. దానిని గురించి చూస్తాము. మీ దృష్టిలో ఎవరైనా ఉన్నారా అని అడిగారు. నాదృష్టిలో ఎవరైనా ఉన్నారా అనే సమస్య లేదు. బాక్‌వర్డ్ క్లాస్ మీటింగులో వచ్చిన ఒకరిద్దరు తప్ప ఫలానా అని నా దృష్టిలో లేదు. ఫలానా వారికి యివ్వాలని లేదు అని చెప్పాను మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్. ఎల్.ఎ. నరసింహులు నాయుడుగారు ఈ ఎప్పాయింట్ మెంట్ అయిన తరువాత వెళ్ళి కలుసుకుంటే గౌతు లచ్చన్నగారు స్వామిగారికి గవర్నమెంట్ ప్లీడర్ పదవి యిమ్మని అడగడానికి నా దగ్గరకు వచ్చారని మంత్రిగారు వారితో చెప్పినట్లుగా వారి ద్వారా నాకు తెలిసినది, ఇదే నిజం అయితే యిది ఎంత అపవ్యవహారమైనదని నేను తమ ద్వారా మంత్రిగారిని అడగవలచుకొన్నాను, నేను ప్రత్యేకంగా ఒక ఉద్యోగి గురించి తన దగ్గరకు వచ్చి యిది ఒక సిద్ధాంతంగా తీసుకుంటున్నానని అన్నట్లుగా దానిని వారు దురభిప్రాయం పడడానికి వీలుగా ఈ మాట చెప్పారా లేకపోతే మరొక ఉద్దేశ్యంతో చెప్పారో వారికే తెలియాలి. నేను ప్రత్యేకంగా ఫలానా వారిని యివ్వాలని కాదు యిది ఒక ప్రిన్సిపుల్‌గా చెప్పాను. ముమారుగా 300 పైగా న్యాయస్థానాలు ఉన్నాయి, రాష్ట్రంలో కార్పొరేషన్స్ 70 వరకు పెరిగినాయి. ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ యిటీవల మరొకటి వచ్చినది. ఇది సివిల్ పోస్టుగా వస్తుందనే సంగతి స్పష్టంగా బుజువు అయినప్పుడు ఈ ప్లీడర్స్‌లో బాక్‌వర్డ్ క్లాస్ రిజర్వేషన్ ఫాలో అవవలసి వస్తుంది గదా అని ముఖ్యంగా అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత బలహీన వర్గాల గురించి ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ స్ట్రిక్ట్‌గా అమలు జరిపిస్తాను అని ప్లాట్ ఫారమ్ మీద, శాసనసభలోను చెప్పిన సంగతి తెలుసు కాని అమలులోనికి వచ్చేటప్పటికి వక్ర రూపం ధరిస్తున్నది, పూర్వం గవర్నమెంటు ఎప్పాయింట్ మెంట్స్‌కు సర్వాధికారాలు తీసుకొన్నరోజులలో బాక్‌వర్డ్ క్లాస్‌కు సంబంధించిన వ్యక్తి ఈ 22 మంది ప్లీడర్స్‌లో ఒకరు ఉండేవారు. ఇప్పుడు హైకోర్ట్ పానెల్

ద్వారా జరిగిన అపాయింట్‌మెంట్‌లో ఒక్కరూ లేకపోయినా యిద్దరు ఉన్నారని ఆ మినిష్టర్ వచ్చినటువంటి శాసనసభ్యులకోసం, ప్లీడరుగారికోసం, అన్నారని నాకు తెలుస్తున్నది. నాకు తెలిసినంతవరకు లిస్ట్ చూసే ఒకరు కూడా బాక్‌వర్డ్ క్లాస్‌కు సంబంధించిన వారు లేరు. అసిస్టెంట్ ప్లీడర్స్ అపాయింట్‌మెంట్ ఒకటి జరిగింది. 22 అసిస్టెంట్ ప్లీడర్స్‌ను చేయడం ఆచారం వున్నదని తెలుస్తున్నది. ఇప్పుడు 12 మంది ప్లీడర్స్‌ను వేశారు. ముగ్గురు బాక్‌వర్డ్ కాస్ వారిని పేర్లుగా లిస్ట్‌ను బట్టి కనబడుతున్నది. మరొక 12 మందిని ఎందుకు వేయలేదో నాకు తెలియదు. ఎప్పుడు వేసుకుంటారో నాకు తెలియ . ముగ్గురుగారు దురభిప్రాయపడకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనేది జి.ఒ. చూస్ చేసి దానిని ఆచరణలో పెట్టడంలో స్టిక్టుగా చిత్త శుద్ధితో ఎందుకు అమలుపరచరు అనే సమస్య గురించి అడగవలసివచ్చింది ఎప్పటి వ్యక్తికి మీరుయిచ్చారో ఎందుకు వారికి యిచ్చారు అనే సమస్య కాదు. హైకోర్ట్ చీఫ్ జస్టిస్ గారు పంపించిన పానెల్ దగుచేసి తెలియజేస్తారా? అందులో బాక్‌వర్డ్ క్లాస్ వారు ఎవరూ లేకుండానే వారు వారికారా? ఏ పేర్లు వారు వారికారు? అందులో ఒకవేళ బాక్‌వర్డ్ క్లాసెస్ వారి 10-20 a. m.
పేర్లు వుంటే మీరెందుకు వారిని వెయ్యలేదు? ఇందులోకి రాజకీయాలు తీసుకువస్తున్నారా? కాంగ్రెసుకు అనుకూలమైన వారినేస్తాం, కాంగ్రెసుకు అనుకూలురు కానివారిని వెయ్యం అనేమైనా నిర్ణయం తీసుకున్నారా? న్యాయస్థానాలకు సంబంధించి పరిభుత్వానికి అటువంటి డిక్లేర్డ్ పాలసీ ఏమైనా వుంటే అది మంత్రిగారు బయటికి చెప్పవచ్చు. లేక, వ్యక్తినిబట్టి వారు తమకు అనుకూలురా, వ్యతిరేకులురా? అనేది చూసి యీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపరచడం మా పాలసీ అని ఆ విధంగా పెట్టుకుంటే ఆ మాట వారు చెప్పాలి, ఈ విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది. ఈ 22 మంది గవర్నమెంటు ప్లీడర్సులో, ముగ్గురు పబ్లిక్ ప్రాసిక్యూటర్సులో పెడ్యూల్డు కాస్టు వారు ఒక్కరు తప్ప బి. సి. వారుగాని, యస్ .టి వారుగాని ఒక్కరూ లేకుండా వెయ్యడం ఇది గవర్నమెంటు జి. ఒ — రూల్ ఆఫ్ రిజర్వేషన్—ను ఉల్లంఘించడం కాదా? ఈ ఉల్లంఘన జరిగిందని నేను ఆరోపిస్తున్నాను, ఈ ఉల్లంఘనను సరిదిద్దుకోవడానికి గవర్నమెంటు ఏమి చేస్తుంది? హైకోర్టునుంచి వచ్చిన పరిశోలిల్సులో బాక్‌వర్డ్ క్లాసెస్ వారుగాని, యస్. టి వారుగాని — వారెవరి పేర్లు లేవా? వారు ఏ పేర్లు యిచ్చారు? ఇంక మీరు వెయ్యబోతున్న ఒన్నెండు మంది అసిస్టెంటు ప్లీడర్సు విషయంలో యీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించదలచుకున్నారా, లేదా? న్యాయస్థానాలలో అనేక కేసులకు సంబంధించి వేద వారికి ప్లీడర్సును, వికర్ సెక్షన్సుకు న్యాయసలహాలు అందజేయాలసి వుంటున్న పరిభుత్వం న్యాయస్థానాలలో ప్లీడర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్సు నియామకాల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడం, వారికి

న్యాయం చేకూర్చడానికి వ్యయత్నించకపోవడం చాలా అన్యాయంకాదా? నేనీ విషయమై మంత్రిగారిని వెలవివ్వవలిసినదిగా కోరుతున్నాను.

(శ్రీ ఎం.ఓంకార్ :—అధ్యక్షా, గౌ. లచ్చన్నగారు చాలా వివరంగా మాట్లాడారు. నేను ఒకే ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఎ. పి. సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ — 22 కింద ఏవైతే రిజర్వ్ చేశారో ఆ రిజర్వేషన్ పిగిన్సిపుల్స్‌ను పాటించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఏదైనా ఒక ప్రత్యేక సర్వీసుకు యీ రూలు వర్తించదని వెయివ్ చేసే అధికారం కూడా ప్రభుత్వానికి వుంది. నేనది కాదనడం లేదు ఏదైనా అట్లా ఒక ప్రత్యేక కేటగిరి ఆఫ్ సర్వీసు వారు వెయివ్ చేస్తే. సరే. కాని' యీ లా ఆఫీసర్సు అపాయింట్‌మెంట్ గురించి అటువంటిది జరగలేదు. దయచేసి, జరిగిన అవకతవకలన్నింటిని సరిదిద్ది, వెంటనే ఆ రూలు—22 ప్రకారంగా రావలసిన నిష్పత్తిలో యస్. సి, యస్. టి; బి. సి; అభ్యర్థులు యిందులో వుండేట్లు చూడాలని నేను కోరుతున్నాను.

Sri E. Ayyapu Reddy:— Sir, first and foremost, Government Pleaders and Public Prosecutors are legal advisors to the Government. They are engaged as legal advisors and it is purely contractual and professional. They are not service personel of the Government and the service personel rules will not be applicable to them.

Sri G. Latchanna:— What about the judgment in the writ petition on this issue?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అది మీరు వాకివ్వండి, నేను చూసాను, సివిల్ పోస్టు నిర్వచనం చేసి చెప్పవచ్చు, లీగల్ ఎడ్వయిజర్ గవర్నమెంటు పర్సనెల్ అని చెబితే....

(శ్రీ జి. లచ్చన్న:— ఆ సమస్యపై వేసిన రిట్ పెటిషన్ అది. దానిపై వచ్చిన జడ్జిమెంటు—జిల్లాలలో జడ్జెస్ ఎపాయింట్‌మెంటుకు యిది వర్తించనప్పుడు యిది సివిల్ పోస్టు క్రింద పరిగణించడం....

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— జిల్లా జడ్జి—అది జ్యుడిషియల్ సర్వీసు, జుడిషియల్ సర్వీసు రూల్సు వున్నాయి. అలాగే గవర్నమెంటు ప్లీడర్సు, ప్రాసిక్యూటర్స్ ఆ సర్వీసు పర్సనెల్ సర్వీసు కండిషన్స్ వున్నాయి. డిస్ట్రిక్టు కోర్టులో వున్న గవర్నమెంటు ప్లీడర్సు, పబ్లిక్ ప్రాసిక్యూటర్సు అలాగే హైకోర్టులో వున్న ప్లీడర్సు, పబ్లిక్ ప్రాసిక్యూటర్సు వీరందరూ కూడా కండిషెండెంట్ ప్రొఫెషనల్ పర్సనెల్‌గాని They are not servants of the Government. They are legal advisors to the Government. అది కంట్రాక్చువల్ బేసిస్ పై వస్తున్నది. అంతేగాక, సభ్యులకు తెలుసు. మనం యిక్కడ పాస్ చేసుకున్న రిమూవల్ ఆఫ్ డిస్‌క్వాలిఫికేషన్స్ యాక్టు వున్నది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గాని, గవర్నమెంటు ప్లీడర్‌గాని, వాదు శాసనసభలోగాని, శాసన మండలిలోగాని సభ్యుడుగా వుండడానికి కూడా అర్హత వున్నది. They are mere legal advisors. ఇదంతా కూడా - కాన్‌ఫిడెన్షియల్‌గా వారికి సంబంధించిన వారిని వేస్తూ ఉంటారు ఇవి యించుమించు పొలిటికల్ ఎపాయింట్ మెంట్స్ క్రింద పరిగణించబడతాయిగాని, వేరే రకంగా పరిగణించబడవు. లీగల్ ఎడ్వయిజర్స్‌ను తీసుకోవడం కూడా-వారి ఎఫిడెవిట్స్, కాండక్ట్, వారి సూటబిలిటీ టు ది గవర్నమెంటును బట్టి ఉంటుంది. పార్టీ ఆన్ పవర్‌ను క్రిటిసైజ్ చేసే, వ్యతిరేకించే వారిని గవర్నమెంటు ప్లీడర్సుగా లీగల్ ఎడ్వయిజర్స్‌గా వెయ్యడం యీ గవర్నమెంటులోనే కాదు, ఏ గవర్నమెంటులోను, ఎక్కడా జరగదు. According to tradition and according to practice, Government Pleaders are there so long as the Government is there. According to the practice, they must tender resignation after the new Governnent has right to appoint its own set of legal advisors.

(శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారు యివి పొలిటికల్ ఎపాయింట్‌మెంట్స్ అని స్పష్టంగా చెబుతున్నారు, చెప్పవచ్చు. అయితే Lokati Ramakrishna Rao in R. P. No. 6089. ఇవి సివిల్ పోస్టుల క్రిందకు వస్తాయా, రావా? అని రిట్ పెటిషన్ దాఖలు చెయ్యడం. ఇవి సివిల్ పోస్టుల క్రిందకు వస్తాయని హైకోర్టు వారు జడ్జిమెంటు యివ్వడం అబద్ధమా?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అది నాకు తెలియదు. నేనది చూడ లేదు. నాకు తెలిసిన తవరకూ పొజిషన్ యిది. మనం చేసిన రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్స్ యాక్టులో గవర్నమెంటు ప్లీడరు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అన్నంత మాత్రంచేత అది ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కాదు. వారు శాసనసభలోను, శాసన మండలిలోను సభ్యులుగా వుండవచ్చును అని వుంది. అందువలన, లీగల్ ఆఫీసర్సును వేస్తున్నప్పుడు ఏ గవర్నమెంటు అయినా వారికి కావలసిన వారిని వారు సెలెక్టు చేసుకని వేసుకుంటూ వుంటారు. జనతా గవర్నమెంటు వచ్చినప్పుడు ఆటార్ని జనరల్‌ను, పబ్లిక్ ప్రాసిక్యూటర్సును, ఎడ్వయిజర్స్‌ను ఆలాగే వేసుకోవడం జరిగింది. రేపు డి. ఎం. కె వారు వారికి కావలసిన ఎడ్వయిజర్స్‌ను వారు వేసుకుంటారు. ఇది యాక్సెప్టెడ్ ప్రిన్సిపుల్, యాక్సెప్టెడ్ నార్మ్. ఇది ఏ దేశంలో నయినా, ఏ రాష్ట్రంలోనయినా యాక్సెప్టెడ్ ప్రిన్సిపుల్.

(శ్రీ గొతు లచ్చన్న :—హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను పానల్ అడిగేటప్పుడు కాంగ్రెసు ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారినే రికమెండ్ చేయాలని సలహా చెబుతారా ? 10-30 a.m.

(శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—అట్లా సలహా ఇవ్వవలసిన అవసరం లేదు. It is pure matter of confidence. ఇదివరకు రూలు ఏమిటంటే చీఫ్ జస్టిస్‌ను సంప్రదించి వారిచ్చిన పానల్ నుంచి మనకు ఇష్టమైన వారిని సెలక్టు చేసుకోవడం.

ఎవరైనా చేసేది అదే. చీఫ్ జస్టిస్‌ను సంప్రదించకుండా స్వంతంగా తీసుకుంటామని నిర్ణయం ఉండినది. అది బాగుండదని వారిని సంప్రదించి ఒక ప్లాండర్డు, కాలిబర్ కలిగిన వారిని ఏర్పాటు చేసుకోవాలని ఉద్దేశం. ఈ విషయంలో ప్రైవేటు సిటిజెన్‌కు ఏ విధమైన రైట్ ఉందో అదే రైట్ ప్రభుత్వం ఎక్సర్‌సైజ్ చేస్తున్నది. లచ్చన్న గారు తమకు కావాలంటే తమకు కాన్‌ఫిడెన్స్ ఉన్ని వాని పెట్టుకుంటారు కాని వేరే వారిని పెట్టుకోరు కదా.

శ్రీ గౌతు లచ్చన్న :—ఏదైనా క్రిమినల్ కేసు వస్తే ప్రముఖమైన అయ్యపురెడ్డి గారు కాని బాబుల్ రెడ్డి గారు కాని అది కమ్యూనిస్టు పార్టీ వారి కేసు, మా కాంగ్రెసు పార్టీ కేసు కాదని వారికి వ్యతిరేకంగా వాదించే ఆచారం ఆయ్యపురెడ్డి గారికి ఉందా ?

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి —ఎవరైనా కాన్‌ఫిడెన్స్ ఉన్నంతవరకు లాయర్‌ను ఏర్పాటు చేసుకుంటారు. వారు నాకు రెండు కేసులు ఇచ్చారు. అపాయింట్ చేసేటప్పుడు కేసు చూడడం లేదు. వారు తరువాత వేరుగా చెప్పింది అది ప్రొఫెషనల్ ఇథిక్స్‌కు సంబంధించిన విషయం.

శ్రీ గౌతు లచ్చన్న:—వారు లఇథిక్స్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—వారు చెప్పినదంతా నేను టపిగ్గా విన్నాను నేను చెప్పేది వినే ఓపిక లేకపోతే నేను కూర్చుంటాను. ఎక్కువగా ఆర్గ్యుమెంట్ చెప్పవలసిన అవసరం లేదు. లీగల్ ఎడ్వైజర్సు సర్వీస్ పర్సనల్ కారు. వారికి మామూలు సర్వీస్ కండిషన్సు వర్తించవు. ఒక నెల నోటీసుతో వారు వదిలిపెట్ట వచ్చును. మేమూ లట్లాగే చేయవచ్చు. ప్రభుత్వ ప్లీడరుగా కాని పబ్లిక్ ప్రాసిక్యూటరుగా కాని అపాయింట్ చేసినంతమాత్రంచేత అతడు అల్—సైంస్ సర్వెంట్ కాడు. ఆయన ఇండిపెండెంటుగా ప్రాక్టీసు చేసుకోవచ్చు. గవర్నమెంటు ఇంటరెస్టుకు వ్యతిరేకంగా లేని కేసులన్నీ తీసుకోవచ్చు. ఐనప్పటికి నేను ఈ శాఖను నిర్వర్తించడం మొదలు పెట్టిన తరువాత వీలైనంతవరకు వెనుకబడిన తరగతులకు మైనార్టీలకు ప్రొఫిషియన్సీ ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాను. ఆ తరగతులనుండి రికమెండ్ చేస్తే అపాయింట్ మెంట్సు ఇస్తున్నాను. వడ్డెకమ్యూనిటీకి చెందిన ఒకరిని అనంతపురం పబ్లిక్ ప్రాసిక్యూటరుగా అపాయింట్ చేసాను. నిన్ననే వెనుకబడిన తరగతులకు చెందిన వారిని పెదక్ గవర్నమెంటు ప్లీడరుగా చేసాము. 12 మంది జూనియర్ గవర్నమెంటు ప్లీడర్లను చేస్తే అందులో 8 మంది వెనుకబడిన తరగతుల వారున్నారు. సీనియర్ గవర్నమెంటు ప్లీడర్లలో 11 మందిలో వీలైనంతవరకు వెనుకబడిన తరగతుల వారికి రిప్రెజెంటేషన్ ఇచ్చే ప్రయత్నం చేసాము. నాకు వచ్చిన లిస్టులో ఒకే ఒక వెనుకబడిన తరగతుల వారి పేరు వచ్చింది. అది కూడా లేటుగా వచ్చింది ఇంకా ఎక్కువ మెరిటెడ్ పీపుల్ ఉన్నందున సీనియర్ గవర్నమెంటు ప్లీడర్లలో

వారికి ఇవ్వడానికి లేకపోయింది. సీనియర్ గవర్నమెంటు ప్లీడరుగా వేయడానికి ఎబిలిటి, సూటబిలిటి, కాలిబర్, కెపాసిటీ కావాలి. గవర్నమెంటు లిటిగేషన్ పొర్టిఫోలియో చేయడం అనేది చాలా కష్టమైన, క్లిష్టమైన పని అందుకు మెయిన్‌గా మెరిట్ చూస్తాం. Emphasis will be mainly on merit. మేమే కొంత మందికి గవర్నమెంటు ప్లీడర్లు ఆఫర్ చేస్తే వారు తీసుకోలేదు. మాకు ఎవైలబుల్‌గా ఉన్న వారినుంచి సెలక్టు చేసాము. జూనియర్సుగా ట్రైనింగ్ ఇచ్చి ఉత్తరోత్రా సీనియర్ గవర్నమెంటు ప్లీడర్సుగా వేయాలని 12 మందిని ఏర్పాటు చేసాము అందులో 8 మంది వెనుకబడిన తరగతుల వారున్నారు. ఐదు సంవత్సరాల మించిన ప్రాక్టీసు ఉన్న వెనుకబడిన తరగతుల వారందరికీ ఇచ్చివానని సగర్వంగా చెప్పగలను వెనుకబడిన తరగతుల వారిలో కాలిబర్ ఉన్న వారుంటే లచ్చన్న గారెవరినైనా చెబితే ఎప్పటికప్పుడు కన్సిడర్ చేస్తామని చెప్పాను.

(శ్రీ) గొతు లచ్చన్న :—12 మంది లో 8 మంది బి.సి. వారున్నారన్నారు. నాకు తెలిసినంతవరకు నుగ్గురి కంటె ఎక్కువ లేరు. 8 మంది పేర్లు ఇవ్వగలరా? కాలిబర్ ఉన్నవారి పేర్లు ఇస్తే ఆలోచిస్తాను అన్నాను. లచ్చన్న కాలిబర్ ఉన్న వాడని అంటే అతడు కాంగ్రెసును వ్యతిరేకించే అవుతాడు కదా. మా పార్టీకి వ్యతిరేకంగా ఉన్న వారికి ఇచ్చేది లేదన్నారు కదా. ఒక వైపు ఆ విధంగా చెప్పి మరల ఈ సానుభూతి వచనాలు ఎందుకు ?

(శ్రీ) ఇ. అయ్యపు రెడ్డి :—లచ్చన్న గారిని మేము ఆ దృష్టితో చూడడం లేదు.

(శ్రీ) గొతు లచ్చన్న :—న్యాయవాదులు ఏ పార్టీ వారైనప్పటికి వారికి ఎవరైనా వకాల్తా ఇస్తే వకాల్తా ఇచ్చిన వ్యక్తి సమస్యలను మెరిటో పై చూసినప్పుడు న్యాయవాది అనిపించుకుంటాడు. కాంగ్రెసు పార్టీకి బంటులుగా ఉన్న వారికే తొత్తులుగా ఉన్నవారికే ఇస్తాము తప్ప మిగతా వారిని అంగీకరించ మని సభాముఖంగా పెద్ద సీనియర్ న్యాయవాది, లా మినిష్టర్‌గా ఉన్న అయ్యపురెడ్డి గారు చెబుతుంటే —

(శ్రీ) ఇ. అయ్యపు రెడ్డి:—లేని అపనిందలు అంటగడుతున్నారు. నేను చెప్పింది ఒక్కటి. వారు ఆ విధంగా చెప్పడం చాలా దురదృష్టకరం.

It is not the Law Minister who appoints all these officers.

(శ్రీ) గొతు లచ్చన్న :—లా మినిష్టర్ చేశారు, చీఫ్ జస్టిస్‌ను ఫానల్ అడగడం లేదంటున్నారు కదా.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—తొత్తు అనే పదం ఉపయోగించడం చాలా దురదృష్టకరం. లీగల్ ఎడ్వయిజర్సును అప్పాయింట్ చేసేటప్పుడు ఉన్న పొజిషన్ నేను చెప్పాను,

శ్రీ గౌతు లచ్చన్న :—తొత్తు అనే పదం విత్‌డ్రా చేసుకోడానికి అభ్యంతరం లేదు. మా కాంగ్రేసు ఎన్ర్టీ బంటులకే వేస్తామని స్పష్టంగా చెప్పారు.

10-40 a.m. నేను కల్పించి చెప్పింది కాదు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—వాళ ఊహాతీతమైన ప్రభుత్వంలో వ్యవహరిస్తున్నారు. అప్పాయింట్ మెంట్ చేయబడిన వారు ఎవరు ?

శ్రీ గౌతు లచ్చన్న :—తొత్తులు, బంట్లు అంటే మా కాంగ్రేస్ పార్టీకి గొడుగు పట్టేవారిని వేస్తాము అనేది ఆచారమని స్పష్టపరిచాం లేదా ? న్యాయ స్థానాలలో కాంగ్రేసు వాదుల కేసులను గెల్పించుకోడానికి వెసిన ఎత్తుగడగా నడిపిస్తున్నారు. ఇందులో ఏ శాసనసభ్యులూ లేరు. అంత దూర దృష్టి విశాల భావాన్ని అర్థము చేసుకోనడానికి ఏమీ లేదు. చూ పాయింటు మీద ఇది సంకుచితమైనది అనేది స్పష్టమవుతున్నది. హైకోర్టులో మీ పిటిషన్ వేశారు. కావాలని ప్రభుత్వమెంటు శ్రీరంగ నీతులు చెప్పి అమలుచేయమనిపుడు అట్లా పయొలేట్ చేస్తుండడం కాదనగలరా ? ఆది వారి చర్యల ద్వారా రుజువు చేసుకోవాలి గాని శ్రీరంగ నీతులు చెప్పడం ద్వారా కాదు.

శ్రీ యం. ఓంకార్ :—అడ్వకేట్ జనరల్, స్టేటు లెవెల్‌లో, హైకోర్టులో వున్న ప్రధాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వరకు ఒక రకంగా పొలిటికల్ అప్పాయింట్ మెంట్స్‌గా వుంటున్నాయి. అయా ప్రభుత్వాలు దిగిపోగానే వారు కూడ రిజైన్ చేసి పోతారు. ప్రభుత్వమెంటు వస్తే వారు వారికిష్టమువచ్చిన వారిని వేసుకొంటున్నారు. కాని క్రింది కోర్టులలో అప్పాయింట్ మెంట్స్‌కి సంబంధించి కలెక్టరు నుంచి పేర్లు తెప్పించుకొని ఆ పేర్ల నుంచి కన్సిడర్ చేస్తారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—పాలసీని డిస్కస్ చేస్తున్నామా ?

శ్రీ ఎం. ఓంకార్ :—వీటన్నింటిని పొలిటికల్ అప్పాయింట్ మెంట్స్ అని వారు కారక్టరైజ్ చేశారు. దురదృష్టకరము. అది మంచిది కాదు. పొలిటికల్ డెసిషన్ అయితే ఆ రకంగా కలెక్టరును అడగవలసిన అవసరంలేదు. అట్లా అయితే ఏ జిల్లా కాంగ్రేస్ ప్రెసిడెంటునో అడిగి వుండేవారు. అదే మా ఆరోపణ. లీగల్ సూత్రాన్ని పాటించడంలేదు. పొలిటికల్ అప్పాయింట్ మెంట్స్ చేస్తున్నారనేది మా ఆరోపణ. నిజముగా వారు చేస్తున్నది అదే అనే రకంగా వారు చెప్పారు. మాటలు ఏమైనా కాని మంత్రిగారి ఉద్దేశాలు ఏమి అనేది శంకించడం కాదు. వారు అప్పాయింట్ చేసినవారు సివిల్ సర్వెంట్స్

క్రింద వస్తారా రారా అంటే రారు అని చెబుతున్నారు. వస్తారని హైకోర్టు జడ్జిమెంట్ వుందని అచ్చన్న గారు చెబుతున్నారు. లీగల్ అడ్వైజర్ గారని, పి.పి. కాని ఎ.పి.పి గాని గవర్నమెంటు ప్లీడర్స్ కాని చెంపదీగార్డన్నా, పబ్లిక్ అండర్ టేకింగ్స్ లో గవర్నమెంటు కైనాల్ మెంట్ ఏదన్న ఇతర సంస్థలలో పెట్టుకొనే ఎంప్లాయీస్ కు రిజర్వేషన్ అప్లయి చేయడానికి గవర్నమెంటు ఇచ్చిన పరిస్థితులలో వచ్చే చేపులలో వుండే వారికి అప్పాయింట్ చేసేటప్పుడు చెంపదీ కాదు ఒక వెల కావాలి, రంజన్ కావాలి, ఎఫిషియన్సీని బట్టి పీనుకోండి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అప్లై చేయాలని మాట్లాడే మేము కోరుతున్నాం.

(శ్రీ యస్. వెంకయ్యనాయుడు.—మంత్రిగారు స్పష్టముగా చెప్పారు. ఇదంతా రాజకీయ కారణాల మీద చేసే అప్పాయింటుమెంట్స్. అందువల్ల మీరు జోక్యం చేసుకోవడం తగదు అని వారు చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అట్లా చెప్పారా ?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అట్లా చెప్పలేదు. చెప్పారని ఊహించుకుంటే వారి యిష్టము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—నాకు తెలిసినంతవరకు ఆ విధంగా చెప్పలేదు.

Sri E. Ayyapu Reddy :—It is the right of every Government, let it be Congress (I) or the Janata Government or the Communist Government to appoint its own legal officers. That is what I have stated.

Mr Deputy Speaker :—In the American system, there is what is known as the "Spoils system". To the victor are the spoils.

(శ్రీ గౌతు లచ్చన్న :—పొలిటికల్ అప్పాయింట్ మెంట్స్ అని స్పష్టంగా చెప్పారు. ఏ పార్టీ వారు వుంటే వారిని వేసుకొంటామని అచ్చమైన తెలుగు భాషలో చెప్పారు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వం యిష్టము వచ్చిన వారిని నియమించుకునే హక్కు వుంది. ప్రభుత్వానికి ఆ హక్కు లేదనడం లేదు. ప్రభుత్వాలు మారినపుడు అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రిజైన్ చేయడం అనవాయితీగా జరుగుతున్నది. ఇక్కడ ప్రభుత్వం మారలేదు. 8 నెలలకోసారి సాయకత్వం మారితే ప్రభుత్వాలు మారినట్లేనా ? వారికి యిష్టము వచ్చిన వారిని వేసుకొనడానికి అక్టోబరు 12న జి. ఓ. ను జారీ చేస్తూ ఇన్ కన్సల్టేషన్ విత్ ది డిస్ట్రిక్ట్ జడ్జి అని కొత్తగా అమెండుమెంటు తీసుకువచ్చారు. జిల్లా జడ్జితో కన్సల్టేషన్ అంటే

ఫలానావారిని వేసుకొంటాము అంటే కన్సల్టేషన్ అవుతుంది. హైకోర్టు జడ్జిమెంటు వుందని లచ్చన్న గారు చెబుతున్నారు. రిట్ పిటిషన్ నంబరు 6059/78. ఆ తీర్పును తెప్పించి చూడండి దానిని పరిశీలించి సివిల్ సర్వీసెస్‌గా తీసుకోవటం మంచిది. 39 పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లో లీగల్ అడ్వైజర్స్‌ని వేస్తే వారిలో ఇద్దరు, ముగ్గురు తప్ప మిగతావారంతా ఎక్కడెక్కడో చెందినవారిని వేస్తే పట్టించుకోలేదు. దీనిలో ఒక పద్ధతిని చూడండి. 12 మంది లా ఆఫీసర్ గవర్నమెంటు ప్లీడర్స్ 12 మందిలో 8 మంది రిజర్వ్‌డ్ వారు వున్నారన్నారు. ఆ పేర్లు చెబితే నవ్వుతారు.

శ్రీ ఇ అయ్యపురెడ్డి:— ఇప్పుడే చెబుతాను. 1. విజయశంకర్, 2. శ్రీధర్ సాగర్ 3. నాగం భాస్కరరావు 4. హర్షవర్ధన్ 5. శ్రీ టి. గోపాల కృష్ణమూర్తి 6. ఎన్. వెంకటేశం 7. శ్రీమతి రుక్మిణీ 8. కె. గోవిందు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— రైట్ వున్నప్పటికి డిస్క్రిపన్ ఉప యోగించండి.

శ్రీ గౌతు లచ్చన్న:— వీరంతా ప్రభుత్వముయొక్క కాన్ఫిడెన్స్‌లో వున్నవారేనా ? ప్రజల కాన్ఫిడెన్స్‌లో వున్నవారేనా ? హైకోర్టు కాన్ఫిడెన్సులో వున్నవారేనా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—కెపాసిటీ వుంది. కాలిబర్ వుంది. ఆనెస్టీ వుంది ఇంటిగ్రిటీ వుంది.

శ్రీ గౌతు లచ్చన్న:—కాలిబర్ లేనివారిని వేశారని ఒక ఆరోపణ.

శ్రీ యం . వెంకయ్యనాయుడు:—ఇదే సూత్రాన్ని మనస్సులో పెట్టుకొని అమలు చేయాలి. వారి పార్టీకి ఓటు వేసినవారిలో కూడ బలహీనవర్గాల వారు వున్నారు. వారి ఓట్లు తీసుకొని పెద్దవారికి యిచ్చే ప్రయత్నం చేయకండి. ఈ రూలును ప్రభుత్వం పాలసీ మేటరుగా అమలుచేయండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— మేము అంతకు మించి అమలు చేస్తున్నాము. అది వారికి ఆక్యుపేషన్‌ని కల్పించినట్లు వుంది. ఈ విషయంలో ఏ బి. సి. ఆడ్వకేట్ వచ్చి వారికి ఛాన్స్ యివ్వలేదని చెప్పడం లేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి:— ఇవి కంటాక్చువల్ అప్పాయింట్ మెంట్స్ పీటిలో మూడ రిజర్వేషన్ వుండాలని మా అభిప్రాయం. ఆల్ ఇండియా లెవెల్‌లో ఇందిరాగాంధీగారి పథకము ఇక్కడ అయ్యపురెడ్డిగారి నోటినుండి బయటకు వచ్చింది. జుడీషియరీ లేకుండా నాశనం చేయడానికి ఇది పరిధమ సోపానము. పి. పి. అప్పాయింట్ మెంట్స్ పొలిటికలైజ్ చేయడము అంటే పార్టీ సిస్టమ్ అన్నారు. పొలిటికలైజ్ చేసారు. అటువంటపుడు కలెక్టరు ద్వారా ఎందుకు రావాలి. పొలిటికలైజ్ చేస్తే పొలిటికల్ పార్టీలనుంచి రావాలి. దీని

పార్టిసిపేటిని క్వశ్చన్ చేయవలసివస్తున్నది. ఇది పాలసీ మేటర్. దీనిపైన చర్చ అవసరము. కూలంకషముగా చర్చించడానికి మంత్రిగారు ఒప్పుకోవాలి. ఆంధ్రదేశంలో హరిజనులు, గిరిజనులు, బి. సి. వారు చాలమంది వున్నారు. వారిని కూడా కాంటాక్ట్ పద్ధతిలో అపాయింట్ చేయాలనేదే మా వాదన. పొలిటికల్ నేచరుగల అపాయింట్ మెంట్స్ కాదవి మేము చెబుతున్నాము. ఇవి స్టేటుకు సంబంధించినవి. గవర్నమెంటుకు, పార్టీకి తేడా చూపించడం లేదు అయ్యపురెడ్డిగారు.పార్టీని, గవర్నమెంటును కలిపారు. అదేనీతి అంటున్నారు. ఇండిపెండెన్స్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ మెయింటెన్ చేస్తున్నామన్నారు. కాని ఇండిపెండెన్స్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ లేకుండా చేస్తున్నారు కాబట్టి దీనిమీద చర్చ జరపాలి. ఈ అపాయింట్ మెంట్స్‌ని రిపైట్ చేయాలి.

(శ్రీ) జి. లచ్చన్న :—కొత్తగా ఎన్నికయిన కార్పొరేషన్ నిన్ననో, 10.50 a.m.
మొన్ననో ఉద్యోగాల కొరకు చేపర్లో ఎడ్వర్‌టైజ్ చేసింది. దానిలో రిజర్వేషన్స్ లేకుండా చేశారు అది పబ్లిక్ సెక్టారు కనుక ప్రభుత్వం పరిశీలించి అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ అయ్యేట్లు చూస్తామని సభా నాయకులు హామీ యిస్తారా ?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—ఇప్పుడు ఇదమిద్దంగా ఏదీ చెప్పలేను. దానిని ఎగ్జామిన్ చేయాలి.

(శ్రీ) జి. లచ్చన్న :—పరిశీలించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పగలరా ?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి:—రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు సంబంధించి కమ్యూనల్ జి. వో. వచ్చి పది సంవత్సరాలు అయింది. దానిని రిప్యూ చేయాలని అనంత రామన్ కమిటీ రిపోర్టులో వుంది. దానికి కాబినెట్ సబ్-కమిటి ఫారమ్ అయింది. మాణిక్ రావుగారు, జగన్నాధరావుగారు దానిని పరిశీలన చేస్తున్నారు. They are taking very keen interest. అందులో లచ్చన్నగారికి సందేహం అక్కర లేదు.

(శ్రీ) జి. లచ్చన్న :—పది సంవత్సరాలైంది, ఇప్పుడు రెవ్యూ చేస్తున్నారన్నారు, రెవ్యూ చేసేవాగికి రద్దుచేసే అధికారం వున్నదా ? రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాలసీతో ప్రభుత్వం నడుస్తున్నది కనుక ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రిన్సిపల్ అమలు చేస్తారా ?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—నాకూ. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధం లేదు. దానికి సమాధానం జగన్నాధరెడ్డిగారు చెప్పాలి. Any how we will get it examined. It is the first time you have raised.

(శ్రీ) జి. లచ్చన్న :—రూల్ ఆఫ్ రిజర్వేషన్ దీనిలో ఫాలో కానప్పుడు అమలు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అన్నది నా సింపుల్

ప్రశ్న. దానికి సభానాయకులుగా సమాధానం చెప్పండి. బి.సి. వారికి ఏం చెపుతారో చెప్పండి.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—నేను లచ్చన్నగారికి, సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో 80 పర్సంటు బి.సి. వాళ్ళు వున్నారు వారి విశ్వాసంతోనే నేను ఎన్నిక అయ్యాను బి.సి. వారిని కూడా నేను రిప్రజెంట్ చేస్తున్నాను. మీరు ప్రెస్ చేస్తేనే చేస్తాము, లేకపోతే లేదన్న మాట లేదు. We can do on our own and at our own instance.

(శ్రీ జి. లచ్చన్న :—మాకు డొంకతిరుగుడు సమాధానం ఎందుకు చెప్పుతారు? రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేనప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారా అని అడిగాను. అవునో, కాదో చెప్పండి.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మీరు కోరిన ప్రతి దానికి సమాధానం చెప్పక పోతే అంత కోపం వస్తే ఎట్లా? మీరు వయోవృద్ధులు. ఈ రోజు ఎందుకో నాపై ఆగ్రహం చూపిస్తున్నారు.

(శ్రీ జి. లచ్చన్న :—వారిపై నాకెందుకు ఆగ్రహం. మా ప్రశ్నకు సమాధానం చెప్పాలి కదా.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— మీరు అడిగారు, వారు సమాధానం చెప్పారు.

## (2) re: Closure of TISCO at Vijayawada.

(శ్రీ ఎం.వి. కృష్ణారావు (అవనిగడ్డ):—అధ్యక్షా, విజయవాడలోని టిస్కో స్టీల్ యార్డ్ ముప్పయి సంవత్సరాల నుండి పని చేస్తున్నది. మొట్టమొదట విజయనగరంలో పెట్టారు 1954నుండి విజయవాడలో పెట్టారు. దానిని ఇప్పుడు ఎత్తివేస్తున్నారు. దానివల్ల వేయి మంది కూలీలు, వంద, రెండువందల మంది యార్డు ఉద్యోగులు, జీవనభృతి కోల్పోతారు. 950 స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, 60 మీడియం, మేజర్ ఇండస్ట్రీస్ దెబ్బతింటాయి. 20 వేల టన్నుల ఐరన్ ఇస్తూవుండేవారు. 5 వేల టన్నులు ఇచ్చినా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. సప్లయి తక్కువ కాబట్టి నష్టం వస్తున్నదని వారు అంటున్నారు. 5 వేలు ఇచ్చినప్పటికీ ఖర్చు చేయటానికి సిద్ధంగా వున్నప్పుడు ఇది మూసివేస్తే సికింద్రాబాదు యూనిట్ మీద ఆధారపడవలసివస్తుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు ఎక్కువ అవుతాయి. అక్కడ పనిచేసేవారికి ఉద్యోగాలు పోతాయి. దీనిని సొంత్‌లో పెట్టాలనే ఉద్దేశ్యం వున్నట్లు తెలుస్తున్నది. పాట్నా, కొచ్చిన్‌లో వున్నటువంటి వాటిని తీసివేయాలనుకున్నప్పుడు ఆ ప్రభుత్వాలు గట్టిగా పట్టుపట్టి ఆపేశాయి. మన ప్రభుత్వం కూడా గట్టిగా ప్రయత్నించి అది అక్కడే వుండేట్లు చర్యలు తీసుకోవాలి.

(శ్రీ బి. రామారావు :—విజయవాడ సెంద్ర కూడలి. అక్కడ ఆ యార్డు వుండటం చాలా అవసరం. కృష్ణారావుగారు చెప్పినట్లు అది తీసివేస్తే మొత్తం

నికింబ్రాబాదు నుండి తెచ్చుకోవాలంటే చాలా చార్జీలు అవుతాయి. దీనిని అక్కడ నుండి తీసివేయకుండా మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరుగారు గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యం. భాగారెడ్డి :—అధ్యక్షా, టిస్కో విజయవాడలోని తమ స్టాకు యార్డును మూసివేయాలని నిర్ణయం తీసుకున్నది. దీనికి సంబంధించిన యీ వుద్దేశాన్ని విరమించాలని కంపెనీకి సూచనలు యివ్వబడాలని కేంద్ర పరిశ్రమల శాఖను ఆదేశించాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రిగారికి లేఖలు వ్రాశారు. ఈ నిర్ణయాన్ని ఫునఃపరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కంపెనీ చైర్మన్‌కు కూడ లేఖలు వ్రాసింది. ప్రభుత్వం ఈ విషయముపై కంపెనీతో కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించ గలదు. 11-00a.m.

ఈ విషయం గౌరవనీయ కృష్ణారావుగారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రధాన మంత్రిగారికి కన్సర్న్డ్ మినిస్టరు ప్రణబ్ ముఖర్జీ గారికి లెటర్సు వ్రాయడం జరిగింది. నేను కూడ ఒక లెటరు టాటా కంపెనీ చైర్మన్‌కు మరియు మినిస్టరుగారికి వ్రాశాను. మా సెక్రటరీకి చెప్పాను ఫోనులో కాంటాక్టు చేసి వీలైతే చైర్మన్‌ను గాని చైర్మన్ రిప్రజంటేటివ్‌ను గాని స్వయంగా రమ్మని ఆదేశాలు ఇచ్చాను.

శ్రీ పోతిన చిన్న :—కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కూడ లేఖలు వ్రాశామన్నారు వ్రాయడమేగాకుండా దానిని నిలబెట్టేదానికి ప్రయత్నం చేయాలి. విజయవాడ పట్టణములో దానివల్ల, అడిపోతే, వస్తపడే వారు కార్మికులు. రోజు పని చేసి రైల్వేలో లోడింగ్ అన్‌లోడింగ్ చేసి బ్రతుకుతారు, 200 మంది కూలీపోతుంది. వారికి సదుపాయం చేయాలి. ఆ కంపెనీనివ రాష్ట్రానికో తీసుకపోయి వెడుతున్నారు గాబట్టి అతి త్వరలో దానిని అక్కడే వుంచడానికి ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మేనేజ్ మెంట్ బలవంతులు గాబట్టి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చెప్పినంత మాత్రాన వీనాలా అని ఢిల్లీలో వున్న టాటాలు, బిర్లాలు అనుకోవచ్చు, కార్మికుల జీవనోపాధి పోతుంది. అందుకని ఢిల్లీ ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి దానిని అక్కడే వుంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యం. వి కృష్ణారావు :—వారికి కొన్ని యిస్యూస్ వున్నవి, యార్డు రైల్వేలైను ప్రక్కన వుండాలని. నా సూచన ఏమంటే రైల్వే అధికారులను, టాటా రిప్రజంటేటివ్స్‌ను, మర్చంట్సు ఎసోసియేషను వారిని, ఎం ఎల్ ఎస్‌ను, లోకలుగా వున్న వారిని, మరి సెక్రటరీ, యిండస్ట్రీస్‌ను కూర్చోబెట్టి ఒక మీటింగు ఏర్పాటుచేసి వారికున్న సమస్యలను పరిష్కారం చేసి యార్డు అక్కడ వుంచడం అవసరం, ఐరన్, డెవలప్ మెంటల్ యాక్టివిటీస్‌లో చాలా అవసరమున్న యీ రోజుల్లో రెండు వేల టన్నులు కొల్పోవడం జరుగుతుంది. దానివల్ల కష్టం అవుతుంది.

(3) re :Raid by Congress-I Workers on the residence of Sri G. Latchanna at Sompeta.

(శ్రీ యం. భాగారెడ్డి :—అధ్యక్షా, గౌరవసభ్యులు చిన్న గారు, కృష్ణారావు గారు చెప్పినటువంటి విషయాన్ని వారి ఫీలింగ్సును అర్థం చేసుకొని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇంతకుపూర్వం చెప్పినట్లుగా వారిని కాంటాక్టు చేయడానికి ప్రయత్నం చేస్తాను.

re: Raid by Congress-I workers on the residence of Sri G. Latchanna at Sompeta, Srikakulam District.

(శ్రీ బి. నారాయణస్వామి (పెక్కలి):— అధ్యక్షా, నేను శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన వాడిని లచ్చన్న గారి నియోజకవర్గం పక్కన పెక్కలి నియోజకవర్గం ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యుడిని. రాజకీయ కక్షలను దృష్టిలో పెట్టుకొని అది కూడా వ్యవసాయాభివృద్ధి బ్యాంకుల ఎన్నికల సందర్భంగా జరిగినటువంటి ఒక కక్షను దృష్టిలో పెట్టుకొని కాబినెట్ మంత్రి (శ్రీ మజ్జి తులసిదాస్ గారి సోదరుడు మజ్జి నారాయణరావు ప్రోత్సాహముతో కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు, 40 సంవత్సరాలు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొని ప్రతిపక్ష స్థానములో వుండి సామాన్య ప్రజానీకానికి ఆఖరుమైనటువంటి సేవ చేసినటువంటి లచ్చన్న గారి యింటిపై దాడి చేయడానికి ప్రయత్నించడం నిజంగా సాహసోపేతమైనటువంటి విషయం. ఈ విషయం విన్నటువంటి ప్రతి ఒక్కరు దానిని ఖండించవలసిన అవసరం వుంది. దానిమీద ప్రభుత్వం కట్టుదిట్టమైనటువంటి చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ఆరవ తేదీనాడు, ఎన్నికలలో సోంపేట కు చెందిన 11 గ్రూపుల ఎలక్షన్ను సందర్భములో యీ పరిస్థితిపచ్చింది, దానిలో, సోంపేటలో, సోంపేట సర్పంచు కంటెస్ట్ చేస్తున్నారు, మజ్జి నారాయణరావుకు సంబంధించిన వ్యక్తి కూడా పోటీ చేయడం జరిగింది. తాను ఎన్నికలో ఓడిపోతానని తెలుసుకొని బ్యాలెటు బాక్సెస్‌ను తీసుకొని వెళ్లి ఆ ఎన్నికలను డిస్టర్బ్ చేసి రీపోలింగు పెట్టడానికి ప్రయత్నాలు చేసినటువంటి సందర్భంలో ఆ ప్రయత్నం సాగకపోవడముతో, ఆ రాత్రికొంత మంది గూండాలను రెండు మూడు గ్రామాల నుండి తీసుకువచ్చి లచ్చన్నగారి అనుయాయుడిగాపోటీ చేస్తున్న సర్పంచు మోహన్‌రావుగారి మీద మారణాయుధాలతో దాడి చేయడానికి ప్రయత్నిస్తూ 500 మంది, ఆ గ్రామ సమీపాన వచ్చిన సందర్భములో ముందుగానే యీ ప్రయత్నాలు శ్రీ లచ్చన్నగారికి తెలిసినందున, డి ఎస్ పి, సిఐ ఎస్ ఐ లకు యీ విషయాలు తెలియపరిచారు ముందు జాగ్రత్తగా, తనకు కూడా యీ విషయం కొంత మంది మిత్రులు చెప్పినందున-యిలాంటి దౌర్జన్యకాండ సోంపేట ప్రజలు సహించరని చాలా మంది పల్లె గ్రామాలనుండి వచ్చి మన నాయకులు లచ్చన్న గారి యింటి పై దాడి చేస్తున్న సందర్భం బాగా లేదని కొంత మంది ప్రజలు గ్రామం మధ్యలో వున్న మండపం వద్ద గుమిగూడితే ఎస్ ఐ వచ్చి లచ్చన్నగారి యింటి మీద దాడి చేయడానికి వచ్చిన దుండగులను పట్టుకునేది పోయి, గ్రామం మధ్యలో ఏమి చేయాలని విచారణ చేస్తున్నటువంటి ప్రజలపైన 144 ప సెక్షను

పెట్టి పోలీసులచేత లాఠీ చార్జి చేయించాడు. ఎప్పుడైతే యీ గొడవ జరుగుతుందో యిక లాభం లేదని ఆ దౌర్జన్యవాదులు తిరిగి వెళ్లిపోయారు. మళ్ళీ శివ తేదీన కత్తివరం గ్రామంలో తన తాలూకు అభ్యర్థి ఓడిపోవడంతో మారణాయుధాలతో వెళ్లడం జరిగింది. అక్కడ లచ్చన్నగారి అనుయాయులు పోటీ చేయడం జరిగింది. ఆ దాడికి వచ్చినప్పుడు వారి దగ్గర మారణాయుధాలు, నాటుబాంబులు మొదలైనవన్నీ ఉన్నాయి. అప్పుడు ఆ ఇంటి యజమాని పారిపోవడం జరిగింది. ఇంకొక ఆయన – ఆయన అన్న కుమారుడు వెళ్లిపోతూ ఉంటే ఆ ఇంటిముందు పట్టుకొని నెత్తి పగుల కొట్టారు నేను స్వయంగా విచారించాను. ఇంటిలోపల ఉన్న ఆడవారిని బైటకు తీసుకొని వచ్చి వారిమెడలోని 5 తులాల బంగారంను పీకివేసి వారిని కొట్టిన సందర్భం ఉంది. ఆ ఇంటి కప్పు అస్బెస్టాస్ షీట్సుతో ఉంది. అక్కడ ఎన్నో రాళ్లు పడి ఉన్నాయి. తలుపులకు దెబ్బలు తగిలి ఉన్నాయి ఈ విషయంలో గ్రామ మునిసిఫ్ రిపోర్టు వచ్చినప్పటికి లోకల్ ఎస్. ఐ. 3రీ గంటల తరువాత, డి ఎస్. పి. గారు చెప్పిన తరువాత అక్కడికి వెళ్ళి విచారణ చేసారు. కాని ఏ ఒక్కరినీ అరెస్టు చేయలేదు. వారిమీద ఏవిధమైన చర్య తీసుకోవడం జరుగలేదు. తరువాత శివ తేది రాత్రి శివాజీగారి తోటపైన, సోమేశ్వరరావు గారి తోటలపైన దాడిచేసి వాటిని ధ్వంసం చేయడానికి పూనుకొని ఆ గ్రామంవారి మద్దతు కోరారు. ఆ గ్రామస్థులు ఈ దారుణం ఏమిటి, ఈ ప్రాంతంలో ఎప్పుడూ లేనటువంటి ఈ కార్యక్రమం ఏమిటి, మీరు నక్సలైట్సుగా తయారై ఇటువంటి కార్యక్రమం చేయడం మంచిది కాదని నివారించడం జరిగింది. అప్పుడు ఈ తోటల విషయం గురించి కూడా సి. ఐ. గారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. నేను ఆ రోజున సోంపేటలో ఉన్నాను. నేను అధికారులతో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే డి. ఎస్. పి. గారు, సి. ఐ. గారు శ్రీకాకుళంలో ఉన్నారని తెలిసింది. అందువల్ల వెంటనే పోలీసు స్టేషనుకు మాత్రమే రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా శాసనసభ్యుల మీద, ప్రతిపక్ష నాయకుల మీద దాడి చేస్తు ఉంటే ఇక సామాన్య పౌరుల మీద జరిగే దౌర్జన్యాలను గురించి ఎదురు తిరిగి అడిగితే వారికి ఉండేటటువంటి పరిస్థితి ఏమిటి? ఇటువంటి కాంగ్రెస్-ఐ పెద్దలు మేము మంత్రులుగా ఉన్నామని, మేము సమితి ప్రెసిడెంట్సుగా ఉన్నామని, మేము అధికార పార్టీలో ఉన్నామని వారి ఇష్టం వచ్చినట్లు ప్రజలమీద దండయాత్రలు, దోపిడీలు, లూటీలు చేయడానికి ఏదైనా మార్గం వారు ఆలోచిస్తే ఇంతకన్నా దుర్మార్గపు పని ఇంకొకటి ఉండదని మనవిచేస్తున్నాను. హోం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వారిమీద తగు చర్యలు తీసుకొని ఇటువంటి దుర్మార్గపు పనులను అరికట్టకపోతే నడిరోడ్లమీద ఒకరిని ఒకరు చీల్చిచెండాడుకోవలసినటువంటి పరిస్థితులు వస్తాయని మనవిచేస్తున్నాను. కాబట్టి ఇటువంటి చర్యలను సహించడానికి వీలులేదని, వీటిని ఖండించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను. 11-10a.m.

శ్రీ ఎమ్. టంకార్ :—ఆ వివరాలన్నీ గౌరవసభ్యులు శ్రీ నారాయణ స్వామి గారు చెప్పారు. నేను ఇక్కడ రెండు విషయాలు ప్రధానంగా

తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. 1. పోలీసులయొక్క మద్దతే ఈ గుండాయిజానికి కారణం. మేము ఏమీ చేసినా పోలీసు మద్దతు మా వెనుక ఉంటుందనే ఆత్మవిశ్వాసం లేకపోతే గుండాయిజం ఆ రకంగా పోదు. చేసిన వారు మంత్రిగారు తమ్ముడు, వాళ్ళకి సంబంధించిన పరివారం. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్నట్లు అధికారంలో ఉన్నటువంటి మంత్రిగారి తమ్ముడు పోలీసుబలం పెట్టుకున్న తరువాత ఈ గుండాయిజానికి అదుపు ఆజ్ఞ ఉంటుందా? అనాడు జరిగిందే కాకుండా ఈ రోజుకు పరిస్థితి ఏమిటి? వారికి వ్యతిరేకంగా ఉన్నటువంటి సర్పంచ్ అను ముఖ్యంగా సోంపేటకు సంబంధించిన సర్పంచి మోహన్‌రావుగారి లాంటివారిని, అట్లాగే ఈ బ్యాంకు ఎన్నికలలో వారికి వ్యతిరేకంగా పని చేసినటువంటి కార్యకర్తలను హత్య చేస్తామని వారు బహిరంగంగా బెదిరిస్తున్నారు. పరిస్థితి చాలా భయానకంగా ఉంది. గందర గోళంగా ఉంది. అధికారంలో ఉన్నటువంటి మంత్రులు తమ పదవులను ప్రజల సేవకు వినియోగించాలి తను నియోజక వర్గంలో ఆ రకమైన పరిస్థితి జరగకుండా చూడవలసిన అవసరం, బాధ్యత ప్రధానంగా మంత్రిగారిమీద ఉంది. పోలీసువారు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా ఉంటే వారిమీద కఠినమైన చర్య తీసుకోవలసిన బాధ్యత కూడా మంత్రిమీద ఉంటుంది. కాని అక్కడ జరిగిందేమిటి? దానికి విరుద్ధంగా ఈ రోజున మంత్రికి సంబంధించిన పరివారం గుండాయిజానికి. పూనుకోవడం, పోలీసులు పక్షపాతంతో వీరో రూపంలో వారికి మద్దతు ఇచ్చే రీతితో వ్యవహరించడం చాలా దారుణమైన విషయం. ఇది వెంటనే అరికట్టకపోతే తీవ్రమైన పరిణామాలు సంభవించడానికి అవకాశం ఉంది. వారు అనేకమందిని మర్డర్సు చేసే పరిస్థితి ఉంది ఈ దృష్ట్యా కఠినమైన చర్యలు తీసుకొని శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నాను.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి :—అధ్యక్షా, శ్రీ లచ్చన్నగారి రాజకీయ జీవితం 45 సంవత్సరాలు. వారు 20వ సంవత్సరంలో ఉన్నప్పటినుంచి భారతదేశానికి, ఆంధ్ర ప్రదేశ్‌కు సేవ చేస్తూ వచ్చారు. ఆందులో రాజకీయ సిద్ధాంతాలు ఇమిడి ఉన్నాయి. మకాలాలో ఇందిరాగాంధిపైన దౌర్జన్యం జరిగిందన్నప్పుడు శ్రీ వెంగళరావుగారు ఇక్కడ తీర్మానం పెడితే అప్పుడు నేను ఒక మాట చెప్పాను. ఇది అంతా బూటకం, మనం సపోర్టు చేయకూడదని అంటే మా నాయకులు నన్ను అపోజు చేసారు. రాజకీయాలలో ఇందిరా గాంధిగారు అయినా, మన నాయకులు అయినా ఎవరిమీదనైనా హింసా పద్ధతి జరిగితే సహించకూడదని చెప్పారు. అప్పుడు వెంగళరావుగారు పెట్టిన తీర్మానాన్ని శ్రీ లచ్చన్నగారు. మిగిలిన నాయకులందరూ వారిని బలపరిచారు. మేము గమ్మున కూర్చోవలసి వచ్చింది. శ్రీ లచ్చన్నగారి ఇంటిమీద దాడి జరిగిందంటే ఇక్కడ ఉన్నటువంటి మంత్రులు ఏవరైనా మాట్లాడారా? ఖండించారా? మనం ఏ త్రోవలో పోతున్నామని అడుగుతున్నాను. ఇది వారు విచారించవలసిన విషయం కాదా? ప్రతి పక్ష నాయకులమీద దౌర్జన్యం జరిగిందంటే మంత్రిగారు

కాని, చీఫ్ మినిస్టరు గారు కాని కాంగ్రెస్-ఐ పెద్దలు కాని ఒక్క మాట అయినా చెప్పి ఖండించలేదు అంటే మీరు పాపం నేర్చుకోవాలని మనవి చేస్తున్నాము. మా గుంటూరులోనే కాంగ్రెస్-ఐ పెద్దలకు భాగం ఉందనే అనుమానం మాకు వస్తున్నది. మట్టి తులసీదాసుగారు కాంగ్రెస్-ఐ భక్తులు. ఇందిరా గాంధీగారికి, పి. వి. నరసింహారావుగారికి చెంచాలు వారి తమ్ముడే ఈ పని చేసాడంటే మాకు ఎంత కోపం వస్తుందో ఆలోచించండి.

(శ్రీ బి రామారావు :—అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. నారాయణ రావు అనేవారు అసలు ఏ పార్టీకి చెందినవారో మాకు తెలియదు; మాకు తెలిసినంతవరకు ఆయన జనతా పార్టీకి చెందినవారు. ఆయనను తీసుకొనివచ్చి ఈ పార్టీ మీద రుద్దడం మంచిది కాదు. వ్యక్తిగత విమర్శ చేస్తే బాగుంటుంది కాని మా పార్టీని విమర్శించడం మంచిది కాదు. ఆయన ఎమ్. పి.కి పోటీ చేసారు, ఎమ్. ఎల్. ఎ. కి పోటీ చేసారు, సమితి ప్రెసిడెంటుకు పోటీ చేసారు.

(శ్రీ జి. లచ్చన్న :—ఆయన కాంగ్రెసు-ఐ భక్తుడే, తులసీదాసుగారి తమ్ముడే. కావాలని ఆయనను జనతా పార్టీలోకి పంపించి చీలదీసారు. ఇప్పుడు కాంగ్రేసు-ఐ పేరుతో ఆయన సమితి ప్రెసిడెంటు అయినారు. కాంగ్రెసు-ఐ పేరుతోనే ఉన్నారు. రామారావు గారికి లేచ్చెస్టు డెవలప్ మెంటు తెలియదేమో.

(శ్రీ బి. రామారావు :—కాంగ్రెస్-ఐ కి సంబంధించి టికెట్సు ఇవ్వలేదు. కదా.

(శ్రీ బి. నారాయణ స్వామి :—నెగ్గినవారందరూ మావారేనని అన్నారు కదా.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఎవరెవరు పార్టీలు మార్చారో లేచ్చెస్టు పోటీమను చైర్ కు తెలియజేస్తే మీరు అయినా మాకు ఎన్లైట్ చేయవచ్చు.

(శ్రీ పి. జనార్దన రెడ్డి :—అధ్యక్షా, మహాశయా, ఆక్కడ ఎన్నిసార్లు 11-20 a.m.
చెప్పినా పోలీసులు రాకపోవడం శోచనీయం. తరువాత లచ్చన్నగారు పోయి పోలీసులకు చెప్పడం ఆక్కడ 144 పెట్టడం అక్కడనుండి వారు కత్తివరం గ్రామం పోయి అక్కడ దౌర్జన్యం చేయడం జరిగింది. ఇవి అన్ని చూస్తూంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ఉండకూడదనో ఓంకార్ మీద హత్యా ప్రయత్నం జరిగింది. ఇక దీనిని బట్టి మమ్మల్నందరిని ఎక్స్ట్రిమిస్టులుగా తయారయే అవకాశం కాంగ్రెస్ వారు కల్పిస్తున్నారనిపిస్తోంది. మేము కూడా సి ఆర్.పి.సి. ఎట్లా తట్టుకోవాలి ఎలా చేయాలి అనేది నేర్చుకుని చేస్తాము. హోమ్ మినిష్టరుగారు మమ్మల్ని కూడా ఎక్ట్రిమిస్టులుగా మారమని సలహా ఇస్తే రేపటి నుంచే రణ రంగం సిద్ధం చేస్తాము.

(3) re : Raid by Congress-I Workers on the residence of Sri G, Latchanna at Sompeta.

Sri C. Jagannadha Rao :—Sir, Enquiries made to the Collector, Srikakulam and Superintendent of Police, Srikakulam revealed that no raid has taken place on the resident of Sri Gouthu Latchanna, M. L. A. at Sompeta either on 6-11-81 or any otherday.

(శ్రీ జి. లచ్చన్న :—ఇది వారు చాల యుక్తి యుక్తంగా సైంటిఫికల్‌గా చెప్పారు. సైంటిఫికల్‌గా అది కరక్టే. రెయిడు జరిగిందని అనలేదు. నేను ప్రాసిందిగాని ప్రజల కంప్లయింటుగాని రెయిడుకి తయారయి వచ్చారని అని ఉంది. తరువాత 9 వ తేదీన మీటింగు పెట్టి సోంపేట ప్రజలను చంపుతామని సోంపేటవారు ఎవరు వచ్చినా కొట్టాలి అని బస్సులను అడ్డుకోవడం ప్రతి బస్సులను తనిఖీ చేసి ఒక విధమైన సోషల్ బోయికోట్ చేస్తూ ఒక ప్రేరలల్ గవర్నమెంటు నడుపుతున్నట్లు గవర్నమెంటుకి ఒక కంప్లయింటు పంపారు. నాకు కూడా ఒక కాపి పంపారు. నేను దానిని మంత్రిగారికి పంపాను. ఆ రోజున ఎటాక్ చేయడానికి వచ్చారు. ఆ గ్రామం వారు ఈ ఊరికి వస్తే కొట్టి వేయాలని కాపుదల చేశారనేది మంత్రిగారికి తెలుసా? రి వ తేదీనాడు నేను చెబితే సబ్ ఇన్స్‌పెక్టరు నిరాకరించడం మాత్రం జరిగింది. ఇది వాస్తవమైన విషయం ప్రభుత్వం దీనిని గురించి పరిశీలించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

(శ్రీ సి. జగన్నాధరావు:—అధ్యక్షా, నారాయణస్వామిగారు మాట్లాడుతూ వారు వచ్చి పొలిమేరలో ఉన్నారని చెప్పడం జరిగింది.

(శ్రీ బి. నారాయణస్వామి :—పెరడులో ఉన్నారని చెప్పాను.

(శ్రీ సి. జగన్నాధరావు :—నాకు లచ్చన్నగారు చెప్పడం జరిగింది. వెంటనే నేను తగినంత పోలీసు ప్రొటెక్షను ఏర్పాటు చేశాను. లచ్చన్నగారు లెటరు ప్రాశారు దానిపై కూడా చర్యతీసుకుంటాము. దీనిపై మేము సరి అయిన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

(శ్రీ సి. సుందరయ్య :—మేము ఏదో కాల్ అటెన్షన్ నోటీసు ఇస్తామని కోండి. దానిమీద టెక్నికల్‌గా రెయిడ్ జరగలేదు అని ఎవరూ వెళ్లలేదు అని చెపితే సబబుగా ఉంటుందా? రెయిడ్ జరగక పోయినా రెయిడుకి సంబంధించి అన్నప్పుడు మొత్తం అంతా ఇన్‌ఫర్మేషను ఇస్తారా లేక రెయిడు జరగలేదని అంటారా? మరి వారు పెరడులోనికి ఎందుకు వచ్చారు. అక్కడ వారు వచ్చి కూర్చుంటే పోలీసులు ఎందుకు వచ్చారని అడగకుండా ఎందుకు ఊరుకున్నారు? ఇప్పుడే లచ్చన్నగారు సోంపేట గ్రామానికి ప్రజలు ఎవరూ రాకూడదని అంటున్నారని చెప్పారు. అది మీ దృష్టికి తీసుకు వచ్చారు. మీరు టెక్నికల్‌గా ఏమీ జరగలేదు అంటే మాకు ఎలా తెలుస్తాయి. ఇవి అన్ని మీ దృష్టికి తెస్తూ మంత్రిగారి కొడుకు దీనికి బాధ్యుడు వారి ప్రోద్బలం జరిగాయి అని చెబితే ఇట్లా సమాధానం చెప్పడం భావ్యమా? నరే లచ్చన్నగారికి కాపలా పెట్టారునుకోండి ఉంటారుగారికి పెట్టినట్లు. ఇన్ని రోజులు సర్వీస్ చేసిన తరువాత నేను గాని

(3) re . Raid by Congress-I Workers on residence of Sri G. Latchanna at Sompeta.

లచ్చన్నగారుగాని చావుకి బడుస్తామని కాదనుకోండి. ఆయినప్పటికి చెక్నికల్ గా రెయిడు జరుగలేదు అని చెప్పడం అన్యాయం. అది సరిఅయిన సమాధానం కాదు. మీకు తెలిసిన ఇన్ ఫర్మేషను ఏమిటి? దాని వెనకాల ఎవరు ఉన్నారు ఇటువంటివి అన్ని చూడాలి.

(శ్రీ) సి. జగన్నాధరావు :—329 మీద ఆడిగిన దానికి సమాధానం చెప్పడం జరిగింది. లచ్చన్నగారు అదే రాత్రి ఫోను మీద నాతో మాట్లాడడం జరిగింది, దానికి కావలసిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు రిలేటి గుటు ది రైయిడ్ అని ఉంది అన్నారు.

Sri C. Jagannadha Rao:—If you go through the notice it is very specifically given that a raid has been done on Mr Latchanna's house: That is not a fact.

(శ్రీ) జి. లచ్చన్న :—ఎటెంప్టు టు రెయిడ్ అని ఉంది గాని రెయిడ్ జరిగిందని లేదు.

Sri C. Jagannadha Rao:—On the basis of the letter sent by Sri Latchanna' Hon'ble Member, I have sent it for further enquiry and basing on the enquiry' I will assure you Sir, we will take necessary action.

(శ్రీ) పి. సుందరయ్య :—మంత్రిగారు ఆయన ఏమి చార్జారో అని కాకుండా ఇక్కడ మన శీర్షానంలో ఉన్నట్లు ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు..

Sri C. Jagannadha Rao:—I have immediately acted as soon as the Hon'ble Member contacted me.

(శ్రీ) పి. సుందరయ్య :—మీరు పోలీసు కాపలా పెట్టినందుకు ధన్యవాదాలు. అది కాదు. అసలు ఇవి ఎందుకు జరుగుతున్నాయి. దీనికి బాధ్యులు ఎవరు? పోలీసు ఆఫీసర్లు ఎందుకు చర్య తీసుకోవడం లేదు, అవి జరిగినాయా లేవా వీట న్నింటి గురించి మాకు ఇన్ ఫర్మేషను ఇవ్వాలి.

(శ్రీ) సి. జగన్నాధరావు :—ఇన్ వెస్టిగేషను ఇపుడే జరుగుతూ ఉంది. రిపోర్టు రాగానే చర్య తీసుకుంటాము.

(శ్రీ) వి. నారాయణస్వామి :—అదే రోజు కత్తివరంలో ఇంటి మీద దాడి చేయడం జరిగింది.

(శ్రీ) వి. నారాయణస్వామి :— అక్కడ వి. ఎం. యిచ్చిన క్రైమ్ రిపోర్టు 11-30 a.m.
కూడా మీరు పరిశీలించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రాజకీయ కక్షలు ఉంటాయి. ఒకరిమీద ఒకరికి ఉండవచ్చుమ. కాని అదీ యీ పరిస్థితులలో దారితీసేదానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ అపరిహాన్స్ డేంజర్ నివారించేందుకు చూస్తామని మంత్రిగారు చెబియ్ జేసి తర్వాత మరల అడగడం అంటే.....

శ్రీ వి. నారాయణస్వామి :— మంత్రిగారు సోదరుడు అందులో యిన్ వాల్ అయి తర్వాత లోకల్ పోలీసు అక్కడ ప్రజలకు న్యాయం చేకూరుస్తారనే నమ్మకం లేదు. ఈ విషయంలో ప్రత్యేకమైన విచారణ.....

శ్రీ సి. జగన్నాధరావు :— మీ నమ్మకం, అన్నా అనే ప్రసక్తి లేదు. అందులో నేరస్థులు యెవరయినా కాని చర్య తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. నారాయణస్వామి :— అవును. మీ లెవెల్‌లో జరగవచ్చుమ. కాని అక్కడ పోలీసులకు ధైర్యం చాలక అది పోలీసు లెవెల్‌లో కాదు. ఆ విధంగా యెన్నో కేసులు తేలబడుతున్నాయి

శ్రీ సి. జగన్నాధరావు :— వీనిని నారాయణస్వామిగారు యేమి చేయాలో సలహా చెబితే చేస్తాను.

## (4) re: Construction of Bridge at Revu Ampalam in Narsannapet Taluq, Srikakulam

శ్రీ డి సీతారాములు (నరసన్నపేట):—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో నరసన్నపేట తాలూకాలో సుమారు 85 వేల మంది జనాభాకి రేవు అంపలాం గ్రామము దగ్గర ఒక వంతెనను దశాబ్దం క్రితం శంకుస్థాపన యినా కాని యిప్పటి వరకు ఆ కార్యక్రమము చేపట్టలేదు. ఈ వంతెన నిర్మాణానికి అక్కడ పంచాయతీ, పంచాయతీ సమితి దాని ప్రాముఖ్యత్ను గుర్తించి కంట్రిబ్యూషన్ చేసి 20 సార్లు కౌండర్సు కాంట్రాక్టర్ చేశారు. కానీ యింతవరకు ఆ కార్యక్రమం చేపట్టకపోవడం వల్ల అక్కడ ప్రజలకు యెటువంటి రవాణా సౌకర్యం లేక రైతులు పండిన కార్యక్రమాలకు యెంతో యిబ్బంది పడుతున్నారు. గత రెండు సంవత్సరముల క్రింద యీ కార్యక్రమం జరిగి పలితంగా అక్కడ ఇద్దరు మనుష్యులు, రెండు పశువులు చనిపోయినాయి. అప్పటి మంత్రిగారు అయిన బాగారెడ్డిగారు, మత్స్యపారిశ్రామిక మంత్రిగారయిన గోకా రామస్వామిగారు కూడా సభలో హామీ యిచ్చి కూడా యీ కార్యక్రమం యింతవరకు చేపట్టలేదు. ఈ ప్రభుత్వం బలహీనవర్గాలయిన యీ జెట్టివారికి యెంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ యిచ్చిగాడా యిప్పటివరకు యీ కార్యక్రమం జరగక పోవడం ప్రజలు యీ నిరసనను వెలిబుచ్చడానికి నిరసిస్తున్నారు. నవంబరు 1వ తేదీన సుమారు 500 మంది కలక్టరేట్ దగ్గర తమ సమస్యలను తీర్చాలని ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఇప్పటికి కూడా నేను అక్కడ ఇందిరా

కాంగ్రెసు సభ్యులుగా ఉండి అక్కడ ప్రజలను ఎదుర్కోవడం సమస్యగా ఉంది. 1978 లో ముఖ్యమంత్రిగారు దీనికి పునాదిరాయి వేసారు. అక్కడ ఇంతవరకు ఆ కార్యక్రమం చేపట్టకపోవడానికి కారణం ఎదో స్థలాలు నిర్ణయించ వలెఖరో యేమిటో అర్థం కావడంలేదు. దీనికి సంబంధించిన నిధులు ఎప్పుడో కేటాయించి డైవర్టు చేసినారు. ఈ వేసవికాలం కనుక చాటిపోతే మరల ఎలా జాప్యం జరుగుతుంది. కనుక మంత్రిగారు సత్వరం యీ కార్యక్రమాన్ని పెట్టి వరల పునాది రాయి వేసి పూర్తి చేయాలని లేకపోతే తీర్మానాన్ని ఎలా దారి తీస్తుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ గోకా రామస్వామి :— అధ్యక్షా, ప్రభుత్వం 1978 లో ఇందిరా గృహనిర్మాణానికి ఒక లక్ష, 10 వేల రూపాయలు మంజూరు చేసింది తర్వాత దీనికి పెండర్సును పిలవడం, యెవరూ రాకపోవడం 1978 లో మూడు సారి రూ. 2 లక్షల 30 వేల రూపాయలు అదనంగా యివ్వడం, 20 సార్లు టెండర్లు పిలవడం 21 వ సారి యిప్పుడు 40 వర్సంటు చొప్పున 82 వేలు రూపాయలు ఎక్సెస్ పెట్టి ఎస్. ఇ. పంచాయతీరాజ్‌కు పంపించాము. త్వరలో దీనిని క్లియర్ చేసి ఆ గృహనిర్మాణానికి ఎంతవరకు మంత్రిగారు పునాదిరాయి కాని కనుక మరల నేను చేయవలసిన అవసరం లేదని, శాసన సభ్యులు చేయాలంటే వారిచేత చేయిస్తానని మనవి చేస్తున్నాను

(శ్రీ డి. సీతారాములు :—ఈ కార్యక్రమం యిప్పుడు ఎంత్వరలో చేపట్టుతారా అని అడుగుతున్నాను.

(శ్రీ గోకా రామస్వామి :—తప్పనిసరిగా.

Calling attention to a matters of urgent public importance

re: Murder of a lady by her husband at Khammam, for failure to bring dowry

Minister For Home Sri C. Jagannadha Rao :— One Sri P. Appa Rao, son of Sri Venkatasubbaiah of Ambaripet village, Madhira Taluk in Khammam District, married Smt. Sulochana of Kskaravai (V) of Khammam Tq., on 29-4-1979. Sri Appa Rao was recruited as P C. on 19-11-1979 and after completion of his training, he was posted to Khammam I Town P.S. on 21-10-1981. He led happy family life before he left for training. Afterwards, he suspected the fidelity of his wife and was reluctant to lead family life with her On the advice of family elders, Smt. Sulochana was brought and left with him at Khammam three months prior to 27-9-1981. He developed hatred towards his wife as he was suspecting her character. On 27-9-81,

re : Murder of a lady by her husband at Khammam for failure to bring dowry.

Sri Appa Rao and his friend Sri Kondapuri Ramakrishna of Madhira took her by Konark Express Train from Khammam to Rajahmundry on the plan of spending some days at the house of Sri Ramakrishna's father-in-law at Rajahmundry. Sri Appa Rao and his friend Sri Ramakrishna took Smt. Sulochana to the rail-cum-road bridge on the same night and murdered her and threw the body into Godavari River from the bridge after snathing away gold pushthela Thadu from her person. They also threw away her belongings i.e, one suit case containing clothes into the River. Both Sri Ramakrishna and Sri Appa Rao returned to Khammam by Konark Express on 28-9-1981. Sri Appa Rao gave a written report at Khammam I Town Police Station stating that his wife left Khammam on 27-9-1981 to go to her Parent's house and she had not reached the place and her whereabouts are not known. During the enquiry on 6-10-1981' on the written report of Sri Kondimalla Laxmaiah, father of the deceased, a case in Cr. No. 198/81 under section 'Woman Missing' was registered at Khammam I Town P,S. and investigated. The accused Sri Appa Rao, P.C, 484, and Sri Ramakrishna were arrested and gold pusthela Thadu belonging to Smt. Sulochana, the deceased, was recovered from the possession of Sri Ramakrishna, The section of Law as altered to 302 I.P.C. and an investigation is in progress to trace out the body and to finalise the case. There is a dispute about dowry with the parents of the deceased: but the murder is motivated due to the suspicious bad charecter of the deceased.

(శ్రీ ఎం వెంకయ్యనాయుడు:—ఇప్పుడు ఆమె తల్లిదండ్రులు యిచ్చిన రిపోర్టులో డౌరీ తీసుకురాలేదనే కారణంతో ఆమె భర్త, బంధువులు కలిసి యీ విధమైన మర్డర్ చేశారని పోలీసుకు రిపోర్టు యివ్వడం జరిగింది. ఇప్పుడు పోలీసు యిన్వెస్టిగేషన్‌లో మంత్రిగారు చెప్పేదేమిటంటే వారందరూ ఆ అమ్మాయి యొక్క కేరక్టర్‌ను అనుమానించి రాజమండ్రికి తీసుకొని అక్కడ బ్రిడ్జిమీద మర్డర్ చేసి ఆ బాడీని గోదావరిలోనికి తోసివేసినట్లు ఉంది. దానికి
11-40 a. m. వాళ్ళను అరెస్టు చేశారు. సెక్షన్ ఆల్టర్ చేశారు 302 కిందకు. కాగా వుంది నా పాయింట్ ఏమిటంటే డవురీ డెత్స్, హాసాస్‌మెంట్ ఇవి రాష్ట్రములో 2-3 ప్రాంతాలలో జరిగాయి. మంత్రిగారి దృష్టికి వచ్చివుంటుందని అనుకుంటాను. పశ్చిమ గోదావరి జిల్లా, ధర్మవరం, దొమ్మేరు దగ్గర కోటి నాగమణి అనే అమ్మాయిని వాళ్ళ అత్తమామలు కట్నము తీసుకొని రాలేదని వేధించి చివరకు చనిపోయే స్థితికి తీసుకురావడం, దానిని ఆత్మహత్యగా చిత్రీకరించడం మనము చూశాము. మహారాష్ట్ర నుండి సాంఘిక కార్యకర్తలు అక్కడకు వెళ్ళి కట్నం మూలంగా జరిగిన హత్యయని అంత తప్పు మేమీలేదని చారన్నారు. మంత్రిగారు ప్రస్తుత కేసులో అవుడే చర్య తీసుకొన్నారు, పరిశీలన జరుగుచున్నదని అన్నారు.

కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వము కఠినంగా వ్యవహరించకపోతే మిగతావారికి భయం లేకుండా పోతుంది అందుకు అదేహేతువు లేదు. మనుషులుగా ఎప్పుడయితే ఇటువంటి కేసులు వస్తాయో వాటిపై విచారణ జరిపి, దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవలెను. అవసరమైతే లా ను అమెండ్ చెయవలసిన అవసరమెంతయినా వుంది. ఇపుడు మనం సోషలిజం సమానత్వం మాత్రుల గురించి మాట్లాడుతున్నాము. వీరేశలింగం పంతులుగారి సెంచెనరీ సంవత్సరములో ఇటువంటి జరగడం దురదృష్టకరం. ఈ రాష్ట్రములో జరిగిన 2-3 డవుకి డెత్స్ గురించి రిపోర్టు తెప్పించి, ఈ సందర్భముగా సమగ్రమైన విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించవలెనని కోరుతున్నాను. సెక్షన్ 302 తో పాటు, డవురీ డిమాండుచేసిన వారిపై డెత్స్ జరిగిన సంఘటనలను కూడా సీరియస్‌గా తీసుకొని కఠిన చర్యలు తీసుకొమ్మని కోరుతున్నాను.

(శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) —సులోచనారాణి అనే అమ్మాయి నా నియోజక వర్గములో నందిగామ కాకరవారి గ్రామానికి చెందిన అమ్మాయి. విషయమేమంటే, పోలీసు కానిస్టేబుల్ హత్య చేయడమనే విషయాన్ని ఆలోచిస్తే ఏమి కవబడుతున్నదంటే ప్రజలను కాపాడవలసిన పోలీసు ఉద్యోగే ఈ హత్యకు పాల్పడ్డారంటే, అతనిమీద చర్యలు తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. కంచెయే చేను మేస్తే ఇక కాపాడేదెవరు? ఈ పరిస్థితులలో ఈ అమ్మాయి ఫోటో తమ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. ఈ అమ్మాయిని వరకట్నం మీద చంపివాడన్నది సహించలేని ఈ సంఘములో, సమాజములో వరకట్నం పిశాచం ఎంత కాలము నడుస్తుందో అర్థముకాకున్నది. సులోచనారాణిని ఆలోచన లేకుండా హత్య చేశారన్నది సహించరానిది. అయితే దీనికి ముందు ఆ అమ్మాయి తల్లిదండ్రులు పోలీసు స్టేషనుకు వెళ్ళితే కనీసము ఆలనాపాలనా చేసిన వారు లేరు. అదే స్టేషనుకు చెందిన పోలీసు కానిస్టేబుల్ అప్పారావు అక్కడే పనిచేస్తూ వుండడం వల్ల పోలీసు వారు ఆ తల్లిదండ్రులకు సమాధానము చెప్పలేదు. నేను ముందు ఎస్.పి. కి ఫోన్ చేసి, తరువాత నేను స్వయముగా ఒకటవ టవున్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, ఎస్.ఐ. కి, డి.ఎస్.పి గారికి చెప్పి, దీనిలో రామకృష్ణ అనే ఆతనే కాకుండా యింకా దీనిలో అనుమానితులైన వారున్నారని, వారి పేర్లను కూడా నేను చెప్పడం జరిగింది. శివాజి, అనే కానిస్టేబుల్, అతని తండ్రి కూడా అనుమానితులుగా వున్నారని, ఆ అమ్మాయి తల్లిదండ్రులు చెప్పారు. ఈ విషయంతో తుణ్ణంగా విచారణ జరిపించాలి. పరిశీలనలో నిందితులు తేలేటటువంటి పరిస్థితి వుంది. సి.బి.సి.ఐ.డి. కి ఈ కేసు బదిలీచేసి, కఠిన చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను.

(శ్రీ సి. జగన్నాధరావు :— అప్పారావును అరెస్టు చేయడం జరిగింది.

(శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :— అప్పారావు తల్లిదండ్రులు ఇందులో భాగస్వాములు కారని అక్కడ ఖమ్మంలో లోకల్ పోలీసులు అన్నారు. ఆ

అమ్మాయి తల్లిదండ్రులకు లోకల్ పోలీసు మీద నమ్మకము లేదు కాబట్టి ఈ కేసును సి.బి.సి.ఐ.డి కి రెఫర్ చేస్తారా ? లేకపోతే ఎక్స్‌గ్రేషియా కింద పరిహారం వాళ్ళకు ఇప్పిస్తారా ?

(శ్రీ సి. జగన్నాధరావు :—ప్రిలిమినరీ ఎంక్వయిరీలో వాళ్ళిద్దరూ నేరస్థులని తేలింది. అప్పారావును సస్పెండ్ చేశారు. మిగతా ఎంక్వయిరీ జరుగుతూనే వుంది.

(శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :—సస్పెండ్ చేస్తే ఎట్లా సరిపోతుంది ?

(శ్రీ సి. జగన్నాధరావు :—అతన్ని అరెస్టు చేయడం, ఆ తరువాత సస్పెండ్ చేయడం జరిగింది. ఇంతకంటే ఇక్కడ ఏమి చేయాలి ? సెలవిస్తే అది కూడా ఆలోచన చేస్తాము.

(శ్రీ వి. రామారావు —శివాజీ అనే కానిస్టేబుల్ ఆ గ్రామము వెళ్ళి ఆ అమ్మాయి తల్లిదండ్రులను మీ అమ్మాయి మీ గ్రామము వచ్చిందా అని అడిగిన పరిస్థితి కూడా వుంది.

(శ్రీ సి. జగన్నాధరావు :—దానికి నేను సమాధానము చెప్పకముందే .. ప్రిలిమినరీ ఎంక్వయిరీలో అప్పారావుగారు, రామకృష్ణగారు ఇందులో నేరస్థులని తేలింది. శివాజీ గారికి కూడా సంబంధముందని వాళ్ళవాడు చెప్పారు. ఎంక్వయిరీ జరుగుతూవున్నది. అది అయిన తరువాత అతనేకాకుండా యింకా ఎవరయినా తెలిస్తే వారిమీద కూడా చర్య తీసుకుంటాము.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఈ అప్పారావు లోకల్ కానిస్టేబుల్, ఆయనను సస్పెండ్ చేశారు. ఆయన భార్య చనిపోయింది. ఇప్పుడు ఆమె కారెక్టరు బాగాలేదని చెప్పి, ఆమె మీద నిందవేస్తే, ఆ అమ్మాయి కుటుంబాన్ని అవమానిష్ట చేసినట్లు అవుతుంది. అంతకుముందు అటువంటి ఫిర్యాదు లేదు. ఇది తరువాత వచ్చినటువంటిది. పైపెచ్చు ఆ అమ్మాయి తల్లిదండ్రులు అదే పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశారు. ఈ అప్పారావు అనే కానిస్టేబుల్ అదే పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్నాడు. అటువంటప్పుడు వారు దాన్ని మర్డర్‌కు పరిమితం చేసి, మిగతా వాళ్ళు తప్పించుకొనుటకు ప్రయత్నిస్తున్నట్లు కనబడుతున్నది. మనము ఏదో ఆ అమ్మాయి కారెక్టరును అనుమానించినారు కాబట్టి గోదావరిలో వేశారనే ధోరణిలో పడకుంటా, మిగతా యాస్పెక్ట్ అంటే కట్నం విషయంలో కూడా తల్లిదండ్రులకుగాని, భర్తకు ఎవరికైనా గాని సంబంధముందా లేదా అనేదానిమీద క్షుణ్ణంగా పరిశీలించి, వారి మీద కూడా కఠిన చర్య తీసుకోవలసిన అవసరముంది.

(శ్రీ సి. జగన్నాధరావు :—గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు, ప్రిలిమినరీ ఎంక్వయిరీ తరువాత, దాని పైన కూడా తప్పకుండా డవుటీ సందర్భములో దానిపైన కూడా మేము విచారణ జరిపి, చర్య తీసుకొంటాము.

## PAPERS LAID ON THE TABLE

**Sri E. Ayyapu Reddy :—On behalf of the Chief Minister I lay on the Table a copy of the Special Order made by the State Government in G O.Ms. No. 472, Irrigation and Power Department dated 5-10-1981 under the proviso to Clause (5) of Article 371-D of the Constitution of India, as required by clause (6) of the said Article.**

Mr. Deputy Speaker :—Paper laid on the Table

(శ్రీ) ఎం. వెంకయ్య నాయడు —సభానాయకులు అయ్యపు రెడ్డి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకొని రావలెనని అనుకొంటున్నాను శాసన సభ మొదలైన తరువాత ప్రతిరోజూ ఏదో రెండో అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆర్డరు అమలు చేసిన మా హౌస్‌కు సబ్‌మిట్ చేస్తున్నారు. రాజ్యాంగములో ప్రొవిజన్ వుంది కాబట్టి. ఈ విధంగా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యొక్క మొత్తము ఇంపార్టెన్స్‌ను చంపేస్తున్నారేమో లేదో మీరు ఆలోచన చేయండి. What for is this Administrative Tribunal? దానిలో చూడండి వారాలు. The position taken by the Tribunal is factually incorrect. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యిచ్చిన ప్రొవిజన్స్‌ను మీరు తప్పని చెబుతున్నారు అటువంటప్పుడు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ని మీరు ఏ విధంగా కొనసాగిస్తున్నారు? అదే హైకోర్టు అయివుంటే వారికి న్యాయము జరిగివుండేది ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్ళినపుడు వారేదో ఒక నిర్ణయం యివ్వడం, మీరు దాన్ని అమలు చేయడం, మరల దాని మీద హైకోర్టుకు వెళ్లకుండా వుండే పరిస్థితి లేకుండా, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను రద్దు చేసే ఆలోచన ప్రభుత్వము చేస్తుందా? అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యిచ్చిన ఆదేశాలను పాటించే ఆలోచన ప్రభుత్వానికి వుందా? తెలియజేయండి.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :—ప్రొవిజన్ వుంది దానిలో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లకు సంబంధించినంతవరకు కొన్నిచోట్ల Absolutely incorrect or practically incorrect. ఎందువల్లనంటే అక్కడ వాళ్లు అఫిడవిట్ ఇస్తారు. They won't disclose the correct facts. అంతలోపల వాళ్లు ఆర్డర్సు ఇస్తారు. ఇలా టివి కొన్ని ఆచరణలో కష్టాలున్నాయి.

As required by the Constitution we are placing it on the Table of the House in accordance with the requirement of the Constitution.

Sri M. Venkaiah Naidu:—Respectability of the Tribunal is lost.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి— కాన్‌స్టిట్యూషన్‌లోనే అది పొందియిడ్ చేశారు.

It is wholly recommendatory. ఆ పట్టుకే వాటి అన్నిటిపైన ఇంటర్ ఫియర్ కావడం లేదు. ట్రాన్స్‌ఫర్ విషయంలో వాళ్ళు ఇంటర్ ఫియర్ అయినచోట వాళ్ళువల్లగా అది ఇన్‌కరెక్ట్‌గా వున్నప్పుడు, ఎక్స్‌పార్టీ ఆర్డర్సు ఇన్‌కరెక్ట్ ఫ్యాక్ట్స్ మీద వాళ్ళు తీసుకొని, ట్రాన్స్‌ఫర్‌లోనో లేదా సస్పెన్షన్‌లోనో పెట్టినప్పుడు ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్ కూడా స్తంభించి, దాని వల్ల చాలా

కష్టాలు వచ్చినపుడు వస్తాయి. ఉదా: హెడ్ కానిస్టేబుల్ ని ట్రాన్స్‌ఫర్ చేస్తే సస్పెండ్ చేసిన యింకో ఆతన్ని అక్కడ వేసిన ఉదంతాలున్నాయి, అలాంటి కేసులలో where it is impracticable to give effect and not possible to give effect to the Tribunal's order this situation is arising. Otherwise the Government is not interfering Even here we are following the procedure prescribed by the Constitution.

G. O. Ms. No. 389, P. R. (Estt. X) Department dated 8-6-1981

Sri G. Ramaswamy:—On behalf of the Minister for Panchayat Raj, I lay on the Table a copy of the notification issued in G. O. Ms. No. 389, P. R. (Estt. X) Department, dated 8-6-1981 and published at page 1 of the Andhra Pradesh Gazette, Part-I, Extraordinary dated 8-6-1981, as required under sub-section (2) of section 2 of the Andhra Pradesh Essential Services Maintenance.

Mr. Deputy Speaker:—Paper laid on the Table.

Sri S. Alwar Das, Minister for State for Municipal Administration and Urban Development:—I lay on the Table copies of the following notifications in which certain amendments to rules have been made as required by sub-section (4) of section 326 of the Andhra Pradesh Municipalities Act, 1965,

| Sl.No. | G.O. No. and Date | Date of publication in the Andhra Pradesh Gazette. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | G O.Ms.No. 730, M.A., Dated 24-6-1981 | 25-6-1911 |
| 2. | G.O.Ms, No. 741, M.A., dated 24-6-1981 | 25-6-1981 |
| 8. | G.O.Ms. No. 778, M.A.; dated 24-6-1981 | 11-7-1981 |
| 4. | G.O.Ms. No. 8.0. M.A,, dated 28-7-1981 | 28-7-1981 |
| 5. | G.O.Ms. No. 885, M.A., dated 2-8-1981 | 4-8-1981 |
| 6. | G.O. Ms. No. 2077 M.A , dated 19-9-1981 | 21-9-1981 |

Sri S. Alwar Das, Minister of State for Municipal Administration snd Urban Development:—I lay on the Table copies of the following notification in which certain amendment to rule have been made as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955.

| Sl. No. | G.O.No. and Date | Date of publication in the Andhra Pradesh Gazette. |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. | G.O Ms. No. 838, M A., dated 24–7–1981 | 27 7 1981 |
| 3. | G.O. Ms. No. 991, M.A. dated 1-9-1981 | 1–9–1981 |
| 4. | G.O.Ms. No. 1107, M.A. dated 1–10–1981 | 1–10–1981 |

Sri S. Alwar Das, Minister of State for Municipal Administration and Urban Development :—I lay on the Table copies of the following notifications in which certain rules and amendments to rules have been made as required under sub-section (2) of section 12 of the Visakhapatnam Municipal Corporation Act, 1979.

| Sl.No. | G.O. No. and Date | Date of publitation in the Andhra Pradesh Gazette |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. | G.O. Ms. No. 794, M.A., date 11-7–1981 | 21–7-1981 |
| 2. | G.O.Ms. No.795, M.A., dated 11-7-1981 | 22–7 1981 |
| 3. | G.O.Ms.No. 796, M.A., dated 11–7–1981 | 22-7-1981 |
| 4. | G.O.Ms. No. 842,M.A., dated 24–7–1981 | 22-7-1981 |
| 5, | G.O.Ms. No· 992, M A., dated 1-9-1981 | 1-9-1981 |

Sri S. Alwar Das, Minister of State for Municipal Administralion and Urban Development:—I lay on the Table a copy of the Notification issued in G.O.Ms. No. 1040, M.A., dated 7-9-1981 and published in the Andhra Pradesh Gazette, dated 7 9 1981, as required under sub-section (2) of section 585, of the Hyderabad Municipal Corporations Act, 1955 and sub-section (2) of section 11 of the Visakhapatnam Corporation Act, 1979 and sub-section (2) of section 11 of the Vijayawada Municipal Corporation Ordinance, 1981.

Sri S. Alwar Das:— Minister of State for Municipal Administration and Urban Development: I lay on the table copies of the following notifications in wich certain rules and amendments to rules have been made as required under sub-section (2) of section 11 of the Vijayawada Municipal Corporation ordinance, 1981

| Sl.No. | G.O.No. and Date. | Date of publication in the Andhra Pradeh Gazettes. |
|---|---|---|
| 1. | G.O.Ms No 728, M.A., dt. 24-6-1981. | 25-6-1981 |
| 2. | G.O.Ms.No.729, M.A., dt. 24-6-1981. | |
| 3 | G.O.Ms.No.884,M.A., dt. 2-8-1981. | 4-8-1981 |
| 4. | G.O Ms No.889,M.A., dt. 4-8-1981. | 7-8-1981 |
| 5. | G.O.Ms.No 993,M.A., dt. 1-9-1981. | 1-9-1981 |

Mr. Depu y Speaker:—Papers laid on the Table.

11-50 a.m.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :-ఈ 1040 నంబరింగ్ మరియు మునిసిపల్ ఎన్యూమిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ తేదీ 7వ సెప్టెంబరు 1981 చేది ప్రకారం రూల్సు ఎమెండు చేశారు. ఆ రూలుతో ఏమున్నదంటే "Provided that no such election shall be held unless the number of councillors present at the meeting is more than one half of the number of elected councillors then on the Corporation. అనేదానికి వివరణ ఏమీ యివ్వలేదు. విశాఖపట్నం కార్పొరేషన్‌కు మా పార్టీ ఆయన మేయర్‌గా రాకుండా చేయడానికిగాను యీ రూల్సు ప్రేమ్ చేసారా ? లేక మరి యింకో ఉద్దేశ్యం ఏమైనా ఉందేమో మంత్రిగారు తెలియస్తారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—పోలసీ మాటర్స్ గురించి ప్రకారం వేదుతున్నప్పుడు దానికి సంబంధించినవి మంత్రులు ఆన్సర్ చేయవలసిన పీలు కాదు. ఈ బిల్లుల మీద డిస్కషన్ ఎచ్చి అవి పాస్ అవుతున్నప్పుడు మీరు మాట్లాడతారు. దానికి మంత్రులు రిప్లయి చేస్తారు. అప్పుడు అభ్యంతరాలు తీసుకువస్తే బాగుంటుంది.

## ANNOUNCEMENT.

Mr. Deputy Speaker :—I have received the following message from the Chairman, Legislative Council.

" I transmit a copy of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 (L.A. Bill No. 29 of 1981)passed by the Legislative Assembly at its sitting held on 9-11-1981 and which has been passed by the Ligislative Council at its sitting held on 13-11-1981 with the following amendment:

"In sub-clause (2)(b) of clause 1 for the figures and ward 73 and 74 substitute the figures and word 73 to 76" I am therefore to return herewith the said Bill in accordance with the provisions in Rule 128 of the Andhra Pradesh Legislative Council Rules with a request that the concurrence of the Legislative Assembly be given to the said amendment and communicated to the Legislative Council '

Mr. Deputy Speaker :—I am to announce to the House that amendments to the Srikrishnadevaraya University Bill, 1980 as Passed by the Legislative Council will be received up to 5 p.m. to-day. Now, we will take up Government Bill- The Andhra Pradesh Natural Calamities (Relief and Rehabilitaiion) Bill, 1981.

## GOVERNMENT BILL.

### The Andhra Pradesh Natural Calamities (Relief and Rehabilitation) Bill, 1981.

Sri N. Janardhana Reddy :—I move for leave to introduce the Andhra Pradesh Natural Calamities (Relief and Rehabilitation) Bill, 1981.

Mr. Deputy Speaker :—Motion moved,

The question is :.

"That leave be granted to introduce the Andhra Pradesh Natural Calamities (Relief and Rehabilitation) Bill, 1981,"

The motion was adopted and the Bill was introduced.

Short discussion on the implementation of assurances
re : Problems of Ryots and Agricultural labourers to the all-party leaders.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఈ హామీలు అన్ని కూడా రాష్ట్ర పరిపుత్వం పరిశీలనలతో చర్చలు జరిపిన తరువాత యిచ్చినవి. ఈ హామీలకు సంబంధించిన ముఖ్యమంత్రిగారు సభలో లేరు.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి :— ముఖ్యమంత్రిగారు వస్తారు. హైకులు యొక్క లేబర్ విషయంలో యిదివరకే నోట్ జేబుల్ మీద పెట్టడం జరిగింది. దానికి సంబంధించి మినిష్టరుగారు అన్ని పాయింటులు నోట్ చేసుకుంటున్నారు. ముఖ్య మంత్రిగారు కూడా వస్తారు.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—ముఖ్యమంత్రిగారు వస్తారని లా మినిష్టరుగారు చెబుతున్నారు. సంతోషమే. కాని కోఆపరేటివ్స్‌కు సంబంధించిన విషయాలు కూడా ఉన్నాయి. కాని కో ఆపరేటివ్ మినిష్టరుగారు కూడా సభలో ఉంటే మంచిది. వారు ఎక్కడ ఉన్నారో వారిని పిలిపించే ఏర్పాటు చేస్తే మంచిదని కోరుతున్నాను.

(శ్రీ) సిహెచ్. వెంకటరావు :—దీనికి సంబంధించిన విషయాలు అన్నీ కూడా నోట్ చేసుకోవడం జరుగుతోంది.

Sri M. Venkaiah Naidu :—What is the difficulty.

(శ్రీ) పి.సుందరయ్య:—ఈ హామీలు అన్నీ కూడా మంత్రిగారు,ముఖ్యమంత్రి గారు కాబినెట్‌లో సంప్రదించి యిచ్చారు. ఇందులో వ్యవసాయ కార్మికులకు, వృద్ధాప్య పింఛనులకు, ఇళ్ళ స్థలాలు గురించి కూడా హామీలు ఉన్నాయి. అట్లాగే బస్సులలో చార్జీలు పెంచడం, ఎలక్ట్రిసిటీ సప్లయి, రేటులు పెంచడం విషయంలో హామీలు యిచ్చారు. వీటన్నింటిమీద వ్యవసాయశాఖా మంత్రిగారు ఒక్కరే ఆథరైజేషన్ చేయడం మంచిది కాదు మేము అన్ని డిపార్టుమెంటులకు సంబంధించిన మంత్రులను ఉండమని చెప్పడంలేదు. గవర్నమెంటు తరపు నుంచి ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుందని చెబుతున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు యిపుడు వస్తారు.

12-00 noon

(శ్రీ) జి. లచ్చన్న :— అధ్యక్షా, గత సంవత్సరం జరిగిన అఖిల పక్ష సారథ్య సంఘంవారు జరిపిన ప్రదర్శనల అనంతరం ప్రభుత్వం ప్రతిపక్షాలవారిని సంప్రదింపులకు పిలిచింది. తరువాత వారితో కొన్ని సమావేశాలు జరిపింది. ఈ సంప్రదింపులు జరిగిన తరువాత వారు నిర్ణయాలు కూడా అన్ని పార్టీలవారికి అందజేపారు. కాని వాటిని అమలు పరచడానికి శ్రద్ధ తీసుకోలేదు. ఉదాహరణకు నేను కొన్ని విషయాలు చెబుతున్నాను, ఆ ఒప్పందాలు సక్రమంగా అమలు పరిచేందుకు ప్రభుత్వం ప్రతి పక్షాలతో కూడిన ఒక కమిటీ వేస్తామన్నారు. ఆ ప్రకారం ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రి, కోఆపరేటివ్ మినిష్టరు, ఆర్థిక మంత్రి, ప్రతిపక్షాల సభ్యులతో ఒక కమిటీని వేసారు. కాని ఆ కమిటీ ఒక్క మారు అయినా పిలవడం జరిగిందా అని అడుగుతున్నాను. ఈ విధంగా ఆపద మ్రొక్కులు లాగా ఏదో ఆందోళన చేసినప్పుడు అత్యుతగా ఏదో ఒప్పందాలు చేయడం తప్ప చిత్త శుద్ధితో చేసినది ఏమీ కాదని అనిపిస్తున్నది. ఆర్.టి.సి. రేట్లను యీ కమిటీతో సంప్రదించకుండా పెంచరుని అన్నారు. కాని వారు యిటీవల రెండుసార్లు ఆర్.టి.సి. బస్సు చార్జీలను పెంచినారు. ఏమండీ అట్లాగ

ఎందుకు చేసారంటే సమాధానంలేదు. ఇందులో జరిగిన విషయాలు తమకు తెలుసు. అట్లాగే పేదలకు గుడిసెలు కట్టుకోవడానికి ఏర్పాటు చేయడం విషయంలో, పుష్ ఫర్ వర్క్‌కు సంబంధించిన స్కీములకు గవర్నమెంటు వారు రెండువందల రూపాయలు బియ్యం కొనుక్కోడానికి యిస్తే వారు శ్రమదానంతో యిల్లు కట్టుకోవడం జరుగుతుందని చెప్పి అన్నారు. కాని శ్రమ జీవులకు కట్టిన యిల్లు సరిగా మెటీరియల్ అందని కారణంగా గృహప్రవేశం కాకుండానే కూలి పోయాయి. ఈ విధంగా కాకుండా పరిపుష్టవ్యధనం ఉరికెనేవిదో సహాయం చేశామనే మాట చెప్పుకోడానికే గాని; అదంతా దుబారా అవుతున్నది. దానివల్ల సార్థకం లేక పోతున్నది. ఈ గుడిసెలు కూలిపోతున్నాయి. శాశ్వతంగా ఉండడానికి రెండు వేల రూపాయలు వారికి నగదుగా యివ్వమని అడిగితే 1000 రూపాయలు యిస్తామని అన్నారు. ఇప్పటికి ఎవరికైనా 1000 రూపాయలు యిచ్చారేమో చెప్పగలరా? ఆ విధంగా 1000 రూపాయలు యిస్తామన్న గుడిసెల సమస్య అంతు పొంతు లేకుండా పోయింది. రైతులు పంటలు ప్రకృతి ప్రమాదాలకు గురి అయి అనేక విధాల కష్టపోతున్నారు. వారికి ఏ విధమైన రక్షణ లేదు అంటే క్రాప్ యిన్ స్యూరెన్స్ పెడుతామ్, క్రాప్ యిన్ స్యూరెన్స్‌కు కాబినెట్ సబ్ కమిటి వేస్తున్నాము వారు పరిశీలన చేసి ఏడాది తిరగకుండానే అమలు చేస్తాము అని అన్నారు. సబ్ కమిటి ఎవరితో ఏర్పాటు చేశారో ఎన్నిమారులు మీట్ అయినదో, ఏమైనా ప్రోగ్రెస్ ఉన్నదో లేదో ఆ మాటలు చెప్పినవారికే తెలియాలి. ఆ మాట చెప్పిన వారిని పుట్టించిన వాడికి తెలియాలి దానిని గురించి జరిగిన ప్రోగ్రెస్ ఏమిటో తెలియదు. ఎంత సేపు డిస్ట్రెస్డ్ తక్కావి లోన్స్ రైటాఫ్ చేశాము అని చెపుతారు. కాలదోషం పట్టిన వాటిని రైటాఫ్ చేశారని వారికి తెలుసు.

(శ్రీ) కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్ష, హౌస్‌లో కోరంలేదండి.

(శ్రీ) గౌతు లచ్చన్న (సోంపేట) :—మంత్రులందరు ఉండాలని వెంకయ్య నాయుడు గారు చెబితే ఉన్న మంత్రులందరు సభా నాయకులతో సహితం అగ్రికల్చర్ మినిష్టర్ గారిని విడిచిపెట్టి వెళ్ళిపోయారు దీనిని బట్టి బుజువు అవుతున్నది. అఖిలపక్ష కార్యాచరణ సంఘంతో చేసుకొన్న ఒప్పందాల వల్ల గవర్నమెంట్‌కు ఎటువంటి గౌరవ భావం ఉన్నదో, ఎంత శ్రద్ధ వున్నదో దీనివల్ల అర్థం అవుతున్నది.

(కోరం బెల్)

ఈ రెయొక్క ఒప్పందాల విషయంలో అప్పటికి గడువుకొని ఆ క్రెయొక్క బడి తిరిపోయింది. ఇంక మాకు ఎందుకు అన్న ధోరణిలో గవర్నమెంట్ వ్యవహారం చేసినది గాని ఇంతవరకు ఆ కమిటి ఏర్పాటు గాని, ఒకమారైనా పిలవడం గాని ఏదీ జరగలేదు. ఎప్పుడు ఏది జరిగినా నెలకు ఒకసారి ప్రతి పక్షంతో సంప్రదిస్తాము అని అన్నారు. నెలకు లేదు, ఆరు నెలలకు ఒకసారి అసెంబ్లీతో సంప్రదించడం తప్పనిసరి అయిపోయింది. కాన్‌స్టిట్యూషన్ మీద మాత్రం

ఈ గవర్నమెంట్‌కు భక్తి విశ్వాసం వున్నది. ఆరు నెలల కొకసారి అసెంబ్లి పెట్ట పోతే మన ఉద్యోగాలు, అసెంబ్లి రద్దు అయిపోతుందనే భయంతో ఆరవ నెల ఆఖరు రోజులో, రెండు మూడు రోజులు ఉన్నదని అనగా అసెంబ్లి పిలవడానికి చాల కష్టం అయింది. ఆ సందర్భంలో ఈ కమిటిలతో సంప్రదించవలసిన అవసరం గవర్నమెంట్ అప్పుడే మరచిపోవడం, యిది ప్రత్యక్షంగా కావాలని, ఉద్దేశ్య పూర్వకంగా ఈ ఒప్పందాలను ఉల్లంఘించడం అని నేను ఆరోపిస్తున్నాను. తక్కావి లోన్స్ రద్దు చేయడం అనేది గొప్పగా చెప్పుకో వలసిన సందర్భం లేదు. ఏనాడో రద్దు అయిపోయి. తిరిగి వసూలు కాక కాలదోషం అయి ఉండి పోయిన వాటిని రద్దు చేసుకుంటే గౌరవం ఉంటుందని చేసిన రద్దే తప్ప దానిలో వారు యిచ్చిన రిలీఫ్ అని చెప్పుకో వలసిన అవసరం లేదు. సీడ్స్ మీద సేల్స్‌టాక్స్ వేవ్ చేయడానికి ఒప్పుకున్నారు. ఎంతో తంటాలు పడితే, రైతుల గురించి యిన్‌సెన్‌టివ్స్ కల్పించడానికి ఏవైనా అవకాశాలు ఉంటే మాకు అభ్యంతరం లేదు అని నిన్ననో, మొన్ననో వ్యవసాయ శాఖ మంత్రిగారు చాల ఉదారంగా చెప్పారు. రైతులు కౌలుకు పంటలు, చిన్న రైతులు అమ్ముకొన్న చాటి మీద, ఎరువులు వగైరాల మీద జనతా గవర్నమెంట్‌లో ఎక్సైజ్ డ్యూటీ రద్దు చేస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి దానిని పునరుద్ధరించింది. ఎక్సైజ్ డ్యూటీ రద్దు చేయరు. కనీసం సేల్స్‌టాక్స్ అయినా రద్దు చేయడానికి యిష్టపడరు. సీడ్స్ మీద మాత్రం రద్దు చేశాము అన్నారు. సీడ్స్ మీద ఎంత వరకు రద్దు అయింది, మొత్తం రద్దు చేయగలరా ? అనేది మంత్రిగారు తెలిపిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. బెటర్‌మెంట్ లెవీ మీద భిన్నాభిప్రాయాలు, తీవ్రమైన భేధాభిప్రాయాలు ఉన్నాయి. బెటర్‌మెంట్ లెవీ ఆపు చేస్తామని ఒప్పుకున్నారు.

Government have decided to stay betterment contribution special land tax and compulsory water cess in respect of lands which are localised as wet or irrigated dry. కల్టివేట్ చేశారా లేదా అనేది గవర్నమెంట్ ఎవరి యొక్క రిపోర్ట్ మీద ఆధారపడుతున్నది ? తాసిల్దారు అడంగల్‌లో లెక్కలు వ్రాస్తారు. వారి రిపోర్ట్‌లో కల్టివేట్ అయినట్లుగా వ్రాసి ఉంటే కల్టివేట్ అయిందనే గాని కాలేదని రైతులు ఎంత మొత్తుకున్న దానిని గురించి విచారణ చేయడానికి కూడ అంగీకరించరు. స్థానికంగా ఉన్న రెవెన్యూ ఉద్యోగుల యొక్క దయా ధర్మాల మీద ఈ సమస్య ఆధారపడుతున్నది తప్ప వాస్తవాన్ని తెలుసుకొని—సామాన్య పేద రైతులు మాత్రం వారి దయ సంపాదించుకోవడం కష్టం. తెలివైనవారు, రాజకీయంగా ఆలోచన ఉన్న రైతులు వీరియొక్క దయను సంపాదించడం తేలిక అవుతుంది తప్ప సామాన్య పేద రైతులకు తేలిక కాదు. దీని అమలులో చాల ఆరాచకం వున్నదని ఎంత మొత్తుకున్నా మా లెక్కలలో భూమి సాగుబడి అయింది కాబట్టి మేము వసూలు చేయ తప్పదు అనే మొండి వాదనతో వ్యవహారం చేస్తున్నది తప్ప నిజా నిజాలు పరిశీలించడానికి కూడ ప్రభుత్వం అంగీకరించడం లేదు.

ఎలక్ట్రిసిటీ రేట్స్ విషయం అందరికి తెలిసిదే. ఎలక్ట్రిసిటీ రేట్స్ ఫ్లాట్ రేట్స్ అమలు చెట్టడానికి కమిటీ వేశాము అన్నారు. ఇంతవరకు ఆ కమిటీ ఒక్క సారు అయినా మీట్ అయినదా ? ఎలక్ట్రిసిటీ రేట్స్ గురించి ఫ్లాట్ రేటా, మీటర్ రేటా అనేది రైతుకు పిటిషన్ ఉండాలి అని యాక్షన్ కమిటీ వారి డిమాండ్‌కు మేము ఫ్లాట్ రేట్ గురించి అమలు చెట్టడానికి అభ్యంతరం లేదు గాని దానిని గురించి విచారణ చేయడానికి కమిటి వేస్తాము ఆ కమిటి యొక్క రికమెండేషన్స్ మీద తుది నిర్ణయం తీసుకుంటాము. ప్రతిపక్షాలతో సంప్రదిస్తాము అని అన్నారు. ఆ కమిటీ ఎక్కడ వున్నదో అని ఉపన్యాసంలు ఎక్కడ వున్నాయో లోకానికి తెలియదు. ఈ విధంగా దానిని కూడ బుట్టదాఖలా చేయడం జరిగింది

మినిమమ్ సపోర్టు ప్రైస్ గురించి—The Government would ensure the agriculturist the minimum support price with an effective arrangement with the Food Corporation of India. లేకపోతే గవర్నమెంట్ యొక్క సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు అయినా చేస్తాము అన్నారు. ఇది క్రిందటి సంవత్సరం చెప్పిన మాట సామాన్యమైన పేద చిన్న రైతులు వారికి తమ పంటను నిలువ చేసుకొనే శక్తి ఉండదు. కాబట్టి వాడికి గవర్నమెంట్ వెనువెంటనే న్యాయం కలిగించవలసిన అవసరం వున్నది. ఫుడ్ కార్పొరేషన్ గాని, గవర్నమెంట్ గాని మా సపోర్టు ప్రైసెస్ యిచ్చి కొనుక్కుంటాము అనే హామి క్రిందటి ఏడాదికి యిచ్చారు. అది ఎంత వరకు అమలు అయింది? ఏ విధంగా అమలు అయిందనే మాట గతంలో లాగా పోస్టుమార్టమ్ ఎగ్జామినేషన్ క్రింద వస్తుంది. దానిని గురించి కాదు. ఈనాడు జరుగుతున్న చర్య కూడ ప్రభుత్వమునకు ఏమైనా చిన్న రైతుల మీద అభిమానం ఉన్నట్లయితే ఈ రోజువరకు కూడ వారు చెప్పడం లేదు ఇప్పుడు కోతలు అయిపోతున్నాయి. కుప్ప నూర్పిడి అవుతున్నది. మార్కెట్‌కు క్రొత్త ధాన్యం వస్తున్నది. చిన్న రైతులు అతి కారు చౌకగా తమ ధాన్యం కళ్ళంలో అమ్ముకోవలసిన అవసరం ఉన్న సందర్భంలో దానిని గురించి ఆలోచన చేసి గవర్నమెంట్ వారు ఒక ఏర్పాటు చేయడానికి వచ్చిన తరువాత దానిని గురించి ప్రభుత్వమునకు చిత్తశుద్ధి వున్నదా? ఎందుకు దానిని గురించి శ్రద్ధ తీసుకోరు? స్టోరేజ్ కెపాసిటి గురించి ఎగ్రిమెంట్ జరిగింది. సామాన్య రైతులు వెంటనే అమ్ముకోవలసిన గతి ఉన్న రైతులకు కనీసం వారు పండించిన ధాన్యానికి సంబంధించి 100 కి 75 రూపాయల చొప్పున లోన్ యిప్పించి వారి ధాన్యం న్యాయమైన ధరకు అమ్ముకోడానికి వీలుగా స్టోరేజ్ కెపాసిటి పెంచుతాము అన్నారు. దాని గురించి ఏమి చర్య తీసుకున్నారు? ఇంతవరకూ అతి గతి లేదు. ఈ స్టోరేజ్ అనేది చాలా ఖరీదు. గ్రామాలలో మార్కెట్ కమిటీలు, మార్కెట్ యార్డులు పెడుతున్నామన్నారు. ఈ మార్కెట్ యార్డులలో రైతుల వస్తువులకు న్యాయం జరగడం లేదు. స్టోరేజ్ కెపాసిటీ విషయంలో గవర్నమెంటు యిచ్చిన హామి గమనించండి This will be in respect of warehouse construction.. 12-10 p.m.

అన్నారు. ఎన్ని గోడౌన్స్ కట్టారు? 74 పర్సెంటు లోన్ యిస్తామని హామీ యిచ్చారు. ఈ లోన్ యివ్వడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? ఆ విషయంలో ఎంత ప్రోగ్రెస్ సాధించారు? అది మంత్రిగారు చెప్పాలి. వెల్ సబ్సిడీ స్కీము రద్దు చేశారు: తిరిగి కన్సిడర్ చేస్తామని, ఎలిజిబుల్ కేసెస్ వుంటే రికమెండ్ చెయ్యమని కలెక్టర్లను అడుగుతామన్నారు. అందుకేమైనా ఆర్డర్సు ఇచ్చారా? ఏ కలెక్టరయినా అటువంటి కేసెస్ రికమెండ్ చేశారా? ఈ విషయం తెలియ జేయ వలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. తరువాత, తాలూకా స్థాయిలో ఫుడ్ కమిటీస్ వేస్తామన్నారు. అందుకు అవసరమైన జి.ఒ.స్ ఇస్యూ చేశారు? పేర్లు అడిగారు వారు సమావేశమై సంప్రదింపులు జరుపుతున్నట్లు ఎక్కడా కన బడడం లేదేమిటి? జిల్లా అధికారులుగాని, తాలూకా అధికారులుగాని ఆ కమిటీస్ సక్రమంగా పని చెయ్యడంలేదని, సలహాలు యివ్వడం లేదని కంప్లైయింట్సు వస్తే వాటి గురించి విచారణ చేస్తున్నారా? దానిపై దిక్కు మొక్కు లేదు. ఆరు నెలల కొకసారి అసెంబ్లీ సమావేశం జరిపి ముఖం చూపించే తీరుబడే మీకు లేదు, ఇంక యీ కమిటీల గురించి ఏమి పట్టించుకుంటారు? ఇదంతా ఒక నాటకంగా, బూటకంగా జరుగుతున్నది.

ఇంక, స్మాల్ ఫార్మర్ గురించి—లిబరల్ ఇంటర్ ప్రెటేషన్ ఒప్పుకున్నాం అన్నారు. రిజర్వ్‌బ్యాంకు, దాన్ ఎఫ్.డి.ఎ. ఇంటర్ ప్రెటేషన్స్‌లో తేడా వుంది ఎస్.ఎఫ్.డి.ఎ. రెండున్నర ఎకరాలు అన్నారు, మన ప్రభుత్వంలో పదెకరాలు మెట్ట రైతును చిన్న రైతుగా, అయిదెకరాల మాగాణి రైతును చిన్న రైతుగా-ప్రభుత్వం భూమి శిస్తు రద్దుకు శాసనం చేసింది. ఈ ఎస్.ఎఫ్.డి.ఎ. మిగతా వారంతా మార్జినల్ ఫార్మర్స్‌కు రుణాలు యివ్వడం విషయంలో రెండున్నర అయిదెకరాలున్న దానిని సూర్పు చేస్తామన్నారు. దానికి సంబంధించి జి.ఒ. ఇస్యూ చేశారా? ఇస్యూ చేస్తే, ఆ జి ఒ కాపీ టేబుల్‌పైన పెడతారా? ప్రభుత్వం నుంచి ఆర్డర్సు లేవు అంటున్నారు వారు. ఈ స్మాల్ ఫార్మర్స్ గురించి—లాండ్ రెవిన్యూ రద్దు విషయంలో ఆచరణలో చాలా అరాచకం జరుగుతున్నది, తాలూకా, జిల్లా అధికారులకు ఎన్నో కంప్లయింట్స్ పంపించడం జరిగింది. వాటి గురించి విచారించారా? ఈ శిస్తు వసూలు చెయ్యడంలోను, మెట్ట శిస్తు మినహాయింపులోను అక్రమాలు అన్యాయాలు అనేకం జరుగుతున్నాయి. ఒక సెల్‌ను పెట్టి ఎందుకు విచారించకూడదు? శిస్తు వసూళ్ళలో నాకు యీ అన్యాయం జరిగింది, జబర్దస్తీగా శిస్తు వసూలు చేశారు అని అంటే యీనాడు దానిని విచారించే వారే లేరు, ఈ విషయాన్ని ఉదాసీనంగా తీసుకోవడానికి వీల్లేదు. మాకు మెజారిటీ వుంది కాబట్టి, మా వారు లోపల ఏమి గొణుక్కున్నా ఒక చెయ్యి ఎత్తమంటే రెండు చేతులు ఎత్తుతారు కాబట్టి, మేమేమి చేసినా పర్వాలేదు అనుకోవడం మంచిది కాదు. ఇవాళ తమ పార్టీలో వున్న శాసనసభ్యుల ఆవేదన కూడా వారు గుర్తించే స్థితి లేదు. అందువలన, దీని డెఫినిషన్ గురించి ఆర్డరు ఇస్యూ చేసి వుంటే అది టేబుల్ పైన

పెట్టాలని నేను కోరుతున్నాను. ఇస్తు వసూళ్ళలో జరిగిన అన్యాయాల గురించి ఏమి చర్యలు తీసుకోదలచుకున్నారో చెప్పమని కోరుతున్నాను.

ఇంక, ఎరువుల గురించి. ఇన్‌పుట్స్ గురించి వారు—"Government have been taking all possible measures to further streamline and strengthen the existing system to ensure timely availability of agricultural inputs to farmers." అన్నారు. ఏమి చేశారు? ఏమైనా చర్య తీసుకున్నారా? తీసుకుంటే, ఏమి ఇనస్ట్రక్షన్ యిచ్చారో, ఏమి డైరెక్షన్స్ పంపించారో—ఆ జి. ఓ. వుంటే దానిని టేబుల్ పై పెడతారా అని అడుగుతున్నాను.

ఇంక, కూ ఒప్పందంలో—కేసెస్ అన్నీ విత్‌డ్రా చేస్తామన్నారు, కాని లాండ్ గ్రాబ్ మూవ్‌మెంట్ కాలంలో వున్న కేసులు కూడా యింకా నడుస్తూనే వున్నాయి, అవింకా విత్‌డ్రా కాలేదు. విజయవాడలో జరిగిన కాల్పుల సందర్భంగా ఒక యువకుని నిండు ప్రాణాలు బలి తీసుకున్నారు. ఆ కేసు విత్‌డ్రా చేస్తామని పెద్దమనుషుల ఒప్పందంలో ముఖ్యమంత్రిగారు, మంత్రివర్గం యావత్తు ఒప్పుకోవడం జరిగింది. ఆ కేసు విత్‌డ్రా గురించి స్పష్టమైన ప్రకటన ఇప్పటికైనా చేస్తారా, లేదా? అని అడుగుతున్నాను. మీరు చెప్పిన మాట మీరే నిలబెట్టుకోకపోతే యీ ప్రభుత్వంపై ఎవరికి, ఎటువంటి గౌరవం వుంటుందో ఆలోచించండి. వ్యవసాయ కూలీల కనీస వేతనం ఇవ్వడున్న చట్టప్రకారం చాలదని అంగీకరించారు. పెంచడానికి ఏమి ప్రయత్నం చేశారు? ఇప్పటికయినా, యీ సభ అయిపోయిన తరువాత, బై ఎలక్షన్ అయిన తరువాతనైనా – యీ ఒప్పందంలో అంగీకరించిన విషయాలను అమలు జరపడం సమీక్షించడానికి వేసిన కమిటీని సమావేశపరచి ఒప్పందం ఎంతవరకు అమలు జరిగిందనే విషయం ఆ కమిటీలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? అసలు మీరు యీ ఎగ్రిమెంటు ఎందుకు చేసుకున్నారు? మాట్లాడితే – మేము ప్రజలనుంచి వచ్చాము అంటారు – అందరం ప్రజలనుంచే వచ్చాము; ప్రజలనుంచి వచ్చినవారే ప్రతినిధులంతా. మీకు చాలదని – మీ పదవకు బరువు చాలదని మా ప్రక్కన వున్న వారిని కూడా నింపుకుంటున్నారు; అందుకు మాకు అభ్యంతరం లేదు. మీకు బరువెక్కువై తలక్రిందులయి పోతున్నారు. ఎక్కడ మునిగిపోతుందోనని గందరగోళపడిపోతున్నారు. మా వెనక ప్రజలున్నారని చెబుతూ ప్రజలకిచ్చిన మాటను గౌరవించకుండా హామీలను అమలు జరపకుండా మోసగించడం ప్రభుత్వానికి మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను. రెండు కమిటీలు వేశారు. ఒకటి – ఎలక్ట్రిసిటీకి సంబంధించి, మరొకటి ఒప్పందం సక్రమంగా అమలు జరుగుతున్నది, లేనిది చూడడానికి వాటిని గాలికి వదిలేశారు. మహారాష్ట్రలో ఏమి జరిగిందో తమరు పత్రికలలో చూశారు. ఆ విధంగా ఇక్కడ కూడా జరగాలని మేము కోరుకోవడం లేదు. అటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తపడండని మాత్రం నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి, వ్యవసాయోత్పత్తుల ధరలు, మిరిచ్చిన రేటు గురించి చర్చ జరుగుతున్నది, ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే – మీరు 105 రూ.లు ధర నిర్ణయించి, 20 రూ.లు సపోర్టు పైసిస్ యిస్తామని అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వంతో మేము మాట్లాడుతున్నాం అంటారు. మాట్లాడడం లేదని
12-20 p.m నేను అనడం లేదు. ఈ రోజున పంట బజారులోనికి వచ్చేటప్పుడు రైతులకు కనీస న్యాయం కలగాలంటే ఆలోచిస్తున్నాం, మాకు సూత్రం అభిమానంలేదా, మేము రైతుల నుండి వచ్చినవారం కాదా అంటున్నారు. అంతేకాని రైతులకు ఈ సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని రైతు కళ్లంలో ధాన్యం అమ్ముకునే గతి వచ్చే రోజులలో చెప్పకపోతే మీరు ఎవరి గురించి ఆలోచిస్తున్నారో చెప్పండి. ప్రభుత్వం ఎప్పుడు ధర పెంచినా ధాన్యం మధ్యవర్తి చేతులలో ఉంటుంది తప్ప రైతుల చేతుల్లో ఉండదు. బలవంతులైన రైతులు ఏ కొద్ది మందో తమ గోడవున్నలలో నిల్వ చేసుకోగలరు తప్ప సామాన్యమైన రైతులు ధాన్యాన్ని కోత కోసిన వెంటనే అమ్ముకోవలసిన స్థితిలో ఉంటారు. 75 శాతం అటువంటి వారే. మిగతా వారిలో 20 నుండి ఒకటి రెండు నెలల్లో అమ్ముకుంటారు ధాన్యం రైతుల చేతులనుంచి పోయిన తరువాత ఎవరికి సహాయం చేయదలచుకున్నారు? సామాన్యమైన రైతుపై ఏమాత్రమైనా అభిమానం ఉంటే ఈ రోజునే కాకపోయినా 20 వ తేదీ వరకు మన సమావేశాలుంటాయి అంటున్నారు కనుక ఈ మూడు రోజుల్లో సబ్ కమిటీ వారు కూర్చుని నిర్ణయం తీసుకోవాలి. పరిస్థితి మీకు తెలిసినదే కదా. మీరే లెక్కలు తయారు చేసి రూ. 150 లు ఇస్తేనే కాని గిట్టుబాటు కాదని వ్రాసారు కదా. కేంద్ర ప్రభుత్వం రూ. 115 లు కంటే ఇవ్వడానికి లేదంటే ఏమి మాట్లాడుతారు? కేంద్ర ప్రభుత్వం ఇవ్వను అంటోంది, మిమ్మల్ని ఇవ్వవద్దు అంటోంది. మీ జనరల్ ఫండ్సులో ఎకైసైజు క్రింద గత సంవత్సరం రు. 185 కోట్లు వస్తే ఈ సంవత్సరం 185 కోటు వస్తున్నది. ఈ సొమ్ము ఎవరిది? కూలివాడిది, సామాన్య ప్రజలది. వేలంపాటలో సొమ్ము రు. 185 కోట్లు వరకు ఐనదంటే ఇదంతా కష్టజీవుల యొక్క రక్తపు బొట్టు కాదని చెప్పగలరా? ఐనప్పుడు ధర నిర్ణయించడంలో కాని ఇస్యూ రేటులో కాని కొంత సబ్సిడైజ్ చేయడానికి కష్టం ఏమిటి? ఎందుకు చేయకూడదు? గవర్నమెంటు సారా ధర పెరిగిపోతోంది. పాటలు పెరిగిపోతున్నాయి. సారా క్వాలిటీ పెరగుతోంది. లాభాలు వస్తున్నాయి. చిత్రంగా. ఉంది. ఇదే విధంగా పోతే బ్రాందీ రేటుకంటె సారారేటు ఎక్కువ అయేట్లుంది 185 కోట్లు వస్తున్నదంటే 5000 కోట్ల రూపాయిలు చెల్లుబడి అయితే తప్ప పాట పాడిన వాడికి కాని డిపార్టుమెంటు అధికారులకు కాని ప్రయోజనం ఉండదు. ప్రతిపక్షాలవారు ఏదో చెబుతున్నారని కాక సీరియస్‌గా ఆలోచించండి. మీకు అధికారం ఉంది, అవకాశం ఉంది. మీరూ రైతుల నుండి వచ్చిన వారే. నా మొగుణ్ణి నాయుడు అని పిలిస్తే నూలు వడికైనా ఇస్తానన్నదట ఒకామె. ఆ విధంగా పది ఏమైనప్పటికి మాకు పదవులుంటే చాలును, మన రైతులు ఏమైనప్పటికి అనే తత్వం న్యాయం కాదు. ప్రజలు దానిని క్షమించరు, దేవుణ్ణి

నమ్ముకునే వారినైనా ఆ దేవుడు కూడా క్షమించడు. ఇప్పుడున్న ధరలలో గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పెరిగిన ఇన్‌పుట్స్ పరిశీలించ గలరా? స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పెరిగిందని మీరే చెబుతున్నారు కదా. ఆ దామాషాలోనైనా ఈ నాడు ప్రొక్యూర్‌మెంటు ధర పెంచడానికి సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ముందుకు రావాలి. ఒప్పందాలకు సంబంధించి ఎంతవరకు అమలు జరిగిందో చూడడానికి కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనంతపురం) :—ఉపాధ్యక్షా. రైతుల సమస్యలు ఎంత తరచినప్పటికీ తీరేవి కావు. అయితే తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. రైతులకు లేచింది మొదలు రాత్రిపొడుగులు అనేక సమస్యలే. రైతులకు సమస్యల నివారం కుదరక పెస్ట్స్ గురించి కలలు కూడా వస్తూంటాయి తెగుళ్ళ ఉధృతం ఎట్లా ప్రుందంచే ఒకే రాత్రిలో పంటను సమూలంగా నాశనం చేసే పెస్ట్స్ ఉన్నాయి. ఇటువంటి వాటితో రైతు నిరంతరం సతమతమవుతున్నాడు నారుమళ్లు అంటే విత్తనాలు వెదుక్కోవాలి. అవి సకర్మమైనవి కాకపోతే జర్మినేషన్ పర్సంటేజి తగ్గుతుంది కలగలుపు అయితే దిగుబడి పడిపోతుంది. ప్రభుత్వం సకాలంలో సకర్మమైన విత్తనాలు ఫౌండేషన్ సీడ్ కాకపోయినా సర్టిఫైడ్ సీడ్ అయినా తక్కువ మొత్తాల్లో రైతుకు ఇచ్చి వాటి విత్తనాలు తయారు చేసుకునే ఏర్పాటు చేయాలనికోరుతున్నాను. నారు మొలిచిందంటే అనేక తెగుళ్లున్నాయి. మొలచిన నారు కూడా రెండు మూడు రోజుల్లో నీరు అందుబాటులో లేక నారుమళ్లు ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. దానికి ఈ సమస్య పరిష్కారం చేసే మార్గం ఆలోచించాలని కోరుతున్నాను. ఎట్టకేలకు నారును పెంచి నాట్లు వేసిన తరువాత సమస్య పరిష్కారం అవుతుందా అంటే ఇంకా ఎన్నో సమస్యలున్నాయి. మొదటి దశలో స్టెంబోర్ వచ్చి మొలలు కనబడకుండా పోతాయి. చాలా చోట్ల పరదల అనే కొంగల జాతి పక్షులు వచ్చి ఒక మొక్క మొన లేకుండా పీకివేయడం కొల్లేరు ప్రాంతంలో జరుగుతూంటుంది. మిగిలిన చోట్ల కూడా వుంది. వ్యవసాయానికి ఇదివరలో ఇన్ని రకాల పెస్ట్స్ ఉండేవి కావు. ఇవి వానాటికి జీవపరిణామం ఆందోళన కలిగించే పరిస్థితి వచ్చింది. బిపిహెచ్ దోమ కాటు వల్ల నష్టపోయే పరిస్థితి ఉండేది. ఈ మధ్య దానికంటే ప్రమాదకరమైన తెగులును ఎదుర్కోవలసి వస్తున్నది. ఈ మధ్య కట్వార్ అనే కొత్త తెగులు వచ్చింది. ఇంతకంటె ప్రమాదకరమైన తెగులు ఉండదు అనుకుంటాను. చేతికి అందే గింజలు డొల్ల చేయడం కాకుండా పనల మీద ఉన్న వాటిని కత్తిరించి ఎకరానికి 30–40 బస్తాలు దిగుబడి వచ్చే చోట 10–12 బస్తాలకు పడిపోతుంది.

12 30 p.m.

దీని నివారణకు సరియైన మందులు కావాలి. వీటికి స్ప్రేయింగ్ కష్టము. ఈ పురుగులు పగలు భూమిలోపలకు పోయి రాత్రిపూట బయటకు

వస్తాయి. ఇనుక ఎంత ముందు కొట్టినా ఉపయోగం వుండదు. రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో ఐ.సి.ఎఫ్. కట్నంకు సరియైన మందులు తెలుసుకోవాలి. కోసిన తరువాత ఒబ్బిడి చేసుకోనేలోపల ప్రకృతి వైపరీత్యాలు నుఫానులు వస్తే రైతుకి అందవలసిన పంటచేతికి దక్కడం లేదు. మెట్ట పాంతాలలో నవంబరు రోజుల తరువాత సీటిఎద్దడి కరెంటు సమస్యలతో చాల యిబ్బంది కలుగుతున్నది. డెల్టా ఏరియాలో టెయిల్ ఎండ్స్‌లో నీటి ఎద్దడికి గురి అయ్యే పరిస్థితి వుంది. రైతు కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చిన తరువాత గాదులలో పోసుకొన్నా రక్షణ లేదు, గాదులలో కూడా కొన్ని రకాల ధాన్యాలకు పురుగు వచ్చే ప్రమాదం వుంది. వీటి నివారణకు చర్యలు తీసుకోకపోతే రైతు కష్టపడి పండించిన పంట దక్కకుండా పోయే పరిస్థితి వుంటున్నది. ఎలుకల బాధ ఎక్కువగా వుంటున్నది. ఎకరానికి 40, 50 రూపాయలు జింక్ ఫాస్ఫేటు మొదలైన మందులు ఖర్చు పెట్టినప్పటికి ఇంకా ఎంతో ఖర్చు పెట్టవలసి వస్తున్నది. ఇక ధాన్యం కొలుగోలు కేంద్రాలు పెడుతున్నారు. సకాలములో సమర్థముగా ఏర్పాటు చేయలేకపోతున్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించలేదు. కేంద్రాలను మొన్న మొన్ననే ఓపెన్ చేశారు. పైకి ఫుల్డింగ్ వెదర్ టెస్ట్ కొద్ది కాలములో వచ్చే పంటలు వచ్చాయి. అక్టోబరు మొదటి వారానికే ధాన్యము మార్కెట్‌లోకి వచ్చింది. ఇప్పుడు నవంబరు సెకండ్ వీక్‌లో వున్నాం. ఇంతవరకు ధాన్యము రేటు పెరగటంచ లేదు. దానివల్ల చిన్నకారు, సన్నకారు రైతులు తక్కువ ధరకే అమ్ముకొన్నారు. ఇప్పుడు 80 వరకు పెరిగింది. కొనుగోలు కేంద్రాలకు రైతులు పట్టుకొని వెళ్ళినవుడు తీసుకొనడంలో జరిగే ఆలస్యమువల్ల రైతులు అక్కడ 2,3 రోజులు వుండిపోవలసి వస్తున్నది. అటువంటిది లేకుండా రైతులు ధాన్యమును మిసికి వెళ్ళినపుడు వెంటనే తీసుకొనే ఏర్పాటు చేయలేకపోతే రైతులు యిబ్బంది పడతారు. ఎరువులు, సరఫరా సకాలంగా కన్పిస్తున్నది. కాని రేటు అకాశాన్ని అంటుతున్నది. క్రిమిసంహారక మందులు కల్తీ చేయడంవల్ల సరిగా పని చేయక పురుగులు వాటికి అలవాటు పడిపోయాయి. ఇదివరకు 100 ఏం.ఎల్. చల్లేది ఇప్పుడు అర్ధ లీటరు వరకు చల్లవలసివస్తుంది. కనుక కల్తీ జరుగకుండా చూడాలి. రెండవ పంటకు వెట్టుబడి 1500 నుంచి 1800 వరకు పెట్టవలసివస్తున్నది. ఇప్పుడున్న ధాన్యము రేటు సమంజసంగా లేదు కాబట్టి ఈ సభ రికమెండ్ చేసినట్లుగా రు. 150/లు ఉండేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కిరేకల్) :—నోట్ యిచ్చారు. దీనిని చూస్తే ప్రభుత్వ శ్రద్ధ తెలుస్తుంది. సమాచార శాఖవారు పత్రికలలో ప్రకటించడానికి వారికి యిచ్చారా అనే అనుమానం వచ్చింది. ఎట్లా అమలుచేశారు, ఏమి చేశారనేది ఎక్కడ కన్పించడం లేదు. అప్పుల రీసెటిల్‌మెంటు అన్నారు. ఏ బ్యాంకులద్వారా ఎంత చేశారనేది చెప్పారా? చేసిన అప్పులు సహకార బ్యాంక్స్ దగ్గర ఎందుకు రీసెటిల్‌మెంటు చేయరు అంటే ప్రభుత్వం సహకార బ్యాంక్స్‌కి యిచ్చిన అప్పుకు 11 శాతం వడ్డీ తీసుకొంటున్నవి. మేము రైతులకు 9

శాతానికి ఎందుకు యివ్వాలి? 2 శాతం ఎక్కడనుంచి తీసుకి రావాలి అని అంటున్నారు, ప్రభుత్వమే మరచిపోయింది. పరిస్థితి వైపరీత్యాలు వచ్చినప్పుడు స.ఒ.ఎస్ 21 క్రింద ఆ సంవత్సరానికి మాఫీ చేయవలసి వుంటుందనేది ప్రభుత్వమే మరచి పోయింది. అది నోట్‌లో ఏమీ చెప్పలేదు. మాఫీ చేస్తే ఎవరు భరించాలనేది చెప్పలేదు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్‌వాగ్గర డబ్బు లేదని వారు అంటున్నారు సొసైటీలు భరిస్తే వారూ భరిస్తామంటున్నారు. ప్రభుత్వం యిచ్చే అదేశాన్ని అమలు చేస్తే సరేసరి లేకపోతే ఎట్లా? దీర్ఘ కాలిక రుణాలుగా మార్చాలి అంటే రెవెన్యూవారు దీనికి పర్మించదంటున్నారు. సహకార రంగానికి వదిలి చేస్తున్నారు. కాని దానిలో ఎల్.ఎం.ఐ.ను మినహాయించారు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ద్వారా ఇచ్చిన అప్పుల వరకు పరిమితమైనాయి కరువుగాని, తుపానుగాని వచ్చిన సంవత్సరాలలో రిజర్వు బ్యాంకు అమోదించిన కన్వర్షన్ స్కీమ్ ఏం. మా నల్గొండ జిల్లాలో రిజర్వు బ్యాంకు ఆమోదించిన కన్వర్షన్ స్కీమ్ రాలేదు కనుక బ్యాంక్స్ ఆప్పు ఇవ్వము అంటున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట పోయింది. రాను తీసుకునే పరిస్థితి వుంది ఇంతో విచిత్రమైన విషయమేమిటంటే కమిటీలు వేశారున్నారు. 12-40 p.m. ఎన్ని సమావేశాలయ్యాయని అడుగుతున్నాను. రిపోర్టులో మెట్ ఎంతవరకూ సమీక్షించారో చెప్పగలరా అని అడుగుతున్నారు. నల్గొండ జిల్లాకు సంబంధించి చెబుతాను సెప్టెంబర్ 22 న సమావేశమయ్యారు, రిపోర్టులో చేయలేని అక్టోబరు 22 కి చేయాలన్నారు. ఆది అనుకోకుండా వాయిదా పడి నవంబర్ 22 న పెట్టారు. కొన్ని జిల్లాలలో కమిటీయు ఇంతవరకూ సమావేశం కాలేదు. ఇంతవరకూ పిలవలేదని చెబుతున్నారు దానిని బట్టి వీటిపట్ల ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమవుతున్నది, ఇక, ఎలక్ట్రిసిటీ విషయం చూస్తే కెపాసిటర్ వారు మాత్రం పెట్టుకోకుండా చూస్తున్నామన్నారు, మోటారు ధర పెరుగుతూవుంది. రెండు ఎకరాల సన్నకారు రైతు రెండు వేలు పెట్టి మోటారు పెట్టుకొని, పదివేల రూపాయలతో బోర్ వేసుకోగలడా అనే విషయం కూడా ఆలోచించాలి. వాయిదా ఎద్దతి పెట్టారు. స్లాబ్ రేట్ అన్నారు. తరువాత కమిటి వేశారు. ఆ కమిటీ ఇంతవరకూ సమావేశం కాలేదంటే ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థం అవుతున్నది. వ్యవసాయ కూలీలకు వృద్ధాప్య పెన్షన్ అన్నారు. మొత్తము దీనికి 4 లక్షలు ఇస్తే ఒక్క అప్లికేషన్ కూడా మంజూరు చేయలేదు. కేటాయించిన డబ్బు అట్లాగే ఉంది. జిల్లా కమిటీలు వేసి దాని ద్వారా ఈ పెన్షన్ స్కీమును అమలు చేయించాలని కోరుతున్నాను. ఇవి అమలు జరపకపోతే రైతాంగం ఆందోళన చేయవలసి వస్తుందని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. సుబ్బయ్య(మార్కాపూర్):—అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంతవరకూ అమలు జరిగాయో తెలుసుకోటానికి వారు జి. ఓ. లు పొందుపరచి వుంటే బాగుండేది. మా అనుభవాన్ని బట్టి చూస్తే ఇచ్చిన హామీలను

ఉల్లంఘించడం జరిగిందని మనవిచేస్తూన్నాను. ఎగ్రికల్చరల్ డెవలప్ మెంట్ బ్యాంక్స్ ఇచ్చిన గ్యారంటీలకు ట్రాక్టరుతో సహా అన్నిటిని జప్తు చేశారు. అద్దంకి తాలూకాలో ఎగ్రికల్చరల్ డెవలప్ మెంట్ బ్యాంకు అలా ఇచ్చిన హామీని ఉల్లంఘించింది. మేము కలెక్టరు దృష్టికి తీసుకువెడితే నేను ఏమీ చేయలేనన్నారు. బ్యాంకు వారిని అడిగితే అలాంటి జి. ఓ. మాకు రాలేదు. కనుక మేమేమీ చేయలేమని అన్నారు. ఇది హామీలను ఉల్లంఘించడం కాదా అని అడుగుతున్నాను. ఎలక్ట్రిసిటి మీటరు మొట్టమొదటిసారి కాలిపోతే రైతు భరించాలని అన్నారు. తరువాత కాలిపోతే ప్రభుత్వం భరించాలని అన్నారు. కాని దానికి సంబంధించిన జి. ఓ. రాకపోవడం ఇచ్చిన హామీలు ఉల్లంఘించడం కాదా అని అడుగుతున్నాను. ఓల్డేజి పెన్షన్ విషయంలో 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయదారులకు వృద్ధ్యాప్య పింఛను ఇస్తామని చెప్పారు. ఎంత మందికి ఇచ్చారని అడుగుతున్నాను. డబ్బు లేక అమలు జరపలేని దుస్థితిలో ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను. మార్కాపురం తాలూకా గురించి నేను స్పష్టంగా అడిగాను. 8 లక్షలు కేటాయించాము, 8 లక్షలు వినియోగించుకున్నారు, 5 లక్షలు వున్నని మంత్రిగారు సమాధానమిచ్చారు. ఆ లయిదు లక్షలూ మంత్రిగారి జేబులో వున్నదా లేక కలెక్టరుగారి ఇంట్లో వున్నదా అని అడుగుతున్నాను. నేను అడిగినప్పుడు డబ్బు లేదని ఆర్.డి.వో. కలెక్టరు చెప్పారు. ఇది ఇచ్చిన హామీని తిర్గి ఉల్లంఘించడం కాదా అని అడుగుతున్నాను. విద్యుచ్ఛక్తికి సంబంధించిన ఎన్నో కేసులు రాయలసీమలో ఫయిల్ అయి వున్నాయి. వాటిని విత్ డ్రా చేశామని Prosecutions launched for certain malpractices. unless they are of a very serious nature, will be with drawn. అన్నారు మీటర్ ట్యాంప్ చేశారని, పే చేయలేదని, వసూలు చేయటానికి పెడితే రైతులు కొట్టడానికి వచ్చారని చెబుతున్నారు. నిన్న మంత్రిగారు మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డ్సు గురించి చెప్పారు పండించిన పంట పోయిన తరువాత రైతులుపండించిన కాస్త పంటను యార్డుకు తీసుకువెడితే మా వద్ద డబ్బు లేదని అంటున్నారు. Market Committees with income over Rs.2-00 lakhs per annum have been ordered to advance upto 75%of the value of the produce as pledge finance. అన్నారు. మాకు ప్రభుత్వం నుండి డబ్బు ఇప్పిస్తే మేము ఎలాట్ చేస్తామని అంటున్నారు. ఇచ్చిన హామీలను వయలేట్ చేస్తున్నారు, గిట్టుబాటు ధరల గురించి ప్రకటనలు చేయడమేగాని ఎక్కడైనా కనులు చేస్తున్నారా అని అడుగుతున్నాను. ధాన్యం రైతాంగం అమ్ముతున్న తరువాత మిడిల్ మ్యాన్ లాభం కోసం చేస్తున్నారు. దిన్ చెప్పిన తక్కువి రు. 4 కోట్లు అన్నారు. రు. 60 లక్షల కంటే ఎక్కువ ఇవ్వలేదని మీకుమనవి చేస్తున్నాను. వేనవేది రుజువు చేయటానికి సిద్ధంగావున్నాను. రైతుల వద్ద మాత్రం రు. 8 కోట్ల చిల్లర వసూలు చేశారు. అది ప్రభుత్వ ఖాతాలో వుందో లేక గ్రామాధికారుల వద్ద వుందో చెప్పలేను.

In order to ensure that the farmers get the above reliefs speedily, Government have constituted District Committees with the Collector concerned, officials of the bank and non-officiaas to supervise the grant nf these reliefs. అన్ని జిల్లాలో కానిస్టిట్యూట్ చేశాం అని అడుగుతున్నాను అన్ని జిల్లాలలో కానిస్టిట్యూట్ చేయకుండా, పిలవకుండా ఎటా చేశారో నాకు అర్థం కావడంలేదు. అధ్యక్షా, 12–50 p.m.
ఆలోచన చేయండి. పైగా పీనల్ యింటరెస్టు అన్నారు, ఆ పీనల్ యింటరెస్టు ఎంత ఆకర్షణీయంగా వుందో చూడండి. ఏ పాయింటు చూడండి. In respect of small farmers it is ensured that the total interest payable by them on any loan does not exceed the principal. మాటలలో నిలిచిపోయింది. మీరు ఎంత మందికి యీ విధంగా సదుపాయం కలిగించారో అసెంబ్లీలో తెలియజేయవలసిందని అడుగుతున్నాను. ఆఖరున Under the failed well subsidy scheme, Collectors have been directed to consider all eligible cases for sanction of subsidy. అన్నారు. అది నేను వారి దృష్టికి తెస్తున్నాను. రాయలసీమలో ప్రకాశం జిల్లాలో బావులు తవ్వించుకొని వాటిలో నీరు పడక పంటలు పండకపోయినా వారికి జప్తు నోటీసులు జారీ చేస్తే వారు అన్నమో రామచంద్రా అని ఏడుస్తున్నారు. నేను ప్రకాశం జిల్లా కలెక్టరు దృష్టికి తెచ్చాను, నేను ఏమీ చేయాలి నాకు స్పష్టమైనటువంటి వుత్తర్వులు రాలేదని వారు చెప్పారు. ఇక్కడ హామీ వుంది ఈ హామీ ఎవరికి అమలు జరిపారో అర్థం కావడం లేదు. మీరు యిచ్చినటువంటి హామీలకు కొన్ని జి. ఓ. లు యిచ్చారు. కాని కిందికి సర్కారులో పోలేదు. అందువల్ల రైతాంగం, చేద జనం, వృద్ధాప్యపు పెన్షన్ దారులకు చేకూరవలసింది చేరలేదు. మీరేమో కరువు ప్రాంతాల్లో ల్యాండు రెవిన్యూను తీసివేశాము అంటున్నారు. కాని కలెక్టరును కలిస్తే పైనుండి వుత్తర్వులు రాలేదని చెప్పాను—కలక్టరు జమాబంది సందర్భంలో మా జిల్లాయే గాకుండా కర్నూలు కడప జిల్లా వారిని కూడా కలిసి మాట్లాడాను కలక్టరు చెప్పింది జి ఓ, పన్నులు తీసివేయండి అని రాలేదు, సస్పెండు చేయమని వచ్చిందన్నారు. కాని చాలా చోట్ల వసూలు చేశారు. నేను అడుగుతున్నాను. మీ హామీలు నిలుపుకోండి, దానివల్ల రైతాంగానికి సదుపాయం కలుగుతుంది. ఇచ్చిన హామీలను అమలు జరుప లేదు, దానివల్ల ప్రజానీకాన్ని కష్టాలకు గురి చేశారు. ప్రభుత్వం యిప్పటికైనా యిచ్చిన హామీలను అమలు జరుపడానికి కమిటీని వేయండి. అసెంబ్లీలో ఉన్నటువంటి సభ్యులతో కౌన్సిల్ సభ్యులతో సహా ఆల్ పార్టీస్ కమిటీని వేసి ఎంతవరకు అమలు జరిగింది, ఎంతవరకు అమలు జరుగ లేదు. అమలు జరుగకపోతే ఎందుకు జరుగ లేదో తేల్చవలసిన అవసరం వుంది. అప్పుడే చిత్తశుద్ధితో అమలు చేస్తారని భావిస్తాము. అందుకు ప్రభుత్వం సిద్ధంగా వుండాలి. లేకపోతే ప్రజలు వీటిని కేవలం మోసపూరితమైనటువంటి హామీలుగా భావిస్తారని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—We have to discuss about the Steel Plant at Visakhapatnam. Shall we take the Steel Plant now for dicussion and then leave the residuary part of it for to-morrow's agenda ? I leave it to the House,

Sri P. Sundaraiah :—We will take up Steel Plant for discussion as scheduled.

Mr. Deputy Speaker :—Yes. We will take up the Steel Plant for discussion.

## PRESENTATION OF PETITION

re : Representation of Harijan of Kanhakondur regarding Banjar Land.

Mr. Deputy Speaker :—I request Sri B. Niranjan Rao to present his petition on behalf of Sri Gummadi Panduranga Rao Harijan, Kanchakondur village regarding the banjar land in R.S No.91.

Sri B. Niranjana Rao :—Sir, I beg to present the petition on behalf of Sri Gummadi Panduranga Rao.Harijan Kanchakodur village regarding the banjar land in R.S. No. 91,

Mr Deputy Speaker :—Petition presented. It is referred to the Committee on Petitions.

## SHORT DISCUSSION

re : Steel Plant at Vizag, arising out of LAQ No. 8635, answered 11-11-1981.

(శ్రీ) కె. గోవిందరావు (అనకాపల్లి):—అధ్యక్షా, ఎంతో కాలముగా భారత దేశములో పెండకబడినటువంటి వ్యవసాయ రాష్ట్రంగా వుండిపోయిన మన రాష్ట్రములో చివరకు ప్రజల పోరాట ఫలితంగా ఉక్కు కర్మాగారం ఏర్పడ తుందనుకున్నప్పుడు ప్రజలందరు, తమకు వున్నటువంటి యింకాంప్లెక్స్ యిప్పటి కైనా తగ్గిపోవడానికి వీలుంటుందని సంతోషపడ్డారు. కేవలం ఉక్కు వుత్పత్తికే గాకుండా అనేక వేల మంది ప్రజలకు, యువకులకు వుద్యోగాలు దొరుకుతాయని అన్ని విధాల కూడ మన రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రజలందరు ఆశించిన సంగతి తమకు తెలుసు. అయితే యీ వాళ యీ ఉక్కు కర్మాగారం విషయంలో ప్రజలకు వున్నటువంటి ఆందోళన ఒక్కటే, వున్నటువంటి సమస్య ఒక్కటే. ఉక్కు కర్మాగారానికి అనవసరమైనటువంటి ఆటంకాలు కల్పించాలనే వుద్దేశముతో మాట్లాడడం లేదు. ఆంధ్ర ప్రజలకు యిక్కడ కాని సభ్యులకు అందరికి వున్నటువంటి అందోళన ఒక్కటే. ఎంతో కాలం తరువాత సంపాదించిన కర్మాగారాన్ని అనుకున్న షెడ్యూల్ ప్రకారం అనుకున్న టైములో మనం పూర్తి చేయడానికి కావలసిన చర్యలు సక్రమంగా తీసుకోబడుతున్నాయా లేదా అనేది ఒక్కటి

మాత్రమే యీ నాడు వున్నటువంటి సమస్య. మన డైరెక్టరేట్ ఆఫ్ యిండస్ట్రీస్ యిచ్చినటువంటి ఒక పాంప్లేటు మూలకంగా మనకు తెలుస్తున్న దేమంటే సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో 8.4 మిలియను టన్నుల కెపాసిటీ కలిగినటువంటి సుమారు పాతిక వేలు అవసరమైన స్టేజిలో 50 వేల మంది కనస్ట్రక్షను స్టేజిలో వుద్యోగులు పని చేయవలసిన బ్రహ్మాండమైనటువంటి ప్లాంటును నిర్మాణం చేస్తున్నామని చెప్పడం జరిగింది. అంతేగాకుండా అనేక మైనటువంటి యాన్సిలరీస్ దానికి అవసరమైన రిఫ్రాక్టరీస్ అనేక నిర్మాణాలు కావలసిన అవసరముందని దానివల్ల ఆంధ్రప్రదేశ్ ఫేస్ ఛేంజ్ కావడానికి అవకాశం వస్తుందని ఆశించాము. అయితే మనం అనుకున్న పద్ధతిగా యిది సాగిపోతే మనం యిక్కడ చర్చించ వలసిన అవసరం లేదు. కాని కొన్ని కొన్ని వార్తల వల్ల గత ఒకటిన్నర సంవత్సరాలలో జరిగినటువంటి పర్ఫార్మెన్స్ ఏ విధంగా వున్నదనేది చూస్తే అనుమానాలు సహజంగా కలుగుతాయి. 1980-81 లో మొట్టమొదట పత్రికలలో వచ్చినటువంటి వార్తలు ఆధారం చేసుకుంటే వచ్చినటువంటి రు. 70 కోట్లలో 30,40 కోట్లు సరండరు చేసి వెనక్కు యిచ్చివేయడం అనే వార్త రావడముతో కొన్ని అపుమానాలు ప్రారంభం అయినాయి. బాగారెడ్డిగారు సమాధానం చెబుతూ 77 కోట్లు మొదట 1980-81 కి యిచ్చారు, అందులో 66 కోట్లు ఖర్చు అయివని, ఏ మాత్రం యిందులో సరండరు కావడం సమస్య కాదన్నారు.

అయినప్పటికి రు. 11 కోట్లు తేడా కనిపిస్తుంది. 1981-82వ సంవత్సరం వాటికి 180 కోట్లు కాంక్షను చేశారు, ఇందులో ఎంత మిగిలిపోతుందనే అనుమానం ఉంది. మొదట అనుకున్న లెక్కల ప్రకారం ఫస్టు ఫేజుకు. 1984వ సంవత్సరం నాటికి 999 కోట్లు ఖర్చు చేయవలసి ఉంది. సుమారు 1000 కోట్లు అనుకోండి. ఈ సంవత్సరాలలో జరుగుతున్నటు వంటి పనులు, మనం పెట్టే ఖర్చు చూస్తే ఎక్కడో పొరపాటు జరుగుతున్నదని ప్రజలలో, మాలో అనుమానం గాఢంగా ఉంది. మంత్రిగారితో వీరు మేమంతా ఆ సైటుకు వెళ్లడం, అక్కడ జరుగుతున్న విశేషాలు తెలుసుకోవడం జరిగింది. అక్కడకు సుబ్రహ్మణ్యంగారు అనే ఆయన మేనేజింగు డైరక్టరుగా కొత్తగా వచ్చారు. వారు ఒక విషయం చెప్పారు. ఈ సంవత్సరం ఆక్టోబరు నెలాఖరుకల్లా బ్లాస్ట్ ఫర్నేస్‌కు ఫౌండేషన్సు వేస్తామని చెప్పారు. కాని అప్పుడు మనం నవంబరులో ఉన్నాము. ఈవేళ పేపర్సులో ఒక వార్త వచ్చింది. సోవియట్ నిపుణులతో తూర్చొని ఒక అగ్రిమెంటుకు వచ్చినట్లు వచ్చింది. కాబట్టి డిసెంబరు నాటికి కూడా బ్లాస్ట్ ఫర్నేస్‌కు ఫౌండేషన్సు వేయడం పూర్తి కాదనే అనుమానం కలుగుతుంది. అసలు అనుకున్న షెడ్యూలు ప్రకారం పని ఎందుకు జరగడం లేదని అడుగుతున్నాను. ఇంతవరకు దానికి ఫౌండేషన్సు పడలేదంటే విచిత్రంగా ఉంది. ఈ వేళ మనం చేయవలసిన పనులు చేయకుండా అనవసరమైన పనులు చేయడం వల్ల వచ్చేది ఏమీ లేదు. వైజాగ్ స్టీల్ ప్లాంటు పేరును మార్చి దానిని భారత్ నిగాం అని ఏదో పేరు పెట్టారు. ఈ విధంగా పేరు మార్చడంవల్ల జరిగేది ఏమీ లేదు. ఈనాడు షెడ్యూలు ప్రకారం పనులు క్రమంగా జరుగుతున్నాయా లేవా అనేది 1-00 p m.

ప్రధానమైన సమస్య. ఇంత పెద్ద బైగాంటిక్ కర్మాగారం కట్టేటప్పటికి ఎంత మాన్ పవర్ కావాలో. ఎంతమంది టెక్నికల్ పర్సన్సు కావాలో, ఎంతమంది ప్లంబర్సు కావాలో మీకు లెక్క ఉందా అని అడిగాము. మేము ఆ వివరాలన్నీ తయారుచేస్తున్నామని అన్నారు. ఇప్పుడు కొంతమంది పని చేస్తున్నారు? నిజమే. కాని ఈనాడు అక్కడ జరుగుతున్నటువంటి పనులలో లోకల్ లేబరు పెట్టుకునే పరిస్థితి లేదంటే ఏమీ చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. అక్కడున్నటువంటి కాంట్రాక్టులలో లోకల్ లేబరును తీసుకోవలసిన అవసరం లేదా; అక్కడ కావలసిన బ్రేడ్స్‌మన్ వారు ట్రెయినింగ్ పోగ్రాం ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది, వారం కూడా చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే అప్పటికి టెక్నికల్ పర్సన్సు దొరకరు. కిరండాల్ నుంచి రా మెటిరియల్ తెచ్చుకొనుటకు అవసరమైతే రెండవ రైల్వే లైను వేయాలి. అదేవిధంగా సకాలంలో ప్లానింగు చేయలేకపోతే వెనుకకు పోతుంది. ఎంత ఆలస్యం చేస్తే అంత వెనుకకు పోతుంది. ఎంత వెనుకకు పోతే అంత కాస్ట్ పెరుగుతుంది. అట్లాగే వాటర్ విషయం ఉంది. ఏలేరు రిజర్వాయరును తొందరగా పూర్తి చేస్తే కాని 1984న సంవత్సరంనాటికి మనం నీరు ఇవ్వలేము, నీరు ఇవ్వక పోతే స్టీల్ ప్లాంటు నడవడానికి అవకాశం లేదు. దానికి రు. 50 కోట్లు ఇవ్వాలి, కాని మన దగ్గర డబ్బు లేదు, ప్లానింగు కమీషను దగ్గరకు పంపుతున్నాము, ఏదో రూపంలో తీసుకొని రాపడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు, ఏలేరు రిజర్వాయరు సందర్భంలో నష్టపరిహారం ఇవ్వడానికి ఒక్క నయాపైసా కూడా లేదు. అక్కడ సర్వే సరిగా జరగడం లేదు. సర్వే స్టాఫ్ లేరు. మమ్ములను ఒప్పించి కాలువలు తగ్గిస్తున్నారు తప్ప ఏమీ సర్వే లేదు. ఈ మెథడ్ ఏమిటి? కాబట్టి వెంటనే దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. సకాలానికి నీరు అందించకపోతే చాలా ప్రమాదకరమని మనవిచేస్తున్నాను. ఏలేరునుంచి వచ్చే వాటర్‌ను స్టోర్ చేయడానికి రిజర్వాయర్సును తయారు చేయాలని మొట్టమొదట తీసుకున్న ప్లానులో ఉంది అందులో 45 రోజులకు కావలసిన నీరు స్టోర్ చేయడానికి ప్లాన్ చేసారు. కాని ఇప్పుడు 46 రోజులకు బదులు ఒక్క రోజుకు కావలసిన నీరును స్టోర్ చేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇది సబ్‌స్టిట్యూషన్. మంత్రిగారు దీనిని గురించి తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. ఇది తప్పు అంటే సంతోషిస్తాను. నాగార్జునసాగర్ కాలువకు లైనింగు చేసే సందర్భంలో సిమెంటును తగ్గించిన కాంట్రాక్టరు శ్రీ సుబ్బరామిరెడ్డి గారికి ఈ స్టోరేజి టాంక్సు పనిని అప్పగించుటకు ప్రత్యేకమైన ఏర్పాటు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు. బ్లాక్ లిస్టు చేయవలసిన వారిని, శిక్షించవలసినవారిని తీసుకొని వెళ్లి ఇటువంటి వాటిలో పెట్టి ఎట్లాగ పూర్తి చేస్తారనే అనుమానం ఉంది. రిహాబిలిటేషను, ఎక్విప్‌మెంటు వ్యవహారాలు పెడ్యూలు ప్రకారం జరగడం లేదు. అక్కడ 800 కోట్లలో ప్రాజక్టును కట్టేప్పుడు భూములను కోల్పోయినవారికి కావలసిన కనీస సౌకర్యాలు కలుగజేయకపోతే రివర్ కషన్సు ఉంటాయని మనవి చేస్తున్నాను. అందుచేత తగిన శ్రద్ధ తీసుకొని రిహాబిలిటేషను చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు జరుగుతున్నటువంటి కాంట్రాక్టులలో

అక్కడున్నటువంటి అన్‌స్కిల్డ్ లేబరుకు పని కల్పించాలని మనవిచేస్తున్నాను. మన విశాఖపట్టణం స్టీల్ ప్లాంటు, సేలం స్టీలు ప్లాంటు ఒకేసారి ప్రారంభించారు. ఇప్పుడు వారు ఏ స్టేజిలో ఉన్నారో మనమే స్టేజిలో ఉన్నామో ఒకసారి ఆలోచిస్తే పరిస్థితి అవగాహన అవుతుంది. కనుక రిక్రూట్‌మెంటు విషయంలో రిహాబిలిటేషను విషయంలో—అదేవిధంగా అన్ని విషయాలలోను ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈక రాష్ట్ర ప్రభుత్వం యొక్క రోలు ఈ విషయంలో ఒక మాట నేను చెప్పక తప్పదు. అధ్యక్షా, మనం ఇక్కడ చేసిందల్లా ఏమిటంటే ఒక స్పెషల్ ఆఫీసర్ ఫర్ స్టీల్ అని చెప్పి హైదరాబాదులో ఒక చిన్న ఆఫీసు పెట్టుకొని మనం కూర్చున్నాము వారు ఏమి చేస్తున్నారో నాకు తెలియదు. మనకు సంబంధించినంతవరకు అసలు ఆ ప్రాజెక్ట్‌లో మనకు ఒక చిన్న అధికారమైనా ఉన్నదా? రిక్రూట్‌మెంటు విషయంలో మనం ఏమైనా చెప్పడానికి అవకాశం ఉందా ? కమిటీస్‌లో మనకు ఏమైనా స్థానం ఉందా? నాకు ఏమి తెలియదు. మంత్రిగారే చెప్పాలి. ఏమి ఉన్నట్టుగా నాకు కనిపించడం లేదు, అసలు వాటరు విషయంలో గాని రైల్వే కన్‌స్ట్రక్షన్ విషయంలో గాని మనకు ఏమైనా బాధ్యత ఉన్నదా లేదా? అధికారం ఉన్నదా లేదా? దీనికి తగిన అధికారం పొందడానికి తగిన చర్యలు తీసుకోవాలి తప్ప ఊరికినే చూస్తూ కూర్చుంటే లేటయిపోతుంది ఆది లేటయిపోతే నష్టము అయిపోతే అప్పుడు దానంతటి బాధ్యత ఎవరిది? మన ముఖ్య మంత్రిగారు అనేక మార్లు ఢిల్లీ వెడతారు. ఎంతో మంది మంత్రులు వెడతారు. వారు ఏమేమి చేస్తున్నారో మాకు తెలియదు అక్కడికి పోయినప్పుడు వారితో కూర్చుని ఇవి అన్ని చర్చించి వారికి మనకు ఉండే కోఆర్డినేషన్ విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనికి కోఆర్డినేటింగు బాడి ఒకటి ఉండాలని మనవి చేస్తున్నాను, రేపు స్టీలు ప్లాంటుకి వేరేగా కార్పొరేషన్ వెడతారని తెలిసింది. అది ఎక్కడో పత్రికలలో పడింది. అది నిజమైతే అంటిలో అయినా కనీసం మన రాష్ట్రానికి సరిఅయిన స్థానం ఉండేటట్లుగా చూడాలని రిక్రూట్‌మెంటే కాకుండా మనం అన్ని విషయాలు దాని యొక్క ప్రోగ్రెస్ అది కంప్లీటు అయ్యేవరకు అక్కడ మనం సత్వరం వడ్డీ అయినా సరే మనం దానిని జాగ్రత్త గా చూసుకోవలసి ఉంటుందని మీ దృష్టికి తీసుకు వస్తూ శలవు తీసుకుంటున్నాను. 1-10 p.m.

(శ్రీ) వి. నిరంజనరావు (మల్లేశ్వరము) :—అధ్యక్షా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం. ఈ నినాదం ఏ యొక్క ప్రాంతానికి పరిమితమయి రాలేదు. తెలంగాణా రాయలసీమ మొదలుకొని ఆంధ్రప్రదేశ్‌లో ఆరోజున ఆందోళన జరుగుతున్నప్పుడు ఏ విషయం మీదనైనా సమైక్యతాభావము కలిగింది అది ఉక్కు ఫ్యాక్టరీ విషయం మీదనే ఇది కాక మరి ఏ ఒక్క విషయాలలోను ఇటువంటి సమైక్యత రాలేదు. అటువంటి యావత్తు ఆంధ్రుల యొక్క కోరిక త్వరగా నెరవేరుతుందా? అంటే ఏ రోజు కారోజు పత్రికలలో చూస్తే ఆ ఆశ చాలా దిగజారిపోతున్నట్లు కనిపిస్తుంది. మరి గత శాసన సభలో అక్కడ ఉద్యోగాల గురించి ఉద్యోగాలలో అన్యాయం జరుగుతోందని

ఆందోళన వెలిబుచ్చుతూ మన మంత్రిగారు వెళ్లారు, తరువాత వారు ఒక నోటు ఇచ్చారు. అంతే కాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వస్తుందనే ఉద్దేశం తోనే అక్కడ పని ప్రారంభిస్తే ఆ పరిసరాలలో ఇళ్ల స్థలాల రేట్లు పెరగడమే కాకుండా కాస్ట్ ఆఫ్ లివింగు కూడా విపరీతంగా పెరిగిపోయింది. అయినప్పటికి ఈ ఫాక్టరీ విషయంలో కేంద్రప్రభుత్వం మరో ఆలోచన ఉందని నేను ఇటీవల ఢిల్లీలో ఉన్నప్పుడు అక్కడ కొంత మంది ద్వారా తెలుసుకుంటే మనకంటే వెనకాల వచ్చినటువంటి సేలం ఫాక్టరీ మీద కేంద్రప్రభుత్వం ఎక్కువగా ఆలోచన చేస్తుందని అక్కడ ఉన్న ఉద్యోగస్థులు ఎక్కువగా నిధులు సేలంకి తీసుకు పోవాలనే ప్రయత్నం చేస్తున్నట్టు విన్నాము. మన రాష్ట్రానికి సంబంధించిన ఉద్యోగస్థులు ఉన్నారు, పార్లమెంటు సభ్యులు ఉన్నారు. అక్కడ మరి ఎందుకుఅని ఢిల్లీలో ఈ ఒత్తిడి తీసుకురావడం లేదో మాకు తెలియడంలేదు. మరి ఏమైనా ఈ విశాఖ ఉక్కు రాకపోతే ఆంధ్రులకు ఇక చెప్పుకో తగ్గ వరిశ్రమ లేదు. పారిశ్రామికంగా చూస్తే ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం చాల వెనక బడి ఉంది ఇలాగా రెడ్డిగారు ఈ శాఖ తీసుకున్నప్పటినుండి ఆయన అనేక పరిశ్రమలు మన రాష్ట్రంలో పెట్టాలని వారు ప్రయత్నం చేస్తున్నారు. మరి వారి ప్రయత్నం ఫలించాలి అంటే, వారి ప్రయత్నం ఇంకా జరగాలి అంటే మన విశాఖ ఉక్కు ఫాక్టరీ త్వరితంగా పని అయి త్వరగా స్థాపించుకుంటేనే గాని దానికి సంబంధించిన ఇతర పరిశ్రమలు పెరిగే దానికి అవకాశం లేదు ఈ శాసన సభలో ఫ్యాక్టరీలకు గాని వ్యక్తులయొక్క బేధాభిప్రాయాలకు గాని ఏమీ తావు లేకుండా ఇది అందరు కలిసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఈ విశాఖ వుక్కు ఫ్యాక్టరీ స్థాపించుకునే దానికి మనం ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి లచ్చన్న (సోంపేట):-అధ్యక్షా, ఈ విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం అవుతుందా లేదా అన్న సందేహం గాని భయము గాని నాకు ఏమీ లేదు. అది వారి అబ్బసొమ్ముగాదు అక్కడ నుంచి ఆ ఉక్కు ఫ్యాక్టరీ మార్చడానికి. దీనికి ఒక చరిత్ర ఉన్నది. విశాఖ పట్టణం ఉక్కు ఫ్యాక్టరీ అనే నిర్మాణం ఈ నాడు కాకపోయినా ఏ నాడు అయినా జరుగుతుంది అక్కడ నుంచి మార్చ గలిగిన శక్తి ఆ కేంద్ర ప్రభుత్వానికి గాని వారిని పుట్టించిన దేవుడికి గాని లేదు. నాకు ఆ భయము లేదు. కాని ఎందుకో ఇది వరకు దీనికి అన్ని ప్లాన్సు అన్నీ కూడా తయారు చేసి దాని యొక్క ఉత్పత్తి శక్తిని తగ్గించడానికి పునరాలోచన చేయవలసిన అవసరం ఈ నాడు కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందో నాకు తెలియడంలేదు. అన్ని ఇదివరకు ఫైనలైజ్ అయిన తరువాత, స్కీమ్సు ప్లాన్సు కన్స్ట్రక్షన్ కెపాసిటి అన్నీ పూర్తి చేయబడ్డాయి. అది మంత్రిగారికి తెలుసు. దానిని తిరిగి తిరగతోడారు. తిరిగితోడి దాని ఉత్పత్తి శక్తిని తగ్గిస్తున్నారు. పని చురుకుగా జరగనివ్వడంలేదు. మందకొడిగా జరిగిస్తున్నారు. ఆఖరికి మందకొడిగా కేటాయించిన కేటాయింపులు కూడా అధ్యక్షా, మొన్ననే వచ్చిన సప్లిమెంటరీ సందర్భంలో మంత్రిగారు శలవిచ్చారు. కొంత డబ్బు వినియోగం కాకుండా ఉండి పోయింది, ఏదో డబ్బు పోతుందని

భయపడనక్కరలేదు అని హామి ఇచ్చారు. హామీలు ఇస్తూనే ఉంటారు మన ప్రభుత్వం వారు. అమలు జరుగకపోతే మేము ఏమి చేయగలము అంటారు, అటువంటి హామీలు ఇచ్చి నిరుపయోగము అని మరవిచేస్తున్నారు. అధ్యక్షా, ఈ సందర్భంలో నేను ముఖ్యంగా చెప్పదలచుకున్నది ఈ భారీ పరిశ్రమలను కేంద్రప్రభుత్వము దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంతో స్థాయిలో ఎందుకు పెడుతున్నది అన్నదిమనకు అందరికి తెలిసినటువంటి ఒక నగ్న సత్యం. నిరుద్యోగ సమస్య నివారణ అవడం ప్రధానమైన ఆశయం అందులో. ఇది ఒక చోటనే కేంద్రీకరించకూడదు, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రంలో కూడా భారీ పరిశ్రమలు నెలకొల్పాలి అనేది కేంద్రప్రభుత్వము వారియొక్క అధికారికమైన ఒప్పందంలో పోలసి స్టేటుమెంటులో అది ఒక ప్రధానమైన భాగము. ఇది ఇప్పుడు అమలు జరుగుతున్నదా? విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ ఎంప్లాయిమెంటు ఎవరికి ఉపయోగపడుతున్నది? దీనిని గురించి మళ్లీ బీహారులాంటి అందోళనో బెంగాలు లాంటి అందోళనో ఇక్కడ వస్తే తప్ప దారి ఉండదు. మరి ఇటీవల చేపర్లో తమరు చూశారు. మన ఆంధ్ర ఆఫీసరుని ఒకరిని అప్పాయిమెంటు చేశారు అని. అసలు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు, ఏయే కేడర్లు, ఏ ఏ ఉద్యోగాలు హైలెవెలులోగాని, ఎడ్మినిస్ట్రేషన్ లెవెలులోగాని లేక ఆఫీసు సిబ్బందిలోగాని లేక లేబరుకి సంబంధించిగాని ఎన్ని ఉద్యోగాలు ఇప్పటి వరకు చేయడం జరిగింది? అందులో ఆంధ్రులకు ఎ శ ఏ ప్రాపిప్తలో ఉద్యోగాలు దొరికాయిఅని పరిశీలన చేసి దయచేసి ఒక స్టేటుమెంటు శాసన సభకు ఇస్తారా? ఇస్తే దానియొక్క నిజానిజాలు బయటపడతాయి. ఇది ఏదో ప్రాంతీయ తత్వానికికాదు. ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశాలలో దేశ వ్యాప్తంగా ప్రతీ రాష్ట్రంలో భారి పరిశ్రమలు ఉండాలి అనేది అయా రాష్ట్రాలలో ఉన్నటువంటి అన్ ఎంప్లాయిమెంటు ప్రోబ్లెమ్ సాల్వు చేయడానికి ఉద్దేశించబడ్డ పాలసీ ఇది. ఇది ఇక్కడ ఎక్కడా అమలు కాలేదు. ఇదే ఏ బీహారులోగాని ఎక్కడైనా జరిగితే ఆఫీసర్లు అంతమంది బ్రతికి బయటకు వెళ్లే వారో, ఆ సంగతి దయచేసి చరిత్రను ఒకసారి పరిశీలించమని మాత్రం మనవి చేస్తున్నాను. అలాగనే బీహారులో జరిగిన సంఘటనలు ఉన్నాయి. బెంగాలులో జరిగిన సంఘటనలు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలలో జరిగిన సంఘటనలు ఉన్నాయి. బరిస్సాలో కూడా సంఘటనలు ఉన్నాయి. అక్కడ ఉన్నటువంటి ఎంప్లాయిమెంటు—టెక్నికల్ ఉద్యోగాలు, ఎవరూ రారు అనడం కాదు—స్థానికంగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నది ఒక పాలసీ. అధికారరీత్యా ప్రభుత్వ విధానాలు. ఇప్పుడు ఎంతో ఘోర అన్యాయాలు జరుగుతున్నాయి అందులో అందువల్ల ఉండవలసిన దానిని గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది. అన్న విషయంకూడా ఆలోచన చేయాలి. అధ్యక్షా, తమకు తెలుసు. ఇంతకుముందు జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మన అల్యూమినా ఫ్యాక్టరీకి వచ్చినటువంటి బాధ ప్రభుత్వం కూడా తమయొక్క అందోళన వ్యక్తపరిచారు మంత్రిగారు. కాబట్టి పూర్తి గా ఇంక పరిపక్వ దశలోనికి రాలేదు. ఇది ఏది? ఇన్వెస్టిగేషన్

స్వరూపమే. ఈ విధంగా ఆంధ్రిదేశానికి సంబంధించినంతవరకు ఈ భారీ పరిశ్రమలకు వచ్చేటప్పటికి కేంద్రం ఒక చిన్నచూపు చూస్తున్నది. కేంద్రం లోని కేంద్రప్రభుత్వపు ఈ చిన్న చూపే కాకుండా అక్కడి ఎడ్మినిస్ట్రేషనులో కూడా ఆంధ్రులకు ఏ మాత్రం పరపతి ఉన్నది, ఆంధ్రుల వాయిస్ అనేది ఎంతవరకు పిసివేలు అవుతున్నది అని చూసుకుంటే కొంత వాయిస్ అనేది ఏ మారు మూలో ఎవరికైనా చెవిలో పడే అవకాశం లేనటువంటి స్థితిలో మనము ఉండిఉన్నాము తప్ప మనకు సరి అయినటువంటి ప్రాతినిధ్యము లేదు. ఈ సంవత్సరంలో భారతదేశం మొత్తం మీద ఈ భారీ పరిశ్రమల కేంద్రం క్రింద ఏ ఏ రాష్ట్రాలలో ఏ పరిశ్రమ పేరుతో ఎంతెంత పెట్టుబడికేంద్రప్రభుత్వము పెట్టింది, వినియోగించింది రాష్ట్ర ప్రభుత్వము మన ఆంధ్రప్రదేశ్ కి ఎంత ఖర్చు పెట్టింది. ఎంత ఎలాట్ మెంటు ఇచ్చింది ? ఆ లెక్కలు చూస్తే మీకు నిజా నిజాలు బయటపడతాయి. అందువల్ల నేను మనవి చేసేది ఇది ఈ స్టీలు ప్లాంటు విషయంలో ఈ గోస్లో పోలసీని ఈ స్లో పోయిజన్ పోలసీగా నడిపిస్తున్నారు. దీనిని మాత్రం ప్రభుత్వం జాగ్రత్తగా చూసుకుని ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం జరగకుండా చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోదలచుకున్నది దయచేసి మంత్రిగారు శలవు ఇవ్వాలని కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

1-20 p.m. శ్రీ ఎం. భాగారెడ్డి:— అధ్యక్షా, యీ అవకాశం యిచ్చినందుకు కమకు, యింతవరకు మాట్లాడిన గౌరవసభ్యులకు కూడా ధన్యవాదాలు తెలపాలని అనుకుంటున్నాను. ఆంధ్ర రాష్ట్రానికి ఉక్కు ఫ్యాక్టరీ చాలా ముఖ్యమైన యిండస్ట్రీ. బహుళ మన రాష్ట్రంలో ఉన్న చిన్న యిండస్ట్రీస్‌లలో అన్నిటి కంటే పెద్ద యిండస్ట్రీగా ఉంది. రూ. 8000 కోట్ల రూపాయలతో నిర్మించబడే యీ ఫ్యాక్టరీకి కొంత ఆలస్యం జరుగుతోందని గోవిందరావుగారు, లచ్చన్నగారు నిరంజనరావుగారు చెప్పిన విషయాలతో యేకీభవిస్తున్నాను, రాష్ట్ర ప్రభుత్వం యీ విషయంలో యేమేమి చేయాలో చేసుకుంటూనే వస్తున్నది, దేనిలో కూడా జాప్యం జరగలేదని మనవిచేయాలనుకున్నాను. గత బడ్జెట్టు సమావేశం లో యీ నిరిస్థితి వచ్చినప్పుడు నేనప్పుడు స్పీకర్ గారికి యీ అసంబ్లీ సమావేశం పూర్తి కాకముందే అక్కడికి పోయి చర్చించి వస్తానని వాగ్దానం చేయడం జరిగింది. గౌరవసభ్యులు గోవిందరావుగారు అక్కడకు వచ్చినారు. వారితో వేరె శాసన సభ్యులు కూడా ఉన్నారు. అందరి ముందు యీ డిస్కషన్ జరిగింది. అది జరిగిన తర్వాత మేము ఊరుకునే కూర్చున్నామని కాదు. దాని తర్వాత సెంట్రల్ మినిస్టరుగారికి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. ఈ విధంగా డిలే జరుగుతోంది. ఇక్కడ రిక్రూట్ మెంట్ విషయంలో కాని, కాంపెన్ సేషన్‌లో కాని, రిహేబిలి టేషన్‌లో కాని యే విధంగా అన్నది దీనికిమీరొక తేది నిర్ణయం చేసి మాకన్సర్న్డ్ ఆఫిసర్స్‌ను అందరిని పిలవండి, అని అంటే ఆ విధంగా అక్కడకు మమ్ములను అందరిని యిక్కడ నుంచి సి.ఇ. యిరిగేషను, స్పెషల్ ఆఫీసరును 29-4-1981 సెంట్రల్ గవర్న్ మెంటు ఆ డేటు యిచ్చి పిలిచినారు. అక్కడకు పోయిన తర్వాత 2,3 గంటలు చర్చించి ఆలస్యం జరగకూడదని చెప్పడం జరిగింది. ఆంధ్ర వైపు

నుంచి ప్రాపర్ రిప్రజంటేషన్ ఉండాలని కూడా చెప్పడం జరిగింది. యింకొక సారి కూడా నేను వైజాగ్‌కు వెళ్లి ఆగస్టు, 29వ తారీఖున రెవ్యూ చేయడం జరిగింది. అంతేకాకుండా 1-9-1981న ముఖ్యమంత్రిగారు కూడా యిక్కడ మీటింగ్‌కు పిలిచి దీని ప్రోగ్రెస్ బాగా జరగాలి అని చెప్పడం జరిగింది. ఒక మాట చెప్పాలంటే దీని ఎగ్జిక్యూషన్ అంతా కేంద్రప్రభుత్వం చేస్తోంది. కేంద్రప్రభుత్వం చేస్తున్నప్పుడు మేము దీనివి పర్‌స్యూ చేస్తున్నాము, యిన్‌సిస్ట్ చేస్తున్నాము. మీటింగ్ యేర్పాటు చేస్తున్నాము. రెవ్యూ చేస్తున్నాము. అయినా కొద్దిగా ఆలస్యం జరిగినా పనులు జరుగుతున్నాయి. అయితే దీనితోబాటు యిప్పుడు గోవిందరావుగారు అన్నారు యిది చాలా పెద్ద యిండస్ట్రీ. దీనిలో యెన్ని వేల మందికి ఉద్యోగం దొరుకుతుంది అనేదాని కంటే డౌన్‌స్ట్రీమ్ ప్రాడక్ట్ నుంచి యెన్ని యిండస్ట్రీస్ వస్తాయి? ఈ ఫ్యాక్టరికి కావలసిన సప్లయి చేసే యాన్సలరీస్ యెన్ని వస్తాయనేది చాలా ముఖ్యం. దీనికోసరం ఒక టీమ్‌ను యేర్పాటు చేసి దుర్గాపూర్, రూర్కెలా బిలాయ్ ఫ్యాక్టరీలు చూసి రండి అని, చూసి వచ్చి అక్కడ యెయే యాన్సలరీస్ ఉన్నాయి? మనము యివన్నీ ఎడ్వాన్స్‌గా ప్రిపేర్ చేస్తే బాగుంటుందని దీనితో బాటు (S.A.I.L) సైల్ వారికి కూడా ఒక లెటరు వ్రాసి, యిటువంటి స్కిమ్ ప్రిపేర్ చేసి యివ్వమని అంటే మా అఫిసర్స్ కూడా అక్కడకు పోయివచ్చినారు. పోయివచ్చిన తర్వాత ఆ స్కీమ్స్ ప్రిపేర్ చేస్తున్నారు. వందలాది ఏన్సలరీస్ యీ ఉక్కు ఫ్యాక్టరీ కొరకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమైన ఒక సంతోషమైన విషయం యేమిటంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా రమ్యన్ గవర్నమెంటు నుంచి ఎక్విప్‌మెంట్ కాని, యింకా వేరే వస్తువులు కాని సప్లయి చేసేందుకు నిన్ననే ఆగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. కొద్దిగా ఆలస్యం అయినా కూడా లేటెస్ట్‌గా యీ ప్రశ్న వచ్చిన తర్వాత కూడా నేను యిన్ఫర్మేషన్ కనుక్కుంటూనే ఉన్నాను. ఇన్ఫర్మేషన్ కూడా తెప్పించుకుంటున్నాను. కొద్ది రోజులలోనే బహుశ యీ నెలాఖరుకు కాని వచ్చే నెల ఫస్ట్ వీక్‌లో కాని ఫౌండేషన్ వేసి అంతా రడీగా యీ వర్క్ ప్రోగ్రెస్ చేసేదానికి తయారుగా ఉన్నారు. మన ఎంప్లాయిమెంట్ విషయం వచ్చినప్పుడు అక్కడ మాకు యీ ట్రయినింగ్ కావాలి,యీ సబ్జక్ట్ కావాలి ఆ సబ్జక్ట్‌కావాలి అని అంటే దానికి ఐ.టి.ఐ. కూడా యేర్పాటు చేసి సుమారు 240 మందికి ఉద్యోగులు అక్కడున్న వారికి ఆ ట్రయినింగ్ యేర్పాట్లు చేయడం జరుగుతోంది. ట్రయినింగులో 184 మందికి ఉద్యోగాలు కూడా యిచ్చారు అది కూడా సరిపోతుందని నేను అనను. రాష్ట్ర ప్రభుత్వం కూడా అనదు. ఇంకా యెక్కువ కావాలని మా స్పెషల్ ఆఫీసరు, స్టీల్‌కు మన ఆంధ్ర రాష్ట్రం నుంచి యెవరయితే ఉన్నారో వారిని రిక్రూట్‌మెంటు కమిటీలో సభ్యులుగా వేయండని మేము వ్రాయడం జరిగింది. చిన్న లెవెల్‌లో ఉద్యోగాలు యేవైతే ఉంటాయో వాటికి అక్కడ జాయింట్ కలక్టరును కమిటీ సభ్యులుగా అప్పాయింట్ చేయాలని వారిని అప్పాయింట్ చేసి పంపించాను.

(శ్రీ కె. గోవిందరావు ;— వారు అంగీకరించినారా ?

(శ్రీ ఎం. ఛెన్నారెడ్డి:—ఇంతవరకు అక్కడ నుంచి లెటర్ రాలేదు. మేము యీ మధ్యనే లెటర్ వ్రాసిపంపించాము. ఇది మొందరగా ఎగ్జిక్యూషన్ కావాలని ప్రయత్నం చేస్తున్నాము. ఫైనాన్సింగ్ విషయంలో 779 కోట్ల రూపాయలల్లో లాస్ట్ యియర్ కొంత ఖర్చు కాని విషయం వాస్తవం. ప్లాన్స్ క్రిము ఉంది ఒక సంవత్సరం ఎక్కువ ఖర్చు కావచ్చును ఇంకొక సంవత్సరం యెక్కువ ఖర్చు కావచ్చును. ఇప్పుడు రష్యన్ మెషినరీ కొంటున్నాము. కాబట్టి ఖర్చు పెట్టే దానిలో పెద్ద యిబ్బంది రాదు. అదేవిధంగా వేరే స్టీల్ వర్క్స్ మీద కాని మెషినరీ ఫైబరకేషన్ యివన్ని మొందరగా ఖర్చు అయ్యే పద్ధతులు ఉన్నాయి.ఇక ముందు జాప్యం జరగదని వారు చెప్పడం జరిగింది. ఈ విధంగా యీ సంవత్సరం దీనిని చర్చించిపైట్ చేస్తే ప్రైవేట్ ద్వారా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ఒక విధంగా మనకు ఉన్నటువంటి అసంతృప్తి, తొలుగుతుందని అనుకున్నాము. ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు, నేను, మా మెంబడి చీఫ్ సెక్రటరీగారు మేమంతా అక్కడకు వెళ్ళి వాణిజ్య మంత్రిగారితో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ నుంచి అక్కడ మేనేజింగ్ డైరెక్టరు ఉంటే రిక్రూట్‌మెంట్ విషయంలో కాని, యిక్కడ ఉండే సమస్యలు తీర్చేదానికి కాని సులభంగా ఉంటుందని వారికి చెపితే వారు దానికి ఒప్పుకొని, ఆ విధంగా పోస్టింగ్ చేసే దానికి కూడా ఒప్పుకున్నారు. కొద్ది రోజులలో ఆర్డర్స్ కూడా రావచ్చునని, అనుకుంటున్నాను. ఈ కార్యక్రమం కొద్దిగా ఆలస్యం అయినా కాని నిన్నటి అగ్రిమెంటును బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం దీనిని మరచిపోలేదు. దీనిని అభివృద్ధి చేయాలనేది కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. 3, 4 లక్షల టన్నులు ఉత్పత్తి కంటే తగ్గించే సమస్య యీ ఉక్కు ఫ్యాక్టరీ లోపల లేదని మనవి చేస్తున్నాను. దీనికి తగినటువంటి అభివృద్ధి గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తీసుకుంటుంది. మేము పర్స్యూ చేస్తాము. మేము వారితో మాట్లాడడమే కాకుండా, వ్రాయడమే కాకుండా టెలెక్స్ పంపిస్తున్నాము, లెటర్స్ వ్రాస్తున్నాము. దీనికి కొద్దిగా ఆలస్యం అయినా కాని కాంపెన్‌సేట్ చేయించే దానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—Now the House stands adjourned till 4-00 p.m. to-day.

(The House then adjourned to meet again at 4-00 p.m.)

The House reassended at 4-00 p.m.
Mr. Deputy Speaker in the Chair.)

## ANNOUNCEMENT

Mr. Deputy Speaker : I am to announce to the House that Sri B. Niranjana Rao, M. L. A. was declared elected to serve on the Regional postal Advisory Committee, Andhra Pradesh, from 1-1-1982 to 31-12-1982.

## STATUTORY RESOLUTIONS

Sri M. Omkar:—I move:

"This House disapproves the Andhra Pradesh Municipal Laws (Amendment) ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 11 of 1981)."

"This House disapproves the Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 12 of 1981)."

This House disapproves the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No 16 of 1981)."

This House disapproves the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance, No. 18 of 1981)."

This House disapproves the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No 23 of 1981)."

"This House disapproves the Hyderabad Municipal Corporations (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 24 of 1981)."

"This House disapproves the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 28 of 1981)."

Mr. Deputy Speaker:—Resolutions moved.

## GOVERNMENT BILL

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1981 (as passed by the Legislative Council) (L.C. Bill No. 7 of 1981).

Minister of state for Municipal Administration and Urban Development.

Sri S. Alwar Das:— I move:

That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1981 as passed by the Legislative Council be taken into consideration.

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ (నరసన్నపేట):— అధ్యక్షా, మొన్న ఒకసారి ఈ ఆర్డినెన్స్ విషయంలో చెప్పిన విషయాలను పునశ్చరణ చేయవలసి వుంది. ఎలెక్షన్స్ జరగడం మంచిదే. అట్లాగే విశాఖపట్టణం, విజయవాడ కార్పొరేషన్స్‌గా మార్చడం మంచిదే. కాని ఏమీ అనుకోకుండా కుంభకర్ణుడిలాగా నిద్రపోయి, నిద్రనుండి అమాంతం బయటపడినట్లు, ఇంత వుండి వద్దని అది కాన సభకు ప్రజాస్వామ్య పద్ధతికి మంచిదికాదని మరొకసారి పునశ్చరణ చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటివి జరగకూడదని మనవి చేస్తున్నాను. ఇందులో తీసుకోనివచ్చిన సూచనలు, ఇదివరకు గ్రామపంచాయితీ, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తులకు సంబంధించిన విషయాలపై కొన్ని ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్ చెప్పాము. ఇపుడు అవి కూడా దీనికి వర్తిస్తుంది. మునిసిపల్ చైర్మన్‌ను, డైరెక్టుగా ఎన్నుకోవలెను. మేయర్‌ను డైరెక్టుగా

4-10 p. m. ఎన్నుకోవలెను. ఈ మునిసిపాలిటీలకు గాని, కార్పొరేషన్స్‌కు గాని జరిగే ఎన్నికలు పార్టీల ప్రాతిపదికపైన జరగాలి, ఇండిపెండెంటుగా జరగడం మంచిది కాదు అని చెబుతూ కార్పొరేషన్ ఎన్నికలకు మాత్రం మీరు పార్టీ టిక్కట్లు యివ్వడానికి ఒప్పుకుంటున్నారు. కాని మునిసిపాలిటీలకు పార్టీ టిక్కట్లు యివ్వకుండా ఇండిపెండెంటుగా పోటీ చేయాలని అంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే కార్పొరేషన్స్‌లో మేయర్ పోస్టులను అలంకార ప్రాయంగా ఉంచడం మంచిది కాదు. మేయర్ కార్పొరేషన్ యొక్క అభివృద్ధికి బాగా తోడ్పడవలసిన వాడు. అందువల్ల అతను ఒక సమర్థవంతునిగా పని చేయాలంటే అతనిని స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షునిగా ఉండాలి. అట్లాగే మునిసిపల్ చైర్‌మెన్ కూడా స్టాండింగు కమిటీలలో చైర్‌మెన్‌గా ఉంటే ప్రతీ సమస్య ఆయనకు గ్రిప్‌లో ఉంటుంది. దానితో ఆయన మునిసిపాలిటీలలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమం సమన్వయం చేసుకోవడానికి వీలు ఉంటుంది. ఇపుడు తీసుకొనివచ్చిన ఆర్డినెన్సులలో మరొక విషయం ఏమిటంటే రూల్సును ఇదివరకు మేకింగ్ ఓవర్ళ మార్పులు తీసుకువస్తున్నారు. ఇదివరకు రూల్సు చేస్తున్నపుడు ప్రజల అభిప్రాయాన్ని తీసుకున్న తరువాత, ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడం కోసము వాటిని ప్రచురించిన తరువాత ప్రజలు చేసిన సూచనలు పరిశీలన చేసిన తరువాత వాటిని ఫైనలైజ్ చేసేవారు. ఆ తరువాత వాటిని శాసన సభముందు పెడతారు. కాని యిపుడు చేసినది ఏమిటంటే ప్రజాభిప్రాయానికి పంపకుండా, వారు చేసే సూచనలు పరిశీలించకుండా ఒకేసారి ఆ రూల్సును ఫైనలైజ్ చేయడం జరిగింది. ఇది మంచిది కాదు. ఇది మీరు ఆర్బిట్రరీగా చేసినట్లు అవుతుంది. కాకపోతే వారికి ఒకటి ఉంది. వారు కుంభకర్ణుడు లేచివచ్చినట్లు ఒక్కసారిగా లేచివచ్చి యీ పనులు అన్నీ చేసారు కాబట్టి యీ చేసిన పనులకు ఆమోద ముద్ర పొందడానికి యిట్లా చేసారు. ఇపుడు చేసిన వాటికి మాయితే అంగీకరిస్తాను. ఈ మధ్యకాలంలో చేసిన వాటికి యీ విధంగా చేసుకుండి కాని భవిష్యత్తులో వాటికి అయినా మీరు ప్రజాభిప్రాయానికి ఫ్లాటిని పంపి వారు సూచనలు చేసిన తరువాతనే మార్పు చేయించగలరని

అలిస్తున్నాను. తరువాత హైదరాబాదు నగర కార్పొరేషన్‌కు సంబంధించి ఇంకొక చారణమైన సవరణ తీసుకువస్తున్నారు. అది ఏమిటంటే పెద్ద పెద్ద వర్క్స్ అంటే 50 లక్షల రూపాయలకు సంబంధించిన వర్క్స్ ఇవ్వాలంటే వాటిని ఏ క్లాసు కాంట్రాక్టర్సుకు ఇవ్వడం అనేది మామూలూ సాంప్రదాయంగా ఉంది. ఈ ఏ క్లాసు కాంట్రాక్టర్సుకు యివ్వడానికి ముందు కాంట్రాక్టుకు పెండర్లు పిలవడం కాంట్రాక్టర్సుకు తగిన సమయం యిచ్చి అన్ని జాతీయ పత్రికల్లో వాటికి సంబంధించి పెండర్లు ప్రకటించి అవి అన్ని భాషలకు సంబంధించిన పత్రికల్లో ప్రకటించడం జరగాలి. అవి ప్రచురించబడిన తరువాత ఆ పెండర్లు పిసు వాటిని మెరిట్ ప్రకారంగా సమర్థవంతుడైన కాంట్రాక్టర్సుకు యివ్వడం జరుగుతున్నది. కాని యిపుడు జరిగినది ఏమిటంటే మీరు యీ సవరణ ప్రకారం పి క్వాలిఫికేషన్, రీ వాల్యుయేషన్ అని ఆ పెండర్సును మరల మీరు రీ వాల్యూ చేయడం అంటే అది చాలా అనర్థాలకు, అపార్థాలకు దారితీస్తుంది. యీ మంత్రులూ, ఇంజనీర్లు కార్యదర్సులు యీ సిబ్బంది ఎప్పుడూ ఉంటార అనుకోవడానికి లేదు. ఇక్కడ వ్యక్తుల ప్రాధాన్యం దు యి్కడ ్ ఆ తరువాత వచ్చిన వారు యీ రూల్సును ఎట్లాగు ఉపయోగించుకుం రి అనేది చుడాలి. హైదరాబాదు నగరంలో యీ విషయాన్ని పరిశీలన చేసి చూస్తే దుర్వినియోగం జరగడానికి చాలా అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదివరకు అనుభవాలను బట్టి కూడా మీకు బాగా గుర్తు ఉండి ఉంటుంది అనుకుంటు న్నాను. ఇదివరక ఉభయ శాసన సభలలోనూ మూసాఖాదీ వ్యవహారంలో ఆయన కట్టిన ఒక కాంప్లెక్స్ విషయంలో జరిగిన గందరగోళం అం రికీ లిసిందే ఇందులో అనేక రకాలైన అక్రమాలు జరిగాయి. దీని విషయం హై ర్టుకు కూడా వెళ్ళడం జరిగింది. హైకోర్టులో కూడా ఆర్. ఎన్. రంగదాస్ అనే కాంట్రాక్టరుకు ఏ విధంగా కాంట్రాక్టు ఇవ్వబడిందో ఆ రంగదాస్‌కు సంబంధించిన ఎడ్వకేట్ కూడా ఒప్పుకున్నాడు. ఆయనకిచ్చిన వర్క్స్ ఇంపోర్పర్‌గా యిచ్చినవి అన్నారు. ఉదాహరణకు Sri S. Srikrishna, the learned counsel for the 3rd respondent first sought to contend that the action of the Corporation was legal but subsequently conceded fairly that the order of the 3rd respondent on the basis of the order of the Government was not proper or valid. అని యీ రకంగా ఖచ్చితంగా ఆయన చెప్పినాడు. దీనికికోర్టువారు కూడా ఏమి జడ్జిమెంటు యిచ్చారంటే "For the foregoing reasons this writ appeal is allowed. The order dismissing the writ petition is set aside and the writ petition is allowed and the impugned order of the Government is quashed. The action of the corporation in entering into contract with the 3rd respondent is declared as illegal and void". అని అంటూ యిట్లాగ వారు జడ్జిమెంటు యిచ్చారు. పైగా ఈ రంగదాస్ అనే ఆయన మీద యిలా అనేక రకాల ఆరోపణలు ఉండగా ఇటీవల వారికే మరల కొన్ని వర్క్స్ యిచ్చారు. అవి చాలా విలువైన పనులు. వాటికి పెండర్లు పిలిచారు.

చెండర్లు పిలిచినపుడు సుమారుగా 84 మంది కాంట్రాక్టర్సు వచ్చారు. ఆ 84 మందితోనూ 11 మందిని ఎంపిక చేయడం జరిగింది ఇక్కడ మాకు అర్థము కావలసినది ఏమిటంటే మీరు చెండర్సు పిలిచిన తరువాత దానిని మరల కమిటీలు ఫారమ్ చేసి ఏ గైడ్ లైన్స్ ప్రకారంగా చేసారో తెలియదు. అది అట్లాగ ఉండగా యీ 11 కంట్రాక్టర్సులలో 1,20,00,000 రూపాయలు విలువ చేసే పనివి కోర్టువారిచే కొట్టివేయబడిన శ్రీ రంగదాసు అనే కాంట్రాక్టరుగారికే మరల యిచ్చారు. ఏ కంట్రాక్టరు మీద అయితే పుట్లి బౌలి వర్కు ఆప్వడం తప్పు అని హైకోర్టువారు తీర్పు యిచ్చారో అ కంట్రాక్టరుకు ఏ మెరిట్ మీద మరల వర్కు యిచ్చారు? అయనకు యిదివరకు యిచ్చిన వర్కును యింతవరకూ కూడా పూర్తి కాలేదు. అయన ఒక వైపున సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన బిల్డింగు కడుతున్నాడు. మరొక ప్రక్క బేగంపేటలోని రోడ్డుకు ఓవర్ బ్రిడ్జి పని వడుపుతున్నారు. ఈ రెండు వర్కును కూడా యింత వరకూ పెడ్యూలు ప్రైములో పూర్తి చేయలేదు. వారిపైన చాలా కంప్లయింటులు ఉన్నాయి కాని కొత్త వర్కులు యిచ్చారు. ఈ ఉదంతాలు అన్నీ కూడా ఎందుకు చెప్పానంటే ఒక సారి వాలిడ్ చెండర్సు పిలిచిన తరువాత వాటిని రీ వాల్యుయేషన్ పేరు మీద వాటిని స్క్రీనింగు చేస్తున్నామని చెప్పి నేరుగా అక్కడ నిర్ణయాలు తీసుకుంటే అది న్యాయమైన పని కాదు. అంతే కాదు అటువంటి కఠిన సాధింపు చర్యలకు కూడా తోడ్పడుతుంది. నేను ఒక కాంట్రాక్టరుకు అనుకూలమైన వాడిని కాదు. కాని యిటువంటి ప్రభుత్వపు పనులను పిండము చేయడమే నా ఉద్దేశ్యము, ముసాఖ్రాది అనే అతను ఏదైనా తప్పులు చేస్తున్నాడు అంటే అక్రమాలు చేస్తున్నాడు అంటే వాడిని మీరు శిక్షించండి, నేను దానికి ఏమీ అనను. మీరు కాంట్రాక్టర్సుకు యివ్వవలసిన మెటీరియల్స్ ప్రైములో యివ్వరు. కాని మీకు యిష్టము వచ్చిన కంట్రాక్టర్సుకు సరిగా ప్రైములో యిస్తారు. మీకు యిష్టములేని వారిని బాధలు పెడుతూ ఉంటారు. మెటీరియల్ ప్రైములో యివ్వక వారు పని చేయలేదు అని రిమార్కు తీసుకువచ్చి వారిని బ్లాకు లిస్టులో పెడుతున్నారు. అందువల్ల సరైన కాంట్రాక్టర్సుకు మీరు సకాలంలో మెటీరియల్ యివ్వకపోతే వారి పనులకు ఆటంకపరచడమే అవుతుంది. దీనివల్ల మొత్తం సారాంశం ఏమిటంటే యీ గవర్నమెంటు చేస్తున్నపని ఏమిటంటే యీ రీ వాల్యుయేషన్ పద్ధతి పెట్టి తమకు అనుకూలమైన వారిని ఎవరినైనా మీరు పెట్టుకోవచ్చునని మీ ఉద్దేశ్యము. అందువల్ల యిందులో ఉన్న సెక్షను 129 ప్రకారం చేసిన సవరణ చూస్తే "In respect of any work, the estimated cost of which is Rs. 50 lakhs or more, the Commissioner shall give notice by advertisement in the newspapers in the prescribed manner inviting tenders from persons who satisfy the qualification". ఫరవా లేదు. బాగానే వున్నది. Sub-Section (2) says : "The Government may appoint, or authorise the Corporation to apoint, a Committee consisting of such members as they or it may deem fit, for the purpose

4-20 p.m

of scrutinising and evaluating the p-e-qualifications of the tenderers or applicants whose tenders or applications m-y be received in pursuance of the notice issued under sub-section (1), and for making its recommendations to the Commissioner as to the suitability or otherwise of persons to whom tender schedules may be issued in respect of the work." అంటే ముగ్గురు పర్సన్స్. ముగ్గురితో కమిటి వేస్తారు. ఆ ముగ్గురు ఎవరు? గవర్నమెంట్ ఉచితం అని భావించిన వారు. ఎవరు ఉచితం, ఎవరు సమర్థులు ఎవరు అనవర్థులు అనేది ఎవరు నిర్ణయించాలి. as may be prescribed పిగ్సిక్రిప్షన్ వారు చేస్తారు. పూటకు ఒక సారి పిగ్స్ క్రైబ్ అవుతున్నది. గంటకు ఒకసారి మారుతున్నాయి. దీనికి ఒక పద్ధతి అంటూ లేదు. నికరం అంటూ లేదు. ఈ రకమైన పద్ధతులలో నగరాభివృద్ధి కి సంబంధించిన విలువైన పనులను యిచ్చినట్లయితే చాల అపోహాలకు దారి తీయడం అది వదిలి పెట్టడం అన్యాయాలు జరుగుతున్నాయి. అపోహాలు యిడివరకే ఉన్నాయి. పి డబ్ల్యు.డి. వర్క్స్, యిరిగేషన్ డిపార్టుమెంట్ లో. ఆర్.అండ్ బి లో ఏదైనా పని చేసుకుంటే కాంట్రాక్టర్స్ తత్ సంబంధమైన అధికారులు—అందరిని కలవడం లేదు. నిజాయితీ పరులు లేరని కాదు. నేను మాట్లాడేది నిజాయితి పరుల గురించి కాదు సముద్రము లో నీటిబొట్టులాగా ఒక మహానుభావుడు ఉంటాడు. సర్వసామాన్యంగా జరిగేది ఏమంటే— రు. 10 లక్షల అవుతుందనుకొన్నవర్క్స్‌కు 20 లక్షల ఎస్టిమేట్ చేస్తున్నారు. కుమ్మక్కు అవుతున్నారు. పంచుకుంటున్నారు. శాసనసభలో చాల వచ్చినాయి. ఏలేరు రిజర్వాయరు విషయం రాలేదా? ఎన్ని కుంభకోణాలు జరుగలేదు, ఈ వర్క్సును ఈ పద్ధతిలో పెట్టేటట్లయితే మీకు అనుకూలంగా వున్న మనిషికి కోటిరూపాయలకు వర్క్ తయారు చేస్తారు. వాస్తవంగా 80 లక్షల రూపాయలు అవుతుంది. అయినా కోటి రూపాయలకు ఎస్టిమేషను చేస్తున్నారు. ఇవి నువ్వు తీసుకో, అందులో రు. 40 లక్షలు, 50 లక్షలు యివ్వమని బేరాలు ఆడుకొని ఆ ప్రకారంగా, తీసుకొనే ప్రమాదం నూటికి 90 పాళ్ళు వున్నదని నా భయాందోళన, వ్యక్త పరుస్తున్నాను. నా అనుభవ ప్రకారంగా, రూడిగా గట్టిగా చెపుతున్నాను. నిష్పాక్షికమైన యింజనీరులతో, మీకు వచ్చిన వారితో కమిటి వేయండి. పరిపాలనా శాఖా మంత్రిగారు, ఉప మంత్రిగారు యిద్దరు మీకు వచ్చిన యింజనీరులతో కూర్చుని ఈ మధ్యనే యిచ్చిన 50 లక్షల రూపాయల పైబడిన వర్క్సు యొక్కనిజమైన వాల్యుయేషన్ ఏమిటి? అని బుజువు చేసుకోండి. నేను ఖచ్చితంగా చెబుతున్నాను. పెద్ద కుంభకోణం వున్నది. ఈ రకమైన పరిస్థితి చాల దారుణంగా ఉంటుంది. ఒక వైపున డబ్బు లేదని నగర అభివృద్ధి కోసం పాటలు పడవలసి వస్తున్నది. ప్రజల మీద పన్నుల భారం. బ్యాంకుల నుంచి, ఏదో సంస్థ నుంచి డబ్బు తెచ్చి నగర అభివృద్ధి కోసం పాటు పడతారు. కష్టం మీ పంతు తినడం వారి వంతు. భరించడం ప్రజల వంతు. ఏమిటి యిదంతా అవిధంగా జరగకుండా ఉండాలంటే ఈ చట్టాలు చేసేటప్పుడు తగిన కట్టుదిట్టాలు కూడ ఉండవలసిన అవసరం ఉంటుందని భావిస్తున్నాను. మునిసిపాలిటీలలో

ప్రధానంగా ఎదుర్కొంటున్న యిబ్బందులు ఏమిటి? మెయిన్ రోడ్స్ అన్ని బ్రహ్మాండంగా ఉంటున్నాయి చూడడానికి. ఇవ్వాళ బాగుచేసి పోగానే తెల్లవారితే ఒక ఆయన వస్తాడు. సీటిపంపు కోసం, టెలిఫోన్ కోసం గొయ్యి త్రవ్వుతాడు. త్రవ్వడం వరకే ఆయన పని. పూడ్చడం ఆయన పని కాదు. పెద్ద పెద్ద విలువ అయిన రోడ్స్ అన్నీ గుంటలు పడిపోతున్నాయి. ఇది ఎవరి పని? మునిసిపాలిటి పనా? త్రివ్విన వాడి పనా? త్రివ్విన తరువాత వాడి స్వంత యింటికి పొయిందా? గవర్నమెంట్‌కు పోయిందా? ఎవరు భరించాలి? ఈ కాంప్లికేషన్స్ అన్నీ ప్రజలకే కాబట్టి ఎక్కడైనా త్రవ్వితే వెను వెంటనే సక్రమంగా పూడ్చి ఆ రోడ్డు బాగు చేయండి. పెద్ద బజారులు వదిలిపెట్టినందులకు పోతే మురికి కూపాలు. హైద్రబాద్ నగరం అంటే ఏవరో విదేశీయులు వచ్చి మోటారు కారు ఎక్కి ఈ కోన నుంచి ఆ కోనకు పోయి బహుత్ అచ్చా హై అనవచ్చు. బాగానే ఉంటుంది. కాస్త సందులోకి పోతే అసలు సంగతి కనబడుతుంది. చాలా యిబ్బందికరమైన పరిస్థితి. స్లమ్ ఏరియాస్. స్లమ్ ఏరియా డెవలప్‌మెంట్ కోసం వేరే బిల్లు పెట్టారు. ఆ సందర్భంగా మాట్లాడుకొందాము. వేదలు నివసించే ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి చూడండి. మంచినీటి కొరత చాల తీవ్రమైనది. ఇది అత్యంత ప్రధానమైన విషయం. వేదలు నివసించే వాడలు ప్రధానంగా చూడండి. కొన్ని బజారులలో వాటర్ టాప్స్ బంద్ చేయడానికి ఉండదు. దానిని వదలిపెడితే నీళ్లు తెల్లవారే దాకా పోవడమే. ఎంత వేస్ట్ అవుతున్నది? మీ అధికారులు దాని పక్కనుంచే పోతారు. ఆపు చేయడం కోసం రిపోర్ట్ చేసే నాధుడు ఉండడు. పారిశుధ్యం విషయంలో కూడ మేనేజిమెంట్ సరిగా లేకపోవడం వల్ల బజారులుగాని వీధులు గాని పెద్ద పెద్దవి తప్ప మిగతావి పారిశుధ్యం విషయంలో గందరగోళంలో వున్నది. దోమల బెడద. విజయవాడ తరువాత హైదరాబాద్ నగరానికి దోమల బెడద బాగా వ్యాపించింది. అసెంబ్లి సమావేశాలు అయివప్పుడు పురపాలక శాఖ మంత్రిణి మా క్వార్టర్స్‌కు రెండుసార్లు మోటార్ పంపి మొత్తం పొగ మయం చేసి వారం రోజులు దోమల బెడద లేకుండా చేస్తున్నారు. వారం దాటిన తరువాత మళ్లీ యధావిధిగా ఉంటుంది. అంతవరకు సంతోషం. అదే సదుపాయం ప్రజలందరికి కలిగించండి. దీనికి శాశ్వత పరిష్కారం చూడండి. వేద ప్రజల యిండ్ల మీద పన్నుల భారం. దయచేసి ఉన్నవాడి మీద ఎక్కువ వేయండి మిగతా వారి మీద తక్కువ వేయండి, భవనాల నిర్మాణం విషయంలో యిదివరకే రద్దీగా ఉన్న ప్రదేశాలలో అనేక అంతస్థుల భవనాలకు యిచ్చి. అక్కడనే సినిమా హాల్స్ యిచ్చి, అక్కడే బార్ షాపులు పెట్టి నడవడానికి వీలు లేని విధంగా కారులు పెట్టి ఆ రకంగా చేయడం మంచి పద్ధతి కాదు. ఇదివరకే శాసనసభలో అనేక విషయాలు దృష్టికి తీసుకువచ్చాము. కాని దురదృష్టం ఏమించే అధికారం వున్నదిగదా అని, మెజారిటీ వున్నదిగదా అని ఎప్పటికప్పుడు తోసిపారేశారు. మంచిది కాదు. ఈ రోజున యిన్ని అవస్థలు

పడుతున్నారు. నగరంలో భిక్షగాళ్లు, కుష్టువ్యాధివారు ఉన్నారు. విజయవాడతో పోలిస్తే నయమే గాని విపరీతంగా తిరుగుతున్నారు. వీరి సంఖ్య పెరుగుతున్నది. వారి విషయం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటే తప్ప బాధగా ఉంటుంది. బిచ్చగాళ్ల యాక్టు పాస్ అయింది. రూల్స్ కూడ ఫ్రేమ్ అయినాయి. అమలులోకి తీసుకువచ్చే నాధుడు లేడు. కుష్టు వ్యాధి గురించి కూడా యాక్టులు ఉన్నాయి. స్కీమ్స్ వున్నాయి గాని అమలు జరిపేనాధుడు అవుపడడం లేదు. కుష్టు నివారణ కేంద్రాలు ఉన్నాయి, విశ్రాంతి గృహాలు ఉన్నాయని చెప్పవచ్చు. నేను కాదనడం లేదు. కాని సమస్యను పరిష్కరించే విధంగా ఉన్నదా లేదా ? చివరను టచ్ చేసి వదలి వేస్తే బాగా ఉండదు గదా ? రూల్స్‌ను మార్చడం కోసం పబ్లిష్ చేయకండానే రూల్స్ పరిశీలించి వెనువెంటనే అమలులోకి వస్తాయనేది చాల ప్రమాదకరమైన కాన్సెప్ట్. అది తీసి వేయండి. క్లాస్ కేడర్స్ విషయ లో రివాల్యుయేట్ చేసేపద్ధతి మంచిదికాదు. వాటిని ఉపసంహరించు కోవాలని మనవి చేస్తున్నాను. వర్క్స్ విషయంలో మూసాఖాదిరిని కావాలని దెబ్బ తీసే పద్ధతి మానుకోండి. పొరపాట్లు జరిగితే ఖచ్చితంగా శిక్షించండి. నేను వద్దనను. కావాలని కొంతమంది కాంట్రాక్టర్లను వారు అనర్హులు అయినప్పటికి, అవకతవకలు ఉన్నప్పటికి ప్రోత్సహించే పద్ధతి. మంచిది కాదు. ఇచ్చిన వర్క్‌కు కూడ ఈ రకంగా డుప్లేట్ చేసి రేట్స్ ఎక్కువగా చేశారు. అది కూడ ఒకసారి వారి ఆత్మ తృప్తి కోసమైనా నమ్మకం ఉన్న ఇంజనీర్స్‌ను పంపి చి తెలుసుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు తీసుకురావలసిన అవసరం గురించి—ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్సు పెడుతూ-మళ్ళి పాత పాటే దీనిలోకూడా పాడారు. మేము గతసారి శాసనసభ సమావేశంలోనే సరోజిని పుల్లారెడ్డి గారిని సవాల్ చేశాము—మీరు ఎన్నికలు పెట్టరు-అని అంటే,-మేము పెడతాం, పెట్టిచూపిస్తాం—అన్నారు. ఆ విధంగా అప్పుడు అన్నవారికి ముందు ఆలోచనలేదా ? అని నేను అడుగుతున్నాను. మీవి అన్నీ ఎడ్ హాక్ ఆలోచనలు ; ఎడ్ హాక్ థింకింగు, ఎడ్ హాక్ డెసిషన్స్. ఎప్పటికీ ఎడ్ హాక్‌గా చెయ్యడమేనా మీ పద్ధతి అని నేను మంత్రిగారిని అడగుతున్నాను. ఎలక్షన్సు పెట్టారు, సంతోషం అభినందిస్తున్నాను. అలాగే పెట్టని చానికి కూడా తిట్లు మీరే తినవలసివుంటుందని నేను చెబుతున్నాను. విశాఖపట్నం కార్పొరేషన్‌కు, విజయవాడ కార్పొరేషన్‌కు, ఇతర మునిసిపాలిటీలకు ఎలక్షన్సు జరపాలనే దృఢచిత్తంతో మేం వున్నాము అన్నప్పుడు-యీ రూల్సు ఫ్రేమ్ చెయ్యడం, ఇవన్నీ చెయ్యడం, గతసారి శాసనసభను కాన్ఫిడెన్సులోకి తీసుకుని, అప్పుడే శాసనసభలోకి తీసుక వచ్చివుండవలసింది. ఇవాళ ఉదయం మన ఆళ్వారు దాసుగారు సభలో పెట్టిన యీ జి.ఓలో-జి.ఓ ఎం.ఎస్. నంబరు 1040 హౌసింగ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ-దీనిలో కూడా ఏమంటున్నారో గమనించండి. ఇదెలా వుందంటే-మాకు రూల్ మేకింగ్ పవర్ వుంది కాబట్టి, గవర్నరుగారు మేము చెప్పినచోట సంతకం పెడతారు కాబట్టి యీ

4-30 p. m.

రకమైన రూల్సు తెస్తున్నట్లుగా వుంది. ఆ రూల్‌లో ఏమి వుందో చూడండి. "Provided that no such election shall be held unless the number of Councillors persent at the meeting is more than one half of the number of elected councillors then on the Corporation' అంటే-50 పర్సంటు కౌన్సిలర్స్‌కన్నా ఎక్కువమంది లేనిదే ఎలక్షన్సు జరగకూడదు-అని. ఎందుకీ రూలు పెట్టారని నేను అడుగుతున్నాను. దీనికేమైనా కారణముందా ? దీనికి సమాధానం చెప్పడానికి మంత్రిగారివద్ద ఏమైనా సమాధానం వుందా ? అని నేను అడుగుతున్నాను. విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి 24 సీట్లు వచ్చాయి. రెండు సీట్లు తక్కువగా వుంటే-ఇండిపెండెట్సు మద్దతును, ఇతర పార్టీల యొక్క మద్దతును, భారతీయ జనతాపార్టీ పొందే ప్రయత్నంలో వుంటే యీ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన మిత్రులు-వారు విశాఖపట్నంలో తిష్ట వేసుకుని, ఏవిధంగానైన సరే భారతీయ జనతాపార్టీని విశాఖపట్నంలో మేయరు పదవికి రానివ్వకూడదని అప్పటికప్పుడు ఆలోచనతో, ప్రతిపక్షాలను కన్‌ఫ్యూజ్ చేసి, ఎలక్షను వాయిదా వెయ్యడం కోసం. తద్వారా క్రైమ్ గెయిన్‌చేసి, పొలిటికల్ డివిడెండ్స్ ఎంకరేజ్ చేసి, కార్పొరేషన్ ఎన్నికల్లో పరిజు తీర్సును దెబ్బ తియ్యడం కోసం వుద్దేశించిన అమెండుమెంటు తప్ప యిది మరేమి కాదని నేను మీపై ఆరోపిస్తున్నాను. లేకపోతే ఎందుకని యీ అమెండుమెంటు తీసుకు వచ్చినట్లు? ఎన్నికలు జరపాలనే ఉద్దేశం మీరు వున్నప్పుడు ముందే ఎందుకని దీని గురించి మీరు ఆలోచించలేదు ? ఎలక్షను అయిన తరువాత, ఆ తర్వాత మీరు జి ఓ ఇస్యూచేస్తున్నారా ? ఇదెట్లా వుందంటే-బాట్మింటన్ ఆడుతున్నప్పుడు, బంతి పడిన తరువాత అప్పుడు చెప్పాట్టుయీ లైను తప్పు వెనక గీస్తాను, ఆ లైను కరెక్టు-అని. ఆ విధంగా మీరు ఆట అయిన తరువాత గీతలు గీసే ఆలోచన ఎందుకు చేస్తున్నారో నాకర్థం కావడంలేదు. మీరు ఓటమి పొందారు. గ్రేస్‌ఫుల్‌గా ఓటమిని అంగీకరించండి. జరిగిన తప్పులను గుర్తించండి. మళ్ళీ ఎన్నికలకు సిద్ధంకండి. మేమూ ఓడిపోయినాం, అయినా యీ రాజ్యం మాది, యీ ఆంధ్రప్రదేశ్ మాది అనడం లేదే. ముఖ్యమంత్రిగా మీరే వున్నారే. రాష్ట్రప్రజల విశ్వాసం చూరగొన్నారని మిమ్మల్ని ముఖ్య మంత్రిగా మేం గౌరవిస్తున్నామే, మంత్రులుగా మిమ్మల్ని గౌరవిస్తున్నామే. ఆ విధంగానే, విశాఖపట్నంలో ఫలితాన్ని గ్రేస్‌ఫుల్‌గా మీరు ఎందుకు తీసుకోవడం లేదో వాకు అర్థంకావడంలేదు. ఇప్పటికైనా యీ అమెండు మెంటును ఎందుకుతీసుకువచ్చారో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది

ఇంక ఇందులో రిజర్వేషన్సు పెట్టారు. ఇందులో సర్టెన్ మునిసిపాలిటీస్‌ను సర్టెన్ వార్డ్స్‌ను రిజర్వ్ చేస్తున్నామన్నారు. ఈ రిజర్వేషన్ ఎంతవరకూ వుంటుందని దాని గురించి ఏమి చెప్పారంలే "The provisions of section 8 and Section 23 relating to the reservation of offices of Councillor and Chairman of a Municipality for the Scheduled Castes and the Scheduled Tribes shall cease to have effect after the 25th January

1990." 1990 వరకు యీ రిజర్వేషన్స్ అమలు జరుగుతాయి—అన్నారు. సంతోషం. ఐతే యీ విధంగా రిజర్వ్ చెయ్యడానికి ఒక ప్రాతిపదిక అంటూ లేదా? ఈ రిజర్వేషన్సు నిర్ణయించేటప్పుడు వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకున్నారా? అని నేను అడుగుతున్నాను. నెల్లూరు జిల్లాలో—మూడు మునిసిపల్ పట్టణాలలో—నెల్లూరు, గూడూరు, కావలి—యీ మూడు మునిసిపాలిటీస్‌ను రిజర్వు చేశారు. నెల్లూరు జిల్లాపరిషత్తుకు, సర్పే, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, రాజకీయ కారణాలతో రిజర్వ్ చేశారు. ఇప్పుడు మూడు మునిసిపల్ పట్టణాలు రిజర్వ్ చేశారు. నెల్లూరు పార్లమెంటు సీటు రిజర్వుడ్ సీటు, గూడూరు అసెంబ్లీ—రిజర్వుడ్ సీటు, గూడూరు మునిసిపల్ కౌన్సిలర్—రిజర్వుడ్ సీటు. కావలి రిజర్వ్‌డ్ సీటు. మొత్తం అంతా రిజర్వు చేయడమేనా? ఇది మంచి పద్ధతేనా? మనం ఇంతకుముందు అంగీకరించిన దేమంటే—ఒక శాసనసభ్యుడున్న ఏరియా రిజర్వుడ్ అయితే ఆ సమితిని జనరల్ చెయ్యాలని, పంచాయతీరాజ్ చట్టంలో మనం ఆ విధంగా ఆలోచించి రిజర్వుడ్ వున్నచోట జనరల్, జనరల్ వున్నచోట రిజర్వ్‌డ్—ఆ పద్ధతి పెట్టుకోవాలనుకున్నాం. మరి, ఇప్పుడెందుకు యీ విధంగా చేస్తున్నారు? దీని వెనుక ఏమైనా హస్తం వుందా? లేక మా జిల్లాలోని మంత్రులు వారి పలుకుబడిని ఉపయోగించారేమో, నాకు తెలియదు. ఎందుకంటే కొత్త నాయకులు తయారుకావడం వారికిష్టం లేదు కాబట్టి. ఏది ఏమైనప్పటికి—మీరు ప్రాంతాల వారిగానైనా చూడండి, జిల్లాలవారిగానైనా చూడండి, ఏ ప్రాతిపదికా తీసుకోకుండా—ఒకే జిల్లాలో యిన్ని మునిసిపాలిటీస్‌ను రిజర్వ్ చేస్తున్నామనడం, అది 1990 వరకూ కొనసాగుతుంది అనడం—యిది అన్యాయమని నేను మనవిజేస్తున్నాను. రిజర్వేషను అనేది వుండవలసిందే, అవసరమైతే 1990 వరకే కాదు. 2000 సంవత్సరం వరకూ వుంచుకోవచ్చు; కాని ఒక మునిసిపాలిటీని రిజర్వ్ చేసి, అదే మునిసిపాలిటీ 1990 వరకూ యిదేవిధంగా రిజర్వ్‌డుగా ఉంటుంది అని చెప్పే పద్ధతి మాత్రం మంచిది కాదని నేను మనవి జేస్తున్నాను.

ఇక, యీ పార్టీ గుర్తుల విషయం వుంది. రాజకీయాలు ప్రవేశపెట్టడం మాకు యిష్టంలేదు, మునిసిపల్ ఎన్నికలు రాజకీయలకు అతీతంగా నిర్వహిస్తాము—అన్నారు, ఐతే ఆ తరువాత మీరు అబ్జర్వర్సుగా వెళ్ళి మీ పార్టీ వారిని చైర్మన్లుగా చెయ్యడానికి ఎందుకు ఇంత శ్రమపడ్డారో నాకు అర్థం కావడంలేదు. మా జిల్లాకు సరోజిని పుల్లారెడ్డిగారిని అబ్జర్వర్‌గా వేసినట్లున్నారు. ఎందుకనో, పాపం ఆమె రాలేదు. కారణం నాకు తెలియదు. మూడుసార్లు నాయిడా పడింది, ఆమె మాత్రం రాలేదు ఈ విధంగా మంత్రులను అబ్జర్వర్సుగా పెట్టి మీ మనుషులను చైర్మన్లుగా చేయించడంలో శ్రమపడ్డంలోనే మీ దురుద్దేశం బయటపడడం లేదా? అని నేనడుగుతున్నాను. ఎందుకంటే—పార్టీ గుర్తులిస్తే—మీ వాళ్ళలో టికెట్లు రానివారందరూ కూడా—సైకిలెక్కి అలవాటు మీ కాంగ్రెసు వాళ్ళందరికి వుంది కాబట్టి, టికెటు దొరికితే చెయ్యి

గుడ్డ ;టికెటుదొరక్కపోతే కాంగ్రెసుకు చెయ్యిచూపించి, సైకిలెక్కుతూవుంటారు కాంగ్రెసువాళ్ళు. ఇది మీ అలవాటు. మనందరికి తెలుసు. ఇతర్వాత గెలిసిన వారినందరిని వీళ్ళంతా మావా ళ్ళు, మా పార్టీవాళ్ళే అనడం మీకు అలవాటు. టికెటు యిస్తే ఏమవుతుందో మీకు తెలుసు, టికెటు యిచ్చారు విశాఖపట్నంలో. ఏమైందీ అళ్వారుదాసుగారికి అవగతమై ఉంటుంది, శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి గారు విశాఖపట్నం వెళ్ళారు, వారికి పరిస్థితి అర్థమై ఉంటుంది. ఈ పార్టీగుర్తులు మీరు కార్పొరేషనుకు యిచ్చిరప్పుడు, మునిసిపల్ సంస్థలకు కూడా దానిని ఎందుకు విస్తరింపజెయ్యలేదు? రాజకీయాలను మునిసిపాలిటీలోకి తీసుకురాకూడదన్నది మీ ఉద్దేశమైతే, ఎందుకని మీరు ఎన్నికలు అయిన తరువాత-మునిసిపల్ చైర్మన్లుగా కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రయత్నం చేశారు? దానిని బట్టి మీ ఉద్దేశం అర్థం కావడం లేదా? ఇది రాజకీయోద్దేశంతో, దానిని వాడుకోవడం కోసం, మీ పార్టీ ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కోసం, ఎవరు గెలిస్తే వారు అంతా మా పార్టీయే అనే పద్ధతిలో, మీ ఆధిపత్యం మునిసిపాలిటిస్‌లో నిలబెట్టు కోవడం కోసం పెట్టారు – అని నేను మనవిజేస్తున్నాను మా డిమాండు ఒక్కటే–గ్యారంటీ స్థాయి నుంచి పార్లమెంటు వరకు ప్రతి దానిని రాజకీయ పార్టీల బేసిస్‌పై జరపండి కులం పేరుతో కొట్టు కోవడం కంటే, మతం పేరుతో కొట్టు కోవడం కంటే, గ్యారెంటీ పేరుతో కొట్టు కోవడం కంటే పార్టీ బేసిస్‌పై చీలిపోవడం. సిద్ధాంతపరంగా చీలిపోవడం పోటీ చేయడం మంచిది కాదా ; అలోచించమని, రేపటినుంచయినా సరే, ఇందులో ఇలాంటి మార్పు తీసుక రమ్మని నేను మనవిజేస్తున్నాను.

ఇకపోతే సెండర్ల విషయం. మిత్రులు ఓంకార్ గారు చెప్పారు. ఎందుకని ఇటువంటి క్వాలిఫికేషన్ పెట్టారు? 50 లక్షల పైన వుండే వర్కుస్‌కు క్వాలిఫికేషన్ పెట్టారు. మంత్రిణిని చూస్తే, పాపం ఆవిడ మంచిదే. మా మిత్రులు అళ్వార్ దాస్‌గారు, సరే అమిత నిష్టాతులు, వారు చేసే పని మాత్రం చాలా అన్యాయంగా వుంది, ఈ విధంగా పెట్టడంలో మీ ఉద్దేశం ఏమిటి? ఎవరైతే 50 లక్షలకు పైన, పెద్ద కాంట్రాక్టు తీసుకోవాలనుకుంటారో – వారు మీ మనుషులైతేతప్ప, మీరు పెట్టే పరిశీలనలో నెగ్గితేతప్ప పార్టికావకాశం లేదు ఎవడైనా వ్యతిరేకమైన వాడు వస్తే – వారికి మాత్రం కమిటీ ఆట, కమిటీ రిజెక్ట్ చేస్తే వారికి సెండరు ఇవ్వరట. డెమొక్రటిక్ సిస్టమ్‌లో ఎవరైతే లోయెస్ట్ కోట్ చేస్తారో, ఎవరికైతే అనుభవం వుందో వారికివ్వాలని వుంది. మీ వద్ద పి. డబ్ల్యు .డి వర్కుస్‌కు సంబంధించి రూల్సు వున్నాయిగదా. మునిసిపాలిటీస్‌కు కూడా రూల్సు వున్నాయి గదా, వాటిని అమలుజరపకుండా మీరు కొత్త పద్ధతి ఎందుకు ప్రవేశపెడుతున్నారు? మిత్రులు ఓంకార్ గారు చెప్పినట్లుగా – పుత్లిబౌలి బ్రిడ్జి విషయంలో జరిగిన గందరగోళం మీకు తెలుసు, ఐతే, అప్పుడు సరోజిని పుల్లారెడ్డి గారు మంత్రిగా లేరు. అప్పుడు జరిగిన ఆ తప్పును

వారు తరువాత నెత్తిన వేసుకుని శాసనసభలో సమర్థించడం చూస్తే—వారెందుకు ఈ విధంగా ఆ తప్పను సమర్థిస్తున్నారో నాకర్థం కావడం లేదు. ఇది తప్పు పద్ధతి అని నేను మనవిజేస్తున్నాను. దీనికి ఆర్డినెన్సు తీసుకురావాలా ? ఏమి కొంపలు మునిగిపోతున్నాయి ? ఇది చెయ్యకపోతే ఏమైనా పర్యవసానం వుంటా ? పూర్వకాలం బ్రిహ్మాస్త్రం అనే వారు, అన్ని అస్త్రాలూ అయిపోయిన తరువాత, తప్పనిసరి అయితే. అఖరున బ్రిహ్మాస్త్రం వాడే వారు. మన పరిభుత్వానికి పొగిద్దున్న లేస్తే బ్రిహ్మాస్త్రం వాడడం అలవాటయి పోయింది. అందు వల్ల, చాని విలువ లేకుండా పోయింది, ఈ ఆర్డినెన్సు అన్నది రాజ్యాంగ వేత్తలు ఆ రోజుల్లో ఆలోచించి, ఎక్స్ట్రార్డినరీ సిట్యుయేషన్ వచ్చి నప్పుడు ఇలాంటి ఆర్డినెన్సు పవర్ వుపయోగించాలని అంటే, మన కాంగ్రెసు వారికి పొగిద్దున్న లేస్తే అమ్మ, ఆర్డినెన్సు తప్ప ఇంకొకటి లేదు. అమ్మ నామ జపం చెయ్యడం. ఆర్డినెన్సులు జారీ చెయ్యడం తప్ప యింకొకటి లేదు. ఇది ఆర్డినెన్సు జారీ చేయవలసిన పరిస్థితి కాదు. దీనిని డెలిట్ చేయవలసి ఉంది. 4-40 p m
మునిసిపల్ వర్క్సుకు సంబంధించి అనేకమైన ఆరోపణలు వస్తున్నాయి. ఒంగోలు మునిసిపల్ కమీషనరుపై ఎన్నో ఆరోపణలు ఎచ్చాయి, మంత్రిణి గారికి తెలుసు. చెండర్లు పుషవ్ చేసి ఏ వర్క్సు లేకుండానే లక్షలకు లక్షలు దుర్వినియోగం చేసిన సంఘటన వారికి స్వయంగా పత్రికా విలేఖరులు, మిత్రులు చూపించారు. చానిపై విచారణ చేయిస్తామని అన్నారు.ఆది ఏమి అవుతున్నదో నాకు తెలియదు. హైదరబాదు కార్పొరేషనులో పని చేసే ఒక వ్యక్తి సుబ్బరామిరెడ్డి తెలుసుకదా—సిమెంటు సుబ్బరామిరెడ్డి అంటున్నారు ఇక్కడ సినిమా సుబ్బరామిరెడ్డి, దొరికి చిత్రం చూపించారే అయన ఇంటికి పరిక్క మూడవ ఇల్లు సుబ్బరామిరెడ్డి ఇంటిని తలదన్నేట్లా కారు నేరుగా వెళ్లే పద్ధతిలో కట్టించారు—ఆయన మునిసిపల్ కార్పరేషనులో సూపరైవ్వైజరు. మీతో సమావేశంలో చెబితే విచారణ చేయిస్తాం అన్నారు. ఒక సూపరైవ్వైజరు పరిస్థితి ఈ విధంగా ఉంటే శాఖలను పరిపాలించే వ్యక్తుల పరిస్థితి ఎట్లా ఉందో అని నా భయం. ఇటువంటి దుర్వినియోగాన్ని అరికట్టకపోతే మీ శీలాన్ని —రాజకీయ శీలాన్ని నా ఉద్దేశం —శంకించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. పార్టీ గుర్తు లకు సంబంధించి చివరి నిముషంలో మార్పు చేసారు. ఇంటి పేర్లు బట్టి అక్షర క్రమంలో మొదటి పింబల్ మొదటి వారికి ఇవ్వాలి. ఇన్స్ట్రక్షన్స్ తరువాత మార్చి కోరుకోవాలని కొత్తగా పెట్టారు. కన్ఫ్యూజన్ మాకు అర్థం కాలేదు. ఎల్లూరు మునిసిపల్ కమీషనరు ఆఫీసులో కూర్చుని హైదరాబాదుకు ఫోను చేస్తే, చాలా కన్ఫ్యూజన్ క్రియేట్ అవది. ఎన్నికలు పెట్టాలని అనుకున్నప్పుడు అన్ని ఇన్స్ట్రక్షన్స్ ముందే ఇవ్వాలి కాని చివరి నిముషంలో హైదరాబాదునుంచి నిజాం నవాబు నాటి ఫర్మానాల మాదిరి జారీ చేస్తుంటే చాల ఇబ్బందులు కలుగుతాయి. ఒక విషయం మంత్రిణి గారి దృష్టికి తెస్తున్నాను. కాంగ్రెసు వారికి ఒక జబ్బు ఉంది. ఎవరైనా ఒక నవాలు చేస్తే, మొదటి సారి కాకపోయినా రెండవ సారో మూడవ సారో రెస్పాండ్ అయే మగతనం సాధారణంగా కనపడాలి.

కాంగ్రెసు వారిలో ఆది కనపడదు. హైదరాబాదు మునిసిపల్ కార్పరేషన్‌కు ఎందుకు ఎన్నికలు పెట్టరు? చెప్పండి. ఎప్పుడు పెడతారు? శాంతి భద్రతలు బాగున్నాయని చెప్పారు. హైదరాబాదులో బాగున్నదని చెప్పారు. ఎందుకు ఎన్నికలు పెట్టరంటే కమ్యూనల్ టెన్షన్ ఉంది కనుక పెట్టము అంటున్నారు, హైదరాబాదులో కమ్యూనల్ టెన్షన్ ఉందా, లేక మీ పార్టీలో టెన్షన్ ఉందా అని అడుగుతున్నాను. ఎవ్విరి థింగ్ ఈజ్ అల్రైట్ అంటూ 1982 మార్చి వరకు హైదరాబాదు మునిసిపల్ కార్పరేషను ఎన్నికలు ఎందుకు పొడిగిస్తున్నారు. మరల పార్టీరహితంగా అంటున్నారు. మీకు దెబ్బ తగిలితే పార్టీరహితమా లేక పోతే పార్టీ బేసిస్ మీదనా? పార్టీరహితమని చెప్పి ఎన్నికలైన తరువాత డిఫెక్ట్స్ చేయించి అంతా మా పార్టీ వారే నెగ్గారని అంటారా? నేను ఒకటే ఆరోపిస్తున్నాను—మీరు కావాలని ఉద్దేశపూర్వకంగా మీపార్టీ దెబ్బ తింటుందనే భయంతో హైదరాబాదు కార్పరేషను ఎన్నికలు వాయిదా వేస్తున్నారు తప్ప సహేతుకమైన కారణం ఏదీ కనపడడం లేదు. కనుక మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రజాస్వామికంపై నమ్మకం ఉంటే హైదరాబాదు మునిసిపల్ కార్పరేషను ఎన్నికలకు డేట్స్ ప్రకటించండి. మీతో మేము పూర్తిగా సహకరిస్తాం, లేదా మీ చిత్తశుద్ధిని శంకించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎల్. ఈశ్వరరావు —(గుంటూరు—1) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సవరణను నేను బలపరుస్తున్నాను. గత మూడు నాలుగు సంవత్సరాలుగా మునిసిపల్ వ్యవహారాల మంత్రిణిగా ఉన్న సరోజిని పుల్లారెడ్డి గారు, ఇప్పుడు వారికి సహాయ మంత్రిగా ఉన్న ఆళ్వారుదాసు గారు తీసుకుంటున్న శ్రద్ధ వల్ల పనులు బాగా జరుగుతున్నాయి. మురికివాడలకు సంబంధించిన కార్యక్రమం బాగా జరుగుతోంది. విజయవాడ, విశాఖపట్టణం కార్పరేషన్లలో ప్రతిపక్షాల వారు నెగ్గినప్పటికి మా పార్టీకి బలం లేదని కాదు. ఓటు చేసేటప్పుడు అనేక కారణాలు పని చేస్తాయి. గుంటూరు, వరంగల్లు వంటి పెద్ద మునిసిపాలిటీలలోను అనేక ఇతర మునిసిపాలిటీలలోను అధికార పార్టీకి చెందిన సభ్యులే చేర్మెన్స్‌గా ఉన్నారు. అనేక ప్రాంతాలలో ఇంకా మురికి వాడల నిర్మూలన కార్యక్రమం జరగవలసి ఉంది. మురికివాడల నిర్మూలనకు సంబంధించి ఒక బోర్డును ఏర్పాటు చేసి దానికి చట్టబద్ధమైన అధికారాలు ఇస్తే ఈ కార్యక్రమాలు త్వరిత గతిని జరిగే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. గుంటూరు పట్టణానికి సంబంధించి ఆరు ప్రాంతాల నుంచి ఇటువంటి స్కీములు వచ్చాయి. వాటిని మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన డైరక్టరు గారో సెక్రటరీ గారో వెనుకకు పంపారట. అక్కడ ఒక లోపం వస్తున్నది. అక్కడ పేద ప్రజలు ఎండోమెంటు వారికి చెందిన స్థలాల్లో గుడిసెలు వేసుకుని 20-30 సంవత్సరాలుగా ఉంటున్నారు. వారికి పట్టా ఉంటే మునిసిపల్ అధికారులు లే-ఔట్ ఇవ్వరు. వారికి పట్టాలు లేవు. మునిసిపల్ లే-ఔట్ లేకుండా స్లం క్లియరెన్స్ తీసుకోడానికి లేదు. ఈ ఇబ్బందివల్ల గుంటూరు లోనే కాక అనేక పట్టణాల్లో స్లం క్లియరెన్స్ కార్యక్రమానికి ఆటంకం వస్తున్నది. ఆ ప్రదేశాలు సరోజిని పుల్లారెడ్డి

గారు, ఆళ్వారుదాసు గారు చూశారు కూడా. అటువంటి ప్రాంతాలకు చెందిన పథకాలకు ఆబ్జెక్షను పెట్టకుండా అమలుచేయ వలసిన అవసరం ఉంది. విజయవాడ కార్పొరేషను చేసినట్లే గుంటూరును కూడ కార్పొరేషను చేస్తామని అన్నారు. గుంటూరు, వరంగల్లు పట్టణాలను కార్పొరేషన్లు చేసి ఉంటే తప్పకుండా మన పార్టీ అభ్యర్థులు గెలిచి ఉండేవారు. ఎందువల్లనో ఆ విధంగా చేయలేదు. గుంటూరుకు అర్బన్ డెవలప్‌మెంటు బోర్డు వేయవలసి ఉంది. గుంటూరు వ్యవసాయకంగాను కమర్షియల్‌గాను ఎంతో పేరెన్నిక గన్న పట్టణం. దానికి అర్బన్ డెవలప్‌మెంటు బోర్డు వేయాలని కోరుతున్నాను. కంటాక్టర్లు గురించి చెప్పారు. కంటాక్టులకు సంబంధించి అవకతవకలు జరుగుతున్నాయి. సాల్వన్సీ సర్టిఫికేటు పెట్టడంకాకుండా ఇప్పుడు అనుసరించిన పద్ధతి బాగున్నది. అనుభవం ఉన్న కంటాక్టర్లను పిలిచి ఇస్తే బాగుంటుంది. ఈ విషయంలో మంచి నిపుణులైన సకర్మమైన పద్ధతిలో నడిచేటట్లు చూడవలసి ఉంది. అధికారుల ఆల్పత్వం, నిర్లక్ష్యం వల్ల పనులు తొందరగా నడవడం లేదు. సరోజిని పుల్లారెడ్డిగారు అధికారులను సకర్మమైన పద్ధతిలో పెట్టి మురికి వాడలను బాగుచేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, ఇది హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను కాదు. స్లం కార్పొరేషను అనవలసి ఉంటుంది. ఓంకార్ గారు వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు, వసూలు ఐనదంతా జేబుల్లోనికి పోతున్నది. ఎక్కడనో పామ్ లొకాలిటీలలో భవనాలు నిర్మిస్తున్నారు. మొన్ననే వి. ఎన్. రెడ్డిగారు కట్టినవి పడిపోయాయి. ఆ విధంగా నిర్మాణం అవుతున్నాయి. పట్టణం అంతా సర్వే చేస్తే 60 శాతం భాగం స్లం గా తేలినడి. దీనికి కారణం ఏమిటిగి శ్రద్ధ లేదు. తీసుకునే డబ్బు సద్వినియోగం కావడంలేదు. మంత్రిగారి లోపం అని కాదు, సొసైటిలోనే వచ్చింది ఇది. కరీంనగర్ కమీషనరు విషయం వారికి చెప్పాం. చాలామంది గురించి వారికి తెలుసు. They have become agents for Ministers for collections. ఫలాన వాడు కమీషనరుగా ఉండాలంటే భయపడుతున్నారు. ఇద్దరు మంత్రులు కూడా భయపడుతున్నారు. నేను ఒనరల్‌గా చెబుతున్నాను. మంత్రిలిద్దరిని భాగస్వాములుగా చేయడం లేదు. వారి ఇన్‌డైరెక్ట్ సపోర్ట్, ఎబెట్‌మెంట్ ఉంది.

ఏ పట్టణం కూడా 10 లక్షల జనాభా కంటె వెరగకుండా చూడాలి. 4-50 p m
దీనిపైన ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలి. లేకపోతే 30 మైళ్ల దూరం వరకు ఆక్కడున్న ఫ్యాక్టరీలవల్ల వాటర్ పోల్యూషన్, ఎయిర్ పొల్యూషన్, అనలు వారే పొల్యూట్ అవుతున్నారు, ఇక వన్నులు వారిష్టము వచ్చినట్లు వేస్తున్నారు. ఒకే సందులో వున్న ఒక యింటికి రు. 100 లు వుంటుంది. నాలుగు ఇళ్ళు అవతల మరొక యింటికి రు. 500 లు వుంటుంది. అయనకు వేయడానికి అధికారం వుంది అంటారు. అట్లాకాకుండా 2,3 వార్డులకు ఒక కమిటీని

ఏర్పాటు చేస్తే వారు పరిశీలించి పన్నులు వేస్తారు. అధికారులకు ఇది ఒక సోర్స్ అయింది. పన్నుల విధానము గురించి మంత్రిగారికి తెలుసు. వారు మేయరుగా వున్నపుడు అనేక రిప్రజెంటేషన్స్ వచ్చి వుంటాయి. పేద ప్రజలు నలిగి పోతున్నారు. అందువల్ల పన్నులు ఒక కమిటీ ద్వారా చేస్తే బాగుంటుంది: For pre-qualification of tenders, they have said: The Government may appoint, or authorise the Corporation to appoint a Committee. This is meaningless. They are authorising the Corporation to appoint a Committee. ఎక్స్‌పర్ట్స్‌తోను చీఫ్ ఇంజనీర్లతోను కమిటీని వేస్తే బాగుంటుందట. అక్కడున్న స్థానిక శాసనసభ్యులతో ప్రతిపక్షమే కమిటీని వేయాలి. ఆథరైజ్ ది కార్పొరేషన్ అంటే వారి మనుష్యులను వేసుకొంటారు. 50 లక్షల పైన పనులకు అప్లికేషన్స్ పిలిచి కన్సిడర్ చేయడం కాకుండా టెండర్ సిస్టమ్ పెట్టడమే బాగుంటుంది. దుర్వినియోగం కాదు. ఆక ఇల్లు కట్టుకోవాలంటే 3 గజాల స్థలము వదలికట్టుకోవాలని రూలు వుంది. మంచిదే. దీనికి సంబంధించిన అధికారం కమీషనర్‌కు వుంటే పరవాలేదు. కాని ఆ ఫైల్ మంత్రి వద్దకు వస్తుంది. మంత్రిగారి దగ్గర లేకపోతే ముఖ్యమంత్రిగారి దగ్గరకు కూడా వెళ్లి పెర్మిషన్ తీసుకోవలసిన అవస్థ మాకు వచ్చింది. అదే సందులో ఒక ఇంటికి పెర్మిషన్ యిస్తారు. 10 గజాల దూరములో వుండే ఇంటికి పర్మిషన్ యివ్వము అంటారు. పక్కన వున్న ఇంటికి పెర్మిషన్ ఇచ్చారని మంత్రిగారికి నాకు తెలిసినవారి విషయంలో రిప్రజెంటేట్ చేశాము, ముఖ్యమంత్రిగారి పెర్మిషన్ తీసుకోవలసి వచ్చింది. చిన్న విషయాలలో మంత్రులు ఎందుకు ఇన్‌వాల్వ్ అవుతారు? ఒక థియేటర్ కట్టుకోవాలంటే మునిసిపల్ కమిటి పెర్మిషన్ సరిపోదు. సెక్రటేరియట్ వరకు ఫైల్ వస్తుంది. అది ఎందుకు నాకు అర్థం కాదు. చిన్న విషయాలు మంత్రుల లెవెల్ వరకు ఎందుకు రావాలి. వరంగల్లు పెద్ద పట్టణం. దానికి ఇప్పటివరకు డెవలప్‌మెంట్ అథారిటీ లేదు. రామగుండం—గోదావరి ఖని ఇండస్ట్రియల్ బెల్ట్. 50 వేల మంది లేబరు పని చేస్తున్నారు. మురికివాడతో నిండివుంటుంది. ఒక ప్లానింగ్ లేదు, ఏమీ లేదు. లైట్స్ సౌకర్యం లేదు. కనుక రామగుండం వరియాకు ఒక డెవలప్‌మెంట్ అథారిటీని వేసి అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ పి.హెచ్. విఠలరెడ్డి(నరసాపూర్):—మునిసిపాలటీలకు సంబంధించిన సవరణ బిల్లును తీసుకువచ్చారు. మునిసిపల్ వరియాస్‌లో వున్న భూములను ఎవరైనా ఇండ్ల స్థలాలకు ఆక్రమించుకొంటే కఠినమైన చర్యలు తీసుకొనడానికి ఒక ఆర్డినెన్సును ఇష్యూ చేస్తామని గతసారి మంత్రిగారు చెప్పారు. ఈ ఆర్డినెన్సులో అది ఏమైనా వుంటుందేమో అని అనుకున్నాను కాని దాన్ని గురించి దీనిలో ఏమీ లేదు. అసలు మునిసిపల్ వరియాలలో ఖాళీ భూములు మునిసిపాలిటీకి సంబంధించినవి వున్నాయా? ఆ స్థలాలన్నీ పెద్ద పెద్దవారి చేతుల్లో వున్నాయి. ఇబ్రహింఖాన్ విపరీతముగా మునిసిపాలిటీ భూమిని

ఆక్రమించారు. వారి వెనుక మంత్రులు వున్నారు. మంత్రులు కూడా ఆక్రమించారు. మంత్రులు కూడా భూములను ఆక్రమిస్తూవుంటే అడిగే దిక్కు లేదని ఇవాళ పేపర్లులో వచ్చింది. దానికి సంబంధించి ఒక ఆర్డినెన్సు తీసుకునివ్వి ఆక్రమించుకొన్న వారిని జేదఖలు చేసి బహిరంగవర్గాలకు ఇళ్ల స్థలాలకోసం యివ్వవలసిన భాధ్యత కార్పొరేషన్‌ది అనేది గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఎన్నికలు రికగ్నయిజ్డ్ పార్టీలు వున్నాయి. ఈ పార్టీలకు గుర్తులు యివ్వకపోవడం వల్ల చాలా యిబ్బంది ఎర్పడుతున్నది. ప్రజలలో రాజకీయ చైతన్యము కల్గించాలి. రికగ్నయిజ్డ్ పార్టీలకు గుర్తులు యిస్తూ ఎన్నికలు జరిపించాలని మనవి చేస్తూన్నాను. వెండర్సు గురించి స్పష్టముగా అందరూ చెప్పారు. అదనంగా ఎందుకు చేయవలసి వచ్చినదో అర్థము కాదు. దీనికి సవరణ తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది. యథావిధిగా వుంచితే బాగుంటుంది. కమిటీలను అధరైజ్ చేయడం సరకము కాదు. ఈ విషయం పునరాలోచిస్తారని మనవిచేస్తూన్నాను.

(శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల):—అధ్యక్షా, మునిసిపల్ ఎన్నికలలో 5-00 p.m.
చాలా అవకతవకలు జరిగాయని మనవి చేస్తూన్నాను. మొట్టమొదట లక్ష లోపు జనాభా వున్నచోట డైరెక్టు ఎన్నికలు పెడతామని, పార్టీ గుర్తు ఇస్తామని చెప్పడం, తరువాత ఇండైరెక్టు ఎన్నికలు పెట్టటం వల్ల ప్రజలలో అపోహలను చారితీసాయి. రిజర్వేషను క్రింద పోస్టూరు పంచాయితి ఎస్. సి. వచ్చింది. మునిసిపాలిటి ఎస్. టి. కి వచ్చింది, ఒకేచోట రిజర్వేషన్స్ వుండటం మిగిలినవారికి నష్టమని మనవిచేస్తూన్నాను, ఇక వెండర్స్ విషయం చూస్తే లక్ష రూపాయల పనిని చీరాలలో పది పనులుగా స్ప్లిట్ చేసి నామినేషెడ్ వెండర్స్‌గా ఇవ్వటం జరిగింది, ఇట్లా ఇవ్వడం వల్ల భ్రష్టుత్వమే లంచగొండితనాన్ని పోత్సహించినట్లు అవుతుంది. పొర్రిబెట్టెడ్ వాటర్ సప్లయి గురించి, డ్రయినేజ్ గురించి మిత్రులు చెప్పారు. మా ప్రాంతంలో పరిస్థితి అధ్వాన్నంగా వుంది. అక్కడ పిచ్చికుక్కవ్యాధి ఎక్కువగా వుంది. దానిని అరికట్టే పిరమ్ అక్కడ దొరకడం లేదు. పిచ్చికుక్కలను పట్టుకోవాలి. పొల్యూషన్ వల్ల కూడా వ్యాధులు వ్యాపిస్తున్నాయి, చీరాలలోగల ఫ్యాక్టరి వల్ల ఎన్విరాన్ మెంట్ పొల్యూషన్ వల్ల దద్దుర్లు మొదలైన వ్యాధులు వచ్చి ప్రజలు బాధ పడుతున్నారు. మునిసిపల్ స్కావెన్జెర్స్‌కు ఇది వరకు యూనిఫారమ్ ఇస్తూవుండేవారు, ఇప్పుడని సరిగా ఇవ్వడం లేదు. అవి అందించాలని, వారికి ప్రత్యేకంగా కాలనీలు కట్టి ఇవ్వాలని మనవి చేస్తున్నాను. వారు ఇరవైనాలుగు గంటలూ మురికిగుంటలలో వుంటూవుంటారు. వారికి ఇండ్ల వసతి కలుగచేయాలి, ఇక, గ్యాంబ్లింగ్ డెన్స్ గురించి చెప్పాలి. మునిసిపాలిటీలు వీటికి ఎక్కువగా లైసెన్సులు ఇవ్వడం వల్ల లా అండ్ ఆర్డర్ లేకుండా పోతున్నది వాటిని మూసివేయవలివుంది ప్లాన్స్ సబ్‌మిట్ చేసినప్పుడు సూపర్ వైజర్స్‌కు, సర్వేయర్స్‌కు డబ్బు యిస్తేనే కానిపనులు తొందరగా జరగడం లేదు.

పీటన్నిటి గురించి త్వరగా చర్య తీసుకోవాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:—అధ్యక్షా, గత ఆరు నెలల్లో ప్రవేశపెట్టిన ఆర్డినెన్సుల స్థానంలో ఇప్పుడు ఈ బిల్లులను ప్రవేశపెట్టటం జరిగింది, ప్రతిపక్షసభ్యులు ఆర్డినెన్సులు ప్రవేశపెట్టడంపై తమ అభిప్రాయాలూ, ఫీలింగ్స్ చెప్పారు, ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఆర్డినెన్సులను ప్రవేశపెట్టటం జరిగిందని మనవిచేస్తున్నాను. అక్టోబరులో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తరువాత మినిష్ట్రీ ఫార్మేషన్, ఆ పిదప బడ్జెట్ సెషన్స్ జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని ఈ దేశంలో బలపరచాలంటే, అట్టడుగున వున్న ప్రజాస్వామిక వ్యవస్థ పురపాలక సంఘాలు ప్రజా ప్రతినిధుల చేతుల్లో వుండాలని గట్టిగా నమ్మిన ఈ ప్రభుత్వం వెంటనే ఎన్నికలు జరిపించటానికి వున్న అడ్డంకులను తొలగించటానికి కావలసినచర్యలు తీసుకోటానికి ఈ ఆర్డినెన్సులు తీసుకువచ్చిందని మనవిచేస్తున్నాను.

ఎన్నికలు జరపటానికి ఇండ్లు కానాలన్నా, వెహికిల్స్ కావాలన్నా ఇదివరకు కలెక్టర్స్‌వద్దకు పోవలసివచ్చేది. పెద్ద పెట్టున జరిగే ఈ ఎన్నికలకు పురపాలక సంఘాలకే అది వుండాలనే ఉద్దేశ్యంతో ఒక ఆర్డినెన్స్ తీసుకురావలసి వచ్చింది. కేంద్రప్రభుత్వం హరిజన, గిరిజనులకు వున్న రిజర్వేషన్స్‌ను పది సంవత్సరాలకు పెంచారు కనుక మనం కూడా అట్లా చేయవలసివచ్చింది. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కనుక రూల్స్ చేయవలసివచ్చింది డ్రాఫ్ట్ రూల్స్ తయారుచేసి పబ్లిష్ చేయడం, మళ్ళీ వాటిని ఫైనల్ చేయడంలో ఆలస్యం అవుతుంది, ఎన్నికలు పోస్ట్‌పోన్ అవుతాయి. ఎన్నికలు పోస్ట్‌పోన్ చేస్తే ప్రజలకు అపోహ కలుగుతుందనే ఉద్దేశ్యంతో పిర్ పబ్లికేషన్ లేకుండా చేయడం జరిగింది. హైదరాబాదులో వుండే 15 స్త్రీల సీట్లు ట్విన్ సిటీలో వున్నాయి అని కొంతమంది చెప్పడం వల్ల ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ కావాలని కొందరు కోరడం వల్ల మరో ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది. ఇంతవరకూ ఏ రాష్ట్రంలోను హరిజన గిరిజనులు చైర్మన్ కావటానికి రిజర్వేషన్ లేదు. మన రాష్ట్రంలో హరిజనులకు 14 పర్సంటు, గిరిజనులకు 6 పర్సంటు రిజర్వేషన్ ఏర్పాటు చేయటానికి ఒక ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది. మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత దేశంలోని అన్ని పార్టీలు ఒకటి అయి పుర పాలక సంఘాలలో లోకల్ బాడీస్‌లో వారి వారి లోకల్ సమస్యలను వారే పరిష్కరించుకోవాలనే ఉద్దేశ్యంతో, అక్కడ రాజకీయాలు వుండకూడదనే అభిప్రాయంతో ఒక జంటిల్‌మెన్, ఎగ్రిమెంటుకు వచ్చి పార్టీ రహితంగా పంచాయితి, సమితి, జిల్లా పరిషత్, పురపాలక సంఘాలకు ఎన్నికలు జరిపాము, కార్పోరేషన్స్‌కు సంబంధించి దేశంలో అంతా ఒకే మాదిరిగా జరుగుతున్నది కనుక అక్కడ మార్చకుండా పార్టీ బేసిస్ మీద చేయవలసివచ్చింది. ఎమ్. ఎల్. ఎ., ఎం. పి. లు అధ్యక్షులు అయితే మేము పదిహేను రోజులలో నిర్ణయం తీసుకోలేము అని అంటే మాకు ఇంకా కొంచెం వ్యవధి కావాలంటే ఆరు నెలల వరకూ ఇవ్వడం జరిగింది. హైదరాబాదు గురించి సభ్యులు చెప్పారు, ఇక్కడ ఎన్నికలు జరుపుదామనుకొన్నప్పుడల్లా స్టెన్షన్ రావడం, ఎన్నికలు జరపటానికి వీలు

లేని పరిస్థితులు కలగడం వల్ల జరపడం జరగడం లేదు, ఇన్ని వేల పంచాయితీలకు, సమితులకు, 28 జిల్లా పరిషత్తులకు 82 పురపాలక సంఘాలకు, రెండు కార్పోరేషన్స్‌కు ఎన్నికలు జరిపినప్పుడు ఒక కార్పోరేషన్‌కు జరపలేకపోయామనడం సరి కాదు. కారణాలు వుండబట్టి, పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల దీనికి ఎన్నికలు జరపటానికి వీలులేక పోయింది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— పరిస్థితులు అనుకూలంగా లేవు అని అంటే గెలిచే పరిస్థితులు లేవనా ? దానికి సమాధానం చెప్పకుండా మమ్మల్ని అర్థం చేసుకోండి, సరిగా అర్థం చేసుకోండి, సహృదయంతో చూడండి అంటే ఎలా?

The law and order situation is under control now. Then what prevents you to hold elections now, after the Assembly meeting is over.

(శ్రీ యస్. అళ్వార్ దాస్ :—మా ప్రభుత్వం వున్న ప్రతి రాష్ట్రములో 5-10 p. m. శాంతి భద్రతలు వుంటాయి, కాదనను. ఇక్కడ ఎప్పుడు ఎలక్షన్సు పెట్టాలన్నా కావాలని కొన్ని అరాచక శక్తులు ఆ టైములో అల్లర్లు తెస్తున్నాయి. ప్రజల ప్రాణాలకు నష్టం అవుతుందన్నప్పుడు ఎలక్షన్సును పోస్టుపోను చేయక తప్పదు. అందుకని మరొక 6 నెలల పాటు ప్రెసిడెంటు ఆఫీసరు గడువును పొడిగించడానికి యిది తెచ్చాము.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఆరు నెలలు పొడిగించడానికి ఆర్డినెన్సు తెచ్చారు. సరే, ఎప్పటిలోగా ఎలక్షన్సు జరుపుతారు ? మీకు నిర్దుష్టమైనటు వంటి ఆలోచన వుందా.

(శ్రీ ఎస్. అళ్వార్ దాస్ : —పరిస్థితులు అనుకూలించిన మరుక్షణంలోనే ఎలక్షన్సు జరుపుతాము.

(శ్రీ పి. జనార్దనరెడ్డి :—మంత్రిగారు నర్మగర్భంగా తీసివేస్తే మర్యాద కాదు. ఈ ప్రభుత్వం లా అండ్ ఆర్డరును కాపు చేయకపోతే రాజీనామా పెట్టాలి. సంవత్సరాల తరబడి లా అండ్ ఆర్డరు కాగుపడదని హిందూ ముస్లింల కొట్లాటలు వుంటాయని అంటే ఎందుకు మీ ప్రభుత్వం ? లా అండ్ ఆర్డరు కాగు చేయడలచుకుంటే మేంటెన్ చేయడలచుకుంటే మీ చేతిలో ఏమి లేదు, కావలసినంత పోలీసు వుంది, మొన్న కార్డరు సెక్యూరిటీ ఫోర్సును తెప్పించారు, యింకా కంట్రోలు చేయకపోతే ఎందుకు ? రాజీనామా పెట్టాలి అంధ్రా దేశంలో మళ్ళీ ఎలక్షన్సు వస్తాయి, అప్పుడు ఏదో ప్రభుత్వం వస్తుంది, మునిసిపల్ ఎలక్షన్సు పెడుతుంది ఇండెఫినెట్‌గా అంటే ఎట్లా ? సమాధానం చెబితే సరిగా చెప్పండి.

This is a very serious matter. This is no answer at all. ఆరు నెలలు అంటే ఆరు నెలలు అయిపోయింది, సంవత్సరాలు అయిపోయింది. ఇంకా ఆరు నెలల తరువాత కూడ కాగు చేయలేమంటే ఎట్లా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మీరు చెప్పినట్లుడే పెట్టాలంటే కష్టం.

(శ్రీ) ఎస్. ఆళ్వార్ దాస్ :—వెన్ని ఎలక్షన్లు పెట్టి యీ ఒక్క ఎలక్షను పెట్టడానికి అభ్యంతరం లేదు. పరిస్థితులు అనుకూలంగా లేవు.

(శ్రీ) వి శోభనాద్రీశ్వరరావు :— విజయవాడ, విశాఖపట్నం గుర్తు వుంది. గెలుస్తామనే నమ్మకం లేదు.

(శ్రీ) ఎస్. ఆళ్వార్ దాస్ :—పీ్ క్వాలిఫికేషను చెంపరు గురించి మిత్రులు ఓంకారు గారు వెంకయ్యనాయుడుగారు చాలా అనుమానాలు లేవదీశారు. చెప్పే పెద్ద పనులు చేపట్టాము. 50 లక్షలు, కోటి 50 లక్షలు లాంటి 10, 15 పనులు వున్నవి. మా ప్రజంటు ఎస్. ఇ. చాలా డైనమిక్ అండ్ హానెస్ట్ ఆఫీసరు. వారు కొన్ని పాజిటివ్ డిఫికల్టీస్ చెప్పారు. చాలా పెద్ద పనులు చేపట్టాము, ఎర్త్ వర్క్ తెలిసినవారికి బిల్డింగు కట్టడానికి ఎక్స్‌పీరియన్స్ లేకపోవచ్చు, బిల్డింగ్సు కట్టేవారికి ఆడిటోరియంలో ప్లంబర్‌లో అనుభవం లేకపోవచ్చు. సాల్వెన్సీ వున్నంతమాత్రాన ఇస్తే మొత్తానికే మోసం రావచ్చు. ప్రజల ధనం దుర్వినియోగం కావచ్చు. ఆ మధ్యన ఓన్నల్ పడిపోయింది, అలాంటిది జరగకుండా దానికి తగిన సిబ్బంది వుండి ఎక్స్‌పీరియన్స్ వుండి డబ్బు వుండి అన్ని వున్నవారికే యివ్వడం మంచిది, అన్యాయం జరుగకుండా పరిధి వర్క్సును ఎడ్వర్టయిజ్ చేయడం మాత్రం క్వాలిఫికేషన్సు చూడడానికి ఆర్ అండ్ బి చీఫ్ యింజనీరు, మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ యింజనీరు, మీడియం యిరిగేషను చీఫ్ యింజనీరు వీరు కమిటీగా వుంటారు. వీరు చూచి 15, 20 మంది పని చేయడానికి తగినవారు అంటే వారు కొండర్స్ యిస్తారు. అందులో లోయెస్ట్ కొండరు తీసుకుంటారు. ఇందులో ప్రజాక్షేమం వుంది. 50 లక్షల ధనం దుర్వినియోగం చేయడం గాకుండా సద్వినియోగం చేయడానికి యిది పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు : మీరు జాగ్రత్త తీసుకోకుండా అజాగ్రత్తగా ఎవరికిబడితే వారికి యివ్వమని చెప్పడం లేదు. వరదపోయిన నాగార్జున సాగరు 116 యం.టి. కట్టింది గొప్ప అనుభవం లేనివారు ఏమీ కాదు, యింటర్నేషనల్ కంట్రాక్టరు సుబ్బరామిరెడ్డిగారు. పడిపోయిన పడంతస్తుల మేడ కట్టింది బి.ఎన్. రెడ్డిగారు, నైపుణ్యం అనుభవం వున్నవారే కాని కొన్ని పవర్సు మీ చేతిలో పెట్టుకొని కంట్రాక్టర్సును చీఫ్ యింజనీర్సును మీ యింటికి రప్పించుకోడానికి చేస్తున్నారా ?

(శ్రీ) బి. రామారావు :- అధ్యక్షా, కొండర్సు విషయంలో పేరు ఎడ్వర్టయిజ్‌మెంట్ యిచ్చి ముగ్గురు చీఫ్ యింజనీర్స్‌ను పెట్టి న్యాయం జరగాలనే వుద్దేశముతో చేస్తున్నారు. ముసాఖాదరీ కాంట్రాక్టర్లకు సంబంధించి, యిది వరకు బ్రిడ్జి విషయములో అసెంబ్లీ కౌన్సిల్‌లో రకరకాలుగా ప్రభుత్వం మీద ఆరోపణలు వచ్చాయి. కోర్టుకు వెళ్లారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రామారావుగారు మీరు కూర్చోండి. 5-30 గంటలకు ముగించాలి.

శ్రీ బి. రామారావు :— పెర్సో యిస్తేనేమో యివ్వలేదంటారు, యివ్వక పోతే యివ్వాలంటారు, ఎట్లా ? బాగా అడ్మినిస్ట్రేషను చేసే ఎఫిషియంటు అఫీసర్సును విమర్శ చేస్తే ఎట్లా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇందులో డిస్క్రిపెన్సీ ఏమంటే, The Commissioner shall, after considering the recommendations of the committee, and with the prior approval of the Government....ఏదీ ఎక్స్‌పర్ట్స్ కమిటీ, with the prior approval of the Government ప్రియర్ ఎప్రూవల్ ఆఫ్ ది గవర్నమెంటు అన్నారు, మునిసిపల్ కమీషనరుకు ప్రభుత్వం ఎప్రూవల్ యివ్వాలి యీ టెండరు తీసుకో అని. మరి ఎక్స్‌పర్ట్సు కమిటీ అని చెప్పారుగదా, మరి ఇలాంటప్పుడు మళ్ళీ ప్రభుత్వం ఎందుకు ? with the prior approval of the Government మీరు ఎందుకు దీనిలో? మీకు ఏమైనా కావాలా ?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:—లేదు, అతి జాగ్రత్తగా వుండడానికి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—ఇది చాలా అన్యాయంగా వుంది.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:— ఎటువంటి అవకతవకలు జరుగకుండా జాగ్రత్తగా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి —ఇందులో మినిస్టరుగారు ఎందుకు వచ్చారు ? ప్రభుత్వం అంటే మినిస్టరే కదా.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— కమిటీకి యిస్తామన్నారు, కమిటీ చెప్పిన తదవాత టెండర్సు యాక్సెప్ట్ చేస్తామన్నారు, తరువాత ప్రభుత్వ పర్మిషను ఏమిటీ ? ఒక మంత్రి కాదు, యిద్దరు మంత్రుల వద్దకు రావాలా ?

Smt. B. Sarojini Pulla Reddy:—No. No. It cannot be like that.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—ఎక్స్‌పెర్టుల మీద మీకు నమ్మకం లేదా? కమీషనరు మీద మీకు నమ్మకం లేదా ? కాంట్రాక్టర్సు మీ వద్దకు రావాలా ? Why this contractor should approach the Minister ?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:— ప్రభుత్వం అంటే ఒక మినిస్టరే కాదు. పెద్ద పెద్ద వర్కును గాబట్టి ప్రభుత్వ ఎప్రూవల్ తీసుకోమన్నారు.

Mr. Deputy Speaker:—Some times negotiations will be there.

Sri M. Venkaiah Naidu:—That is all the business, as you say. In what way the Minister is concerned with this ? Who is the Government, if not the Minister ? ప్రభుతం ఏ ఆర్డరు యిస్యూ చేయాలన్నా

మినిస్టరు గారి అనుమతి వుండాలి. If I am correct. అది లేకుండా యిస్యూ చేయడానికి లేదు. పైలు మీ వద్దకు వస్తుంది. You will have an opportunity to influence.

Smt. B. Sarojini Pulla Reddy:—I can assure the hon. Member that it goes to the Cabinet and a decision is taken. Make it doubly assured. There is no malafide intention. I will never allow the gentlemen to come to me.

Sri M. Venkaiah Naidu:—We have seen so many Ministers.

Sri P. Janardhan Reddy:—Please remove that. వారు సి.యం. గా ఆయినా రావచ్చు, మాకు సంతోషమే.

శ్రీమతి బి. సరోజినిపుల్లారెడ్డి:—అదేమీ లేదు.

శ్రీ ఎస్. అశ్వార్ దాస్ - అధ్యక్షా, కొన్ని అమెండుమెంట్లు తీసుకు వచ్చారు. ప్రతివారు ప్రభుత్వం చేసిన యీ ఎలక్షన్ను గురించి అభినందించారు. మొత్తానికి వారంతా కూడా They are satisfied with the action taken by the Government. యీ అమెండుమెంట్లను కూడా విత్ డ్రా చేసి ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :— The question is :

(1) This House disapproves the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 11 of 1981)."

(2) "This House disapproves the Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 12 of 1981)."

(3) "This House disapproves the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 16 of 1981)."

(4) This House disapproves the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 18 of 1981)."

(5) "This House disapproves the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 23 of 1981)."

(6) This House disapproves the Hyderabad Municipal Corporations (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 24 of 1981.)

(7) "This House disaproves the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1981 Andhra Pradesh Ordinance No. 28 of 1981."

The motion was negatived and the Resolutions were lost.

Mr. Deputy Speaker:—Every day business is piling up. 5-80 p. m 5-45కు ముగించి వేయవచ్చు.

(శ్రీ ఎమ్. ఓంకార్:—నాకేమి అభ్యంతరం లేదు. మీరు దృష్టిని నన్ను ఇబ్బంది పెట్టకండి.

Mr. Deputy Speaker:—The question is:

"The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill 1981 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:—Now the members may move their amendments.

1. Sri M. Omkar :—Sir, I move:

"Delete sub clause (2) (b) of clause 2."

(2) In sub-clause (3) of clause 2 for item 5A substitute the following:

Symbols for election to the offices of councillors, Mayor and Chairman :

5A For the election of councillor, Mayor and Chairman end Municipal Corporations and Municipalities as the case may be, the election authority shall allot the party symbols to the candidates of the recognised political parties and other symbols to the independents as chosen by them.

Provided that the election authority shall also allot a common symbol to the candidates belonging to either political parties or independents having been formed into an Association or Front and demand such a common symbol for them.

Explanation :—In this section the term 'recognised political party' shall have the meaning assigned to it in the election Symbols (Reservation and allotment) order 1968, issued under article 324 of the Constitution of India."

(3) Delete sub-clause (4) (a) of clause 2.

(4) For sub-clause (9) of clause 2 substitute the following :

23. Every Mayor and Chairman of Muncipal Corporation and

"Election of Mayor and Chirman. Municipality respectively, shall be elected by the voters in the Corporation or Municipality, as the case may be in the manner prescribed.

Provided that if a member of either House of the State Legislature who is already an ex-officio councillor under sub-section (2) of section 5 is elected as Mayor or Chairman as the case may be, he shall resign to any one of his offices within fifteen days from the date

of election to the said office. If he fails to do so, he shall automatically cease to hold the office of the Mayor or Chairman as the case may be for which he was elected.

Provided also that fourteen per cent of the total number of offices of Chairman of the Municipalities in the State shall be reserved for the members belonging to the Scheduled Castes in the manner prescribed basing on the principle of descending order; so however, that the Municipality in respect of which the office of Chairman is so reserved shall, as far as practicable, be the Municipality where the proportion of the population of the scheduled castes to the total population of the Municipality is the largest.

Provided further that five per cent of the total number of offices of Chairman of Municipalities in the State shall be reserved for the members belonging to the scheduled tribes in the manner prescribed basing on the principle of descending order; so however that the Municipality in respect of which the office of Chairman is so reserved, shall, as far as practicable be the Municipality where the proportion of the population of the scheduled tribes to the total population of the Municipality is the largest "

5. Delete Sub-clause (10) of clause 2.

6. Delete Sub-clause 11) of clause 2.

7. In Sub-clause (12) of clause 2 delete the word "property" wherever it occurs.

8. In Sub-Clause (12) of clause 2 delete the item 28C (2)

9. Delete Sub-clause (15) of clause 2.

10. In item 34 of Sub-clause (4) of clause 3 insert the words "or Mayor" after the words "the office of a councillor."

11. Add the following at end of item 34 in Sub-clause (4) of clause (3 (before the explanation):

"Provided that if the candidates belonging to non-political parties or political parties having been formed into an association or Front and demand a common symbol to them, it shall be allotted accordingly".

12. In item 70A in Sub-clause (6)of clause 3 delete the words "property" "Wherever it occurs

13. Delete the item 70D (2) of Sub-clause (6) of clause 3.

14. Delete Sub-clause (8)(i) of clause 3.

15. For Sub-clause (9) of clause 3 substitute the following:

"129A. In respect of any work the estimated cost of which is rupees fifty lakhs or more, the Commissioner shall give notice, by advertisement in the news papers in the prescribed manner giving sufficient time, inviting tenders of applications from persons who are classified as class I contractors and not having any bad record in respect of the execution of work given to them previously. "

Delete clauses 595 (1) and (2) of sub-clause (20) of clause 3 and add its sub-clause (10) of clause 3 to sub-section (5) of section 595 of the principal Act (The Hyderabad Municipal Corporations) Act, 1955.

Mr. Deputy Speaker :—Amendments moved.

Clause 2

Sri M. Omker :—Sir, I am not pressing for my amendment No.1.

Mr. Deputy Speaker :—Allright.

Amendment No. 2:

శ్రీ ఎమ్. ఓంకార్ :—నేను రెండవ అమెండ్‌మెంటును వెల్‌కిస్ చేస్తున్నాను. ఇప్పుడు మునిసిపల్ కార్పొరేషన్లకు పార్టీ సింబల్సును అంగీకరించారు. మున్సిపాలిటీలకు అంగీకరించడం లేదు, ఇప్పుడు వాటికి ఎలక్షన్సు అయిపోయాయి అంటున్నారు. మళ్ళీ ఎలక్షన్స్ వస్తాయి కదా మునిసిపాలిటీలలో రాజకీయ పార్టీలకు ఇవ్వలసిన గుర్తులు ఇవ్వాలి. రెండవదెండెంట్సు కాని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు కాని ఏదైనా ఒక ఫ్రంటుగానో లేక ఒక అసోసియేషనుగానో లేక ఏదైనా ఒక సంస్థగానో ఏర్పడితే, వారందరూ కలసి ఒక కామన్ సింబల్ కావాలని అడిగితే దానికి అవకాశం ఉండాలి పార్టీ సింబల్ లేకపోయే వారు ఫ్రంటుగా ఏర్పడితే కామన్ సింబల్ ఉండాలి. సింబల్ లేకుండా ఉండడం మంచిది కాదు అందుచేత కౌన్సిలర్ ఎన్నికలకు, చైర్మన్ ఎన్నికలకు, దీనిని అంగీకరించాలని కోరుచున్నాను.

శ్రీ ఎస్ అళ్వార్ దాస్ :—కరెక్టు, దానిని నేను ఒప్పుకోవడం లేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ :— ఆదివరకు మిగిలిన తీర్మానాలను నిరాకరించారు. ఎలక్షన్సు అన్నీ రాజకీయ ప్రాతిపదిక మీద జరుగుచున్నాయి. సినిమా పేరు ఏమి పెట్టినప్పటికి ఒకరకంగా ఈ కల్లు, సారా, కుళ్ళాయి తగ్గించడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. ప్రజలు పోటీ చేస్తారు. ఆ దృష్ట్యానే తప్ప దానిలో ఏమీ లేదు. దీనిని వ్యతిరేకించవలసిన అవసరంలేదు, పిగ్గిష్టెయిజు ఇస్యూగా తీసుకోవలసిన అవసరం లేదు.

Mr. Deputy Speaker :—The question is :

In sub-clause (3) of clause 2 for item 5A substitute the following:

5A. For the election of Councillor, Mayor and Chairman to Municipal Corporations and Municipalities as the case may be, the election authority shall allot the party symbols to the candidates of the recognised political parties and other symbols to the independents as chosen by them.

Provided that the election authority shall also allot a common symbol to the candidates belonging to either political parties or independents having been formed into an Association or Front and demand such a common symbol for them.

Explanation :—In this section the term 'recognised political party' shall have the meaning assigned to it in the election symbol (Reservation and allotment) order 1968. issued under article 324 of the Constitution of India "

" Symbols for election to the offices of councillors, Mayor and Chairman:"

The amendment was lost.

Sri M. Omkar:—Sir,I am not pressing for my amendment. No 3.

Mr. Deputy Speaker :—Alright.

Amendment No. 4:

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—నేను దీనిని వెర్బల్ చేస్తున్నాను మేయరు చైర్మన్—వీరు హెడ్సు ఆఫ్ ది ఇనిస్టిట్యూషన్సు. మరం సర్పంచులకు డైరక్టు ఎలక్షను చేసాము. సమితి అధ్యక్షుడికి డైరక్టు ఎలక్షను చేసాము. అటువంటప్పుడు మునిసిపల్ ఎలక్షన్సులో డైరక్టు ఎలక్షను చేయకపోవడం అన్యాయం. కార్పొరేషనులో మేయరును, మునిసిపాలిటీలలో చైర్మన్‌ను ఎన్నుకొనుటకు డైరక్టు ఎలక్షను జరపాలని కోరుతున్నాము. దానిని అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎన్. అళ్వార్ దాస్ :—దానిని మొదలే పరిశీలించాము. అంత పెద్ద ఎత్తున డైరక్టు ఎలక్షన్సు పెట్టడం మంచిది కాదనే నిర్ణయానికి వచ్చి. ఇటువంటి అమెండుమెంటును పెట్టాము. ఈ ఆర్డినెన్సు తీసుకొని వచ్చాము అందుచేత దానిని గురించి ప్రెస్ చేయవద్దని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—మేము రిజర్వేషను ప్రిన్సిపుల్‌ను బలపరుస్తున్నాము. వారికి ఇష్టం వచ్చినదానిని వారు రిజర్వేషను క్రిందకు తీసుకొని వచ్చి ఇష్టం లేనిదానిని మరొక విధంగా చేయకుండా డిసెండింగు ఆర్డరులో తీసుకోండి అన్నాము. ఈ సంవత్సరం మీరు 14% చేసారు. వచ్చే సంవత్సరం అది చేయాలన్నప్పుడు ఏదైనా ఒక ప్రిన్సిపుల్ ఉండాలి. అందుచేత అది డిసెండింగు ఆర్డరులో రావాలని ఆ సవరణ పెట్టాము. దానికేమి అభ్యంతరం ఉంది ?

(శ్రీ) ఎస్. అళ్వార్ దాసు :—పర్సంటేజి పాపులేషను బేసిస్ మీద రిజర్వేషను ఇస్తున్నాము

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—ఈ సారి 14% నిర్ణయించారు, నెక్స్టు సైను వేరే నిర్ణయిస్తారు కదా. లేకపోతే అవే మునిసిపాలిటీలు శాశ్వతంగా ఉంటాయా ?

(శ్రీ) ఎస్. అళ్వార్ దాసు:—బోటల్ పాపులేషనులో హరిజన పాపులేషను తీసుకొని హెడ్డు పాపులేషను ఏఊరిలో ఉంటే అక్కడ ఇస్తున్నాము. పూర్వం మునిసిపాలిటీలలో లేడీస్‌కు రిజర్వేషను ఉండేది. హెడ్డు పాపులేషను ఉన్నటువంటి చోట ఇచ్చేవారం వారికి. కాని అడ్వకేటు జనరల్ ఏమి చెప్పారంటే పంచాయతీ యూనిట్లుగా అట్లాగ ఉంది కనుక అన్నిటికీ మీరు పర్సంటేజి పెట్టుకోండని అన్నారు. Percentage of the Harijan population, to the total population in a town. అది హెడ్డు ఎక్కడ ఉంటే అక్కడ రిజర్వేషను.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—ఈ విషయం న్యాయ శాఖ మంత్రిగారు చెప్పాలి. పంచాయతీలకు, సమితులకు మనం ఏమి చేశామంటే ఈ సంవత్సరం ఇంత పర్సంటేజి హరిజనులకు, ఇంత పర్సంటేజి ఎస్. టి. లకు అన్నాము. వచ్చే

సంవత్సరం వాటిని కాకుండా వేరే బ్లాక్సులో, వేరే గ్రామ పంచాయతీలు రిజర్వు చేస్తామని అక్కడ చెప్పారు. ఇప్పుడు ఏవైతే పాపులేషను బేసిస్‌గా తీసుకొని నిర్ణయించారో అవే మళ్ళీసారి ఎన్నికలనాటికి కాకుండా ఈ హరిజన పాపులేషను ఎక్కువ ఉన్నవాటి బేసిస్ మీద చేస్తారా లేక ఇప్పుడున్నటువంటి 14 మునిసిపాలిటీలలో హరిజన పాపులేషను ఎక్కువ ఉన్నా, తక్కువ ఉన్నా వాటిని వదిలివేసి కొత్త వాటిని సెలక్టు చేస్తారా ? ఆ పాలసీ పదిక ఏమిటి ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—వ్యూపులు రివైజంచేషను యాక్టులో ఏ పిగిన్సిపుల్ ఉందో అదే పిగిన్సిపుల్ మేము యాక్సుప్టు చేసాము. ఓటర్సు లిస్టు చేంజి అయినప్పుడు ఆ పర్సంటేజి విల్ బి కాంటెడ్. వ్యూపుల్సు రిప్రజంటేషన్ యాక్టులో డీలిమిటేషన్ ఆఫ్ కాన్స్టిట్యుయన్సిస్ జరిగినప్పుడు మళ్ళీ పర్సంటేజి ప్రకారం రిజర్వేషను ఫిక్సు చేస్తారు. That will apply with equal force, to municipal constituencies.

Mr. Deputy Speaker:–The question is:

For sub-clause (9) of clause 2 substitute the following:

| | |
|---|---|
| Election of Mayor and Chairman. | 23. Every Mayor and Chairman of Municipal Corporation and Municipality respectively, shall be elected by the voters in the Corporation or Municipality as the case may be in the manner prescribed. |

Provided that if a member of either house of the State Legislature who is already an ex-officio councilor under sub-section (2) of section 5 is elected as Mayor or Chairman as the case may be, he shall resign to anyone of his offices within fifteen days from the date of Election to the said office. If he fails to do so, he shall automatically cease to hold the office of the Mayor or Chairman as the case may be for which he was elected.

Provided also that fourteen percent of the total number of offices of Chairmen of the Municipalities in the state shall be reserved for the members belonging to the Scheduled Caste in the manner prescribed basing on the principle of descending order; so however, that the Municipality in respect of which the office of Chairman is so reserved shall, as far as practicable, be the Municipality where the proportion of the population of the Scheduled Castes to the total population of the Municipality is the largest.

Provided further that five per cent of the total number of offices of Chairman of Municipalities in the State shall be reserved for the members belonging to the Scheduled Tribes in the manner prescribed basing on the principle of descending order; so however, that the

Municipality in respect of which the office of Chairmen is so reserved shall, as far as practicable be the Municipality where the proportion of the population of the scheduled tribes to the total population of the Municipality is the largest.

The amendment was lost.

Sri M. Omkar:— Sir, I am not pressing my amendment Nos. 5 and 6.

Mr. Deputy Speaker:— Alright.

Amendment No. 7:

(శ్రీ) ఎమ్. ఓంకార్:— మీరు మీ ఎలక్షను అవసరాలకు అవసరమైనటువంటి ఇళ్లు స్వాధీనం చేసుకోవచ్చు. అందులో ప్రాపర్టీ అనే పదం ఉపయోగించారు. అయితే ప్యూపుల్స్ రిప్రజంటేషను యాక్టులో ఆ పదం ఉంది కనుక అది ఎడాప్టు చేస్తూ వచ్చామన్నారు. మన రాష్ట్రీ ప్రభుత్వానికి కొన్ని అధికారాలు ఉన్నాయి. We are not adopting the same clause as it is. We have got powers to change certain things which we feel necessary. అందుకు ప్రాపర్టీ అనే పదం తీసివేయండి. అది ఉంటే ఒక పెద్ద అర్థం ఇస్తుంది. ఎలక్షను కోసం పోర్షన్ కాన్ఫిస్కేట్ చేసుకోవడం ఏమిటి?

5-30 p.m. (శ్రీ) ఎన్. ఆశ్వార్ దాస్:— ఆధ్యక్షా, ఎలక్షన్ కోసం వెహికల్స్, పెట్రోలు సప్లు చెంపరరీగా తీసుకుంటారు. దానికి కాంపెన్సేషన్ కూడా ఇస్తారు చెంపరరీ యూజ్‌కి. అందుచేత దీనిలో ఏమీ అన్యాయం జరగదు. ఒక ఎలక్షన్ పర్పస్ కే.

Mr. Deputy Speaker :—The question is:

In sub-clause (12) of clause 2 delete the word "property" wherever it occurs.

The amendment was lost.

ఎమెండుమెంటు నం. 8.

(శ్రీ) ఎం. ఓంకార్—దీనిని వెిత్ డ్రా చేస్తున్నాను. దీనిమీద డివిజను కూడా కోరుతున్నాను. ఎందుకంటే రూల్సు ఏవైతే ఉన్నాయో, నేను ఒక విషయం ఇదివరకే మనవి చేశాను. నరే ఇప్పటివరకు మీ అవసరాల నిమిత్తం చేసుకున్నారు. అప్పుడు పబ్లికేషను అవసరం లేకుండా చేసుకున్నారు దానిని రాటిఫై చేసుకోండి. అవసరమైతే దానికి ఏదైనా పోర్షన్ మీరు పెట్టుకోండి. కాని ఇక నుంచి అయినా మన ప్రజలయొక్క అభిప్రాయాలు సూచనలు విమర్శలను స్వీకరించిన తరువాత ఫైనలైజు చేసే పోర్షన్‌ని మీరు తొలగించడం మంచిది కాదు. అందుకని మీరు ఈ రోజువరకు చేసుకున్నదానికి రాటిఫై చేసుకోడానికి ఏదో ఒక పోర్షన్ పెట్టుకోండి. అందుని దీనిని మాత్రం ఖచ్చితంగా నిరాకరించాలి

ఇది చాల ఆర్బిట్రరీకి పవర్స్,ఇదిచాల కష్టము. ఇది వారు అంగీకరించకపోతే నేను డివిజన్ వ్రేస్ చేస్తున్నాను.

(శ్రీ ఎన్. అళ్వార్ దాస్ :— గవర్నమెంటు ఎక్స్పీరియన్స్ ఏమిటంటే ఇక్కడ పబ్లికేషను చేసినా ఎవరూ అది నోటు చేసుడం లేదు. పెద్ద అబ్జక్షన్స్ రావడం లేదు. అయితే కాలం వృధా అయిపోతుంది. ఇప్పుడు మనం ఏక్ట్ చేసిన తరువాత ఏదైనా తప్పు ఉంటే మనం ఎప్పుడైనా ఎమెండు చేసుకోవచ్చు. అందులో పెద్ద ఇది లేదు, అందుచేత ఇది పెద్ద ఇంపార్టెంటు కాదు. వ్రేస్ చేయవద్దని చెప్పి మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇది పీపుల్స్ రైటు. వారేమో కాలం వృధా అంటున్నారు ఆర్డినెన్సులు తెచ్చి ఎప్పుడు అమలు చేస్తున్నారు ఈ మంత్రిగారు. ముందు పర్ఫెక్ట్ నోటిస్ ఇవ్వాలి. తదుపరి రూలు చేయాలి. ఇది ప్రజల రైటు దీనిని మీరు కాదనడానికి లేదు. సరిగా చేయకపోతే ఏ కోర్టుకి పోయినా కొట్టుడు పోతుంది ఆటువంటి రూల్సు ఆటువంటి ఏక్ట్సు చేయడం ఎసెంబ్లికే నామోషి. ఇటువంటి రూల్సు చేసేదానికన్నా ఓంకార్ గారి ఎమెండుమెంటుని దయచేసి హుందాగా ఒప్పుకోండి రూల్సు మేకింగు పని ఉన్నది. 15 రోజులు నోటీసు ఇస్తే చాలు. దానికి ప్రజలు వస్తారు

(శ్రీ ఎన్. అళ్వార్ దాస్ :—ఇది ఇప్పుడు మనం డిలీట్ చేసినా సబార్డినేట్ లెజిస్లేషనుకి వెడుతుంది. అక్కడ మనం ఎమెండు చేసుకోవచ్చును.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ప్రజలు అంటే ఎం. ఎల్. ఏలు. మంత్రిలు మారితే అనుకోవడం పొరబాటు. నిన్నటి దాకా పెద్ద మంత్రిగారు రాలేదు. పంతులత్తుగారు ఇప్పుడు వచ్చారు. పెద్ద మంత్రిగారు ఇప్పుడు ఉన్నారు. పెద్ద మంత్రిగారిని చెప్పమనండి.

(శ్రీ ఎన్. అళ్వార్ దాస్ :—నేను మనవి చేశాను. ఇప్పుడు అవసరంలేదు. ఇది తరువాత సబార్డినేట్ లెజిస్లేషన్‌కి వెడుతుంది. అక్కడ ఏమైనా చేయవచ్చు.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :— దీనికి వాపసు ఎందుకు. రూల్సు తయారు చేసేటప్పుడు ప్రజలకు చెబితే నష్టము ఏమిటి ?

Mr. Deputy Speaker:—The question is:

In sub-clause (12) of clause 2 delete the item 28C (2)

The amendment was lost.

Amendment No. 9

(శ్రీ ఎం.ఓంకార్ :—అధ్యక్షా. ఇది రూల్సు పబ్లికేషనుకి సంబంధించింది. సెక్షన్ 827 అనుకుంటాను. దినిని నేను ప్రెస్ చేస్తున్నాను.

Mr. Deputy Speaker:—The question is;

Delete sub-clause (15) of Clause 2.

The amendment was lost,

Mr. Deputy Speaker:—The question is :

Clause 2 do stand part of the Bill.

The motion was adopted and clause 2 was added to the Bill.

Clause 3

Sri M.Okmar--Sir, I am not pressing for my amendment, No. 10

Mr. Deputy Speaker:—Alright.

Amendment No. 11:

(శ్రీ) ఎం. ఓంకార్.—దీనిని మీరు ప్రిస్టేజిగా తీసుకోకండి. దీనికి నేను ఒక ప్రొవైజో చేస్తున్నాను. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఏక్టు అందులో పొలిటికల్ పార్టీస్ కు ఎందుకు ఇవ్వడానికి అంగీకరించారు? నేను అదనంగా ఏమిచేస్తున్నాను అంటే ఇండిపెండెంటులుగాని లేక ఏదైనా ఫ్రంటుగా ఏర్పడినప్పుడుగాని వారికి ఏదైనా కామన్ సింబల్ ఇవ్వాలని అట్లా ఇవ్వడానికి అభ్యంతరం ఏమీ ఉండకూడదు. మీరు పార్టీ టికెట్ ఇస్తున్నప్పుడు దీనికి అభ్యంతరం ఏమిటి? ఫ్రంటుగా ఏర్పడినవారికి కామన్ సింబల్ ఇవ్వమంటున్నాము.

(శ్రీ) ఎన్. ఆళ్వార్ దాస్ :—ఈ ప్రొవిజన్ అప్పుడే ఉంది. మళ్లీ కొత్తగా ఎమెండుమెంటు చేయడం ఎందుకు? అక్కడ మా సిటిజన్ కమిటి కంశెస్టు చేశారు కదా. ఇప్పుడు ఎమెండుమెంటు తేవలసిన అవసరంలేదు.

(శ్రీ) ఎం. ఓంకార్ :—అది కాదు. ఏక్టులో మీరు ఏమి చెప్పారు అంటే

The Commissioner shall, as soon an may be, after the issue or notification under section 33, by notification in the Andhra Pradesh Gazette, specify the symbols, including the symbols reserved for a recognised political party for exclusive allotment to contesting candidates set up by the party, that may be chosen by the candidates contesting at an election to the office or a councillor and restrictions to which their choice shall be subject :

Explanation.—In this section, the term "recognised political party" shall have the meaning assigned to it in the Election Symbols (Reservation and allotment) Order, 1968 issued under article 324 of the Constitution of India."

దీంట్లో ఏమిఉంటుంది, రికగ్నైజుడు పొలిటికల్ పార్టీలకు మాత్రమే వాళ్ళ గుర్తులు తీసుకోడానికి వీలుంటుంది. మిగిలినవారిని అంతా ఇండిపెండెంటులుగా పెడతారు. ఇండిపెండెంటులు అంతా కలసి ఒక ఫ్రంటుగా ఏర్పడినప్పుడు వారికి ఒక కామన్ సింబల్ ఇవ్వమని అంటున్నాము. లేకపోతే వారంతా వేరువేరు గుర్రము సైకిలు, వాచ్ ఇటువంటి గుర్తులు తీసుకోవలసి ఉంటుంది; దానికి బదులుగా మేము ఈ ప్రోవిజో పెడుతున్నాము.

Add the following at the end of item 34 in sub-clause (4) of clause 3 before the explanation,

"Provided that if the candidates belonging to non-political parties or political parties having been formed into an association or Front and demand a common symbol to the n, it shall be allotted accordingly.

(శ్రీ) కె. గోవిందరావు :—విశాఖపట్టణంలో మొన్న జరిగిన కార్పొరేషన్ ఎలక్షన్స్‌లో యీ పద్ధతిని అవలంబించిన మాట వాస్తవమే. కాని మనము ఒక చట్టం తయారు చేసేటప్పుడు అది పూల్ ప్రూఫ్‌గా ఉండాలి కాని మీ ఉద్దేశ్యాలు యెట్లా ఉన్నాయనేది ముఖ్యం కాదు. అందులో క్లియర్‌గా ఉండాలి. అందువల్ల నే నా అమెండుమెంట్‌ను అంగీకరించడం మంచిది. When you agree for the spirit, what is the difficulty in accepting the amendment when you are already following it ? 5-40 p.m.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఒప్పుకుంటున్నారా ?

(శ్రీ) ఎన్. ఆళ్వార్‌దాస్ :—నో. ఈ ప్రొవిజన్ ఉంది. కొత్తగా పెట్టవలసిన అవసరం లేదు. ఎలక్షన్ సింబల్ యివ్వాలి. ఇందులో యేమి చేశారంటే పొలిటికల్ పార్టీస్‌కు కూడా సింబల్స్ రిక్‌గ్నైజ్ చేశారు. మునిసిపాలిటీస్ చానిలో మీరు చూశారంటే పొలిటికల్ పార్టీస్‌కు చానిని చేశారు. పొలిటికల్ పార్టీస్ అంటే యేమిటనేది డిఫైన్ చేశారు. The provision is already there and I request my friends not to press for it. It is superfluous.

Sri K. Govinda Rao :- Sir, the Minister is refusing to understand the problem. మొన్న విశాఖపట్టణం కార్పొరేషన్ ఏలక్షన్‌లో సిటిజన్స్ ఫ్రంట్ అని పెట్టారు, consisting of various, parties or groups or whatever it is. వారందరికి స్పష్టంగా ఒకటే సింబల్ యిచ్చారు. చానిని యిప్పుడున్న రూల్సు ప్రకారం స్పష్టమైన పద్ధతిలో లేకపోతే తర్వాత పెట్టేటటువంటి కార్పొరేషన్ ఎలక్షన్స్‌లో ఆటంకం రావచ్చును. ఇది ఒక చోట ఫాలో కావచ్చును యింకొక చోట ఫాలో కాకపోవచ్చును. అందువల్ల why should we not be explicit ?

Sri S. Alwardas :—This is clear in section 34. The Commissioner shall, as soon as may be....specify the symbols including the symbols reserved for a recognised political party for exclusive allotment to contesting candidates..... ఈ సింబల్స్ కూడా ఉండవచ్చును. అందువల్ల there is no prohibition at all. ఈ పొలిటికల్ పార్టీస్ సింబల్స్ వారికే యిస్తారు. మిగిలిన వారికి తక్కిన సింబల్స్ యిస్తారు. ఈ గ్రూప్ ఆఫ్ పర్సన్స్‌కు యివ్వడానికి అబ్జక్షన్ లేదని మనవిచేస్తున్నాను. It is also clear. కనుక అమెండ్‌మెంటు అవసరం లేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) పి. శోభనాద్రీశ్వరరావు :—ఇక్కడ సీరియస్‌గా డిబేట్ జరుగుతూ ఉంటే the Hon. Minister for Municipal Administration has gone out. She does not care to go through the proceedings. What is

this? ఒక డిపార్టుమెంటుకే యిద్దరు మినిస్టర్స్‌ను పెట్టండి. ఒకరు బయటకు తిరిగి వస్తూ ఉంటారు...

Sri S. Alwar Das :—For convenience's sake, మేము డివైడ్ చేసుకొని లెజిస్లేటివ్ వర్క్ నేనే చూస్తున్నాను. అందువల్ల I have studied it. నేను ఓంకార్ గారికి అన్యూరెన్స్ యిస్తున్నాను, అది పాసిబుల్. ఇందులో క్లియర్‌గా ఉంది. ఎవరయినా యిది కాదని అంటే చెప్పండి.

(శ్రీ ఎం. ఓంకార్ :— వారు ఉన్నదని వ్యాఖ్యానం చెబుతున్నారు. వ్యాఖ్యానం చెప్పడం యేమిటి ? దగ్గరగానే న్యాయశాఖా మంత్రిగారు ఉన్నారు. దానివల్ల నష్టం యెమిటో చెప్పమనండి.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఈ ప్రొవిజన్‌కు ప్రొహిబిషను లేదు. It is already there. ఒకవేళ మీరు అటువంటి ప్రొవిజన్ క్లియర్‌గా ఉండాలని అనుకుంటే సబార్డినేట్ లెజిస్లేషన్‌లో రూలు మేకింగ్ పవర్‌లో యూజ్ చేసుకొని క్లియర్ చేస్తారు. అవసరం అయితే రూలు మేకింగ్ పవర్‌ను ఎక్సరసైజ్ చేస్తారు. ఇప్పుడున్నటువంటి ప్రొవిజన్ as it is. It is quite all right. అని డిపార్టుమెంటల్ ఒపీనియన్ కూడా ఉంది. రూలు మేకింగ్ పవర్‌లో అవసరం అయితే దానిని తప్పక ఎగ్జామిన్ చేస్తారు. The Policy is enunciated clearly by the Minister.

Mr. Deputy Speaker:—So, Mr. Omkar, are you pressing for the amendment?

Mr. M. Omkar:— I am not pressing my amendment No. 11

Amendment No. 12 also, I am not pressing.

Amendment No. 13;

Sri M. Omkar:—Under 70D. Eviction from requisitioned premises అన్నారు మీకు అవసరం అయింది ఎలక్షన్ కోసం; మహా అయితే 4 రోజులు, వారం రోజులు ఉంటుంది. ఇక్కడ యేమి ప్రావిసారంటే Any Officer so empowered may, after giving to any woman not appearing in public reasonable warning and facility to withdraw, remover open any lock or bolt or break open any door..for effecting such evication." యేమిటి దీనిమీద యింత పెద్ద యుద్ధం? అందులో హైదరాబాదు సెన్సిటివ్ ప్లేస్ అనేది అందరికి తెలుసు. ఈ క్లాజు మీకు అనవసరం. దీనివల్ల యే వర్సస్ నేరవేరదు.

Sri S. Alwar Das:—Sir, we are not accepting.

మిస్టర్ డిప్యూటిస్పీకర్ :—యాక్సెప్ట్ చేయడం లేదంటున్నారు.

The question is: "Delete the item 70D(2) of sub-clause (6) of clause 3.

The amendment was negatived.

AMENDMENT No. 14:

(శ్రీ) ఎం. ఓంకార్ :— ఈ ఎమెండ్‌మెంట్ గురించి యిది వరకు కూడా చెబుతూ వచ్చినాము. ఎన్నికయిన శాసన సభ్యులు మేయర్‌గా కాని చైర్మన్‌గా కాని కౌన్సిలర్‌గా కాని యెన్నికయితే 15 రోజులలో వారు యేదో ఒక పదవికి రాజీనామా యివ్వాలనే దానిని 6 మాసాల వరకు గడువు పొడిగించారు. అది మంచిది కాదు. ఆ 15 రోజులు అన్నది అట్లాగే ఉంచండి అని చెబుతూ వచ్చినాము. సుందరయ్య గారు ప్రశ్న వేశారు. ఏమని అంటే మీరు 6 మాసాలు గడువు అన్నారు.

(Sri G. Mallikarjuna Rao in the Chair)

ఇప్పుడు ఎక్స్ అఫిషియో మెంబరుగా ఎం.ఎల్.ఏ. ఉంటున్నారు. ఆయన తన పదవికి 6 నెలలలోగా రాజీనామా యివ్వకపోతే ఆటోమేటిక్‌గా యీ మేయర్ పదవి కాని చైర్మన్ పదవి కాని రద్దు అవుతుంది. అప్పుడు ఆయన ఎక్స్ అఫిషియో మెంబరుగా ఉండలా లేకపోతే యేమి కావాలి? అప్పుడు బై ఎలక్షన్ జరుపుతారా? అందువల్ల యేదైనా నిర్దిష్టంగా ఉండడము మంచిది. మీరు యీ విధంగా అనుమానంగా ఉంచకండి. 15 రోజులలో రాజీనామా యివ్వాలనడం అనే దాని కంటే మంచిది యింకొకటి లేదు. అట్లా పొడిగించుకుంటూ ఉండడం వల్ల రాజకీయ గ్రూపు ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. కనీసం పంచాయతీ మినిష్టరుగారు ఒప్పుకోకపోయినా మున్సిపల్ శాఖామంత్రిగారు అయినా మేము చెప్పింది ఒప్పుకొని ఆదర్శంగా ఉండేటట్లు చేస్తారని అశిస్తున్నాను.

(No reply)

Mr. Chiarman :—The question is: "Delete sub-clause 8 (1) of clause 3."

(Pause)

The amendment was negatived.

Amendment No. 15:

(శ్రీ) ఎం. ఓంకార్ :— దీని మీద యిదివరకు హౌస్‌లో చర్చ జరిగింది. అదేమిటంటే 50 లక్షల రూపాయలపై బడిన పనికి టెండర్సును పిలిచినప్పుడు దీనికి ఒక కమిటీ ఉండాలని, ఆ కమిటి స్క్రూటినైజ్ చేయాలని; వారు క్లేసిఫై చేయాలని ఉంది. దీనికి బదులుగా నేము యీ రకంగా సవరణ వెడుతున్నాను.

"129.A In respect of any work the estimated cost of which is rupees fifty lakhs or more, the Commissioner shall give notice, by advertisement in the newspapers in the prescribed manner giving sufficient time, inviting tenders of applications from persons who are classified as class I contractors and not having any bad record in respect of the execution of work given to them previously మీరు అటువంటిది పెట్టండి. అంతేకాని ముగ్గురితోకమిటీ ఉండి ఆ కమిటీ సెలక్టు చేసి గవర్న మెంటుకు పంపించి మరల గవర్న మెంటు అంగీకరించే పద్ధతి కాదు. దీనిలో మీరు అనుకున్న భయాలన్ని తీరుతాయి. Merely because he happens to be Class I contractor and if submits his tenders and though he is not eligible and knowing about his incapacity we are compelled to entrust our work to him. అనేది యెక్కడ ఉందో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ ఒకటి ఉంది. Class I contractor is eligible for submitting tenders. అతని దగ్గర యేదో డబ్బు ఉండి క్లాస్ 1, కంట్రాక్టర్ పేరుతో పచ్చి మోసం చేసిన వారికి ప్రమోషన్స్ యిస్తున్నాను. ప్రమోషన్స్ యివ్వడము అంటే వారికి మరింత తెగబలిసే అంత కంట్రాక్టర్లు సుబ్బరామిరెడ్డి ఏ క్లాస్ కాంట్రాక్టరు? ఎస్. ఆర్. రంగదాస్ ఏ క్లాస్ కంట్రాక్టరు? ఈ విధంగా యిదివరకు ఆయనకు యిచ్చిన 4 లక్షల రూపాయలు ఎస్టిమేటెడ్ పనులు చేయలేదు. ఆయన అక్రమ పద్ధతులలో పనులు తీసుకున్నాడని హైకోర్టు రిమార్క్సు పాస్ చేసిన తర్వాత కూడా 2 కోట్ల 20 లక్షల విలువ గల పనులు వీరికే యిచ్చారు. వ్యక్తిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడడం లేదు. 90 పర్సెంట్ కేసులో మీరు చెప్పినట్లుగా వింటున్నారా లేదా, మేము అడిగిన మేరకు డబ్బు ఇస్తున్నారా లేదా ఆది పార్టీ ఫండని పేరు పెట్టవచ్చు. గిఫ్ట్ అని అనవచ్చు. నజరానా అనవచ్చు దానికి ఏదైనా పేరు పెట్టవచ్చు. అందాక ఆ క్రియేటివిటీ ఒకటి మీకు పనిచేస్తున్నది, అంతేగాని ఈ యాక్టులో పెకునా లేకపోతే లూప్‌హోల్స్ వుండనో దానిమూలంగా వాళ్లు బాగు పడుతున్నారు. మన మునిసిపాలిటీ నష్టపోతున్నదని అనటానికి వీలులేదు. చాల క్లియర్‌కట్టుగా అందులో పెట్టాము. వారి దానిలో లేనిది పెట్టాము.

5-50 p.m. "In respect of any work the estimated cost of which is rupees fifty lakhs or more, the Commissioner shall give notice, by advertisement in the news papers in the prescribed manner giving sufficient time" ఇది వారి దానిలో లేదు. ఆ పదము నేను పెట్టాను. "inviting tenders of applications from persons who are classified as Class I contractors....అదికూడా ఎలిజిబిలిటీ నానా రకాలుగా వుంటా యని చెప్పాను. అయినా class I contractors and not having any bad record ఇది నేను పెట్టాను. "not having bad record in respect of the execution of work given to them previously." ఇవన్నీ వున్నాయి. అందుచేత మీరు ముగ్గురు అధికారులతో ఒక కమిటిని పెట్టడం

గురించి చెబుతున్నారు. మంచి ఎఫిషియెంట్ ఇంజినీర్లను పెట్టారు వాళ్లు చెప్పినట్టు టి ఇంజినీర్స్ మంచివారు కావచ్చు. వాళ్ల నిజాయితీని నేను శంకించడం లేదు ఇదే ముగ్గురు ఇంజినీర్లను శాశ్వతంగా పెట్టండి. వారి పేర్లను ఇక్కడు చేయండి. మొన్న మీరు స్క్రూటినీ చేశామని అన్నారే హరి ర్నను చస్పేందుకు వాళ్లే వుంటారని పెట్టండి చచ్చిన తరువాత అపుడు మరల వ నో నిజాయితీ పరులను ఎన్నుకోనేదానికి ఈహాస్ ఒపినియన్ మా ఒపినియన్ లీ కుంటారు ఎందుకిది? ఇపుడు ఒక ఇ జీనీగుంటారు. ఆయన వెళ్లి యింకొకరు వస్తారు. వైగ మంత్రులు, శక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు మారుతున్నారు. ఎపుడు, ఎవరు ఎక్కడుంటారో తెలియని పరిస్థితి వుంది వైగ మీరు గవర్నమెంట్ పెట్టాలని చెబుతున్నారు. మీరు వ్రాసిన దానిలో ఏమి వుంది? "The Government may appoint, or authorise the Corporation to appoint a Committee consisting of such members as they or it may deem fit, for the purpose of scrutinising and evaluating the pre-qualification of the tenderers or applicants whose tenders or applications may be received in pursuance of the notice issued in respect of the work." ఎన్నెన్నో కళ్లాలు పెట్టాము, ఎంతెలతో బిగించుకంటున్నాము ఒని అన్నారే ఈ కళ్లాలు ఒకటి రెండు సందర్భాలలో మంచిగా పనిచేయవచ్చు. కాని మొత్తముగా చూస్తే ఇపుడు అనుభవము ప్రకారంగా రేపు రాబోయే కాలములో కూడా మరింత హానికలుగజేస్తేతప్ప ఇది మంచి కలుగజేయదు. దయచేసి దాన్ని విత్‌డ్రాచేసి దానికి బదులుగా ఈ అమెండ్‌మెంట్‌ని ఆమోదించాలని పదే పదే కోరుతున్నాను. ప్రిస్టేజి సమస్యగా తీసుకోకూడదు ఆళ్వార్ దాసుగారు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి గారు మిగతా మంత్రుల మాదిరి కాకుండా, ప్రిస్టేజి పెట్టుకోకుండా కొద్దిగానైనా రిజనబుల్‌గా వుండి పిటిని అంగీకరించి అందరికి ఆదర్శనంగా వుంటారని అనుకొన్నాము, కాని అతనికన్నా ఘనుడు ఆచం మల్లన్న లాగా తయారైనారు ఇపుడైన ఆ పేరును మార్చుకొనేదానికి చూడండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు —కమిటిని వేశారు మీరు కమిటిని వేసిన తరువాత స్క్రూటినైజ్ చేసి ఫలాని వాళ్ల పనుల దృష్ట్యా, అనుభవము దృష్ట్యా వాళ్ల యితే బాగుంటుందని కమిషన్ అడ్వయిజ్ యిస్తుంది. అటువంటప్పుడు ప్రభుత్వపు ప్రయర్ అప్రూవల్ కావాలనడం ఏమిటి? వాళ్లేదో వ్రాస్తే మీరు చూడకుండా ఇక్కడ ప్రవేశ పెట్టారా? ప్రయర్ ఆప్రూవల్ అన్నప్పుడు What is the necessity to have a Committee? మీకు నమ్మకమున్న వ్యక్తులనే కమిటిలో వేసుకుంటారు కదా. వాళ్లు స్క్రూటినైజ్ చేసిన తరువాత కమిషన్ డైరెక్షన్లు చర్య తీసుకోకుండా మరల దానిని ప్రయర్ అప్రూవల్‌కు ప్రభుత్వానికి పంపాల్సిన ఏ విధంగా కనబడుతున్నదంటే at every stage you want to control the corporation- ఆ విధంగా చూచినపుడు దీనివెనక గూడుపుఠాణి వున్నట్లు, ప్రభుత్వము ఎప్పటికప్పుడు అధికారాలను తన చేతిలో పెట్టుకోవాలనే తలంపువున్నట్లు ప్రజలకు కనబడుతుంది. ఇది మంచిది కాదు. మీ ముగ్గురు

సి.ఇ లను పెడతామని అన్నారు. ఎక్కడ పెట్టారు? గవర్నమెంట్ నామినేషన్ వుంది కాబట్టి మీరు కూడా ఒకటి చెప్పవచ్చు మీ-న్న సి.ఇ.ని పెట్టుకొంటె బాగుంటుందని అనుకున్నాము, ఇపుడు సి.ఇ ని కాకు, ఫలాని వారుంటే బాగుంటుందని అనుకొన్నాము నామినేట్ చేస్తాము" అని అంటె కాదని అనే దానికి వీలు లేదు. అందువల్ల మీరు స్పెసిఫిక్‌గా యక్ట్‌లో ఫలాని వారిని కమిటిలో పెడతాము అని ఎందుకు చేయలేదు? రూల్స్‌లో పెడతామని అంటారు. చేసే అధికారము మీకుంది. అందువల్ల మా సలహా ఏమిటంటే అధికార దుర్వినియోగము జరిగే ప్రమాదముంది, మీకు చెడ్డపేరు రాకుండా చూచుకోండి, మీ నెత్తికి వత్తిడి తెచ్చుకోవద్దు వాళ్ల స్థాయిలో వాళ్లను పెట్టండి అని అంటున్నాను. అందుచే ప్రపర్ అపూర్‌పుల్ కావాలన్నది మంచిది కాదు తీసివేయండి. వ్యక్తులు శాశ్వితము కాదు అర్జునరావు గారు స్పెషల్ ఆఫీసరుగా వున్నారు, చాలా నిజాయితీగల అధికారి. అర్జునరావు గారే వుంటారని గ్యారెంటీ ఏమిటి? అర్జునరావు గారని లేదు సరోజినివుల్లారెడ్డి గారిని దృష్టిలో పెట్టుకొని చట్టాలను చేస్తామా? ప్రిఫరెన్సు మెజార్టీ కొరకు ఒకసారి కమిటి పరిశీలించిన తరువాత మరల ప్రభుత్వానికి రావాలన్నది మంచిదికాదని చెబుతున్నాను. ఓంకార్ గారు పెట్టిన అమెండ్‌మెంట్ నెగ్జాస్టివ్‌గా వుంది మిస్‌యూజ్ జరగకూడదని అంటే ఈ అమెండ్‌మెంట్‌ని ఒప్పుకోండి లేదా మాకే రావాలనే కోరిక వుంటే మీకు మెజారిటీ వుంది కాబట్టి మీరు ఏమి చెప్పిన జరిగిపోతుంది. తరువాత ప్రజలు కోర్టుకు పోతే అప్పుడయినా కోర్టు తీర్పు ఇస్తుంది కదా.

(శ్రీ) కె.గోవిందరావు :— ఇపుడు మిత్రులు చెప్పినవి కాకుండా అడిషనల్‌గా ఒక పాయింటు చెప్పదలచుకొన్నాను. ఈ పెద్ద పెద్ద కంట్రాక్టర్లను ప్రభుత్వము దగ్గరకు రిప్రెంచుకోవాలనే కోరిక ప్రభుత్వానికి వుంటే, పనులలో ఇప్పుడెస్టిగేమా ఏర్పడింది దయచేసి దానిని జ్ఞాపకము పెట్టుకొంటే అనేక పార్టిక్యులర్లలో ఏమి జరుగుచున్నదో అందరికి తెలియనిది కాదు. అటు వంటి పరిస్థితులలో జరుగుచున్న అవకతవకలను అరికట్టటకు ఇటువంటి అమెండ్‌మెంటును అంగీకరించకపోతె ప్రభుత్వంగా ఆల్వార్ దాసుగారికి చెడ్డ పేరు వస్తుంది. దాన్ని అయినా దృష్టిలో పెట్టుకొని ఈ అమెండ్‌మెంట్‌ని ఆమోదించవలెనని కోరుతున్నాను.

(శ్రీ) పి. జనార్దన రెడ్డి:— ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముపై ఇప్పడున్న మంచి పేరు ఆ కాస్తకూడ పోయేటట్లుంది. ఇటువంటి అమెండ్‌మెంట్స్‌ను ఆమోదించకపోతె అది కూడ పోతుంది. ఈ ముగ్గురు సి.ఇ. లను బోర్డులో పెట్టడానికి చేసిన రెకమండేషన్ ఫయినల్ అంటే మా రెకమండేషను పెర్ఫెక్ట్ చేయము. కారణమేమిటంటె కాంగ్రెసు కల్చరులో ఒక సర్టిఫికెట్ దొరికేదివుంది. అంతూలే గారు కరప్షన్ చేస్తె, రాజీవ్ గాంధీ గారు అది కరప్షన్ కాదని అది పొలిటికల్ ఇంపోర్‌పర్సియటి అని అన్నారు దాని వల్ల అందరి మంత్రులకు సర్టిఫికెట్ అనేది లభిస్తుందని అశిస్తున్నారు. తీరా ఎలెక్షన్‌లో ప్రజలయొక్క

సర్టిఫికెట్ అవసరముంటుంది, మీరు ఎంత డబ్బు సంపాదించిన లాభముంటుము. డబ్బు కక్కుర్తిలో పడకుండా ఇటువంటి అమెండ్ మెంట్‌ని అంగీకరించి మంచి పేరు తెచ్చుకోమని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎస్. అళ్వార్ దాస్:—అధ్యక్షా, పరిశీలనలోని మిత్రులందరకు తెలుసు. పరిశీసారి మునిసిపల్ డిమాండు వచ్చినపుడల్లా 'కరప్షన్, కరప్షన్'అని అంటున్నారు. అది కొంతవరకు తగ్గినా, ఇంకనూ ఉన్నదాన్ని నివారించడానికే ఈ కొత్త పద్ధతి తీసుకొని రావడం జరిగింది. నా రిక్వెస్ట్ ఏమిటంటే వాళ్లు చెప్పింది దృష్టిలో పెట్టుకొంటాము. Let us give a fair trial to it. వారు చెప్పింది మనసులో పెట్టుకొంటాము. అందుకే దీన్ని పాసు చేయమని అడుగుతున్నాను.

Sri M. Venkaiah Naidu:—We are ready to accept what he says. Let him convince us about the necessity of sending it again to the Government after the committee finalises.

(శ్రీ యస్. అళ్వార్ దాస్:—ఇక్కడ ఎందుకు చెబుతున్నామంటే, అక్కడ కరప్షన్ వుంది కాబట్టి అది లేకుండా చేయటకే పరిత్యక్షంగా పరిశుత్వము చూడటానికే పరిశుత్వ పర్యవేక్షణలో కావాలని పెట్టాము. అంతేతప్ప .....

Sri M. Venkaiah Naidu:— The charges levelled in the House previously are more against the administrative heads than against the lower officers. మీ మీదనేమేము చార్జెస్ పెడుతూ వుంటే, మీరే తప్పించుకొని చూస్తామని అంటే, దానిలో ఏముందో ఆలోచించండి. అక్కడ పొరపాటు చేస్తే ఇక్కడ సర్దుకొనేదానికి వీలుంటుంది. అది న్యాయము కాదు అది అపార్థానికి దారి తీస్తుంది. సరోజిని పుల్లారెడ్డి గారు పట్టుదల వహించకుండా మా అమెండ్ మెంట్స్‌ని యాక్సెప్ట్ చేయమని కోరుతున్నాను.

(శ్రీ ఎస్. అళ్వార్ దాస్:—మనసులో పెట్టుకొని తరువాత చూద్దామని అంటున్నాను కదా.

(శ్రీ ఎం. ఓంకార్ :— పెనకర చేలో పోగొట్టుకున్నాడట. 6-00 p. m.
పప్పటికలో దేవులాడుతున్నాడట అనే సామెత లాగ వుంది. అసలు చట్టం చేసే సమయంలో క్లాజ్‌వారీగా చర్చించి వాటిమీద మేము ఆడిగిన దానికి "మేము మనసులో పెట్టుకుంటాము" అని మంత్రిగారు అంటున్నారు. మనసులో మాట దేవుడు ఎరుగు. మీరు ఎందుకు యిట్లాగ ప్రతిష్టగా యీ సమస్యను తీసుకుంటారు. మేము పేపర్ ఎడ్వర్‌టయిజ్‌మెంట్సు లోకల్ పేపర్లోనే కాకుండా అన్ని పేపర్లలో చేయాలంటున్నాము. ఎందుకంటే యీ పేపరు ఎడ్వర్ టైజమెంటులలో చాలా మోసాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు వరంగల్ వాణి పత్రిక ఉంది. అది వరంగల్ మంచి వెలువడుతుంది. మునిసిపల్ వర్క్సుకు కావలసిన కాంట్రాక్టర్సును విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు మొదలైన

పట్టణాలనుండి తెప్పిస్తున్నారు. మిగతా పత్రికలలో ఎడ్వర్ టైజుమెంటులు రాకుండానే కాంట్రాక్టర్సుకు ఉత్తరాలు వెడతాయి. వరంగల్ వాణి పత్రికకు మాత్రం ఎవుడు పోతుందంటే వెండర్లు చాలాకాలం చేసిన తరువాత వారికి ఎడ్వర్ టైజ్‌మెంటు పోతుంది, నెల్లూరు, విశాఖపట్నం కంట్రాక్టర్లు "ఈనాడు"లోను, "ఆంధ్రజ్యోతి"లోను ఎడ్వర్ టైజుమెంట్లు చూసి ఆ వెండరు కాకముందే వచ్చి కూర్చుంటాడు. వారికి ఎట్లాగు యీ కాంట్రాక్టు విషయం తెలుస్తుంది. అందువల్లనే నేను చెప్పేది ఏమిటంటే యీ ఎడ్వర్ టైజుమెంటు చేయడానికి గాను ముందు ఒక నెల రోజులో 15 రోజులో గడువు పెట్టండి, తరువాత యీ కాంట్రాక్టర్లు యిదివరకు ఏమి పనులు చేసారో తెలుసుకోండి. ఈ కాంట్రాక్టర్ల మీద ఏమైనా రిమార్కులు ఉన్నాయా, వారు బ్లాకు లిస్టులో ఉన్నారా అనేది తెలుసుకోండి. అసలు పనులు చేయని కాంట్రాక్టర్లను బినామీ పేర్లతో వచ్చిన వారిని అధికారులు, మంత్రులపాపిబల్యంతో కాంట్రాక్టులు తీసుకుంటున్నారు. ఇటువంటివాటికి అవకాశము లేకుండా నేను యీ సవరణ పెట్టాలని చెప్పినపుడు ఏమి ఆటంకం ఉంది ? మేము అంటున్నది యీ కాంట్రాక్టర్లకు సఫీషియంటు టైము యివ్వాలంటున్నాము. క్లాస్ కాంట్రాక్టర్సును మాత్రమే ఇన్‌వైట్ చేయాలని అంటున్నాము. Not having any bad record in respect of the works previously given.

శ్రీ ఎస్. అయ్యార్ దాస్:— వేరొక ఉద్దేశ్యంతో మేము చేయడం లేదు.

శ్రీ ఎం. ఓంకార్:— మీ ఉద్దేశ్యాలు మాకు అవసరం లేదు. మాకు కావలసింది మీరు ఆచరణలో ఏమి చేస్తున్నారనేదే.

Sri E. Ayyapu Reddy:— We are not accepting the amendment. It may be put to vote.

శ్రీ ఎం. ఓంకార్:— మీరు యీ క్లాజులను ఎట్లాగు ఓటుకు పెట్టడం జరుగుతుంది. మీకు మెజారిటీ ఉంది. చెప్పగా చెప్పగా రాయికైనా చెమట పడుతుంది. కాని మంత్రిగారిది రాయికన్నా కఠిన హృదయమైతే మేము ఏమి చేయగలము?

Mr. Deputy Speaker:—The question is:

"For sub-clause (9) of clause 3 substitute the following:

"129-A. In respect of any work the estimated cost of which is rupees fifty lakhs or more, the Commissioner shall give notice, by advertisement in the newspapers in the prescribed manner giving sufficient time, inviting tenders of applications from persons who are classified as class-I contractors and not having any bad record in respect of the execution of work given to them previously."

The opposition members pressed for a division. (Ayes..8;Noes 32; Neutrals..Nill The Amendment was lost.

Amendment No. 16.

(శ్రీ) ఎం. ఓంకార్ :— మిగతా ఎమెండుమెంటులాగా కాకుండా యిది జనరల్‌గా ఏదైనా గవర్నమెంటు రూల్సు పబ్లిష్ చేసేటప్పుడు వానిని రూల్సు కమిటీలో డిస్కస్ చేయడం జరుగుతుందని హామి యిచ్చారు అదే విధంగానే యిపుడు మీరు ఏమి చేసినా సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటిలో కాని, రూల్సు కమిటీలోగాని సైనత్రైజ్ చేసిన తరువాతనే ప్రచురిస్తామని హామి యిస్తే నేను యీ సవరణను ప్రెస్ చేయను.

(శ్రీ) ఇ. అయ్యపు రెడ్డి:— హామి యిస్తాము.

Sri M. Omkar: We are not pressing the amendment No. 16.

Chairman:—The question is:

"That clause 3 do stand part of the Bill."

The motion was adopted and clause 3 was added to the Bill.

Chairman :—The question is:

"That clause 4 to 7, 1, Enacting Formula and long Title do stand part of the Bill."

The motion was adopted and clauses 4 to 7, 1. Enacting Formula and long Title were added to the Bill.

Sri S. Alwar Das:—I move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1981" be passed.

Chairman:—Motion moved.

(శ్రీ) ఎం. ఓంకార్ (నర్సంపేట్) :—సరే, మా అమెండ్‌మెంట్సులో ఒక దాని స్పిరిట్‌ని అంగీకరించారు. మిగతావి మనసులో పెట్టుకుంటా మన్నారు. మీరు మనసులో పెట్టుకున్నా పెట్టుకోకపోయినా అన్యాం పుణ్యం అంతా మీదే. నేను ఎప్పటికీ బలంగా కొరేది ఏమిటంటే మీకు యీ బిల్లు ద్వారా నిరంకుశమైన అధికారాలు చేతికి ఫస్తున్నాయి. యివన్నీ కూడా ముందుగా ప్రజాభిప్రాయం తీసుకోకుండా చేసారు. దానికి మీరు చెప్పిన కారణం ప్రజలు పట్టించుకోవడంలేదని అంటున్నారు. అది సమర్థనీయమైన కారణం కాదు. అది ప్రజాస్వామ్యాన్ని, ప్రజలను కించపరచడమే అవుతుంది. అట్లాగే యీ సెండర్సు రీవాల్యుయేషన్ అనేది మీరు ప్రమాదకరమైనటువంటి దానిని మీ మెజారిటీతో పాస్ చేసినారు. నేను యీ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయాలు ప్రధానంగా చెబుతాను. ముఖ్య మంత్రిగారిని, ఉప మంత్రిగారిని మంత్రిగారిని కోరేది ఏమిటంటే యీ సిటీలో హరిజనులు యితర వేదలు ఇళ్ల స్థలాలు ఎక్వయిర్ చేయడము సమస్య. ప్రుమారుగా నా అంచనా ప్రకారంగా 4 లక్షల జనాభా యీ నాడు మునిసిపల్ స్థలాలలో,

ప్రయివేటు స్థలాలలో గుడిసెలు వేసుకొని ఉన్నారు వాళ్ళు ఆక్రమణదారులుగా ఉన్నారు. వాళ్లకు ఎక్కడ అయినా వేరే చోట అయినా పెర్మనెంట్‌గా పట్టాలు ఇచ్చివేయండి. ఎక్కడా లేకపోతే ఎవరైతే ఆక్రమణదారులుగా ఉన్నారో వారు చేసుకునే వృత్తికి దగ్గరగా ఉండేట్లుగా ఒక స్థలాలు వారికి యిచ్చి వారికి ఉండే దుకు వసతి కల్పించాలి. అవన్నీ వెంటనే చేయకపోతే రెండు రకాల ప్రమాదాలు ఎదుర అవుతాయి. అధికారులు అనగానే మీరు కమిషనర్, సెక్రటరీల పేరులు చెప్పండి. వారి క్రింద ఉద్యోగులు గుడిసెలలో ఉండేవారిని బుల్డోజర్‌తోనూ, గడ్డపారలతోనూ వెళ్లి ఆ స్థలాలలో వేసుకున్న యిళ్లను ఖాళీచేయించి మనుషులను, సామానులను వారు లారీలలో వేసుకు పోతున్నారు. వేదల కుంగలు పగులగొట్టి మరీ ఖాళీచేయించేవారు ఎవరూ అనేది మీకు రుజువుకుకారు. వారు కిరాయి మనుషులుగా ఉండి కిరాయిలు వసూలు చేస్తున్నారు. ఇం ంచే ముంతో ప్రమాదం ఏమిటంటే ఇబ్రహీం ఖాన్‌లు యీ పట్టణాలలో చాలా ంది తయారయినారు. వారు తమ పట్టాలు అని చెప్పి తమవి కాని స్థలాలకు గజం 50 60 రూపాయలు చొప్పున అమ్ముకొని కోట్ల కొలది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ఈ భూమి మాది డబ్బు యివ్వమని అంటున్నారని గజానికి 50, 60 రూపాయల

6-10 p. m. చొప్పున అడుగుతున్నారు. కొన్ని కొన్ని ప్రదేశాలలో 100 రూపాయలు పెట్టినా దొరకదు, అయినప్పటికి చౌకగా యిస్తున్నామని, యివ్వమని అడుగుతున్నారు. గూండాలు; సంఘ వ్యతిరేక శక్తులు ప్రజలను బెదిరించి అతుల రూపాయలు ఆర్జించి బిజినెస్ చేసుకొనే ప్రమాదం వున్నది ఇదివరకు జరిగినది అట్లా వుండగా యింకా యిది పెరుగుతున్నది. ఇది రోజు రోజుకు పెరగుతున్నది. ఆది అరికట్టడానికి కూడ చర్యలు తీసుకోవాలి. ఇదివరకు ఇబ్రహీంఖాన్ గురించి చెప్పాము. అది సి.బి.సి.ఐ.డి కి సంబంధించినది అన్నారు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినదా అన్నారు. మునిసిపాలిటీది కాదు అన్నారు. మొత్తం మునిసిపాలిటీది కాదు గాని మునిసిపాలిటికి సంబంధించిన భూములను అమ్ముకొన్నారు. కాని దాని విషయంలో మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధం వున్నది. మునిసిపాలిటి భూములను అమ్ముకొన్నందుకు అయినా అతనిని శిక్షించండి. దానిని గురించి ఏమి చర్యతీసుకుంటారో గట్టిగా ముందుకు రావలసిన అవసరం వున్నది. ఈ రకమైన ఇబ్రహీంఖాన్‌లు నాకు యిప్పటివరకు లెక్కలలో వచ్చిన టువంటి పెద్ద నాయకులు సుమారుగా 24 మంది ఉన్నారు. వీరికి ఏజెంట్లు మరొక 200 మంది ఉన్నారు. వీరి క్రింద గూండాలు కొన్ని వందల మంది ఉన్నారు. రెగ్యులర్ బిజినెస్. ఇంటిలో తినడానికి కూడ ఉండదు. ఒక్కొక్కడు హోటల్‌కు వెళ్లి రోజుకు 50, 60, 100 రూపాయలు దావత్ చేసుకొని వస్తారు. ఎక్కడ నుంచి వస్తున్నది ఈ డబ్బు అంతా? భూమిని అమ్ముతారు. డబ్బు తీసుకుంటారు. గుడిసెలు అమ్ముతారు, డబ్బు తీసుకుంటారు, దొంగ సొసైటీలు పెడతారు, హౌసింగ్ సొసైటీలు అంటారు. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌తో సహా ఇబ్రహీంఖాన్ చేత మోసగింపబడ్డారు. డిప్యూటి సెక్రటరీలు

మోసగింపబడ్డారు, మంచి మంచి ఎడ్వకేట్స్ మోసగింపబడ్డారు, ఇది పెద్ద ఎత్తున జరుగుతున్నది ఇంత పెద్ద ఎత్తున ఇబ్రహింపట్నం చేత మునిసిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్నది. దయచేసి ఈ విషయాలన్ని చూడండి. ఇవన్ని ఒక ఎత్తు. పేదలకు ఇండ్లస్థలాలు గ్యారంటీ చేయడం ఒక ఎత్తు, హరిజనులకు, గిరిజనులకు ఇవ్వడానికి వెనుకాడిన వారికి ఇవ్వండి. ధనికులకు, అర్హత కలిగిన వారికి ఇవ్వవద్దు. వారిని ఎక్స్‌క్లూడ్ చేసుకోనీయండి. పేదలకు భూమిపై ప్రకారంగా, గవర్నమెంట్ పాలసి ప్రకారంగా అర్హత కలిగిన పేదవారికిగాని, హరిజనులకుగాని, గిరిజనులకుగాని బాక్‌వర్డ్ క్లాస్ వారికిగాని ఇవ్వాలని, దీనిని గురించి బిచ్చితమైన ఎస్యూరెన్సు ఇవ్వమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, మన కాంగ్రెస్ వాదులు చట్టాలు చేసుకోవడానికి చాలా తొందర పడుతున్నారు. కానీయండి, కానీయండి అంటున్నారు. చేసిన చట్టాలు అమలు జరిగే గతి లేదు. వరంగల్, గుంటూరు తిరుపతి కార్పొరేషన్ చేశాము అన్నారు. చేసిన కార్పొరేషన్ ఏదైనా కాకి ఎత్తుకుపోయిందేమో తెలియదు. దాని సంగతి పొరపాటున కూడ అమలోకొన్న పాపాన పోలేదు. కాబినెట్ కూడ డిస్సైడ్ చేసినదట ; వరంగల్, గుంటూరు, తిరుపతి పట్టణాలను కార్పొరేషన్‌గా చేస్తామని. వాటికి ఏ గతి పట్టిందో మనకు తెలియదు. మళ్ళీ ఆళ్వార్ దాస్‌గారు ఏదో తెస్తారు సభముందుకు. ఇవన్నీ చెప్పాము. ఇంత చర్చిత చరణంగా చెప్పినవారి మనసులో మాట్లాడారు. వని గట్టుకొని ఉద్దేశ్య పూర్వకంగా యిలాంటి చట్టాలు తీసుకురావాలని చేసినప్పుడు మేము ఏమీ చెప్పినా ప్రయోజనం లేదు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎప్పుడు ఎన్నికలు పెడిస్తారు? అని మండల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఈ విధంగా ప్రతిపక్షాలు అడుగుతూ ఉంటే వారికి ఎందుకనిపించడం లేదు? ముఖ్య మంత్రిగారు ఏ ఋతువాన ఎన్నికలు పెట్టనంటే ఆ ఋతువాన ఎన్నికలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ ఋతువాన ఎన్నికలు పెట్టమని మేము కోరుతున్నాము. ఎన్నికల తేదీ ప్రకటించండి అప్పుడు వచ్చిన యిబ్బంది ఏమిటి? ఇప్పుడు హైదరాబాద్‌లో డినాలు జరుపుకొంటున్నారు. ఏమి యిబ్బంది లేకుండా జరిగి పోతున్నాయి. 25 దినాలు జరుపుకొంటున్నారు. సంవత్సరం తరువాత జరిగే సంవత్సరీకానికి ఏమి అడ్డం లేకపోయింది, ఏమి యిబ్బంది జరగడం లేదు. మీ ఫంక్షన్స్ అన్నీ పెట్టుకుంటున్నారు. మీ ఫంక్షన్స్ ఎక్కడా డిస్టర్బ్ కాలేదు గదా? ఏ విధమైన యిబ్బందిరాలేదు గదా? అటువంటప్పుడు ఎన్నికలు జరపడం కోసం ఎందుకు ప్రభుత్వం వెనుకాడుతున్నది? 1982 మార్చి 31 వరకు ఎందుకు టైమ్ తీసుకుంటున్నారు? నాకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా స్పష్టంగా తేదీ ప్రకటించి ఈ తేదీ లోపల, ఈ నెల లోపల ఎలక్షన్ పెడతామని ప్రకటించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. ఇదే విధంగా ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతూ ఉంటాము. ఎన్నికలు పెడితే గెలుపము కాబట్టి ఎప్పుడైతే మేము గెలుస్తామనే నమ్మకం వారికి కలుగుతుందో అప్పుడు

పెట్టకూడదు, పరిస్థితులు బాగు అయిన తరువాత అని అంటే అది ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పద్ధతికాదు, అఫిషియల్‌గా చెప్పిన భాషలో చెపుతున్నాను. పంచాయతీకు ఎన్నికలు పెట్టాం. మునిసిపాలిటీలకు ఎన్నికలు పెట్టాము. కమిషనర్ ఎన్నికలు పెట్టారు కాని కార్పొరేషన్‌లకు ఎన్నికలు పెట్టలేదు. విజయవాడ రాజధాని, హైదరాబాద్ నగరానికి తలుపు ఓపన్ అయి ఉంది కాబట్టి డాబ్బు ఫ్లవర్ అయిపోతుంది అంటే ఎంత మంది రావాలో వారందరు హైదరాబాద్‌కు రావటానికి, రాజధానిలో ఎలక్షన్ పెట్టకుండా మీరు ఎలా పెట్టగలుగుతారు అంటే దానికి సమాధానం లేదు. హైదరాబాద్ నగరాన్ని నిరంకుశంగా పరిపాలించాలని కోరుతున్నాను.

(శ్రీ) వి. రామారావు (పెద్దాపురం) :— అధ్యక్షా, మునిసిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు జరిపే విషయంలో నిర్ణయాలు తీసుకోవటానికి యిచ్చిన స్థలాలు కేటాయింపులలో మార్పులు రావాలని కోరుతున్నాను. పబ్లిక్ అండర్‌టేకింగ్స్ గాని ప్రభుత్వ అండర్‌టేకింగ్స్ గాని ఆల్టర్నేటివ్ సైట్ యిచ్చిన తరువాతనే వారిని తొలగించే విధంగా ఈ బిల్లులోని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ప్రతిపక్షాలవారు ఏదో చెప్పారని అలా చేయకుండా ఓపన్‌గారు చెప్పినటువంటి వాటిలో కొన్నిటికి ఏకీభవిస్తున్నాను. హైదరాబాద్ నగరంలో కొంతమంది పెత్తందారులు కొందరు తీసుకున్నటువంటి ఆస్తులపైన సైటిల్ డీడ్ వున్నా కూడా మీదికాదు అని ఆక్రమణ చేసే పరిస్థితులు, అడ్డగించే పరిస్థితులు కొన్ని చోట్ల ఉన్నాయి. వాటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకోవాలి. ఎవరైతే నిరుపేదలు, నిర్భాగ్యులు, నిరాశ్రయులుగా ఉండి షేవ్‌మెంట్‌లమీద నివసిస్తున్నారో వారందరికి, స్లమ్ క్లియరెన్సు అనేది కూడా క్రొత్తగా చెపుతున్నారు కాబట్టి స్లమ్ క్లియరెన్స్ చేసి వారికి వసతులు కల్పించాలని వారిని ఆర్డిస్తున్నాను. మేజర్ పంచాయతీలను మునిసిపాలిటీలుగా మార్చే ప్రతిపాదన వున్నది. దానికి ఎందుకు జాప్యం అవుతున్నదో తెలియదు. మేజర్ పంచాయతీలు షుమారు 21 అతి త్వరలోనే వారు చేస్తామని చెప్పారు. సెన్సెస్ డిపార్ట్‌మెంట్ ఆటంకాలు ఉన్నాయేమో అటువంటివి ఆలోచన చేసి ఆ మేజర్ పంచాయతీలను తొందరగా మునిసిపాలిటీలు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

Chairman :— The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1981" be passed.

The motion was adopted and the Bill was passed.

Chairman :— Business left over will be taken up at 4 p.m. on Thursday, the 19th November, 1981. The House now stands adjourned till 8 30 a.m on Wednesday, the 18th November, 1981.

(The House then adjourned to meet again at 8-30 a.m. on 18-11-1981).